THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Fourteenth day of the Fourth Session
of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 28th February, 1970.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### CONSTRUCTION OF BRIDGE AT BALASULAPALEM VILLAGE

241—

*312 (1907) Q.—Sri Y. Chennaiah (Repalle):—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) what steps the Government are taking to construct a bridge over the old course of Repalle main drain at Balasulapalem village in Repalle taluk;

(b) the steps taken by the Government to widen the Dhulipudi acquiduct as it is causing obstruction to the free flow of drain water and resulting in submersion of thousands of acres in Repalle taluk; and

(c) the steps proposed to clear the silt and repair the Repalle—Perumidi drain; the kangala affluent in Repalle taluk as they are silted up long back?

The Deputy Chief Minister (Sri J. V. Narasinga Rao):—(a) Estimates have been prepared but not yet sanctioned due to paucity of fund.

(b) The question of widening the acquiduct is under investigation.

(c) The repair works to Penumudi Drain was taken up on 24-1-70, and is programmed to be completed by 31-5-70. The repairs to Repalle Main Drain were also taken up and will be completed by 31-3-70. Improvements to this drain and the Kanagala affluent are programmed to be taken up during 1970-71.

శ్రీ ఆర్. మహానంద:—ఎస్టిమేషను ఎంత వేశారు? దాని అవసరాన్ని బట్టి ఈ సంవత్సరం అయినా include చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు:—పంచాయితీరాజ్ వారు 46 వేలకు ఎస్టిమేషన్ తయారు చేశారు. ఫండ్స్ ఎవైలబుల్‌గా లేనందువల్ల తీసుకోవటం జరుగలేదు.

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు) :- ధూళిపూడి యాక్విడెక్ట్ చాలా narrow గా వుండటంవల్ల అంతా head up అవుతున్నది. మురుగు వెళ్ళటం లేదు. దానిని త్వరగా పూర్తి చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు : — Investigation జరుగుతున్నది. అది పూర్తి అయిన తరువాత చేయబడుతుంది.

### Improvements to the Tummala-Repalle Road

242—

*313 (1908) Q.—Sri Y. Chennayya:—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) what steps the Government have so far taken for improving Tummala-Repalle road and also Nizamapatnam Repalle road; and

(b) what steps the Government have so far taken for constructing a bridge at "Thaticayalarevu" on Repalle-Nizampatnam road; as it is the vital link for export of fish from Nizampatnam to the other parts of the State?

The Deputy Chief Minister (Sri J. V. Narasinga Rao):—(a) The Repalle Thummala road and Repalle-Nizampatnam road were badly damaged due to cyclone in May 1969. To improve the above two roads the estimates to the tune of Rs. 6.69 lakhs and Rs. 2.23 lakhs were prepared respectively and the works are in execution ;

(b) the construction of a bridge at Thaticayala Revu which was hampered due to cyclone and heavy flow in the vagu, has since been resumed and the work is expected to be completed by the end of May, 1970.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—సమితి రోడ్లు, జిల్లా పరిషత్తు రోడ్లు, హైవేస్ రోడ్లు వీటినన్నిటిని ఒకే డిపార్టుమెంటు క్రిందకు తీసుకువచ్చే ఆలోచన వున్నదా ? వుంటే ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారు ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఆలోచనలో వుంది కాని అందరూ సమ్మతించ లేదు. కనుక ఆచరణలో యింకా పెట్టలేదు. జిల్లా పరిషత్తువి ప్రతి సంవత్సరం కొన్ని తీసికోవాలని కాని గత సంవత్సరం 870 మైళ్లు R. &. B. అధ్వర్యాన తీసికోవటం జరిగింది.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—జిల్లా పరిషత్తు రోడ్లకు, సమితి రోడ్లకు ప్రభుత్వమే డబ్బు ఇస్తున్నది. ఆ డబ్బు దుబారా అవుతున్నది. కనుక ప్రభుత్వమే తీసికొని చేస్తే దుబారా తగ్గుతుంది కనుక అలాచేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఏ శాఖలో దుబారా జరిగినా తగ్గించాలి. చిన్న రోడ్లు అయితే ప్రజా ప్రతినిధులు కాంపెన్సేషను లేకుండా స్థలం సేకరిస్తారని, పొదుపుగా వ్యవహరిస్తారని జిల్లా పరిషత్తులకు, సమితులకు రోడ్లు అప్పగించ బడ్డాయి.

శ్రీ వై. వెంకట్రావు :—తాటికాయల రేవు బ్రిడ్జి కట్టారని చెప్పారు. అది ఎప్పుడు open చేశారు ? ఎప్పుడు పడిపోయింది ?

శ్రీ జె. వి. నరసింగరావు :—కడుతున్నారు. పడిపోవటం ప్రశ్న ఎక్కడుంది? Hampered అంటే ఆటంకం జరిగింది, పని పూర్తి కాకుండా అయినది కనుక May నెలకు పూర్తి చేస్తామని చెప్పాము.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—ప్రభుత్వమే రోడ్లు బాగుచేస్తుంటే ఎవరికీ ఆక్షేపణ వుండదు. జిల్లా పరిషత్తులు తీర్మానాలు చేసి కూడా పంపిస్తున్నాము.

శ్రీ జె. వి. నరసింగరావు :—Link roads, helper roads 370 మైళ్ళ చిల్లర గత సంవత్సరం తీసికొన్నాము. ఈ సంవత్సరం యింకా కొన్ని తీసికోవచ్చు. ధనాభావంవల్ల ఎక్కువ తీసికోటానికి ఆటంకాలు కల్గుతున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—Hampered అంటే ఏమిటి ? పడిపోలేదన్నారు. కంట్రాక్టర్లు ఆపారా, ఇంజనీర్లు ఆపారా, వాన ఆపిందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—గాలి, వానవల్ల జరుగుతున్న పనికి ఆటంకం వచ్చింది, పని ఆగింది కాని బ్రిడ్జి దెబ్బతినలేదు.

PROTECTED WATER SUPPLY TO RAVIGUNTAPALEM

243—

*914 (1731-H) Q.—Sri P. Venkatasubbaiah (Sullurpet):—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether the protected water supply scheme at Raviguntapalem of Nellore district, is functioning now; if not, why;

(b) the amount spent on the scheme;

(c) whether the scheme has been completed; and

(d) whether drinking water is available at Raviguntapalem?

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy) :—(a) The protected water supply scheme at Raviguntapalem is now functioning but it is not complete as estimated.

(b) Rs. 17,495/-

(c) The Scheme has not been fully completed.

(d) There is a Drinking Water well and the people are using it.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ఎస్టిమేషను ఎంత. ఖర్చుపెట్టింది ఎంత? 10 వేల పైన జనాభాగల గ్రామాలన్నిటిని 4వ ప్లానులో పూర్తి చేయటానికి ప్రభుత్వానికి ఆలోచన వున్నదా ?

శ్రీ టి. రామస్వామి :—1960 లో 20 వేలకు ఎస్టిమేషన్స్ వేసి లోకల్ డెవలప్‌మెంట్ వర్క్స్ క్రింద take up చేయబడింది. 17 వేల చిల్లర ఖర్చు చేశారు.

మిస్టర్ స్పీకర్ :—10 వేల జనాభాకు పైనవున్న గ్రామాల విషయం.

శ్రీ టి. రామస్వామి :—అది పెద్ద problem. తరువాత చూద్దాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—పెద్ద గ్రామానికి, చిన్నగ్రామానికి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయిని ప్రభుత్వం సర్వే చేయించి డబ్బు ప్రొవైడ్ చేయటం కష్టం కనుక ఏజన్సీలద్వారా పంచాయితీలకు ఋణాలు ఇప్పించి, టెక్నికల్ అసిస్టెన్స్ ఇస్తే వారే చేసుకోటానికి అవకాశం వుంటుందని పంచాయితీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రపోజల్స్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం దాన్ని గురించి ఆలోచిస్తుందా ?

శ్రీ టి. రామస్వామి :—ప్రపోజల్స్ వుంటే తప్పక ఆలోచిస్తాము.

మిస్టర్ స్పీకర్ :—ఏజన్సీద్వారా అయితే—Loans సౌకర్యం కలుగచేస్తే...

శ్రీ టి. రామస్వామి :—తప్పకుండా కన్సిడర్ చేస్తాము.

శ్రీ పి. కోటయ్య :—గ్రామాలకు మంచినీరు సరఫరా చేయాలని బొంబాయి కాంగ్రెసు తీర్మానం చేసింది. నిన్న ప్రధానమంత్రిగారు 4 వ ప్రణాళిక లోపు ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. మన ప్రభుత్వానికి ఏవైనా పథకాలు వున్నాయా ? ప్రైయారిటీ ఫిక్స్ చేస్తూ ఏదైనా ఒక ప్రణాళిక రూపొందించారా ?

శ్రీ టి. రామస్వామి :—Drinking water లో రెండు విషయాలు వున్నాయి ఒకటి రూరల్ water, బావులు త్రవ్వటం. రెండోది రిగ్స్ ద్వారా మంచినీరు ఇవ్వటం. ఇది నాల్గవ ప్రణాళికలోపు చేయాలను కొంటున్నాము.

శ్రీ టి. సి. రాజన్ :—ప్రతి గ్రామం సంగతి దేవుడెరుగు కాని కనీసం తాలూకా సెంటర్స్‌లోనైనా ఫలానా సంవత్సరంలోగా చేస్తామని హామీ ఇస్తారా ?

శ్రీ టి. రామస్వామి :— అది కష్టం. తాలూకా సెంటర్స్‌లో అర్బన్ కారెక్టరిస్టిక్ వున్న గ్రామాలు అయితే ఇవ్వగలం కాని అంతకంటే ఇవ్వటానికి అవకాశం లేదు. వారు ఎస్టిమేట్స్ వేసుకొని L. I. C. ద్వారా కాని, State Bank of India నుండి కాని అప్పు తీసికొంటే మేము గ్యారంటీ ఇచ్చి వేయటానికి ప్రయత్నిస్తాము.

## PROTECTED WATER SUPPLY TO WEST VEERAYAPALEM

244—

*24 (1735) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the Christians of West Veerayapalem, Darsi taluk Nellore district represented to the Collector, Nellore in May, 1969 to supply protected water for drinking purposes, as their well water having 7% of flourine content;

(b) how many families are there in the village;

(c) whether 50% of the population of this village are suffering rom flourine disease; and

(d) the action taken by the Collector in supplying protected water to them?

Sri T. Ramaswamy :—(a) No Sir.

(b) 60.

(c) 10% of the population are effected by flouri e disease.

(d) With a view to consider the supply of fluoride free drinking water to the villages so affected, the Collector, Nellore has addressed the Executive Engineer, Zilla Parishad, Nellore on 25-9-69 to list out the villages in Darsi Taluk where the flourine contamination is serious, and to formulate schemes for the supply of flourire free water to these villages from the Nagarjunasagar canals.

శ్రీ ఆర్. మహానంద :—ఎ. కి జవాబు చెపుతూ No అన్నారు. అంటే అర్జి రాలేదు అనేదానికి No అనియా, 7 పర్సెంట్ ఆఫ్ ది వాటర్‌లో ఫ్లోరిన్ ఉన్నది అనేదానికి No అనియా. అది జవాబు చెప్పాలి. ఆ గ్రామంలో ఉండే దానిలో 7 పర్సెంట్ ఫ్లోరిన్ యున్నది. నాగార్జునసాగర్ ద్వారా 82 కు కూడ నీళ్ల యిచ్చే స్థితిలో లేరు. అప్పటిదాకా గ్రామాలలో ఉండేవారు లేచిపోకుండా యింకోచోట బావి త్రవ్వించే ఏర్పాటు అయినా చేస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—కలెక్టరుగారికి అప్లికేషన్ వచ్చినదా అంటే కలెక్టరుగారికి రాలేదు అనేదానికి No అన్నాము. నీటిలో ఎక్కువ ఫ్లోరిన్ ఉండడం వల్ల 10 పర్సెంట్ పాప్యులేషన్ అఫెక్టు అయినారు. ఆ ఊళ్లో 300 మంది జనాభా ఉన్నారు. 30 మంది అఫెక్టు అయినారని తాసిల్దారు వెళ్ళి ఎంక్వయిరి చేసి రిపోర్టు యిచ్చినారు. ఆ ఊళ్లో రెండు బావులు ఉన్నాయి. రెండు బావులలోను ఫ్లోరిన్ ఎక్కువగా యున్నది. అందుచేత వాళ్లు ఒక మైలు దూరం వెళ్ళి అక్కడ ఒక పాండ్ ఉంటే అక్కడ నుంచి మంచినీళ్లు తెచ్చుకుంటున్నారు. అది ఎట్లా చేయడమా అని ఆలోచిస్తున్నారు. నాగర్జునసాగర్ కాలనీ ఒకటి యున్నది. అక్కడ నుంచి సప్లయి చేద్దాము అంటే వారికే సరిపోవడం లేదు. మేము యివ్వలేము అని చెపుతున్నారు. నాగార్జునసాగర్ కెనాల్ వచ్చిన తరువాత అయితే యీజి. తాసిల్దారు యింకో ప్రపోజల్ చేసినారు. వీలు ఉన్నట్లయితే ఈ టాంక్ దగ్గరకు ఈ కాలనీ షిఫ్టు చేసినట్లయితే బాగా ఉంటుందేమోనని, అది ఆలోచించమని కలెక్టరు వ్రాసినాడు. అది ఆలోచనలో యున్నది.

## SAMITHI OFFICE BUILDING AT DARSI

245—

* 26 (1739) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that the construction of a Samithi Office Building at Darsi, Nellore district was started in 1961–62 ;

(b) how much amount was spent on this work till today ;

(c) whether the Government propose to complete the building and hand over the same to any Government Office ; and

(d) whether any Department approached the Government for transfer of this building to them ?

Sri T. Ramaswamy :— The construction of Samithi Office Building at Darsi was taken up during 1962–63.

(b) Rs. 20,652.

(c) & (d) The Zilla Parishad, Nellore has approached the Government for transfer of the building to the Zilla Parishad for location of the Zilla Parishad High School at Darsi. The Zilla Parishad was asked to state whether it would take over the liability of the Panchayathi Samithi for repaying the loantaken from the Government for construction of above building. The reply of the Zilla Parishad has not yet been received.

శ్రీ ఆర్. మహానంద :— ఈ బిల్డింగ్ అప్పుడు 38 వేలకు ఎస్టిమేట్ వేశారు. 20 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. రూఫ్ లెవెల్‌వరకు వచ్చి యున్నది. 62 నుంచి యిప్పటికి 8 సంవత్సరాల నుంచి ఖాళీగా యున్నది. ఇప్పుడైనా గవర్నమెంటు దానికి ఫండ్స్ ప్రొవైడ్ చేసి ఆ బిల్డింగ్ పూర్తి చేస్తే మంచిది. It can be utilized for Government offices. There are many Government offices in rented buildings అది ఏదైనా గవర్నమెంటు కన్‌సిడర్ చేస్తున్నదా?

శ్రీ టి. రామస్వామి :— డబ్బు లోటు లేదు. 46,000 ఎస్టిమేట్ చేసినారు. 28 వేల గ్రాంట్, 21 వేయి అప్పు యివ్వడం జరిగింది. డబ్బు లేక కాదు. ఆ కంట్రాక్టర్ తీసుకొని అంతవరకు చేసి అతను మానివేశాడు. మేము ఎక్జిక్యూటివ్ యింజనీర్‌కు యిన్‌స్ట్రక్షన్ కూడ యిచ్చాము. ఆ కంట్రాక్టు కాన్‌సిల్ చేసి డిపార్టుమెంటల్‌గానైనా పూర్తి చేయవలసిందని. ఇది హైస్కూల్ బిల్డింగ్ కావాలని జిల్లా పరిషత్ వారు అడిగినారు. నాగార్జునసాగర్ కెనాల్స్ వారు అడిగినారు. ఫస్టు ప్రిఫరెన్స్ జిల్లా పరిషత్‌కు యివ్వాలి వారు ఒప్పుకొనేట్లయితే ఈ బాకీ తీర్చడానికి వారికి యిస్తాము. లేకపోతే వీరికి యిస్తాము.

శ్రీ జి. వెంకటరెడ్డి :— ఇప్పుడు కొన్ని పంచాయతి సమితి హెడ్‌క్వార్టర్స్‌కు బిల్డింగ్స్ లేవు. ఏదైనా ప్రభుత్వం ఆలోచించి పంచాయతి సమితి బిల్డింగ్ కట్టడానికి ఈ సంవత్సరంలో ఏదైనా ఫండ్స్ అలాట్ చేసి కార్యక్రమం చేపడతారా?

శ్రీ టి. రామస్వామి :— ఈ సంవత్సరం ఏమి ఫండ్స్ ఉన్నట్లు లేదు. పంచాయితి సమితి బిల్డింగ్స్ నిమిత్తం.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :— 62–63లో ఈ బిల్డింగ్ ప్రారంభించారు. ఆ బిల్డింగ్ కట్టినది అయినా యింతవరకు సరిగా ఉన్నదా? లేకపోతే కట్టినదానిలో ఏమైనా పడిపోయిందా?

శ్రీ టి. రామస్వామి :— కట్టినది బాగానే యున్నది. దాని విషయంలో కాదు. ఈ కంట్రాక్టరు శ్రద్ధ తీసుకొని కట్టడం లేదు అందుచేత అది కాన్సిల్ చేయమని వ్రాశాము.

శ్రీ ప్రగడ కోటయ్య :— కంట్రాక్టరు శ్రద్ధ తీసుకొని కట్టడం లేదు అంటున్నారు. మొట్టమొదట ఒక అగ్రిమెంట్ యుంటుంది. ఆ అగ్రిమెంట్ ప్రకారం కంట్రాక్టరు

ఎప్పుడో ప్రారంభించినటువంటి పనిని మధ్యలో నిలిపి వేస్తే తీసుకొన్న చర్య ఏమిటి ? ఆ కంట్రాక్టర్‌కు మామూలుగా ఎంత బిల్స్ పే చేశారు. యాక్చుయల్‌గా వర్క్ ఎంత అయింది ? అగ్రిమెంట్ ప్రకారం ఎందుకు యాక్షన్ తీసుకోలేదు.

శ్రీ టి. రామస్వామి :— ఈ కంట్రాక్టర్ పంచాయతి ప్రెసిడెంట్. సర్‌పంచి. అతనికి 20,652 రూపాయలను పే చేసినారు. ఆయన ఏమి శ్రద్ధ తీసుకోవడం లేదు. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు వ్రాస్తే బి.డి.ఒ. కంట్రాక్టు ఎంటర్ అయినాడు. ఆయనతో చెప్పినాను. కాన్సిల్ చేయమని, లేకపోతే డిపార్టుమెంటల్‌గా కంప్లిట్ చేస్తామని వారు వ్రాశారు.

డా. టి. ఎస్. మూర్తి (వరంగల్) :— ఈ కంట్రాక్టరు పంచాయితి సర్‌పంచ్ వారిమీద అనేకమైన సర్‌చార్జి నోటీసులు అవి యివి ఉండగా కూడ వారిమీద ఏమి చర్య తీసుకొన్నారు ? ఈ విధంగా వారు కంట్రాక్టు చేయకపోవడం, అంతకుముందు నుంచి వారిమీద సర్‌చార్జి నోటీసులు ఉండడం నాలుగు సంవత్సరాల నుంచి జరుగుతున్నది గదా ? వారిమీద ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ టి. రామస్వామి :— ఆ సర్‌చార్జి సంగతి వేరే ప్రశ్న వేస్తే చెపుతాను. ఈ బిల్డింగ్ కట్టడంలో ఆయన చేసినటువంటిది యిది.

ABOLITION OF THE SECONDARY GRADE TEACHERS TRAINING COURSE

246—

*712 (2356) Sarvasri S. Vemayya (Sarvepally) and P. O. Satyanarayana Raju (Yemmiganoor): Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there are any proposals with the Government to abolish temporarily secondary grade teachers training course now in the State; and

(b) if so, the reasons therefor ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :—
(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు) :— ప్రశ్న వేసినది కన్సిడర్ చేయమని కాదు. కన్సిడర్ చేస్తారనే భయంతో ఆ విధంగా అబాలిష్ చేయవద్దనే విషయం దృష్టిలో పెట్టుకొని ప్రశ్న వేశాము.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఎబాలిష్ చేస్తున్నారా అని అడిగినారు. అబాలిష్ చేసే ప్రపోజల్ యిప్పుడు లేదు, కాని దీని తరువాత వచ్చే ప్రశ్నకు యిచ్చిన సమాధానంవల్ల తెలుస్తుంది. దీనిని గురించి పునర్విచారణ చేయాలి, పునః పరిశీలన చేయాలనే పరిస్థితి ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వి. కె. రావు (కాకినాడ) :— దానిని గురించి పునః పరిశీలన ఏమిటి అబాలిష్ చేస్తున్నారా లేదా అని అడిగారు, లేదు. ఇంక దానిని గురించి పునః పరిశీలన ఏమిటి ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ రెండు ప్రశ్నలు ఒకేసారి తీసుకుంటే—బాగుంటుంది. It Should be clear.

### UNEMPLOYMENT OF TRAINED TEACHERS

247 –

* 662 (2087) Q.—Sarvasri S. Vemayya and M. Venkatarami Naidu (Parvathipuram): —Will the hon. Minister for Education be pleased to state:

(a) is it a fact that a number of qualified trained people for teaching profession B. Ed., Secondary Grade and Higher Grade are unemployed; and

(b) if true; has the Government any proposals under consideration for employing all of them?

Sri P. V. Narasimha Rao:—(a) Yes, Sir. While it is not so true of the B. Ed., category; there are considerable members of Secondary Grade Trained Teachers unabsorbed.

(b) There are no specific schemes to absorb all un-employed persons. Depending upon Vacancies, persons are being recruited through District Selection Committees and Employment Exchanges.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—హైయ్యర్ గ్రేడ్ శిక్షణ కేంద్రాలు ఏవో కొద్దిగా ఉన్నాయి. హైయ్యర్ గ్రేడ్ శిక్షణ యివ్వడానికి (interruption) సెకండరి గ్రేడ్ యున్నది. అవి ఉంచుతాము అన్నారు. హైయ్యర్ గ్రేడ్ శిక్షణ కేంద్రాలు కావాలి. ఎస్. ఎస్. ఎల్. సి. పోయినవారు, థర్డ్ ఫారమ్ వారు హరిజనులు, గిరిజనులు, యింకా పేదవాళ్ళు చదువుకోనటువంటి వాళ్లు చాల మంది ఉన్నారు. ఈ సంవత్సరం ప్రతి జిల్లాలో ఒకటి నెలకొల్పడానికి ప్రభుత్వం ఆలోచనలో యున్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—హైయ్యర్ గ్రేడ్‌కు యిప్పుడు ఉద్యోగం దొరకనే దొరకదు. అన్నిటికన్న అట్టడుగన ఉన్నటువంటి గ్రేడ్. ఎన్.జి.టి.టి. హైయ్యర్ గ్రేడ్ ఎప్పుడో వాళ్ళు దొరకనప్పుడు పెట్టుకొన్నాము. ఇది పాస్ అయిన వారు దాదాపు రెండువేల పైచిలుకు ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. ఇక హైయ్యర్ గ్రేడ్ శిక్షణ కేంద్రాలు ఎక్కువ ఓపెన్ చేయడం అనే సమస్య ఉద్భవించదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :—హైయ్యర్ గ్రేడ్ దాదాపు రెండు వేలమంది ఉన్నారన్నారు. సెకండరి గ్రేడ్స్ కూడ చాల మంది ఉంటారనుకుంటాను. అయితే వాళ్ళకు ఉద్యోగాలు రావడం కోసం— ఇదివరకు ప్రైమరి స్కూల్స్‌లో 1:20 వుండేది. దానివి 1:30 చేశారు. అలా చేయడం ద్వారా చాల మంది రిట్రెంచ్ అయ్యారు. అందుచేత పూర్వం ఉన్నట్లుగానే 1:20 వేయడం ద్వారా కొన్ని వేలమందిని అబ్‌జార్బ్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ ప్రతిపాదన ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఒక క్లాస్‌లో ఎంతమంది పిల్లలు ఉండాలనేది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు యివ్వడం అనేదానిమీద ఆధారపడి ఉండదు. యావరేజ్ అటెన్‌డెన్స్ పెట్టాము. మద్రాస్ స్టేట్‌లో యిదివరకు అదే ఉండినది. మధ్యన

దానిని మార్చి టోటల్ అడ్మిషన్స్ పెట్టారు. టోటల్ అడ్మిషన్స్ పెట్టడం రియలిస్టిక్‌గా లేదు అని యావరేజ్ అటెన్‌డెన్స్‌కు మార్చారు. ఇప్పుడు యావరేజ్ అటెన్‌డెన్స్ నడుస్తూయున్నది. I think if the Government considers that, it is educationally a sound principle to give right incentive. దీనికి దానికి సంబంధంలేదు. వేకెన్సీస్ వచ్చినకొద్ది వీరికి యివ్వడం జరుగుతుంది. ప్లాన్ స్కీమ్‌లో కొన్ని వేకెన్‌సీస్, కొంత స్ట్రెస్‌డెన్ చేయడం మొదలైన కార్యక్రమం ఉన్నది. దాని సందర్భంలో ఆలోచించవలసిందే గాని ఉపాధ్యాయులకు అవసరంగా ఉద్యోగాలు యివ్వడం అనే ఉద్దేశ్యంతో దీనిని మార్చడానికి వీలు ఉండదు.

Sri G. Sivaiah :—There are thousands of teachers who are trained and unemployed. Many institutions are training a number of candidates and sending. Why this unemployment problem is, it is not like any other department or sections in an Industries Department to increase. So in the present circumstances, what are the plans of the Government to employ all the trained teachers ?

Sri P. V. Narasimha Rao :—As I submitted, as and when vacancies arise, they will be absorbed.

Sri G. Sivaiah :—It is a general question to say ' as and when''. What are the specific plans ?)

Sri P. V. Narasimha Rao :—There are no specific schemes tailored for the requirement of unemployed people. But, in the Plan we have got certain proposals. according the original expectations, if it goes through, it is possible that we may upgrade some single-teacher schools as double-teacher schools. In that they will be absorbed and there will be certain strengthening of classes in certain institutions. They will again be absorbed like that. Because they are unemployed, we are not going to start schemes for them.

The question pertains to what is to be done in future with these institutions. That is why I submitted that in view of the very large number of unabsorbed and unemployed people, who are qualified, we have to regulate the inflow into these institutions for the purposes of training.

శ్రీ కె. గోవిందరావు :—ఇందాక, హయ్యర్ గ్రేడ్ టీచరు, ఎంప్లాయిడ్ గురించి చెప్పారు. సెకెండరీ గ్రేడ్ ట్రెయిన్ అన్‌ఎంప్లాయిడ్ సంఖ్య ఎంత మన రాష్ట్రంలో ?

Sri P. V. Narasimha Rao :—As on 1-1-1970 there are 8,140.

శ్రీ ప్రగడ కోటయ్య :—దీనిలో ఏదయినా—సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయడానికి ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం వారు ఆలోచిస్తారా ? అదేమంటే— పూర్వం ఎయిత్ స్టాండర్డ్‌లో సరాసరి చేరడానికి అవకాశం వున్నప్పుడు ప్రతి గ్రామంలోను వారు స్వంతంగా స్కూల్సు పెట్టుకుని, నిర్వహించుకుంటూ కొంత జీతం వసూలు చేసుకునే అలవాటు వుంది. ఇప్పుడు సరాసరి సిక్స్‌త్ క్లాస్‌లో చేరాలనే నిర్బంధం తొలగించి, ఎయిత్ స్టాండర్డులో చేరవచ్చునని చెబితే సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేసుకోడానికి వీలు కల్పిస్తే, కొంతవరకు యీ సమస్య పరిష్కారం కావడానికి అవకాశముంటుంది. అందుకు ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—దీనిని మనం ఆలోచించడానికి ఎందుకని అవకాశం లేదంటే—ఒకప్పుడు, ప్రభుత్వ పాఠశాలలు లేనప్పుడు, తెలంగాణా ఏరియాలోకూడా— [illegible] అని వుండేది. కొంత ప్రజలు యివ్వడం, కొంత ప్రభుత్వం యివ్వడం, తద్వారా అవి నడుస్తూ వుండడం జరిగేది. ఇప్పుడు మనం ప్రతిచోటా స్కూల్సు పెట్టాము. మన స్కూల్సు వున్నప్పుడు మళ్ళీ ప్రైవేట్ స్కూల్సును ప్రోత్సహించడమెందుకు? మనమన్నా మానుకొని వారికి అవకాశం యివ్వాలి, లేదా మనమే నడపాలి. ఇప్పుడు మనం నడుపుతున్నాం. ఆ అవసరాలను ఇప్పుడు మనం తీర్చుతున్నాం. అందువలన, యిది ఫీజుబుల్‌గా కనిపించడం లేదు.

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :—మా జిల్లాలో గ్రేడ్–2 తెలుగు టీచర్సు కొరత వున్నది. క్వాలిఫైడ్ పీపుల్ లేక పోస్టుసు అలాగే వున్నాయి. అందులోకి యీ ట్రెయిన్డ్ టీచర్సును అప్పాయింట్ చేయడానికి పర్మిషన్ యిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—జనరల్‌గా తెలుగు ఉపాధ్యాయుల కొరత వున్నట్లు తెలుసు. అడిగినచోట పర్మిషన్ యివ్వడం, యస్. జి. బిటిస్ తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న విషయం నాకు తెలుసు.

శ్రీ ఎ. భాస్కరరావు :—ప్రస్తుతం ఎక్కడయినా ఖాళీలు ఏర్పడితే సెకెండరీగ్రేడ్ టీచర్సుకు మాత్రమే ఉద్యోగాలు లభిస్తున్నాయి. హయ్యర్ గ్రేడ్ ట్రెయిన్డ్ పీపుల్ అనేకమంది వున్నారు. వారిని సెకెండరీ గ్రేడ్‌గా మార్చడానికి ఏదయినా షార్టుటర్మ్ కోర్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—అదిప్పుడు వున్నది.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :—ఈ అన్‌ఎంప్లాయిడ్‌లో కూడా—మూడు, నాలుగు సంవత్సరాలు పని చేసి, సెలెక్టు కాకుండా పోయినవారు ఊస్టు అవుతున్నారు. అందువలన, ఆ సంఖ్యతో కూడా కలిపి చూడడంవలన, యీ అన్ ఎంప్లాయిడ్ సంఖ్య యిక్కడ మనకు ఎక్కువగా కనబడుతున్నది. అందువలన, ఆ సెలెక్షన్స్‌లో వుండే లోపాలను కూడా మార్చడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—దానివలన, యీ సంఖ్య ఎక్కువగా కనబడుతున్నట్లుగా నాకు అనిపించడం లేదు. డి. యస్. సి వారికి కొన్ని అధికారాలు యిచ్చాము. వారు సెలెక్టు చేసిన వారికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి. వారు వచ్చిన తరువాత, టెంపొరరీగా వున్నవారు ఊస్టు అవుతారు. ఇప్పుడు యీ ఎనిమిదివేల చిల్లర వున్నవారు—దీంట్లో. వారు చెప్పినది రిఫ్లెక్ట్ అవుతుందని నేను అనుకోవడం లేదు.

డాక్టర్ కె. నాగన్న (షాద్‌నగర్) :—జిల్లా సెలెక్షన్ కమిటీల గురించి మంత్రిగారు చెప్పారు—దాదాపు నాలుగు సంవత్సరాలైనది, వీరందరికీ ఉద్యోగాలు యిస్తామని, దరఖాస్తులు పెట్టుకోమని చెప్పి. వారు దరఖాస్తుల పెట్టుకుంటే, వారికి యింతవరకూ ఎటువంటి అవకాశం కల్పించలేదు, నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ. ప్రతి రోజూ వారు ఎవరో ఒక యం. ఎల్. ఎ వచ్చి, జిల్లాపరిషత్తు చుట్టు తిరుగుతున్నారు. అందువలన, కనీసం ఏదయినా ఒక డైరెక్షన్ జిల్లా పరిషత్తులకు యిచ్చి, వీరికి అవకాశాలు కల్పించేట్లు చూస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ ప్రశ్నను జిల్లాపరిషత్తు వారిని అడగాలి. వారివద్ద డి. యస్. సిలు వున్నాయి. వారికి పూర్తి అధికారాలు వున్నాయి. అందులో మన ప్రమేయం లేదు. వారికి కావలసిన వారిని వారికి వున్న ఉద్యోగాలకు వారే సెలెక్టు చేసుకుంటారు.

Mr. Speaker :—You are aware of the problem. 90% of the people are without any means of livelihood. సాధారణంగా మనవారు అంటూ వుంటారు — బ్రతకలేనివారు బడిపంతులు అవుతారని. ఇందులో 90 పర్సెంట్ వేరే జీవనాధారం లేనివారు వుంటారు. వీరిని ఏ విధంగా ఎబ్జార్బ్ చేస్తారనేది మంత్రిగారు ఆలోచించవలసిన విషయం. దీనిని గూర్చి తప్పక ఆలోచించవలసి వుంటుందని నేను మనవిజేస్తున్నాను.

Sri P. V. Narasimha Rao : –I have already submitted that only under the Plan, these people can be absorbed and more jobs could be created under the plan scheme.

Mr. Speaker :—How to absorb these 8,000 people. తోట రామస్వామిగారు యిక్కడ లేరనుకుంటాను. మూడు నాలుగు సంవత్సరాల సర్వీసు వున్నవారు–సెలెక్టు కాలేదనే కారణంతో, వారిని ఊస్టు చేశారు. అప్పటికి వారికి ఏజ్ బార్ అయిపోతుంది. వారు ఎక్కడికి పోవాలి? వారికి ఉద్యోగాలు కల్పించే విషయం ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. These are practical cases of which we all of us know. అప్పటికి వారికి ఏజ్ బార్ అయిపోతుంది. నాలుగయిదు సంవత్సరాల టెంపొరరీ సర్వీసు వున్నప్పటికి కూడా–వారిని తీసివేస్తున్నారు. On the grounds, he is not selected by Z. P. Selection Committee, he will be ousted. What happens? Please consider about it. Government has to any how tackle the problem.

డాక్టర్ టి. యస్. మూర్తి :— తమరు చెప్పినట్లుగా, టెంపొరరీగా రెండు సంవత్సరాలు పనిచేసిన టీచర్‌ను డి. యస్. సి సెలెక్టు చేయకుండా తీసివేస్తే, మేము అప్పీలు యిచ్చాము యిక్కడ. వెంటనే 15 రోజులలో జవాబు యివ్వవలసినదిగా కోరితే, మూడు నెలల తరువాత, 'నో' అని ఏవో జి. ఒ లు కోట్‌చేసి వ్రాసి పంపించేశారు. వరంగల్లు జిల్లా పరిషత్తు విషయం. ఇక్కడ ఫ్లోర్‌లో ఒక సంవత్సరం పనిచేసినా తప్పనిసరిగా యిస్తామని ఎస్యూరెన్స్ యిచ్చినా...

శ్రీ పి.వి. నరసింహారావు :— మేము యిప్పటికీ ప్రయత్నిస్తున్నాం–హార్డుషిప్స్ రాకుండా వుండడానికి. డాక్టర్ గారినే చెప్పమనండి. డాక్టర్సు పరిస్థితి కూడా ఎట్లా వున్నదో....టెంపొరరీగా పనిచేసిన తరువాత....పర్మనెంట్ కాండిడేట్స్ వస్తే ....

డాక్టర్ టి. యస్. మూర్తి :— అన్యాయంగా ఊస్ట్ చేయవద్దని మేము చెబుతున్నాం.

శ్రీ పి. వి. నరసింహారావు :— టెంపొరరీ అప్పాయింట్‌మెంట్‌లో మనం ఏమిచేస్తాం. పర్మనెంట్ వాడు, సెలెక్టు అయివచ్చిన వాడు, వున్నప్పుడు, వాడువస్తే టెంపొరరీ వాడు ఊస్టు కావడమనేది అనాదిగా వస్తున్నదే.

Mr. Speaker :—The cases of professional people like the medical people are quite different. డాక్టర్స్ విషయం వేరు. ఉద్యోగం వచ్చినా, రాకపోయినా ప్రైవేట్ ప్రాక్టీస్ పెట్టుకుని అయినా బ్రతకడానికి అవకాశముంటుంది. ఇతరుల విషయం అట్లాకాదు.

శ్రీ పి. వి. నరసింహారావు :— ఉన్న బాక్‌లాగ్ గురించి చెప్పాను. I cannot see what practical steps can be taken. We have given powers to the Zilla Parishads. If it is suggested that the powers are not properly being utilised that is different. We can go into it. But having given the powers of appointment to Zilla Parishads, what else to be State Government can do ?

Mr. Speaker :—That apart the question is how to absorb those unemployed people ?

(Many members rose)

Mr. Speaker :—I suggest one thing. The Education Demand is coming up very soon i.e., on 11th. You can discuss. Now I have no time:

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :— ఈ సమస్య గత అసెంబ్లీలో కూడా వచ్చింది. పంచాయతీరాజ్ మంత్రిగారు, యిట్లా సర్వీసులోవున్నవారిని తీసేయకుండా యాక్టును మారుస్తామని, తమరు కోరినప్పుడు హామీ యిచ్చారు. సర్వీసులో చేరడానికి— ఎలిజిబిలిటీ టు టీచ్ అన్నట్లుగా— గవర్నమెంటువారు సర్టిఫికేటు ఇస్తున్నారు. కాని, నాలుగైదేండ్ల సీనియారిటీవున్నా వీరికి ఉద్యోగం దొరకకుండా, పైవారికిదగ్గరగా వుండే వారైతే అప్పుడే ట్రయినింగయి వచ్చినవారికి దొరుకుతోంది. అట్లా కాకుండా సీనియారిటీ చూచి ఉద్యోగాలిచ్చే ఏర్పాటు చేస్తారా ?

Sri P. V. Narasimha Rao :- This is obviously connected with the managements, namely Panchayat Raj. I can only say that there is a backlog of 8,000 and odd S.G.T.Ts. Now the question is as and how are we going to absorb them? It is only under the IV Plan these people can be absorbed. Another thing which we have to do is that in future, there should be no further rate of growth of these people at the alarming rate as we have now. That we will see.

శ్రీ కె. కృష్ణమూర్తి (హరిశ్చంద్రపురం) :— హయ్యర్ గ్రేడ్, సెకండరీ గ్రేడ్, బి. ఇడి — వీరికి ఉద్యోగాల విషయం బర్నింగ్ ప్రాబ్లెమ్‌గా వుంది. శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి యీ నిరుద్యోగం కారణంగా నక్సలైటుల కార్యకలాపాలలో చేరడం జరుగుతోంది. దీనిని గురించి ప్రభుత్వం యీ నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— నిరుద్యోగం వల్ల నక్సలైటు ఉద్యమం వచ్చిందో ఎంప్లాయిడ్ వారివల్ల వచ్చిందో చెప్పడం కష్టం. దానికి దీనికి అవినాభావ సంబంధం ఏమీలేదు. ఈనాడు కొంతమంది నిరుద్యోగులున్నారు. వారిని ఎబ్జార్బ్ చేయడానికి ప్లాన్ స్కీములలోనే సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :— 65-66, 66-67 సంవత్సరాలలో పాసయినవారికి సర్వీసులో వున్నవారికి ఉద్యోగాలు రాలేదు. 69లో పాసైన వారిని తీసుకున్నారు. మరి యీ నాలుగు సంవత్సరాలనుంచీ వున్నవారి సర్వీసు గతి

ఏమిటి ? దీనిని గురించి నేను పంచాయతిరాజ్ సెక్రటరీగారికి గత నెలలోనూ, మొన్న 18వ తేదీన కూడా మెమొరాండములు యిచ్చాను. మరి వారి జీవితాలు నాశనం కావలసిందేనా ? అసలు వారి సంగతి ఏమిటి ?

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :— టీచరు–ప్యూపిల్స్ రేషియో 1 : 15 ఉన్నది. దానిని 1 : 20 చేస్తే టీచర్సు అందరినీ ఎబ్జార్బ్ చేయడానికి వీలుంటుందేమో చూస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— దానికి యిదివరకే సమాధానం చెప్పాను.

శ్రీ ప్రగడ కోటయ్య :— క్రితం సమావేశములో యీ విషయమై దీర్ఘమైన చర్చ వచ్చినప్పుడు కొత్తగా వచ్చినవారికి సెలెక్షను యిచ్చి, అంతకుక్రితం జిల్లా పరిషత్తులలో పని చేస్తున్నవారిని ఊస్టు చేస్తున్నారని చెప్పినప్పుడు తమరు సర్వీసులోవున్న వారిని ఊస్టు చేయకుండా, క్రొత్తగా వచ్చినవారిని క్రొత్తగా వేకెన్సీస్‌వుంటే వేసుకోవాలని చెప్పినప్పుడు దీనికి సంబంధించిన మంత్రిగారు హామీకూడా యిచ్చారు. హామీ యిచ్చిన తరువాత అమలు చేయలేని దుస్థితిలో వున్నదా ప్రభుత్వం ?

Mr. Speaker :- Please put a Short Notice Question to the Panchayat Raj Minister. You will get the information.

శ్రీ ఆర్. మహానంద :— మంత్రిగారు సెకండరీ గ్రేడును గురించి చెప్పారు. బి. ఇడిస్‌లో డెర్త్ ఆఫ్ హాండ్స్ లేదంటారు, డాక్టరులకైతే నిరుద్యోగ సమస్యవున్నా కూడా వారు ఎవరి చేయి పట్టుకున్నా 5 రూ. వస్తుంది. ప్రభుత్వం యీ ట్రయిన్డు వారికి ఉద్యోగాలివ్వలేకపోతే వారు ప్రయివేటుగా స్కూల్సు పెట్టుకొని నడుపుకోడానికి రికగ్నిషను అయినా యిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఆ పరిస్థితిలేదు. ఇప్పుడు ఆ కాలంపోయింది. In a very big way, according to the directive principles of the Constitution, we are taking all steps and it is not possible for us to encourage private schools at that level.

శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (వెంకటగిరి) :— బి. ఇడీలను అప్పర్ ప్రైమరీ స్కూల్సులో హెడ్ మాస్టరులుగా వేయాలని ఉన్నదా ? ఆ విషయమై శ్రద్ధ తీసుకుంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— జూనియరు కాలేజెస్ వచ్చిన తరువాత వున్న హయ్యర్ సెకండరీ స్కూల్సు డౌన్ గ్రేడ్ అయి వట్టి హైస్కూల్సు అయినప్పుడు కావలసిన బి. ఇడీస్—అసిస్టెంట్సు దొరుకుతున్నారు. వారిని అప్పర్ ప్రైమరీ స్కూల్సుకు వేయాలని చెప్పాము. కొన్నిచోట్ల అప్పుడు దొరకలేదు కాబట్టి లేరు. ఒకటి రెండు సంవత్సరాల లోపల ఏ గ్రేడువారు ఎక్కడ వుండాలో అక్కడ వుండడం జరుగుతుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీ బి. హెచ్. విజయకుమారరాజు (భీమవరం) :— రెండు మూడు సంవత్సరాలు ఉద్యోగం చేసిన తరువాత సెలెక్షను చేయకుండా వారిని ఊస్టు

చేస్తూన్నారంటున్నారు. డిస్ట్రిక్ట్ సెలెక్షను కమిటీలకు అటువంటివారికి ప్రిఫరెన్సు యివ్వవలసిందిగా చెబితే యీసమస్య పరిష్కారం అవుతుంది. ఇది అమలుచేయగలరా?

మిస్టర్ స్పీకర్ :— ఇది పంచాయతిరాజ్ మంత్రిగారిని అడగాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఈ టీచర్సును అప్పాయింటు చేసేటప్పుడు పంచాయతీరాజ్‌వారు — జిల్లా పరిషత్తులవారు ఆలోచించాలికదా. మూడు నాలుగేండ్లు వారినుంచి సర్వీసు తీసుకొని వారిని ఊస్టు చేసేస్తే వారు ఏమైపోతారు. అప్పటికి వారికి ఏజ్ దాటిపోతుంది, వేరే పని దొరకదు. అన్ని తాలూకాలలోనూ యీ పరిస్థితి వున్నది కాబట్టి, దీనిమీద ప్రభుత్వం తీసుకొనే నిర్ణయం ఏమిటి ?

Mr. Speaker :—I asked him to put a Short Notice Question to the Panchayat Raj Minister.

శ్రీ డి. గోవిందదాస్ (ఆలూరు) :—ప్రస్తుతం బి. ఇడి. చదువుకున్నవారికి ఉద్యోగం లేదంటారు, ప్రయివేటుగా పెట్టుకుందామంటే రికగ్నిషను లేదంటారు. అమ్మ పెట్టదు; అడుక్కు తినకూడదు అంటే వారి గతి ఏమికావాలి ?

శ్రీ ఆర్. మహానంద :—6వ తరగతి వరకు అయినా అవకాశం యిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఒక గ్రామంలో వందమంది పిల్లలు వుంటే ఉపాధ్యాయులు ఎంతమంది అవసరం అనేది తెలుస్తుంది కదా. It is a fixed number. Whether they are in the Government or in the private management, the number will not change. అది పెంచే పరిస్థితి లేదు కదా ?

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—గత అనుభవం చూస్తే యీ విద్యావిధానంలో అవకతవకలకు కారణం యివి పంచాయతిరాజ్ సంస్థల అధీనంలో వుండడమేననేది ప్రధానంగా కనుపిస్తోంది. అందుచేత యీ పంచాయతిరాజ్ సంస్థలనుంచి యీ విద్యా విధానాన్ని రద్దుచేసి, పూర్తిగా ఎడ్యుకేషను డిపార్టుమెంటు కంట్రోలులోనే విద్య నడిపితే బాగుంటుందనుకుంటున్నాము. ఈ ప్రతిపాదన మంత్రిగారు అంగీకరిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ప్రభుత్వం అట్లా అనుకోవడం లేదు.

### DIRECTORATE FOR NATIONALISED TEXT BOOKS

248 —

* 629 (2018) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the Hon. Minister for Education be pleased to state :

whether there is any proposal before the Government to create a Directorate for publication and distribution of nationalised text books ?

Sri P. V. Narasimha Rao :—No Sir.

### SUPPLY OF FERTILISERS TO THE D. C. M. S., KARIMNAGAR

249—

* 841 (1725-O) Q.—Sri Ch. Rajeswara Rao :—Will the Hon. Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the State Government has stopped the supply of fertilisers to the District Co-operative Marketing Society of Karimnagar which is the agency for the supply;

(b) if so, what are the reasons therefor; and

(c) will the Government release the fertilisers for Karimnagar district through any other agency immediately to cater to the pressing needs of the agriculturists of Karimnagar?

The Minister for Agriculture (Sri Kakani Venkata Ratnam):— (a) & (b) An amount of Rs. 30.52 lakhs under sale proceeds of fertilisers and other items was due to Government from District Co-operative Marketing Society, Karimnagar as on 29-4-69 and in spite of repeated endeavours by the department it failed to repay the amount. Hence in the first week of July, 1969 instructions were issued for stoppage of supplies to the District Co-operative Marketing Society, Karimnagar until the arrear amount due to Government are cleared by it.

(c) As the District Co-operative Marketing Society paid an amount of Rs. 23.00 lakhs in August and September, 1969, Government reconsidered the matter and issued orders on 21-10-69 restoring supplies to the District Co-operative Marketing Society Karimnagar. The District Co-operative Marketing Society was having adequate stock of 11378 M. Ts. as on 15-12-69 for distribution.

ఎ. & బి. కరీంనగర్ జిల్లా, కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ 29-4-69 నాటికి సుమారు 30.52 లక్షలు ఎరువుల అమ్మకానికి ప్రభుత్వానికి చెల్లించవలసి ఉంది. ఎన్ని ప్రయత్నములు చేసినను ఆ మొత్తం చెల్లించబడలేదు. అందువల్ల 1969 వ సంవత్సరం జులై మొదటి వారంలో ఎరువుల సరఫరా ఆ సొసైటీకి ప్రభుత్వానికి చెల్లింపవలసిన బాకి జమ కట్టనంతవరకు నిలిపివేయవలసిందిగా ఆదేశము ఇవ్వబడింది.

సి. కరీంనగర్ జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ 1969 ఆగష్టు, సెప్టెంబరు మాసములలో 23 లక్షలు చెల్లించినందున ప్రభుత్వం పునఃపరిశీలన చేసి 21-10-69 వ తేదీన తిరిగి ఆ సొసైటీ వారికి ఎరువులు సరఫరా చేస్తూ ఆర్డరు జారీ చేసినది. 15-12-69 నాటికి ఆ సొసైటీ 11,378 మెట్రిక్ టన్నులు అవసరమైన సరుకును నిలువకలిగి ఉన్నది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— 30 లక్షల పైచిలుకు బాకీ ఉండడం, వారికి సప్లయి నిలుపుదల చేయడం, తరువాత బాకీ చెల్లించడం, తరువాత తిరిగి వారికి సరఫరా చేయడానికి అవకాశం ఇవ్వడం జరిగింది. వారికి బాకీ ఉన్నది ఎంత ? చెల్లించినారా ? ఇప్పటి పరిస్థితి ఏమిటి ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— ఈ రోజు వరకు 10 లక్షల వరకు బాకీ ఉంది.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాదు) :— మిగతా జిల్లాలలో ఎక్కడెక్కడ ఎంత బాకీ ఉన్నదో చెబుతారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :— ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ పి. నరసింగరావు :—వారి సమాధానం సరిగా లేదు. 30 లక్షలు క్రెడిట్ కం లోన్ బేసిస్ మీద ఇచ్చారు. దానిపై బాకీ వారు వరుసగా కడుతూనే ఉన్నారు. మూడు రోజుల క్రితం మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో సొసైటీలలో ఏవి లాభం పొందారో లిస్టు ఇచ్చారు. అందులో కరీంనగర్ సొసైటీకి ఎక్కువ లాభం వచ్చింది. కేవలం రాజకీయ కారణాలవల్ల, ఆ సొసైటీకి అధ్యక్షుడు, ఇతరులు ప్రజాసమితితోను తెలంగాణా ఉద్యమంతోను సంబంధం ఉన్నందువల్ల ఈ విధంగా చేస్తారని అర్థం అవుతుంది. ఆ సొసైటీ స్థాపించబడినప్పటినుంచి సభ్యునిగా ఉన్నాను. వారి సమాధానం సరియైనది కాదు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—గౌరవ సభ్యులు చెప్పిన దానిలో ఏ మాత్రం నిజం లేదు. నేరారోపణ తేలికగా చేయడం, రికార్డులేకుండా చేయడం న్యాయం కాదు. 30 లక్షలు బాకీ ఉంటే ఎరువులు ఇవ్వము అనే వరకు బాకీ కట్టలేదు. అప్పుడు 23 లక్షలు కట్టారు. కలెక్టరు ఎంక్వైరీ చేశాడు. రిజిస్ట్రారు ఎంక్వైరీ చేసాడు. రిపోర్టు వచ్చింది. అప్పుడుకూడా కట్టకపోతే ఎరువులు ఆపడం జరిగింది. డబ్బు దుర్వినియోగం జరుగుతున్నట్లు కలెక్టరు రిపోర్టులో ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఎరువుల సప్లయి ఆపుచేసి అగ్రికల్చరు డిపార్టుమెంటు వారు ప్రవేటు ఏజెన్సీస్‌కు ఇచ్చారు. అప్పుడు డబ్బు తెచ్చికట్టారు. అందులో మెంబర్సుగా ఉన్నామనే వారు ఇతరుల మీద తేలికగా నింద వేయడానికి ప్రయత్నం చేయకూడదు. రాజకీయ కారణాలున్నాయనడంలో ఏ మాత్రం నిజం లేదు.

శ్రీ పి. నరసింగరావు :—డిప్యూటీ రిజిష్ట్రారు, కలెక్టరు ఎంక్వైరీ చేస్తారు అన్నారు. వారు పాయింటౌట్ చేసిన డిఫెక్ట్సు ఏమిటో చెబుతారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం :—టేబులుపై పెట్టవలసిన అవసరం లేదు. కలెక్టరుగారి రిపోర్టు చదవాలంటే చదువుతాను, కొంచెం టైం పడుతుంది.

Mr. Speaker :—There is no time.

### R. T. C. Bus Depot at Sullurpet

250—

*1109 Q.—Sri K. Muniswamy (Satyavedu) :—Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether there is any proposal with the Government to open a R.T.C. Bus Depot at Sullurpet, Nellore district and extend the R. T. C. Bus now being run from Hyderabad to Nellore up to Sullurpet ;

(b) if so, from when ; and

(c) if not, the reasons therefor ?

The Minister for Transport (Dr. M.N. Lakshminarasayya) :—
(a) No Sir.

(b) Does not arise.

(c) It is not possible to extend the Hyderabad-Nellore Service to Sullurpet in the absence of a maintenance and traffic depot at that place.

Sri G. Siviah :—Not only this. There are many places without R.T.C. Routes in Rayalaseema area. Whether Government at least run buses on major routes by R.T. Corporation ?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—లాంగ్ రూట్స్ ఫేజ్‌డ్ ప్రోగ్రాంలో తీసుకుంటున్నాం.

Sri G. Siviah :—You have constructed many workshops at Tirupati, Chittoor and other places. What is the amount you spent for those things ? How many buses you are running their. You have spent huge sums for those things whereas you have got a very few buses running in loss. Could you reconsider on this basis and put number of buses in Chittoor and other districts ?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఆ ఉద్దేశంతోనే డిపోలు పెట్టినాము.

శ్రీ జి. శివయ్య :—డిపోలు కట్టినారు. కాని తగినన్ని బస్సులు వేయడంలేదు. You are spending a lot on bus depots but you are not Putting sufficient number of buses there.

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఫేజ్‌డ్ ప్రోగ్రాంలో ఎక్కువ చేయాలని దృష్టితోనే చేసాము.

Sri G. Siviah :—I am not getting the answer. They have constructed number of bus depots but they are not running buses. ఎప్పుడు చేస్తారంటే చెప్పరేమి—20 సంవత్సరాలా, 30 సంవత్సరాలా ?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :—ట్రాఫిక్ బట్టి చేస్తుంటాము.

Sri G. Siviah :—I have to stand for hours together at Tirupati to get a seat in the bus.

### New Bus Routes in Chittoor District

251—

* 88 (2195) Q.—Sri T. C. Rajan :—Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether there are any proposals to sanction new routes in Chittoor district in the year 1969-70 ;

(b) if so the details thereof; and

(c) is there any proposal to start R.T.C. Bus Route between Tirupathi and Salem and if so, when ?

Dr. M. N Lakshminarasayya :—(a) Yes, Sir.

(b) There are 69 proposals for sanction of new routes and 62 proposals for grant of permits pending consideration of the R. T. A. in Chittoor District.

(c) The matter is under correspondence with the Government of Tamilnadu.

శ్రీ టి. సి. రాజన్ :— ఇతర రాష్ట్రాలతో మన ప్రభుత్వం జరిపే ఉత్తర ప్రత్యుత్తరాల వల్ల వారి బస్సులే మనకు ఎక్కువగా వస్తున్నాయి కాని మన బస్సులు అక్కడకు తక్కువగా వెడుతున్నాయి. దీనివల్ల మన ఆపరేటర్సు ఎక్కువగా నష్టపోతున్నారు. గత పర్యాయం ఇతర రాష్ట్రాలతో సమావేశం జరిపి నిర్దుష్టమైన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఇంతవరకు జరుగలేదు. ఆలోచన చేస్తారా? తిరుపతికి వెళ్ళే ప్రతి లాంగ్‌రూటు బస్సు పైకి వెళ్ళడానికి పర్మిషను ఇప్పిస్తామని అన్నారు. అన్ని బస్సులు పైకి పోయే ఏర్పాట్లు చేస్తారా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— అటువంటి ఆలోచన లేదు. టి. టి. డి. వారు వాటిని రన్ చేస్తున్నారు.

Sri G.Siviah:—There are many bus routes which have not been sanctioned from Tirupati to Arkonam and other routes in Chittoor District which have been stayed by the High Court from many years. What are the steps taken by the Government to vacate the stay?

డా. ఎమ్.ఎన్. లక్ష్మీనరసయ్య:— హైకోర్టు స్టే చేసినప్పుడు కంటెస్టు చేస్తారు. తరువాత యాక్షన్ తీసుకుంటారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— నేషనలైజ్ కాని జిల్లాలలో కూడా ఆర్. టి. సి. వారు బస్సులు వేస్తున్నారు. ఈ విధంగా వేయడంలో కనీసం ఎన్ని కిలోమీటర్లు లోపల ఉన్న రూట్సు తీసుకోవాలనే క్రైటీరియా ఏమైనా ఉందా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— 160 కిలోమీటర్లు మీదనే తీసుకోవాలనే క్రైటీరియా ఉంది.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :— 2–3 రోజుల క్రితం పత్రికలలో ఆర్. టి. సి. బస్సులు క్రొత్తవి కొనడం కాని ఎక్స్‌పాన్షన్ చేయడం కాని జరుగదని వార్తలు వచ్చాయి. అది వాస్తవమేనా? పాసింజెర్లు ఎక్కువైనా బస్సులు ఉండవనా అర్థం?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— జిల్లా వైజ్ నేషనలైజేషను ఎక్స్‌పాన్షను ఉండదు అన్నాము కాని లాంగ్ రూట్సు ఉన్నాయి.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం) :— రాజధాని నుంచి శ్రీకాకుళం, విశాఖ పట్నం నేరుగా బస్సు లేదు. ఈ విషయమై అనేక పర్యాయాలు ప్రభుత్వానికి రిప్రెజెంట్ చేసాం. నేరుగా శ్రీకాకుళం వరకు ఆర్.టి.సి. బస్సు ఏర్పాటు చేస్తారా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఆలోచన చేస్తాము.

శ్రీ పి. గున్నయ్య :— శ్రీకాకుళం జిల్లాలో బస్సు డిపోలకై 15–20 ఎకరాలు స్థలం రైతులనుంచి తీసుకున్నారు. తిరిగి రైతులకు ఇచ్చివేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారని చాలా మంది చెబుతున్నారు. అది నిజమేనా?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఇన్‌ఫర్మేషను లేదు.

INVESTING OF T.T.D. FUNDS IN IRON AND STEEL COMPANY

252—

*104 Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether it is a fact that T. T. Devasthanams funds were invested in Iron and Steel Co., shares during the years 1966-67 to 1968-69 ;

(b) if so, when was it done and the amount invested in each fi.m ; and

(c) whether the T.T. Devasthanams obtained prior permission from the Government to do so ?

The Minister for Endowments (Sri R. Ramalingaraju) :—(a) No, Sir.

(b) and (c) Do not arise.

APPOINTMENT OF OVERSEERS IN P. W. D.

253—

* 352 (2109) Q.—Sri N. Raghava Reddy (Nakrekal) :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that some of the Diploma holders have been appointed as overseers and others as supervisors in Public Works Department ; and

(b) if so, whether the Government will take steps to remove the disparity between the two persons having the same qualifications irrespective of the place where they are posted ?

The Minister for Irrigation (Sri R. Narapa Reddy) :—(a) Yes, Sir.

(b) Due to limited chances of diploma holders to get appointed as Supervisors, it will be a great relief to them if they are provided employment as Overseers at least. There is, therefore, no question of disparity shown to persons having the same qualifications. Persons with same qualification cannot always have same jobs.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, క్వాలిఫికేషన్సులో సూపర్ వైజర్సుకి, ఓవర్‌సీయర్సుకి తేడా లేనప్పుడు వారిద్దరికి జీతాలు ఒకే విధముగా ఉండేటట్లు చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—సాధ్యం కాదు.

డా. టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్) :—ఎమాల్యుమెంట్సులో తేడా ఏ మాత్రం ఉంటుంది? బ్రిడ్జబుల్ తేడా అయితే Why not they be merged as suggested by the Hon. Member.

శ్రీ ఆర్. నారపరెడ్డి :—జీతంలో తేడా ఉంది.

డా. టి. వి. యస్. చలపతిరావు :—ఆ యిన్ఫర్మేషను లేదు.

శ్రీ కె. గోవిందరావు :—ఓవర్‌సీయర్ చేసే పనికి సూపర్‌వైజర్ చేసేపనికి నిజంగా తేడా ఉందా? తేడా లేకపోతే జీతంలో తేడా ఎట్లా వచ్చింది.

శ్రీ ఆర్. నారపరెడ్డి :—తేడా లేకపోవడం అనేది లేదు. ఒక్కొక్కప్పుడు వారికిచ్చే పనులు డ్రాఫ్ట్స్‌మన్ పని చేస్తారు. ట్రేసర్సుగా చేస్తారు. మామూలుగా సూపర్‌వైజర్సు, ఓవర్ సీయర్స్ ఒకేపని చేసే పరిస్థితులున్నాయి. వేరు వేరు పనులు చేసే పరిస్థితులు కూడా ఉన్నాయి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఓవర్‌సీయర్, సూపర్‌వైజర్స్‌లో ఎవరు గొప్ప?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—సూపర్‌వైజర్సు.

శ్రీ జి. అచ్చన్న (సోంపేట) :— సూపర్‌వైజర్సు, ఓవర్ సీయర్సులో తేడాలున్నాయంటున్నారు. టెక్నికల్ నాలెడ్జులో తేడా ఉందా? క్వాలిఫికేషన్సులో తేడా ఉందా? వారికిచ్చే పనులలో టెక్నికల్ తేడా ఉందా?

Sri R. Narapa Reddy :—Degree in Engineeiing - Civil or Mechanical. The Upper Subordinate or L. C. E. Diploma of College of Engineering. Guindy. or L. C. E. Diploma awarded by the Technical Diploma Examination Board. అది సూపర్‌వైజర్ క్వాలిఫికేషన్. ఓవర్‌సీయర్‌కి Degree in Engineering–Civil or Mechanical and Diploma in Engineering, Guindy. అనేది లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—కొంత మంది బి. ఇ. పాసయిన వారిని సూపర్‌వైజర్సుగా, డిప్లమా హోల్డర్సును ఓవర్‌సీయర్స్‌గా అప్పాయింట్ చేసే పరిస్థితి ఉంది. చాలా సార్లు రిప్రజెంటేషను చేయడం జరిగింది. ఎనామలీస్ చాలా ఉన్నాయి. అవి ప్రభుత్వ దృష్టికి వచ్చినవా? ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—బి. ఇ. క్వాలిఫికేషను ఉన్నవారిని జూనియర్ యింజనీర్స్ అని పిలుస్తారు.

శ్రీ ఆర్. మహానంద :—సూపర్‌వైజర్స్, ఓవర్‌సియర్స్ అనేటటువంటి వ్యత్యాసం మదరాసు గవర్నమెంటులో లేదు. ఇక్కడకూడా అమలుపరచడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—ప్రస్తుతం ఆ ఆలోచన లేదు.

శ్రీ వై. వెంకటరావు :—ఇన్‌వీల్డ్‌గా ఉన్న సెక్షన్సులో జూనియర్ యింజనీర్సును వేస్తే తప్ప ఎస్టిమేటువర్కు పూర్తికాదు. అందుచేత అటువంటి చోట జూనియర్ ఇంజనీర్స్‌ను వేస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—జనరలుగా సూపర్‌వైజరు ఉద్యోగాలలో కూడా బి. ఇ. లను వేస్తున్నారు. వారు జూనియర్ ఇంజనీర్స్ అని పిలవబడతారు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—మంత్రిగారు చెప్పినదానినిబట్టి పెద్ద తేడా లేదు. క్వాలిఫికేషన్స్‌లో గాని, చేసే పనిలో గాని. అందుచేత వీరి జీతాలు ఎక్కువ చేయడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—ప్రస్తుతం అలాంటి ఆలోచన ఏమీ లేదు.

## INCLUSION OF SEEPAGE AFFECTED LANDS IN THE TUNGABHADRA LOW LEVEL CANAL

254—

* 261 (1828) Q·—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that the proposals to include the seepage affected lands in the Tungabhadra Project Low Level Canal area are pending with the Government ;

(b) the stage at which the matter now stands ; and

(c) the total extent proposed for inclusion ?

Sri R. Narapa Reddy :—(a) & (b) There is a proposal, pending with the Collector, Tungabhadra Project, Kurnool, to include in wet ayacut under Tungabhadra Project Low Leval Canal such lands which are situated between the existing wet ayacut and natural drains-flowing near by and those that are inter-locked whithin the wet ayacut or between the wet ayacut and irrigation channels and are affected by seepage.

(c) 2,104-00 acres.

## POWER GENERATION AT NAGARJUNA SAGAR DAM

255—

* 423 Q·—Sri B. Niranjan Rao (Malleswaram): Will the hon. Minister for Power be pleased to state:

(a) the stage at which the generation of power at Nagarjuna-sagar Dam stands at present ; and

(b) the reasons for the delay ?

The Minister for Power (Sri K. Krishnamurthy Naidu) :—(a) Apart from the embedded penstocs in the Nagarjunasagar Dam, certain related works and fabrication of some more penstocks required, no other works have been carried out till now.

(b) The Planning Commission has not so far communicated its clearence to the Nagarjunasagar Pumped Storage Hydro Electric Scheme.

శ్రీ బి. నిరంజనరావు :—ఇప్పుడు సీరియస్ పవరు ఫ్యామిన్ ఉందంటున్నారు కదా. దీనిని తొందరగా తీసుకువచ్చి పవరు ఫ్యామిన్ నుంచి బయటపడడానికి టైమ్ లిమిట్ పెట్టి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— కాదండి. మొట్టమొదట ఈ 8 పెన్‌స్టాక్స్ నుంచి 400 మెగావాట్సు స్కీము ఉంది. ఇది 20 కోట్లకు సంబంధించినటువంటిది. ఇప్పుడు వాటర్ డిస్‌ప్యూటునుబట్టి క్లియరెన్సు రావడంలేదు. తరువాత 100 మెగావాట్స్ సరిపడిన టూ యూనిట్స్ యీచ్ 50 మెగావాట్స్ గురించి ఎస్టిమేటు పంపించడం జరిగింది. ఇప్పుడున్నటువంటి క్వాంటమ్ ఆఫ్ ఎవెయిలబుల్ వాటరుకి సరిపోతుంది. ఎస్టిమేటు అప్రూవ్ అయినది. We are waiting for the certificate.

శ్రీ బి. నిరంజనరావు :— ఇప్పుడున్నదానినిబట్టి ఎంతవరకు జనరేటు అవుతుందో అభిప్రాయం ఉందా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— మనవిచేశానుకదా - టూ యూనిట్సు ఈచ్ ఆఫ్ 50 మెగావాట్స్ అని.

### GOVERNING BODY FOR THE AGRO-INDUSTRIES CORPORATION

256—

*623 (2005) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Marketing be pleased to state :

(a) whether a governing body has been formed for the Agro-Industrial Corporation in our State :

(b) if so, the names of personnel of the Governing body ; and

(c) the tenure of the governing body ?

The Minister for Marketing (Sri Ramachandra Rao Kalyani) :—(a) Yes, Sir.

(b) & (c) A statement is placed on the Table of the House.

### STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(b) Vide (b) and (c) of L.A.Q. No. 2005 (Starred) [*256]

(b)—

1. Sri T. Ranga Reddi, M.L.A., Nizamabad—Chairman
2. Sri E. V. Ram Reddi, Secretary, Food and Agriculture Department —Vice-Chairman
3. Sri P. O. Satyanarayana Raju, M.L.A. Kurnool —Director
4. Sri Y. Suryanarayana Moorthy, M.L.A. East Godavavri District — -do-
5. Sri A. Prakash, Joint Secretary to Govt. of India, Ministry of Food, Agriculture, Community Development & Co-operation (Deparatment of Agriculture) New Delhi — -do-
6. Sri P. J. Zachariah, Joint Commmissioner, Govt. of India, Ministry of Food & Agrl. New Delhi — -do-

| | | |
|---|---|---|
| 7. | Sri Mir Sajjad Ali, Joint Secretary, Finance Department | Director |
| 8. | Dr. T. V. Reddy, Director of Agriculture | — -do- |
| 9. | Sri T. L. Shankar, Additional Director of Industries | — -do- |
| 10 | Sri B. N. Raman | —Managing Director |

(c) Under Art 69 of the Articles of Association of the Andhra Pradesh State Agro Industries Corporation, the Directors, including the Chairman, except the Managing Director, shall retire from office at every annual general meeting of the Company. The Managing Director shall retire on his ceasing to hold the office of the Managing Director. The retiring directors shall be eligible for re-appointment.

SURRENDER OF STAFF BY THE A. P. STATE AGRO-INDUSTRIES CORPORATION

257—

* 736 Q.—Sri A. Madhava Rao (Nellore) :—Will the hon. Minister for Marketing be pleased to state :

(a) is it a fact that Andhra Pradesh State Agro-Industries Corporation have surrendered all Ministerial staff, all Borewell foremen, all cleaners and all Store-keepers to Government;

(b) whether about 110 persons in other cadres have been removed from services;

(c) whether the Government is inclined to absorb the persons who have been surrendered to Government; if so in which Department and when;

(d) whether the Government enquired into the reasons for retrenchment of 110 employees and if so, the result of the same; and

(e) whether the Government received any representation from the empleyees in connection with the absorbtion of the employees of Agricultural Engineering section, now handed over to A. P. S. A. I. C. and what action was taken on the same ?

Sri Ramachandra Rao Kalyani :—(a) Borewell foremen and tractor cleaners were absorbed by the Agro-Industries Corpration, but the Corporation surrendered all Minisierial staff, all Class IV Staff and some of the Store keepers, Stores Assistants and Stores Attenders.

(b) (c) & (d) :—The Corporation did not offer any appoint ment to 67 technical personnel for reasons such as pending discipli nary cases of serious nature, cases of suspension etc. They have no removed from service under Government. Their cases of absorbtio will be considered after the disciplinary cases against them ar

disposed of. The Director of Agriculture absorbed Ministerial staff class IV staff, stores staff surrendered by the Corporation reverting the Juniors and ousting the emergency staff in the Department of Agriculture with less then three years service. In this way purely emergency staff comprising 75 L. D. Cs. and typists who have put in less than 3 years service in the Department of Agriculture were ousted from service.

(e) Representations have been received from the Engineering staff and all possible efforts were made by Government to pursuade the Corporation to absorb as much staff as possible into the service of the Corporation.

శ్రీ ఆర్. మహానంద :— గవర్నమెంటువారు 23-5-69 నాడు అగ్రికల్చరు డిపార్టుమెంటులో పనిచేసేటటువంటి వారందరిని తీసుకోమని వారు 1058 మందిని పంపిస్తే 334 మందిని మాత్రమే తీసుకున్నారు. మిగతావారిని తీసుకోకుండా గవర్నమెంటువారు స్టే ఆర్డరుయిచ్చి పంపించినప్పటికీ He did not absorb. He has instrected his subordinates not to implement the G. O. which was given by the Government even though they have got 10 years service. దీనితర్వాత మళ్ళా గవర్నమెంటు ఏమి చేశారంటే సరే అయ్యా ఆ సర్వీసుకు పోతారా గవర్నమెంటు సర్వీసు వదులుకుంటామని వ్రాసియిస్తే అబ్‌సార్బ్ అవుతారు లేకపోతే గతి లేదన్నారు. 10 సంవత్సరాలు సర్వీసు వదలుకుంటే కొన్ని ఫెసిలిటీస్ పోతాయి. ఫ్రెష్ సర్వీసు అంటే యిబ్బంది అవుతుంది. రెండూ గవర్నమెంటే అయినప్పుడు కుడిచేతినుండి ఎడమచేతికి మారినప్పుడు వారిని బజారులో పడవేసేస్థితి ఎందుకు వచ్చింది ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :—కార్పొరేషను చాలామందిని యింతవరకు తీసుకున్నారు. మళ్ళా మేము ఆలోచన చేస్తున్నాం. మిగతావారికికూడా ఛాన్సెస్ యివ్వడానికి.

Sri R. Mahananda:—Where are they? Have they been paid salaries? Have they been working? Or are they in the streets or in service now.

Sri Ramachandra Rao Kalyani:—They are not in the streets. They are working·

శ్రీ వి. బి. రాజు (సిద్దిపేట):—అధ్యక్షా, యూనివర్శిటీ ఎక్స్‌టెన్‌షన్ సర్వీసు తీసుకొంటున్నది అని వింటున్నాము. ఆగ్రోయిండస్ట్రీస్ కార్పొరేషన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ తీసుకొంటున్నది. ఫెర్టిలైజర్స్‌మీద కంట్రోలు లేదు. సీడ్ కార్పొరేషన్ సీడ్ డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నది. ఇంక అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు వదిలిపెట్టబడిన ఫంక్షన్స్ ఏమిటో చెబుతారా?

శ్రీ రామచంద్రరావు కల్యాణి :—నాకు సంబంధించినది కాదు అధ్యక్షా.

### MOOLAVAGU PROJECT IN SIRCILLA TALUK

258—

* 876 (1728-1) Q.—Sri Ch· Rajeswara Rao:—Will the hon. Minister for Medium Irrigation and Flood Control be pleased to state :

(a) whether it is a fact that estimates for Moolavagu Project in Sircilla taluk is ready and it is in the final stage :

(b) whether the Government has included it in the Fourth-Five Year Plan proposals ; and

(c) whether the Government propose to take up the work in the first year of the Fourth Five-Year Plan ?

The Minister for Flood Control (Sri R. Narapa Reddy) :—(a) Yes, Sir.

(b) No, Sir.

(c) Does not arise.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, దానికి వెనుకవున్న విషయమేమిటి?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—మూలవాగు ప్రాజక్టు ఎస్టిమేటు 34 లక్షల 51 వేలకు సిద్ధమై వుంది. అయితే 4 వ ప్రణాళికలో చేర్చబడలేదు. కాబట్టి వెంటనే పని ప్రారంభించడానికి అవకాశము లేదని చెప్పాను. అయితే ఈ ఎస్టిమేట్సు సిద్ధమైనవి. 4 వ ప్రణాళికలో అవకాశము వుంటే ఈ స్కీముకు చేర్చడానికిగాను సి. డబ్లు పి. సి. వారికి పంపించడం జరుగుతున్నది. వారినుంచి క్లియరన్స్ వచ్చినతరువాత అవకాశము వుంటే 4 వ ప్రణాళికలో చేర్చడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, యిదివరకే మంత్రిగారికి రిప్రజెంటు చేయడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో పోచంపాడు నీరురాని సిరిసిల్ల తాలూకాలోని 10 గ్రామాలకు జీవనాధారమైన మీడియమ్ ప్రాజెక్టు. 4 వ ప్రణాళిక ఇంకా తయారు కాలేదు కాబట్టి చేర్చుకపోవచ్చును. తెలంగాణా డెవలప్‌మెంటు ఫండ్సునుంచికాని ఇంకొక రకముగాకాని ఈ సంవత్సరమే సి. డబ్ల్యు. పి. సి. నుంచి క్లియరెన్సు తెప్పించుకొని ప్రారంభిస్తామనే హామీ యిస్తారా?

శ్రీ ఆర్. నారపరెడ్డి :—సి. డబ్ల్యు. పి. సి. కి పంపించి తొందరగా క్లియరెన్సు తెప్పిస్తామని హామీ యివ్వగలనుకాని పని మొదలుపెట్టే విషయములో హామీ ఇవ్వలేను.

## EXCAVATION OF SUPPLY CHANNEL TO KONDAPURAM & KASIPURAM TANKS IN GUDUR TALUK

259—

* 346 (2074) Q.—Sri P. Venkata Subbaiah (Sullurpet) :—Will the hon· Minister for Minor Irrigation be pleased to state :

(a) what are the reasons for discontinuing the work of excavation of supply channel to Kondapuram and Kasipuram tanks in Gudur taluk of Nellore district ; and

(b) when will the further work be taken up and completed ?

The Minister for Irrigation (Sri T. Purshotham Reddy) : —(a) The work was stopped due to stay orders granted by District Munsiff Nellore.

(b) The work will be recused as and when the stay order of the court is vacated.

REPAIRS TO MALLAPURAM TANK IN BHUVANGIRI TALUK

260—

* 353 (2113) Q.-Sri N. Raghava Reddy (Nakerakal):-Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) the stage at which the repairs to to Mallapuram tank in Bhuvangiri taluk, Nalgonda district, stands at present ;

(b) how many times estimates were prepared to repair the said tank during the last 10 years ; and

(c) the reasons for not taking up repairs though estimates have been prepared several times ?

Sri V. Purushothama Reddy :—(a) The estimate for repairs to the tank has been sanctioned in October, 1969.

(b) Estimate was prepared in 1953-64 and revision of the same became necessary in 1964-65, 1966-67 and 1969-1970.

(c) In 1963-64 tenders were called for but there was no response. The estimate was modified during 1964-65 and at this time, only one tender was received but the contractor did not turn up to execute the agreement bond. Meanwhile fresh surveys were done and an estimete was prepared during 1966-67 Then on instructions issued by the Chief Engineer the estimate was modified and this was sanctioned during October, 1969. Want of funds was also one of the reasons why the work could not be taken up in the previous years.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు :—అధ్యక్షా, 63-64 లో తయారుచేసిన ఎస్టిమేట్సు 66 లో శాంక్షను అయినట్లు చెప్పారు. టెండర్సు పిలిచారు. తరువాత ఎవరూ రాలేదని అన్నారు. 63 నుంచి వున్నదానిని ఆలస్యముగా శాంక్షను చేయడానికి కారణమేమి?

శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి (వర్ధన్నపేట):—1963-64 లో శాంక్షను అయినది. టెండర్సు పిలిచాము. ఎవరూ రాలేదు. 64-65 లో మోడిఫై చేశాము. అప్పుడూ రాలేదు. 67-68 లో పిలిచాము. 69 లో పిలిచాము పని నడుస్తున్నది.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, అప్పుడు రాకపోవడానికి కారణము షెడ్యూల్డు రేట్సు గురించి అనుకోవచ్చును. పని ఇంటరెస్టుదృష్ట్యా షెడ్యూల్డు రేట్సుని కొంత రివ్యూ చేసి తిరిగి టెండర్స్‌ని పిలవడానికి ఆలోచిస్తారా?

శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి :—రివైజు చేశాము. 69 లో ఫ్రెష్ ఎస్టిమేట్సు శాంక్షను అయినవి. వర్క్ స్టార్టు అయినది.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరుచూర్):—అధ్యక్షా, ఈ షెడ్యూల్డు రేట్సు 1870, 1888 నాటివి. ఇప్పుడు ఆరేట్సునే ఫిక్స్‌చేసినట్లు కన్పిస్తున్నది. Recently the Government have changed the schedule of rates. Why don't the Government apply these rates to the ordinary major and minor irrigation.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:- ప్రతిసంవత్సరము బోర్డు ఆఫ్ ఇంజనీర్స్‌వారు ఆ పరిస్థితులనుబట్టి ఎప్పటికప్పుడు షెడ్యూల్డు రేట్సు మారుస్తూ వుంటారు. అందుచేత ఆ యిబ్బంది ఏమీ రావడము లేదు. కొన్ని జిల్లాలలో వస్తోంది. దానినిగురించి ప్రతి సంవత్సరము ఆలోచిస్తూ వుంటారు.

Sri G. Venkata Reddy (Parchur):—They have changed the schedule of rates. What is the objection for the Government to apply them to the ordinary major, medium and miner irrigation? That is my point.

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—అన్నింటికి ఒకటే.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):—అధ్యక్షా, ప్రతి జిల్లాలోని ప్రతి తాలూకాలో ఇవే వున్నవి. టెండర్సు పిలుస్తారు. ఎవరూ రారు. వీరు ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు వూరుకొంటారు. పని ఎట్లా ముగిస్తారు టెండర్సు రాలేదని వూరుకొంటే. అందువల్ల దానికి వేరే మార్గము వున్నదా లేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎక్కడో ఒకటి చెప్పమనండి.

శ్రీ వై. వెంకటరావు :— అధ్యక్షా, షెడ్యూల్ ఆఫ్ రేట్స్ సరిగా లేనందువల్ల చాలామంది కంట్రాక్టర్స్ టెండర్స్ వేసుకొని మానుకొనడము జరుగుతోంది. దానిలో ట్రాన్స్‌పోర్టు ఆఫ్ లేబర్‌కి కొంత యిస్తేనేగాని గిట్టుబాటు కావడములేదని మాను కొంటున్నారు. అమౌంట్ లాప్స్ అవుతోంది. పని జరగడము లేదు. అందువల్ల షెడ్యూల్డురేట్సుని పెంచడానికి ఆలోచిస్తారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఏదో ఒకదాన్నిగురించి ఆ రేట్స్ మార్చడానికి వీలుండదు. ఎక్కడైనా అటువంటి పరిస్థితి వున్నట్లయితే అక్కడ ఎస్టిమేట్స్ రివైజు చేయడముగాని టెండర్సులో 5% 10% ఎక్కువ పెట్టుకొనడానికి కాని అవకాశము వుంటుంది. అటువంటివి గవర్నమెంటు కన్సిడర్ చేసి ప్రత్యేక పరిస్థితులలో ఇస్తుంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### DISRUPTION OF WATER SUPPLY TO SECUNDERABAD

S.No. 260-A.

S.No. Q.—No. 1444-X-Sarvasri P. Narasa Reddy (Nirmal) and Kamaluddin Ahmed (Jangoan):—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) when was the Manjira water supply scheme investigated, tenders called for and accepted ;

(b) the cost of the scheme and the type of pipes used for the pipe line from Manjira to Secunderabad City ;

(c) is it a fact that there has been constant disruptions in water supply and if so the reasons therefor ; and

(d) whether the Government will take immediate action in the matter?

Sri J. V. Narasinga Rao:—(a) The Manjira Water Supply scheme was investigated in the year 1959 and 1960. The tenders for supply and laying of pipes were called for on 29-4-1960 and finally the tender of M/s Indian Hume Pipe Company was accepted on 8-2-1961. The project was completed on 25-6-1965.

(b) The cost of the scheme is Rs. 8 35 crores. C.I. pipes to a length of about 8 miles and P.S.C pipes to a length of 28 miles have been used from Manjira Barrage, Sangareddy to Secunderabad.

(c) Yes Sir. The water supply is disrupted occasionally because of the failure of power.

(d) Yes, Sir.

శ్రీ కె. అంజనరెడ్డి :— అధ్యక్షా, పి. యస్. సి. పైప్స్, సి. ఐ. పైప్స్ ఉపయోగించారు కదా. దేనిలో ఎక్కువ లీకేజ వుంది ? ఎన్ని పగిలిపోయినవి ? అప్పుడు కంట్రాక్టుకి తీసుకొన్నవారు ఎవరు ? టెండర్స్ కాల్‌ఫర్ చేశారా ? అప్పుడున్న మినిష్టరుగారు దానిని సెటిల్ చేశారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— టెండర్స్ పిలిచారు. అప్పుడు అల్లూరి సత్యనారాయణరాజుగారు మంత్రి. టెండర్స్ పిలిస్తే 2 కంపెనీలు వచ్చినవి. 1. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ. స్ట్రక్చరల్ కంపెనీ ఆఫ్ బొంబే. దీనిలో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ వర్క్స్ వారి టెండరు యాక్సెప్టు చేసేది వుంటే 55% ఎక్కువ ఖర్చు అయ్యేది. సి. ఐ. పైప్స్‌కంటె హ్యూమ్ పైప్స్‌కి 55% తక్కువ అయినది. దాని తరువాత సిమెంటు కోటింగ్ చేస్తే ఇంకా 8% ఎక్కువ అయ్యేది 63% ఎక్కువ అయ్యేదని దానిని ఒప్పుకొనక దీనినే యాక్సెప్టు చేశారు.

Sri P. Narasa Reddy :—Whether the Government have taken the opinion of any expert as the use of these supplies. Whether the pipes offered by the Structural Engineering Works were better than Hume Pipes. What was the compelling reason, apart from the cost, for not accepting that?

Sri J. V. Narasing Rao :—The Chief Engineer recommended that the cost was more. At the same time, both were equally amenable to any such damage or any such thing. So, after considering the Chief Engineer's opinion, the Government have taken a decision that they should go ahead with the Hume pipes.

శ్రీ కమాలుద్దీన్ అహమద్ :— పదే పదే డిస్‌రప్షన్స్ రావటానికి కారణం ఏమిటి ? సిస్టమ్ ఇతర స్టేట్స్‌లో ఎలా వర్క్ చేస్తున్నది ?

శ్రీ జె. వి. నరసింగరావు ;— 36 అంగుళాలు, 40 అంగుళాల పైపులు ఇండియాలో మొదటగా ఇక్కడ వేశారు. రకోలా సిస్టమ్ ప్రకారం వుంది. సాంకేతిక దృష్ట్యా బాగానే వుందన్నారు. హ్యూమ్ పైప్స్ బరస్టు అవుతున్నాయనే పరిస్థితి కూడా లేదు. సి. ఐ. పైప్స్ నాలుగు బరష్టు అయితే హ్యూమ్ పైప్స్ పి. ఎస్. సి. పైప్స్ మూడు బరష్టు అవుతాయి. లీకేజి రెంటిలో కూడా వున్నది. కారణాలు

ఏమిటని విచారిస్తే ఎలక్ట్రిసిటీలో ఫ్లక్చుయేషన్ ఎక్కువ అవుతున్నది. అది తగ్గించాలని వారికి వ్రాశాము. ఓల్టేజ్ స్టెబిలైజర్ కూడా నిర్మాణం చేయాలని అను కోవడం జరిగింది. ఒకటి శాంక్షన్ అయింది. కంట్రాక్టరు రెండు సంవత్సరాల వరకు మెయిన్‌టైన్ చేసే బాధ్యత వుంది. దానిని మూడు సంవత్సరాలకు పొడి గించడం జరిగింది. ఈ కాలంలో డ్యామేజ్ పైప్స్ వుంటే రీప్లేస్ చేయవలసిన బాధ్యత అతనిది, ఖర్చు అతనిదే, అతని సెక్యూరిటి డిపాజిట్ 2.5 లక్షలు అలాగే వుంచాము. ఇంతవరకు అతను 1.5 ఎక్స్‌ట్రా ఖర్చు పెట్టాడట. రెండు సంవత్స రాలవరకు రీప్లేస్ చేసే బాధ్యత అతను తీసుకొంటానని చెప్పాడు.

శ్రీ కె. ప్రభాకరరావు :—మొన్న హౌస్‌లో డిస్కషన్ వచ్చినప్పుడు రామచంద్రారెడ్డిగారు కాస్టు ఐరన్ పైప్స్ వేయాలని, స్టీల్ కప్లింగ్స్ వేయాలని టెక్నికల్ ఎడ్వైజ్ ఇస్తే అది త్రోసి పుచ్చి హ్యూమ్ పైప్స్ వేయటానికి కారణం ఏమిటని అడిగారు. ఆ కారణం ఏమిటో చెపుతారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—టెక్నికల్ సలహా ప్రకారమే అయినదండీ. ఇతర ఎలిగేషన్స్ సత్యదూరం. నేను ఇచ్చానేమాట కూడా నిజం కాదు. 65 లో ఎ. సి. సుబ్బారెడ్డిగారు నిర్ణయం తీసుకున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మొన్న దీనిపై పెద్ద డిస్కషన్ జరిగింది. ఇవాళ మళ్ళీ మా ఏరియాలో నీరు లేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్రభుత్వ బాధ్యత రిజర్వాయర్ వరకు సప్లయి చేయడం, ఇంటర్నల్ డిస్ట్రిబ్యూషన్ సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చూడాలి దానిలో లోపం ఏదైనా వుంటే కార్పొరేషన్ వారికి చెప్పి బాగు చేయిస్తాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—ఇంటర్నల్ డిస్ట్రిబ్యూషన్ గవర్నమెంట్ ఇంజనీర్స్, వాటర్‌వర్క్స్ వారి బాధ్యత కాదా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—హైదరాబాదులో వుంది కాని సికింద్రాబాదులో లేదు.

శ్రీ జి. లచ్చన్న :—అయితే చంద్రాయణగుట్టలో నీరు లేదని టెలిఫోన్సు వచ్చాయి.

శ్రీ జె. వి. నరసింగరావు :—సాధ్యమయినంతవరకు ప్రతి అసిస్టెంటు ఇంజనీరుకు టెలిఫోన్ ఇచ్చాము. నేను కూడా దాదాపు ఇంజనీరుగా ఏ ఇన్ఫర్మేషన్ వచ్చినా వారికి పాస్‌ఆన్ చేసి ప్రతిదినం చూస్తున్నాను వీలున్నంతవరకు.

## 260-B. MODERATION OF MARKS OF X CLASS STUDENTS

1446-E Q.—Sri K. Govinda Rao :— Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the High Court has held in the month of October, 1969 that the Principle of moderation of marks applied to students of Xth class in our State is ambiguous and therefore struck it down; and

(b) if so, whether the necessary modification of rules has been made in respect of other courses like H.S.C and Multipurpose School Leaving Certificate ?

Sri P. V. Narasimha Rao:—(a) Yes Sir. But on filing a Writ appeal against the said Judgment, a Division Bench of High Court of Judicature has set aside the orders of the learned Judge and dismissed the writ petition along with some other writ petitions connected to it.

(b) In view of the facts stated above in answer to part (a) of the question, Government consider that there is no need for any modification of rules to be made in respect of other courses like H.S.C. and Multipurpose School Leaving Certificate etc.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—టెన్తు క్లాస్ సిలబస్ చాలెంజిగా ఉందని కొత్త సిలబస్ వలన సరిగా అర్థంకాక రిజల్టు యీ విధంగా వచ్చాయన్నారు, ఇతర దేశాలలో ఉన్న అనుభవాలు దృష్టిలో పెట్టుకొని ఇంప్రువ్ చేశామన్నారు. కాని విద్య గరిపే పద్ధతులలో ఉపాధ్యాయులకు ట్రయినింగు ఇచ్చే విషయం దృష్టిలో పెట్టుకొని ఇతర దేశాలలో ఉన్న మంచిని మన రాష్ట్రంలో అమలులోకి తెచ్చారా లేక కేవలం సిలబస్ మార్చడం వలననే సాధిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇంకొక ప్రశ్న వేశాం అన్నారు. ఆ ప్రశ్నకు సమాధానంలో యి పదవ క్లాసు కొత్త సిలబస్ వచ్చినతరువాత ప్రత్యేక నైపుణ్యం ఇవ్వడానికి ఏమి చర్యలు తీసుకున్నది సవినయంగా మనవి చేస్తాను.

శ్రీ కె ప్రభాకరరావు :—స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అన్ని రంగాలకంటె విద్యా రంగంలో ఖర్చు ఎక్కువ. అయిదారుసార్లు ఎక్స్‌పరిమెంటు చేశారు. దీనికి అంతం ఉందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అంతం ఉంటుందని అనుకోను. అవసరాలను బట్టి చేయాలి, కాన్‌స్టిట్యూషనునే చాలాసార్లు మార్చారు.

శ్రీ కె. గోవిందరావు:—కోర్టులో ఏమి జరిగినప్పటికీ పదవ క్లాసు స్టూడెంట్స్‌కు ఎగ్జామినేషన్‌లో ఫెయిల్ అయి, స్టాండర్డు బాగాతక్కువగా వుండటంవల్ల ఎగ్రిగేట్‌లో 10 మార్కులు కలుపమని, ఒక్క సబ్జెక్టులో పోయినవారికి 5 మార్కులు కలుపమనే సిద్ధాంతాన్ని ఎందుకు ప్రవేశపెట్టారో సెలవిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు: —10వ క్లాసులో విద్యాప్రమాణం గట్టిగా చూడాలని అనుకొన్నాము. ఇదివరకు ఇతర పరీక్షలలో ఇది లేని మాట వాస్తవమే. వారికి లేనప్పుడు మాకు ఎందుకు అని 10వ క్లాసువారు అడిగిన మాట వాస్తవమే. ఒక్క దానిలోనే కాదు. అనేక విషయాలలో 10వ తరగతికి ఇచ్చిన సిలబస్ కాని, ఇతరత్రా విషయాలు కాని కొంత భిన్నంగా ఉన్నాయి. కండొలేషన్ మోడరేషన్ యొక్క పద్ధతి భిన్నంగా వుండడం అవసరమని మనవిచేస్తున్నాను.

డా॥ టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-ఈస్టు) :—10వక్లాసు వారి విషయం ఒక ట్రాజెడి. ఈ సిలబస్‌కు సంబంధించి టీచ్ చేసేవారికి సరైన ట్రయినింగ్

లేనందువల్ల, వారు సరిగా టీచ్ చేయలేకపోవడం వల్ల మిజరబుల్ ఫెల్యూర్స్ వున్నాయని చెప్పారు. అవి దృష్టిలో పెట్టుకొని మరల ఈ ట్రాజిడి రిపీట్ కాకుండా ఆలోచిస్తారా ?

శ్రీ పి.వి. నరసింహారావు :—వారుచెప్పిన ట్రాజడి ఏమీ లేనండి. ఇది కొత్త సిలబస్. ఒక ఉపాధ్యాయుడు కాని, విద్యార్థికాని మొదటిసారి పరీక్షకు సిద్ధపడేది. అందుకు కొత్త ఎడ్జస్టు కావటానికి కొంత సమయం పడుతుంది. ఉపాధ్యాయులకు కొత్త సిలబస్ టీచ్ చేయటానికి కొంత టైము పడుతుంది. ఇందులో ట్రాజిడి లేదు. కామిడి లేదు.

డా॥ టి.వి యస్. చలపతిరావు :—నూటికి 70 మంది తప్పితే ట్రాజిడి కాక మరేమిటి ? తమరు రియలిస్టిక్ వ్యూ తీసుకోండి.

శ్రీ పి.వి. నరసింహారావు :—ట్రాజెడి అని కాదు. మొదటి పరీక్ష మొదటి సిలబస్ కనుక వీటికి వారు అలవాటు పడలేరు అని సూచవిచేశాను. వచ్చే పరీక్షలో బెటర్ రిజల్ట్సు వుంటాయని అనుకొంటున్నాము. మొదటి పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినంతమాత్రాన మనం దానిని సీరియస్‌గా తీసుకొని పొరబాట్లు ఉన్నాయని అనుకోటానికి వీలులేదు. కావాలనే ఎక్కువ సిలబస్, ఎక్కువ ఛాలెంజింగ్‌గా పెట్టడం జరిగింది.

శ్రీ సి.వి.కె. రావు (కాకినాడ) :—విద్యార్థులు ఎక్కువగా ఫెయిల్ అవడానికి సిలబస్ కారణమా, మాస్టర్లు కారణమా, విద్యార్థులే కారణమా ? ఎవరు కారణం ?

శ్రీ పి. వి. నరసింహారావు :—కొంత సిలబస్‌లో ఉంది. 15 సంవత్సరాల క్రితం వున్న ఇంటర్మీడియట్‌లో దాదాపు సమానంగా ఉన్న కంటెంట్ ఈ నాడు 10వ క్లాసులో వుందని ఎడ్యుకేషనల్ కమీషనన్ వారు చెప్పారు. మన విద్యాప్రమాణాలు పడిపోవడమే కాకుండా ఇతర దేశాలతో పోల్చిచూస్తే మన గ్రాడ్యుయేట్ అక్కడ మెట్రిక్యులేట్‌తో కూడా సరిపోవడం లేదు. అందువల్ల సిలబస్ పూర్తిగా మార్చవలసి వచ్చిందని చెప్పారు. మార్చడం జరిగింది. ఉపాధ్యాయులకు ట్రయినింగు ఇవ్వడం జరిగింది. అదికూడా అలవాటు పడటానికి కొంత టైము పడుతుంది. This being the first examination and first set of question, it appears, it was not possible for them to get prepared to the extent to which H.S.C students and or S·S L·C students generally get prepared.

శ్రీ కె. గోవిందరావు :—మినిస్టరుగారు చెబుతూ రిట్ అప్పీలు వేశాము. ఫుల్ బెంచి హైకోర్టు జడ్జిమెంటును పెట్ ఎసైడ్ చేసిందని చెప్పారు. మోడరేషన్ విషయాల గురించి అని చెప్పారు. అది కాస్త క్లారిఫై చేస్తారా ?

Sri P. V. Narasimha Rao :—The question is whether the High Court has held in the month of October 1969 that the principles of modern of marks applied to students of 10th class in our State is ambiguous and therefore struck it down. The answer is, it is a fact that it was struck down but we preferred an appeal and in the appeal it was upheld.

S.No. 260-C· SHIFTING DISPENSARY FROM MELIYAPUTTI TO CHAPRA VILLAGE.

S.N.Q.No. 1445. L—Sri M. B. Parankusam (Vemukur):—Will the hon. Minister for Health & Medical be pleased to state :

(a) the reasons for the issue of orders for the shifting of the dispensary, now functioning at Maliyaputti in Saravakota Samithi area in Srikakulam district to Chapra village against the unanimously resolution passed by the Samithi causing thereby inconveniance to the public of Meliyaputti area; and

(b) whether the said dispensary will be retained in Maliyaputti itself, to facilitate the local public ?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari ) :—

(a) 1. The dispensary was originally sanctioned for Chapara only.

2. The Medical Officer appointed by the Samithi to manage the dispensary at Maliaputti had resigned and left.

3. The President, Panchayat Samithi had not allotted a separate building for the dispensary but had accommodated it in Panchayat Samithi Office.

4. There were no medicines and the wooden almirahs were kept empty without First aid equipment even. The management of the dispensary at Melliaputti was thus thoroughly disappointing.

5. The leaders of Chapra on the other side were showing enthusiam to have the dispensary at their viallage. They have even offered a newly constructed building for housing the dispensary. Chapra is a busy village.

(b) No Sir, in view of 'a' above.

Sri S. Jagannadham (Narasannapet):—May I know whether the order of shifting was carried out. If not, why.

Mr. Speaker:—The member was not here to put the question at all.

Sri S. Jagannadham :—I am interested in the question and the answer. The orders of shifting have not been carried out. That is my information.

Mr. Speaker:—You want to bring to the notice of the Minister that what he said is not correct. A short notice question was sent, but when it was called, the hon. Member was not here present to put the question, if the member is not present to put the question the Minister need not read the answer. Nobodyelse on his behalf can put the question, according to the rules. For the information of the House, I just asked the Minister concerned to read the answer. That is all.

Sri G. Latchanna :— The Minister having read out, it is the responsibility of the Minister to answer the supplementary questions.

Mr. Speaker :—Whatever information you want to give to the Minister, please pass it on.

Sri G. Latchanna :—He may be allowed to give the information through you by saying orally.

Sri S. Jagannadham :—I would like to know whether the orders of shifting by the Government have been carried out by the Samithi. It has not been carried out—that is my information.

Sri Mohammad Ibrahim Ali Ansari :—I take the information and I will look into it.

*re* : DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE

Mr. Speaker :—

" I am to announce to the House, the following changes in the voting on Demands on the days noted against them—

*Demand Nos.*

| | | | |
|---|---|---|---|
| 1 | .. | Land Revenue | 4-3-70 and |
| 35 | .. | Famine Relief | 5-3-70 |
| 25 | .. | Community Development Projects National Extension Service and Local Development Works. | 9-3-70 and 10-8-70 |
| 42 | .. | Municipal Administration. | |
| 8 | .. | State Legislature. | |
| 9 | .. | Heads of State, Ministers and Head-quarters Staff | 16 3-70 and |
| 10 | .. | District Administration and Miscellaneous. | 17-3-70 |
| 28 | .. | Women's Welfare Department etc. | |
| 29 | .. | Welfare of Scheduled Tribes, Casts nd Other Backward Classes. | 18-3-70 and 20-3-70 |

G. V. Chowdary,
Secretary, Legislature.

## MESSAGE FROM THE COUNCIL

*re* : THE ANDHRA PRADESH PREVENTIVE DETENTION BILL, 1970.

Mr. Speaker :—The following message has been received from the Chairman, Legislative Council :

" In accordance with Rule 171 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Preventive Detention Bill 1970 as passed and agreed to by the Legislative Council on 25th February 1970 without any amendment and signed by me.

P. RANGA REDDY,
Chairman, Andhra Pradesh
Legislative Council.

## BUSINESS OF THE HOUSE

శ్రీ పి. నరసింగరావు :—అధ్యక్షా, నిన్న ఉదయం 8 గంటలకు మునిసిపల్ కార్పొరేషను ఎదురుగా వారిని ఐ. యన్. టి యు. సి. అధ్యక్షులు వారిని అరెస్టు చేశారు. వారిని 24 గంటలలో కోర్టులో ప్రొడ్యూసు చేయాలి. కాని ప్రొడ్యూసు చేయలేదు. వారికి భోజనం పెట్టలేదు. మా స్వంత డబ్బుతోనయినా భోజనం తెప్పించండి అంటె కూడ భోజనం తెప్పించలేదు. ఏ రూలు ప్రకారం జరుగుతోందో తెలియదు. అదేకాక సత్యాగ్రహం చేసినవారికికూడ భోజనం పెట్టలేదు. ఇటువంటి అరాజకం ప్రభుత్వం చేస్తున్నది సరైన సమాధానం ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ సి వి.కె. రావు :—మా చుట్టుప్రక్కల ఏదో జరుగుతున్నదని పేపరులలో వింటున్నాం. I want to know....As I am speaking, Mr. Speaker, Sir, I just now overhead the member saying shut up·' He is making a mockery of democracy. I would warn ihat, that is not the way in which he should conduct in the House.

Mr. Speaker :—Mr. Narsing Rao, did you say 'shut up' ?

Sri P. Narsing Rao :—I did not say that.

Sri C. V. K. Rao :—Let him express regret.

Mr. Speaker :—When the member says he has not said, there is an end of it.

Are you in position to make a statement, Mr. Vengal Rao ?

శ్రీ జె. వెంగళరావు :— నోటీసు ఇస్తే చెప్పగలను.

Sri G. Sivaiah :—I have got one thing to submit, Sir. We have been giving cut motions to the budget for the last three years, to my knowledge. I do not know what happens to those cut motions Except printing and placing them on the table we do not get any replies. These go to the Departments, and they must give us replies. I am not receiving any replies from any of the Departments, though I am moving hundreds of cut motions. We are spending a lot of time in writing and moving those cut motions. I do not know what type of practice it is that we do not get any replies from the departments concerned.

Mr. Speaker :—What is the kind of reply you want on the cut motions.

Sri G. Sivayya :—We are moving cut motions on a number or issues relating to the individual departments. I do not know whethef they are being sent to the departments concerned, and if they are sent to them, what they are doing. Should they not inform us what has happened to this problems raised through the cutmotions.

Mr. Speaker:—Members give their cut-motions in the prescribed time. Generally, there has been no complaint in the past with regard to the receipt of cut motions. There is no practice ofacknowledging receipt of the cut motions.

Sri G. Sivayya :—That is not what I am referring to, Sir. Mere sending our cut motions to the concerned Departments will not help us in getting information on the points raised by us by means of those cut motions. Should not the Department take a little interest, inform us at what stage the matters thereby referred stand. We move cut motions on specific issues.

Mr. Speaker :—When you send cut motions, naturally the Minister concerned is expected to speak on the cut motions during the course of the discussion on the demand.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, కట్ మోషన్సు ఇచ్చేటప్పుడు ఇదివరకు సాంప్రదాయం ఉండేది. అది ముఖ్యమంత్రిగారు ఇతర మంత్రులు పాటిస్తే శాసనసభకు ఉపయోగపడుతుంది. ఇదివరకు కొంతమంది మంత్రులు చేశారు. అదేమంటె కట్ మోషన్సు సభ్యులు ఇచ్చినప్పుడు ముఖ్యమైన తమ జిల్లాలలో ప్రముఖ విషయాలవయినగాని ప్రభుత్వ మంచిచెడ్డల గురించికాని కట్ మోషన్సు ఇచ్చినప్పుడు దానిని ప్రభుత్వం వారు డిపార్టుమెంటుకు పంపించి కట్ మోషన్సు ఇచ్చిన సభ్యులకు శాసనసభలో చర్చకు సాధ్యంకాదు కాబట్టి ఒక విలువయిన సజషను వచ్చినప్పుడు డిపార్టుమెంటు పరిశీలించి శాసనసభకు పంపించడం సాంప్రదాయంగా ఉండేది. మంత్రులు గౌరవించి సత్సంప్రదాయంగా ఆచరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—అన్నిటికి జవాబు చెప్పాలంటె సాధ్యం కాదు. కాని ముఖ్యమైన cut motion గురించి మనవిచేస్తాను.

శ్రీ జి. లచ్చన్న :—ఇప్పుడు cut motions ఇచ్చే సాంప్రదాయము ఉన్నది. ఒక constitution లో statutory గా Budget చర్చలో, demand wari చర్చ వచ్చినప్పుడు ప్రతి demand కు సభ్యులు cut motions ఇచ్చే హక్కు ఉన్నది. ఈ హక్కు ఉద్దేశం ఏమిటంటె ప్రత్యేకంగా ఆ విషయం గురించి ప్రభుత్వము చేయదలచుకొన్న విధానము ఏమిటో, ప్రభుత్వ దృక్పథము ఏమిటో తెలుసుకోడానికిగాను ఈ హక్కు ఏర్పడిందని నా మనవి. మరి ఆ విధంగా లేనప్పుడు, ఈ cut motions ఈ కాగితాలు కూడా దండుగ, ఈ cut motions forms అచ్చు వేయడం మానివేయవచ్చును. మానివేస్తే కొంత డబ్బుకూడా మిగులుతుంది. అందువల్ల cut motions కు సంబంధించి ఒక ప్రత్యేక purpose ఉన్నది. దాన్నిగురించి ప్రభుత్వము ఏమైనా చర్య తీసుకోవడమూ లేదా అనేది తమరు రూలింగు ఇవ్వవచ్చు. ఇది మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉండదేమో.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—ఈ సందర్భంలో మన rules of procedure లో ఒక చిన్న anomolous position ఉన్నదండి. ఆ rules లో ఏమి ఉన్నదంటె Third day of the general debate on the Budget లోపలనే cut motions ఇవ్వాలని. ఇప్పుడు లచ్చన్నగారు చెప్పినట్లు cut motions యొక్క ఉద్దేశము తమకు తెలియనిది కాదు. Ministers యొక్క policy on a particular demand తెలిసిన తరువాత దానికి alternative గా cut motions ఇస్తే అర్థం ఉన్నదిగాని, అసలు Minister యొక్క policy ఏమిటో, general గా Budget speech లో వారు చెప్పుతున్నారు కాని, individual demands మీద కదా మేము ఇచ్చేది cut motions, Budget speech మీద కాదు కదా! Individual demands

మీద మేము cut motions ఇవ్వాలన్నప్పుడు, ఆ demands move చేయకుండానే ఆ demands మీద Minister యొక్క policy ఏమిటో తెలియకుండానే ఆ సభ్యులు cut motions ఇస్తూ ఉంటె, అది కేవలం హాస్యాస్పదంగా ఉంటుంది. అందుచేత తమరు దయచేసి పరిశీలించి demand వచ్చిన తరువాత, policy statement అయిన తరువాత, 24 గంటల లోపల మీద cut motions ఇవ్వండి అంటె అర్థం ఉందిగాని ఇవన్నీ ఊరికే ఒక blanket order క్రింద "Reduced by one rupee" అని with out knowing what the Minister has got to say on the policy of the demand, ఇస్తె, there is no use, అది కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—ప్రతి విషయంలో కూడా cut motions ఇచ్చినప్పుడు.... ...

Mr. Speaker:—We are going according to the present rules.

శ్రీ సి. వి. కె. రావు :—గవర్నమెంటు attitude ఏ విధంగా ఉన్నదంటె ఈ cut motions ను మేము లెక్కచేయవలసిన అవసరం లేదు, అవి బుట్టలో వేస్తాము, ఏదో voting లో 'yes' 'no' అనే విధంగా ఉన్నటువంటి Government attitude ను మేము ప్రశ్నిస్తున్నాము. Cut motions అన్నప్పుడు, వివిధ members తమ constituencies కు, సంబంధించి, policy కి సంబంధించి దానికి amendments గా ఇస్తారు, దానిమీద మాట్లాడతారు, దానిమీద vote తీసుకొంటారు. అటువంటప్పుడు, అదేమీ మాకు సంబంధం లేదు, లెక్కలోకి తీసుకోము, బుట్టలో పడిపోతుంది అనేటటువంటి ధోరణి ప్రభుత్వము అవలంబిస్తున్నది. Finance Minister చెప్పినటువంటి సమాధానము ఈ అర్థాన్ని తీసుకొని వస్తున్నది. కాబట్టి ఆ విధంగా చేయడానికి వీలులేదు. అందుచేత తమకు definite guidance ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—Rules గురించి తమరు ప్రస్తావించారు. Rules లో లేదంటె, మన rules లో cut motions ఇవ్వండని కూడా లేదు. ఇది ఒక legitimate right.

మిస్టర్ స్పీకర్ :—చలపతిరావుగారు ఏమి చెప్పారంటె demand విషయం పైన Minister గారు move చేసే ముందు మాకేమీ తెలియకుండా పోతె cut motions move చేయడంలో మాకేమి ఉపయోగము అని అన్నారు. That is what he said. దాన్ని గురించి నేను ఏమి చెప్పతున్నానంటె, Rules లో demand move చేసిన తరువాత cut motions కు time ఇచ్చే దానికి అవకాశం లేదు. అందుకని ఏమి చేస్తున్నామంటె, ఏదో ఒక రోజు ఒక time fix చేసి ఆరోజు, ఆ time లోపల demand పైన cut motions పంపదలచుకొన్న వారు పంపించవచ్చునని rules ప్రకారం నేను ఒక time fix చేశాను.

శ్రీ జి. లచ్చన్న :—Purpose of cut motion ఏమిటండి.

Mr. Speaker:—That is a different point altogether.

శ్రీ వి. బి. రాజు :— చలపతిరావుగారు చెప్పినట్లుగా దానికి ఒక మార్గం ఉన్నది. ఇప్పుడు వారు చెప్పినట్లుగా Finance Minister speech గాని లేకపోతే Government ఇచ్చినటువంటి literatureగాని దానిమీద ఆధారపడి ఈ cut motions ఇచ్చే దానికి అవకాశము లేకుండా ఉన్నది. కేవలం Budget figures మీద, కేవలం ఒక రూపాయ cut, నూరు రూపాయలు cut అని ఉన్నది. దీనివలన ఏమి ఉపయోగము లేకుండా ఉన్నది. ఇప్పుడు ప్రతి department నుంచి policy note ఒకటి వస్తుంది. Minister speech చేయకపోయినప్పటికి, department ఒక రిపోర్టు ఒక note తయారు చేస్తుంది. ఆ notes ముందు ఇవ్వవచ్చుకదా ; Budget prepare చేసినప్పుడు ఆ notes మీదే prepare చేసి ఉంటారుకదా. For every demand' the notes can be made available. Cut-motions for each demand may be taken up on different dates, depending upon time. In a blanket way, all the cut-motions need not be given on a particular date. ఎప్పుడో 20 రోజులు అయిన తరువాత వచ్చే demands కు ఈవేళ cut motions ఇవ్వమంటె ఏమి ఉపయోగము. రెండు విషయాలు నేను మనవిచేశాను—(1) department policy note ఏదైతే ఉన్నదో అది ముందు available చేయడం, (2) for different demands, different dates may be fixed for giving cut motions.

Mr. Speaker :—That is with regard to the second thing you pointed out. Kindly go through the relevant rule.

Sri V. B. Raju :—With the approval of the House, the Speaker may waive the rule.

Mr. Speaker :—I am sorry, I cannot do it.

Sri V. B. Raju :—What is the difficulty ?

Mr. Speaker :—Only the House can amend the Rules. So far as the first issue is concerned. Sri Ramachandra Reddy and others have raised that issue. I have received their notices and I have passed orders. I am requesting the concerned Minister moving the demand to make available the notes of his Department to the members at least one day in advance, if possible, 2 or 3 days earlier. That order, I have passed.

Sri V. B. Raju :—For all the demands ?

Mr. Speaker :—At least one day. It must be even more days.

Sri N. Ramachandra Reddy :—Is it in respect of demands that are going to be discussed or also those that are going to be guillitioned.

Mr. Speaker :—I have passed orders that for all the demands, make the notes available at least one day in advance. So far as the point raised by Sri Latchanna and others is concerned, if there is any important policy matter involved in it, it is the duty of concerned Minister to get it examined by the Department and send reply to the member concerned, not in every case. There might be hundred cut motions. After all, I would expect the Minister concerned to use his discretion in the matter. There are cut motions and it will not be possible to get every point examined, but at least on

important points which involve some policy of the Government, in such a case, I expect the Minister to get it examined by the Department and send a reply to the members.

శ్రీ జి. లచ్చన్న :—Importance to be decided by the Minister concerned అంటె మాకు appeal కు చంద్రలోకానికి వెళ్ళిపోవాలండి.

Mr. Speaker: —Who is to decide the matter?

శ్రీ జి. లచ్చన్న :—మీ Secratariat decide చేస్తే బాగుంటుంది. కావాలంటే additional staff అడిగి తీసుకోండి. మీరు staff అడగరు, మేము చెయ్యము అంటారు, ఇది ఎట్లా?

Mr. Speaker :—It is not our duty. On a member's cut-motion for the staff to judge that issue that is too much. I cannot direct any member of the staff to decide any i·sue sent by a member. It will not be proper also.

శ్రీ జి. లచ్చన్న :—స్పీకరుగారి యొక్క Staff, Secretariat న్యాయం చేస్తే చేయాలి గాని, Minister గారు నేరము చేస్తున్నారు అని ఇవ్వబడిన cut motions ను Minister గారు దాని మంచి చెడ్డ నిర్ణయించాలి అంటె, ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :—ఒకటి చేయువచ్చునను కొంటాను. నా suggestions వినండి, supposing ఏదైనా cut motions లో ఒక point involve అయి ఉంటె దాన్నిగురించి Minister సమాధానం చెప్పడం ఇష్టంలేకపోతె you bring my notice. I will consider about it. To ask a member of the staff to consider it, that will not be proper.

Sri Pragada Kotiah :—The concerned Minister will be getting replies on each cut motion. All the cut motions are being communicated to the concerned Department and every Minister will be getting detailed replies on each and every item of cut motion. Whether that information can be passed on to the concerned Members for their information, because the Minister will be having that information— I want to know that ?

Mr. Speaker :—What is the objection ?

Sri K. Vijayabhaskara Reddy :—It is not possible to give notes to the members. What you suggested is best. All the cut motions will be examined in detail by the Department. Most of the cut motions they will be repeating. That is why it is not possible. Definitely we would like to give all the important material. We would like that our point of view may be taken from that aspect. Definitely, we try to give as much information to the members as possible ; but it is not possible to give those notes given to us by the Department, to the members in advance. Just a mere notes may not be enough. Every detail has to be gone through by the Department. We assure the House that we will furnish as much material as possible to the members.

## POINT OF INFORMATION.

*re* :— Urdu Medium Junior Colleges.

خواجہ نظام الدین ۔( یاقوت پورہ ) ۔ اسپیکر سر ۔ ایک ہفتہ ہو گیا طلباء اردو کیلئے ہڑتال کئے بیٹھے ہیں اور ان کے تعلق سے ایک میمورنڈم بھی پیش کیا گیا ہے ۔ آج تک طلباء کو کوئی جواب نہیں دیا گیا ۔ ان کی بھوک ہڑتال جاری ہے ۔ جس سے ان کی صحت بہت خراب ہورہی ہے ۔ اور شہر کی صورت حال بھی خراب ہو گئی ہے ۔ اسلئے میں آپکے توسط سے جناب چیف منسٹر صاحب سے خواہش کرونگا کہ وہ اردو کے طلباء اور انکے نمائندوں سے گفتگو کر کے فضاء کو بگڑنے سے باز رکھیں ۔

Sri K. Brahmananda Reddy :— It has been made clear by the Edu ation Minister yesterday that what has got to be done with regard to urdu medium Colleges, has already been published in the press widely. I do not see any reason why there should be any kind of agitation about it. Yesterday, the Minister for Education has clearly said. An hon. Member has also brought it to my notice. We have shown how it is printed in the press–what sort of Urdu Medium junior colleges are being started at what places, etc All that information is given. What is the specific point that you want us to give ?

شری سلطان صلاح الدین اویسی ۔ انکا اڈمیشن ہوا ۔ آپ انکے میٹنگس بلائے پانچ دس میٹنگ ہوئے ۔ اس چیز کو بڑھانے کے بعد ۔ بھوک ہڑتال اختیار کرنے کے بعد اب اسکو ختم کررہے ہیں ۔ آپ اسکو پہلے ہی اسٹیج پر کیوں نہیں ختم کرتے ۔

شری کے ۔ برہانند ریڈی ۔ انکو بتایا گیا ۔ سمجھایا گیا ۔

شری سلطان صلاح الدین اویسی ۔ نہ بتایا گیا نہ سمجھایا گیا ۔ اسوجہہ سے عرض کررہا ہوں کہ آپ بول کر حسکو ختم کردیجئے ۔

Sri K. Brahmananda Reddy:—If there is any misunderstanding kindly tell me. I shall clear it. Kindly advise friends not to indulge "Bhuk hartal" and spoil their health etc.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, నిన్న విద్యా మంత్రిగారు సమాధానం యిచ్చారు. యీ సమస్యపైన విద్యామంత్రిగారు యిచ్చిన సమాధానం.—చేయగలిగిందంతా యిదివరకే చేసినాము అన్నారు. 80 మంది విద్యార్థులు ఉన్నచోటనే ఉర్దూ మీడియమ్‌లో జూనియర్ కాలేజి పెడతామనే విషయాన్ని యిదివరకు ఒకసారి ప్రకటించారు. దానిలో ఏమైనా మార్పు తెచ్చినారా? 80 మంది విద్యార్థులు ఉర్దూ మీడియంలో ఉండడం అనేది ఎక్కడ సాధ్యం అవుతుంది? కాదు దానిలో ఏమైనా సవరణ తెచ్చారా? ఏమైనా ఫ్లెక్సిబిలిటీ ఉంచారా లేదా? ఆ ఆందోళన తొలగిస్తే బాగా ఉంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అదే క్లియర్‌గా చెప్పబడ్డది. 80 మంది లేకపోయినా వర్కబుల్‌గా 70 మంది ఉన్నారు, 75 మంది ఉన్నారు, ఒక రూల్ 80 మంది అనడం లేదు. 10 మందికి, 15 మందికి, 5 మందికి పెట్టమంటే అది

సాధ్యం కాదు. అది అసాధ్యమైన విషయం అందుకని 80 మంది లేకపోయినా 70 మంది ఉన్నా, 75 మంది వున్నా అది కన్సిడర్ చేసి చూస్తాము అని చెప్పినారు. అంతకంటే మేము ఏమి చెప్పగలము?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—70, 75 అంటే చాల పెద్ద సంఖ్య గదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీ అభిప్రాయం యెంత సంఖ్య కావాలి అంటారు?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—కూర్చొని మాట్లాడితే చెబుతాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇటువంటివాటిలో అక్కడ సఫిషియంట్ స్ట్రెన్తు ఉన్నదో లేదో అనేది మెయిన్ పాయింట్. 80 ఉంటే అది సఫిషియంట్ స్ట్రెన్తు అని అనుకొని చెప్పినారు. 80 లేరు. కొంచెం తక్కువగా యున్నది. మార్జినల్‌గా యున్నది అంటే చేసుకోవచ్చు. దానిని కాదని మంత్రిగారు ఎప్పుడూ చెప్పలేదు. వారందరు వచ్చి మాదగ్గరికి, రిప్రజెంట్ చేసినప్పుడుకూడ ఆ విషయం చెప్పడం జరిగింది.

## BUSINESS OF THE HOUSE

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :—కట్ మోషన్స్ టైమ్ అయిపోతున్నది. తమ ఛాంబర్‌లో అపోజిషన్‌వారిని, లీడర్‌గారిని పిలిచి తమరు అవకాశం ఇస్తే బాగా ఉంటుంది. చాల వైటల్ మాటర్. I shall read out Rule 158 (3) (a)"that the amount of the demand be reduced to Re. 1 as representing disapproval of the policy underlying the demand. such a motion shall be known as 'Disapproval of Policy Cut'. A member giving notice of such a motion shall indicate in pricise terms the particulars of policy." How can a member discuss the policy without knowing the policy? How is it open to suggest alternative policy in the absence of publication of policy by the Government. In view of the anamolous position, it is the duty of the House, particularly of the Speaker to divise means by which this can be rectified. Otherwise there is no meaning in giving cut motions. 56 డిమాండ్స్ టోటల్‌గా మనకు వచ్చినది. 26 రోజులలో డిస్‌పోజ్ ఆఫ్ చేయమనడం ప్రాక్టికల్‌గా చాలకష్టం. ఫిజికల్ పాజిబిలిటి యున్నదా? ఇదంతా కంప్రెస్ అయిపోయింది. తమ దృష్టికి తీసుకువచ్చినప్పుడు తమకు ఉన్న అనుభవాన్ని, యితరచోట్ల ఉన్న ప్రాక్టీసునుబట్టి,—లోకసభ మూడు నెలలు కూర్చుంటుంది. అలాంటిది ఏదైనా తమరు పెట్టి సరిచేయకపోయినట్లయితే—ఒక్కొక్కరోజుకు హౌస్ సెషన్‌లో ఉంటే 8 వేలు 9 వేలు ఖర్చు అవుతుంది. దానివల్ల ఉపయోగం ఏమి ఉన్నది. అందువల్ల తమరు దయచేసి పునరాలోచించమని ప్రార్థిస్తున్నాను. If you think necessary, you may perhaps convene a conference of the Leaders and try to explain.

Sri V. B. Raju :—Has the Constitutional position been examined whether a cut motion could be moved before a Demand is moved? The Demand itself has not been moved. How can the cut motions be invited?

Mr. Speaker :—It is a very intresting point. There is again practical difficulty. After the Demand is moved you want to give notice of the cut motions, but the Cut motions have to be sent to the Department and the Minister has to get information on the particular matter.

Sri V. B. Raju :—On a particular day the Demands can be formally moved. After the policy statement is given to the Members, a particular day might be given to the Members for giving cut motions.

Mr. Speaker :—There is no rule by which a Minister should prepare a policy statement and circulate it to Members.

Sri V. B. Raju :—If a Demand has to be discussed, the Minister concerned has to make a statement.

Mr. Speaker :—Constitutionally speaking, till a Demand is moved where is the question of making a cut motion ? Quite true. If after the Demand is moved, if a Member has to give notice of a cut motion, as the rules are at present, it is impossible.

Sri V. B. Raju :—Some working arrangement should be arrived at by the Business Advisory Committee.

Mr. Speaker :—We shall go by the rules as they are at present.

Sri K. Brahmananda Reddy : - The question is, we are giving notice on behalf of the Government that all these Demands would be moved. What is requested is, you give notice in advance of your cut motions. Actually, the moving of the Demands will come up later.

Sri C. V. K. Rao :—I feel it is a very unfair interpretation. You may say "let the members submit cut motions to the Demands that the Government is asking for". The Government wants that the money they are asking for should be passed. At the same time they announce their policy. Then we give the cut motions. . .

డాక్టర్ టి. వి. యస్ చలపతిరావు :—చీఫ్ మినిస్టర్‌గారు చెప్పిందే కరెక్టు అయితే, బడ్జెట్ స్పీచ్ యిచ్చిన ఫినాన్స్‌మినిస్టర్‌గారే, వారి స్పీచ్‌లోనే కాంప్రిహెన్సివ్, కాంపొజిట్ పాలసీని చెప్పమనండి, అన్ని డిపార్టుమెంటులకూ సంబంధించింది.

Mr. Speaker :—The Government gives notice of the demands which they intend to move on particular days. You also give notice of your cut motions. After the concerned Minister moves the Demand, the Member concerned moves the cut motions. Your cut motions are not moved until then.

Sri K. Brahmananda Reddy :—They are only giving notice so that the Department may prepare.

Sri V. B. Raju :—What is the purpose of giving a cut motion so much in advance of the Demands to be moved ?

Sri K. Brahmananda Reddy :- You are only giving a notice which you can make comprehensive.

Mr. Speaker :—We shall try to take all these things into consideration..

Dr. T. V. S. Chalapathi Rao :—Apart from the propriety, it must be in conformity with the existing rules. In precise terms the policy should be indicated in every cut motion.

Mr. Speaker :—I shall consider all these things.

శ్రీ జి. లచ్చన్న :—రూల్సు అమెండు కావాలి అంటున్నారు. అమెండ్ చేస్తూ వుంటూ వుండగా రెండు పీరియడ్స్ గడిచాయి. 72 ఫిబ్రవరిలోగా, యీ అమెండెడ్ రూల్సును చూసే భాగ్యం యీ అసెంబ్లీకి వుంటుందా?

మిస్టర్ స్పీకర్ :—చౌదరిగారు పోకమునుపే యిది అవుతుందనుకున్నాను. కాని, వారు యిదంతా కాకుండానే వెళ్ళిపోతున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, యింతకుముందు ఉర్దూ కాలేజస్ విషయం వచ్చింది. చీఫ్‌మినిస్టరుగారు యిప్పుడు రిప్లయ్ యిచ్చారు. అక్కడ యిద్దరు పిల్లలు—Ghouse Pasha, Afzaluddin ఫిబ్రవరి 21 నుండి హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. వారు చాలా వీక్ అయిపోతున్నారు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు మేము చెప్పవలసినదంతా చెప్పేశాము అంటున్నారు. అక్కడ వారు యిచ్చిన డిటెయిల్స్ కూడా మీకు పంపుతున్నాను. తమరు చూడండి

యింకొక విషయం—సివిల్ సప్లయిస్ మంత్రిగారు రేషనింగ్ తీసివేస్తే ధరలు తగ్గుతాయన్నారు ఇప్పుడు క్వింటాల్ రూ. 1-50 కి పెరిగింది. హోటల్ మేనేజ్‌మెంట్స్‌వాళ్ళంతా ఒక మీటింగులో ఒక డెసిషన్‌కు వచ్చారు—బియ్యం ధర పెరిగింది కాబట్టి భోజనం ధరకూడా పెంచాలని. దీనిపై మంత్రిగారు చెప్పేదేమైనా వున్నదా? పేదప్రజలు, మిడిల్‌క్లాస్‌వారు దీనివలన చాలా ఎఫెక్టు అవుతారు. దీనిపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటి?

శ్రీ అహమ్మద్‌హుస్సేన్ (సీతారాంబాగ్) :—చౌదరిగారు వెళ్ళిపోతున్నారని మీరు చెప్పారు. ఇది అందరికీ తెలిసినదే. వారు వెళ్ళిపోతున్న సందర్భంలో సానుభూతిగా ...(నవ్వులు) నవ్వించడానికి ఆ మాట అన్నాను....శ్రద్ధాంజలి... (నవ్వులు)....సెండ్ ఆఫ్ యివ్వడం అవసరమనుకుంటాను ...

శ్రీ జి. లచ్చన్న :—అహమ్మద్ హుస్సేన్‌గారు తెచ్చిన సబ్జెక్టుగూర్చి మీరు చెప్పేముందు-యిక్కడ మాకుగల ఒక అనుభవాన్నిగూర్చి చెప్పాలి. ఇక్కడ మేము కూర్చోవడానికి, రాసుకోవడానికి, కాగితాలు చూసుకోవడానికి చాలా యిబ్బందిగా వున్నది. ఉన్నవి అయిదు డెస్కులు సీట్లు ఏడు. రూరల్ ఐస్సు సర్వీసుకంటే కొంచెం నాజూకుగా వున్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏడు తీసివేసి రెండు పెట్టండి.

మిస్టర్ స్పీకర్ :—పార్టీస్ యింకా ఎక్కువ అవుతాయేమో.

శ్రీ జి. లచ్చన్న :—యెన్ని పార్టీలు వచ్చినా ఈ 287 లోనుంచేగదా. రేపు ఇండికేట్ కాంగ్రెస్ రెండు కాదని నమ్మకమేమిటి? అదికూడా కావచ్చు.

మిస్టర్ స్పీకర్ :—అసలు విషయమేమంటే —అక్కడ అయిదు డెస్కులు వుంటే, పదిహేనుమంది మాకు ప్రింటు సీట్సు అరేంజ్ చేయమంటున్నారు —అది ఎట్లా సాధ్యం?

శ్రీ జి. లచ్చన్న :—మీరు చెప్పేది ఎట్లా వున్నదంటే— 'నీ వీపుమీద ఏదో వున్నట్లుగా వున్నది' అని అంటే, 'అది నీ చేత్తోనే తీసెయ్యి' అన్నట్లుగా వుంది. మీరు అట్లా చెబితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :—మీరు సమస్య క్రియేట్ చేసి, నేను ఆ సమస్యను పరిష్కారం చేసిన తరువాతకూడా—'మేము ఏమి పాపం చేశాము, మాకు యివ్వలేదు' అని అంటే నేను ఏమి చేయగలను. You create a problem for me and I solve it, and then you criticise it.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : - అయిదు డెస్కులు, ఏడు సీట్లు వున్నాయి. వీటిని మార్చి ఒక్కొక్కసీటుకు ఒక్కొక్క డెస్కు యేర్పాటు చేయవచ్చు.

Mr. Speaker :—We shall look in to it.

శ్రీ జి. లచ్చన్న :—అయిదు కాగితాలు పెడతారు, ఏడుగురిని కూర్చోమంటారు.

Mr. Speaker : - Sufficient number of papers will be placed.

శ్రీ జి. లచ్చన్న :—కూర్చొని రాసుకోవడానికి వీలు వుండాలిగదా.

డాక్టర్ టి. వి. యస్ చలపతిరావు :—అక్కడ కూర్చున్నప్పుడే సుఖంగా వున్నది. ఇక్కడ బాలడంలేదు.

(నవ్వులు)

శ్రీ జి. లచ్చన్న :—చలపతిరావుగారు చెప్పే-డాక్యుమెంటరీ ఎవిడెన్సు తీసుకుంటే చాలు. గవర్నమెంటు ఒక్కొక్క డెస్కు హాయిగా పెట్టుకున్నారు; అపోజిషన్‌లో క్రిక్కిరిసివున్నదని వారి అనుభవాన్ని వారు చెబుతున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇక్కడ అయిదు డెస్కులంటే ఆరుగురు మినిస్టర్సు కూర్చుంటున్నారు.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—మంత్రుల సంఖ్య పెంచింది మీరేగదా.

మిస్టర్ స్పీకర్ :—చలపతిరావుగారూ; మీకు అక్కడనే అనుకూలంగా వుంటే అక్కడనే (ట్రెజరీ బెంచ్‌లో) కూర్చోవచ్చు.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :—లేదండి. అక్కడ ఇప్పుడు చీమలూ, దోమలు ఎక్కువ అయిపోయినవి.

Sri M. Manik Rao (Thandur) :—Mr. Speaker, Sir, to-day I am in the House (having been under detention for the last 4 days). I want to say something (regarding what happened on the 23rd).

Mr. Speaker :—You can speak in the general discussion on the budget.

Sri M. Manik Rao :—I have got so many things to say.

Mr. Speaker :—You can have sufficient time.

Sri M. Manik Rao : –That is not sufficient.

Mr. Speaker : —What time do you want ?

Sri M. Manik Rao :—Five minutes.

Mr. Speaker :—You can have even ten minutes.

Sri M. Manik Rao : —I will reserve that time for good things.

Mr. Speaker :—Then what you want to say now is a bad things?

Sri M. Manik Rao :-It is a bad thing for the Government, Sir.

Mr. Speaker : –Whatever happened, you expect somebody on behalf of Government to reply.

M Manik Rao :—Sir, as an elected representative of the House, I want to bring to the notice of the hon. Members of the House how the Police Department is behaving outside. On the 23rd morning I came from Bombay by plane ; the Chief Minister was also in the same plane. I arrived at 9-30 a.m. here; I received a personal invitation from the Mayor to attend the function there (at the Gun Park). At 10-30 a.m. I went there. You know want happened on that day. The Police have behaved brutally, espicially towards the ladies. I told the officers "We have come here after making so many arrangements for the function ; we have achieved our purpose. Please wait for 5 minutes and you can arrest as many people as you want and take to Control Room." Then immediately one officer started beating a lady. I asked the Police to arrest us. One officers a responsible Deputy Commissioner Sri Subramanyam came and abused me. I want to move a privilege motion against this officer. Especially, howevermuch Mr. Vengal Rao may defend these officer in the House, saying that they are behaving properly, their behaviour is rude towards the elected representatives of the people

Mr. Speaker :—I am asking the Home Minister.

Sri M. Manik Rao : —The behaviour of the Police is like this Sir ; We said : "It is a matter of 5 minuts only" but they do not have any common sense. I do not care what the Home Minister replies.

Mr. Speaker :—It is really unfortunate that you were not present here during the last four days. What I am saying is these matters were discussed on the floor of the House. These things were brought to the notice of the Government; not only that ; an adjournment motion was admitted and there was discussion on the 24th night. Subsequently also after the question hour, number of members raised this issue. I think with regard to the man-handling of some of the ladies, it was brought to the notice of the Minister. The Minister also made a statement a about these things. It is not as though for the first time you are referring to all these things. Subsequently, the Government also seem to have changed their attitude. I do not know what they are going to decide. For a peaceful atmosphere in the House, it is better not to raise this issue again on the floor of the House.

Sri M. Manik Rao :—I do not have any confidence in the Government.

Mr. Speaker :—Nor have they any confidence in you. Whatever it may be it is better we develop some kind of mutual confidence and mutual trust. Otherwise mutual distrust only leads to misunderstanding.

Sri N. Ramachandra Reddy :—It is true that this matter has been discussed in this House, but Mr. Manik Rao was not present because he was under arrest. He is now giving the information about his experience there—what he has experienced from the Police. It is really unfortunate that the police misbehaved and acted in that irresponsible manner. You were pleased to observe that the attitude of the Government is changed. What are we to take for granted.

Mr. Speaker :—There is only one thing I want to bring to the notice of this House. Is this House going to sit in judgement and enquire what happened there and what Mr. Manik Rao says regarding what they did or what the Police say about how these people behave. It is not for us to sit in judgement over what happened there actually.

Sri N. Ramachandra Reddy :—You are correct. For the same reason we were demanding a judicial enquiry into what happened outside.

Mr. Speaker:—That is a differenet matter altogether.

Sri N. Ramachandra Reddy :—If a judicial enquiry is held, all this will be set at rest.

Mr. Speaker :—That is the proper thing. When you question the correctness of the facts as stated by the Home Minister you can ask for a judicial enquiry. But to ask the House so sit in judgement over what has happened there, it won't be proper. I do not know what the Minister concerned has got to say.

Sri N. Ramachandra Reddy :—Only a judicial enquiry will prove what actually happened. That is what you said, Sir.

Dr. T. V. S. Chalapathi Rao:-You were pleased to observe that this house cannot be treated as an enquiring body, but when members of this House are subjected to bleeding wounds should not the matter be raised here ?

Mr. Speaker :—I do not know whether you have understood me correctly. We cannot enquire into what has happened there actually and sit in judgement over what has happened. That is not possible for this House nor is it possible for any House. But as suggested by Mr. Ramachandra Reddy any member can ask for a judicial enquiry and it is for the Government to consider about it.

శ్రీ జి. లచ్చన్న :—జుడిషియల్ ఎంక్వయిరీ అడగడం సబబుగానే వున్నది, మంచి పనే అని తమరు సెలవిస్తున్నారు.

Mr. Speaker :—The member can ask for it. అని చెప్పాను నేను.

శ్రీ జి. లచ్చన్న :—మంచి పని అన్నప్పుడు తమరుకూడా సలహా యిస్తే చేస్తారేమోనని.

Mr Speaker :—I said the members can certainly ask for the judicial enquiry. It is for the Government to consider. Whether it is right or wrong, it is not for me to make any observation.

(Smt. Eswari Bai wanted to speak),

Mr. Speaker :—We don't have time for discussion on the budget. This is happening every day; and members complain that the Speaker is not giving time. What can the Presiding Officer do?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఇటువంటి సందర్భాలు చాలా వస్తున్నాయి. చాలా రిపిటెక్‌గా కూడా వస్తున్నాయి. డిస్‌ట్రస్ట్ లేకుండా, మ్యూచువల్ ట్రస్ట్ మ్యూచువల్ అండర్‌స్టాండింగ్ వుంటే సమస్యలు తగ్గిపోతాయని సూచించారు. అది మా చేతిలోనూ, మీ చేతిలోనూ వున్న విషయంకాదు. అది ఆచరణలో ప్రభుత్వ విధానం, యితర పక్షాల బాధ్యత మీద ఆధారపడి వుంటుంది. ప్రస్తుతం ఒక సభ్యుడు తనకు జరిగిన అక్రమం గురించి, పోలీసువారు చేసిన దుశ్చర్య, దుండగం గురించి చెప్పినప్పుడు దానిపైన బాధ కలిగినప్పుడు....

Mr. Speaker :—I would once again very earnestly appeal to the House not to raise this issue. Several things are happening. If you want to say your experiences, kindly do not compel me to the necessity of saying my own experiences. Kindly don't create trouble; it is better we don't discuss about these things I am more interested in the peaceful atmosphere in the city and the State. It is only for that reason I would request the members not to raise this issue again and again before the House. It will only lead to excitement.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—నక్సలైట్ల విషయంలో కాని మిగతా విషయాలలో కాని సామాన్య ప్రజలకు జరిగే ఇబ్బందులను గురించి కూడా.

Mr. Speaker :—40,000 people–they came day before yesterday. Did a single incident happen?

Sri M. Manik Rao :—That depends upon the trust or distrust of the people towards the Government.

Mr. Speaker :—How is it the other day so many things are happening. God knows.

శ్రీ జి. లచ్చన్న :—ఆ 40 వేల మంది ప్రొసెషనును ప్రభుత్వం బాన్ చేసి ఉంటే ఏమై ఉండేది ?

మిస్టర్ స్పీకర్ :—బాన్ చేయని రోజులలో ఏమి జరుగుతున్నాయి, లచ్చన్నగారూ. I do not like to enter into a discussion. You can say whatever you want. The only thing is it won't go into record. In the interests of peaceful atmosphere again and again I have been appealing to the members.

శ్రీ జి. లచ్చన్న :—ఒక శాసనసభ్యునికి ఏదైనా బాధ కలిగితే ఈ శాసన సభలో చెప్పడానికి అవకాశం ఉంటుందా లేదా క్లారిఫై చేయండి.

మిస్టర్ స్పీకర్ :—శాసనసభ్యునికి అంత మాత్రం హక్కు లేకపోతే శాసన సభ ఎందుకు? స్పీకర్ ఎందుకు ? He is giving notice of breach of privilege

దానిపై మాట్లాడవచ్చు. జనరల్ డిస్కషనులో మాట్లాడవచ్చును అన్నాను కదా.

శ్రీ జి. లచ్చన్న :—మీరు జనరల్‌గా అబ్జర్వేషను చేయడంవల్ల —

మిస్టర్ స్పీకర్ :— ఈ విషయం గురించి తరుచుగా డిస్కస్ చేయడంవల్ల ఎట్మాస్ఫియర్‌ను విషియేట్ చేసిన వారం అవుతామని చెప్పానే కాని శాసన సభ్యునికి హక్కు లేదని కాదు. ఐవిల్ బిది లాస్ట్ పర్సన్— గౌరవసభ్యుల హక్కులకు భంగం కలిగించాలనేది నా అభిప్రాయం కాదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇక్కడ డిస్కస్ ఐతే బైట ఎట్మాస్ఫియర్ విషియేట్ అవుతుందని తమరు అంటున్నారు. ఇక్కడ డిస్కషను జరిగితే బైట ఎట్మాస్ఫియర్ బాగా ఉంటుందని మేము అనుకుంటున్నాము.

Mr. Speaker:—That is also possible provided we are able to guide them by proper discussions in this House. The only thing is let us not create heat and excitement.

Sri N. Ramachandra Reddy:—We are not creating any heat.

Mr. Speaker:—That is all what I want.

Sri N. Ramachandra Reddy:—When once judicial enquiry is made everything will come out. Or is it the policy not to have and judicial enquiry at any time, whatever may happen?

Mr. Speaker:—Has the Chief Minister got to say anything?

Sri K. Brahmananda Reddy:—The Home Minister has already said there is absolutely no case for any judicial enquiry, Sir.

Sri N. Ramachandra Reddy:—Only in this matter or in any matter?

Sri K. Brahmananda Reddy:—How can it be said with regard to any matter? This is not a moot court. If any matter comes you may raise; that will be answered then.

Sri N. Ramachandra Reddy:—Because of the attitude of the Government, I am raising this point.

## FELICITATIONS TO SRI G.V. CHOWDARY, SECRETARY TO THE LEGISLATURE

Mr. Speaker:—It is my duty to inform the House that Sri G. V. Chowdary, Secretary of our Legislature is retiring from tomorrow, i.e, 1st March, 1970. It is not necessary for me to tell you any thing about Mr. Chowdary because all of you know him equally well as myself and there are some members who know him from a much longer time than myself. Sri G.V.Chowdary was called to the Bar and he started his profession as Barrister in Guntur in the year 1940. He was Public Prosecutor in Guntur in 1949 when he was appointed as Joint Secretary of the Madras Legislature by Rajaji. In 1953 when the Andhra State was formed he was appointed as the Secretary and from 1953 continuously he has been Secretary till now of the Andhra Pradesh Legislature. I think of all the Secretaries who has put in the longest service as Secretary of a Legislature. From my experience of him for the last 8 years I must say that in the discharge of his duties he acted very consiously and as most of you know, the office of

Secretary is not only an administrative one but also the Secretary has to guide and advise not only the Presiding Officer but even some of the members of the Legislature. On the administrative side I am not competent to say anythi g because I do not exercise my powers on the Administrative side, but so far there is absolutely no kind of complaint from any quarter and to my knowledge he has been discharging his duties admirebly well, in a very exemplary manner, I should say. The kind of relationship which existed between the staff and the Secretary and the Presiding Officer - both the Chairman and the Speaker has been not only very cordi l but I should say, they are functioning like a family and we have been ge ting on so admirably well that there is absolutely no complaint and no cause for any kind of friction what soever. We will all miss him very much hereafter. Particularly he has been very helpful to me in critic l situations, giving proper advice and guid ng me properly and I would very much miss him hereafter. It may not be proper for me to say that the job of a Speaker has become very difficult and he has got to be very careful and understand the sentiments of the members and discharge his duties in a very tactful manner. In discharge of his duties as Presiding Officer, the Speaker naturally looks to the Secretary for some kind of help or guidence and Mr. Chowdary of course as I once said in February, 1967, in the last session - he is more fit to be a politician than an officer. I do not know after retirement what he is thinking of. It is for him to decide his future course of action. I would only say that so far as I am concerned and so far as this House is concerned, he has been of very great help and service to all of us.

I am very glad to say that so far as the successer is concerned, Sri Shanker Reddy has been working as Additional Secretary. He is also a man with very ideal temperament and a man who has had a brilliant academic career. He comes from Mahaboobnagar District, standing first in Mathematics and subsequently completed his Law Degree from the Osmania University, scoring First Class in both the years. He has had a very brilliant career and he was Joint Secretary, Law Department before he was appointed as Secretary of this Legislature. He practise at the Bar for about 10 years. More than that he is a good sportsman and I hope that with the sportsman spirit which he must have developed as a sportsman he will try to infuse that spirit amongst the members of the House by his association with them.

I am sure that we have been able to find a very equally capable substitute in Mr. Shanker Reddy and that he will be able to guide us properly in conducting the proceedings of this House.

In view of the long and distinguished service which Mr. Chowdary has rendered to this House, I would like to appoint him, if you all agree, as an Honorary Officer of this House. There is ofcourse, a president for this. As the Hon. Officer of this House, he won't have any duties to discharge, nor will have any rights also. The only right he will have to come straight away, royally to this House, come to my Chamber and at this times offer advice to any Hon. Members or the Speaker who may seek his advice. In recognition of his services, I would like to appoint him as an Hon. Officer of this House.

I only wish him God-speed, long life and prosperity on behalf of myself and the Hon. Members of this House.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అధ్యక్షా, జి. వి. చౌదరిగారు ఈ మధ్యాహ్నం నుంచి పదవి విరమిస్తున్నారు ఇప్పుడే తమరు శలవిచ్చినట్లు దాదాపుగా 20 సంవత్సరాల కాలంపాటు లెజిస్లేచర్‌కు సెక్రటరీగా ఉంటూ గౌరవసభ్యులకు, ప్రిసైడింగ్ ఆఫీసర్సుకు ఎంతోసహకారిగా ఉన్నారని తమరు చెప్పినటువంటి మాటతో నేను ఏకీభవిస్తున్నాను. వారు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉంటూ ఉండేవారు. వారిది నిడుబ్రోలు గ్రామం. వారి ఇంటిపేరు గోగినేని వెంకటప్పయ్య చౌదరి. నాకు గుంటూరులో అక్కడ ప్రాక్టీసు చేస్తున్నటువంటి వాడను కాబట్టి, మాకు 1940 ముందునుంచి 1935 నుంచికూడా సన్నిహితమైన సంబంధం. రాజకీయాలు యింకముందు రోజులలోనని తమరు అన్నారు. వెనుకనే ఉన్నాయి, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :—నాకు తెలియదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇండివిడ్యువల్ సత్యాగ్రహంలో జైలుకి పోయారు. తరువాత పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయినారు. అది అయిపోయినతర్వాత సర్వీసు కమిషనువారు సెలక్టుచేయడం, వారు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతూఉన్నది. తమరు చెప్పినట్లు వారూ స్పోర్ట్సులో చాలా శ్రద్ధ ఉన్నటువంటి వారు. స్పోర్ట్స్ కౌన్సిలులో 10 సంవత్సరాలు సభ్యులుగా ఉన్నారు. లాన్ టెనిస్ అసోసియేషనుకు ఒలంపిక్ అసోసియేషనుకు, ట్రెజరరుగా ఆనరరీ శక్రటరీగా కూడా ఉంటూ ఉండినారు. మొత్తంపైన తమరు చాలాచక్కగా ఎఫిషియెంటుగా అందరియొక్క సానుభూతిని లేకపోతే సహకారాన్ని తెచ్చుకుంటూ కార్యక్రమాలు చక్కగా నిర్వహించినారనేటటువంటి నిర్వివాదం. అందువల్లనే అధ్యక్షా, వారికి 3 సంవత్సరాలపాటు ఎక్స్‌టెన్షన్‌కూడా వచ్చింది అనుకుంటాను. ఏమయినప్పటికి ఈరోజుఈశాసనసభతో ఇలాంటి సంబంధం లేకుండా పోవడం ఒక విధముగా నష్టమేమో. ప్రభుత్వానికికూడా అనేక సందర్భాలలో చక్కటి సలహాలు యిస్తూండేటటువంటివారు. దానితోపాటు అపోజిషన్ వారికికూడా చక్కనిసలహాలు యిస్తూండేవారు. సలహాలను యివ్వడంలో నిష్పక్షపాతంగా ఉండేవారు. వారి చాంబర్సులో గౌరవసభ్యులు అందరూ వెళ్ళి మాట్లాడడానికి అవకాశం యిప్పటికిఉంది, అధ్యక్షా. మాకు అవకాశంలేదు కాని ఎక్కువ అపోజిషనువారు అక్కడ కలుస్తూ ఉంటారు. ఏమిఉన్నప్పటికి తప్పుఏమీలేదు. అందులో ఈ పాత్ర శక్రటరీ లెజిస్లేచర్ కేవలం ఏదో గదిలో కూర్చుని చేసే ఉద్యోగం కాదని తమకు తెలుసును. కొంత పెద్దలందరితోను గౌరవసభ్యులందరితోను సంబంధం ఉండాలి. వారు చక్కని కార్యక్రమాలు చూసుకున్నారు. సలహాలు కూడా చెప్పారు. సరియైన సలహాలుకూడా చెప్పారు. ప్రిసైడింగ్ ఆఫీసరుకు సహాయకారిగా ఉన్నారు. ఇవన్నీకూడా చక్కగా నిర్వహించినందుకు తమరు, మా అందరితరపున నేను నా అప్రీసియేషను వెల్లడిచేస్తున్నాను. సరే తమరు యిన్ రికగ్నిషన్ ఆఫ్ హిజ్ సర్వీసెస్ ఆనరరీ ఆఫీసర్‌గా పెట్టినారు. దానితోకూడా నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అధ్యక్షా, వారికి మీరు యిచ్చినటువంటి సలహా కొంచెం బాగానే ఉంటుందేమో. వారికి పిల్లలులేరు. బాధ్యతలు ఎక్కువగాలేవు. ఏదో దేవుడు యిచ్చిన ఆస్తికూడా ఉంది. ఏదో వారిసంగతి వారు నిర్వహించుకుంటారు. అధ్యక్షా, వారిస్థానే వస్తున్నటువంటి మిత్రులు శంకరరెడ్డిగారు యిప్పుడే తమరు చెప్పినట్లు అకడమిక్ కెరియర్‌లో నుంచి ఉన్నతస్థాయిని సంపాదించినారు. అనుభవం సంపాదించినారు, యాజ్ ఏన్ ఎడ్వొకేట్, యాజ్ ఎ జుడిషియల్ మెంబర్

లా కమిషన్‌లో సభ్యులేకాకుండా మన శక్రటేరియటులో ఉంటూ వారికి స్పోర్ట్సు ఉన్నాయనుకుంటా. కాని ఏమయినప్పటికి మీరు గమనానికి తీసుకొని రానటువంటి విషయం ఒకటి గౌరవసభ్యులకు మనవిచేయదలచుకున్నాను. ఉస్మానియా అథారిటీస్ ఆ రోజులలో వందేమాతరాన్ని పాడడానికి వీలులేదని నిషేధం ఉన్నటువంటి సందర్భంలో వీరంతా మిస్టర్ శంకరరెడ్డి విత్ 600 అదర్స్ వెంట్ టు నాగపూర్ (Mr. Sankara Reddy with six hundred others went to Nagpur. అనేటటువంటిది జ్ఞాపకం చేస్తున్నాను. తరువాత 1948 లో కూడా యిక్కడ రెస్పాన్సిబుల్ గవర్నమెంట్ రావాలనే ఉద్యమం వచ్చిన సందర్భాలలో In response to the call from the Hyderabad State Congress Sir, Iam told he had given up his practice That is certainly..

Mr. Speaker :—A great sacrifice.

Sri K. Brahmananda Reddy :—A silver living, I should say, in this career. It is intensely patriotic. అందుకని నేను వారికి ఈ స్థానంలో వచ్చిన సందర్భంలో I extend my good wishes to him, Sir, and also assure him of our cooperation in the discharge of his duties. I, again. wish Mr. Chowdary, a close friend of mine for the past three decades, a successful career in whatever he may choose and also wish him Good Health. Thank you, Sir.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, నేటి మధ్యాహ్నం మనకు శక్రటరీగా ఉంటూ వచ్చిన జి.వి. చౌదరిగారు పదవీవిరమణ చేస్తున్న సందర్భంలో తాము తమ అభిప్రాయాన్ని శలవిచ్చినారు. ముఖ్యమంత్రిగారుకూడా తమ అభిప్రాయాన్ని శలవిచ్చినారు. మీ యిరువురి అభిప్రాయములతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అయిన తరువాతనే చౌదరిగారితో పరిచయం నాకు కలిగింది. చౌదరిగారి గుణగణాల విషయం వారి ఎదరుగా వారిని యిక్కడ కూర్చోబెట్టి చెబుతూఉంటే బాగుండదేమో వారిని ఎంబరాసింగ్ పొజిషన్‌లో పెట్టినవారము అవుతామనుకుంటాను. ఐనా సందర్భమును అనుసరించి కొన్ని ముక్కలు చెప్పక తప్పదు. వారు మద్రాసు రాష్ట్రములో జాయింటు సెక్రటరీగా అప్పాయింటు అయి, అంతకు ముందు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గాను, ప్రాసిక్యూటర్‌గాను ఏర్పాటు అయి ఆ కార్యక్రమాలలో ఎట్లా నిర్వహించారనే విషయము నా కంటె ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వము ఉన్న మెంబర్సుకు ఎక్కువ అనుభవము ఉంటుంది. నేను ఇక్కడ సెక్రటరీ, లెజిస్లేచరుగానే చూస్తూ వచ్చాను. As an Officer ఆయన capablities, administrative capacities మనము చూశాము. ఎవరిని నొప్పింపిక. తాను నొవ్వక అందరిని సంతోషపెడుతూ వ్యవహరించారు. ఏ ఉద్యోగములో ఉన్నప్పటికి, ఏ రాజకీయాలలో వున్నప్పటికి ఒక tact, temperment అన్నింటికన్న ముఖ్యము. అది చౌదరిగారితో నూటికి నూరు పాళ్లు ఉందని మనము ఒప్పుకోక తప్పదు. వారు స్పోర్ట్సు కౌన్సిల్ సభ్యులుగా 10 సం.ల పాటు ఉన్నారు. నేను స్పోర్ట్సు కౌన్సిల్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు వారితో నాకు ఎక్కువ సన్నిహిత సంబంధము కలగడము జరిగింది. దానిని అనుసరించి స్పోర్ట్సు ముందుకు ఎట్లాతీసుకుని వెళ్లాలి అనే కార్యక్రమములో మేము అందరమూ కలసికట్టుగా వ్యవహారము జరిపే పరిస్థితి కలిగినది. ముఖ్యమంత్రిగారు చెబుతూ అపోజిషను మెంబర్సు హెచ్చుగా చౌదరి గారియొక్క రూమ్‌లో కూర్చొంటున్నారు అంటున్నారు. కాని నేను అటువైపు

కూర్చొన్నప్పుడు కూడ చౌదరిగారి రూమ్‌లో ఎక్కువ భాగము గడుపుచుంటూవుండే వాణ్ని. నేను ఇటువచ్చిన తరువాత మీరు దయవుంచి మాకు రూమ్ ప్రత్యేకముగా ఏర్పాటు చేశారు కాబట్టి చౌదరిగారి రూమ్‌కి దూరముగా వుంటున్నామని మనవి చేస్తున్నాను. ఏమైనప్పటికి ఆయన చక్కని సలహాలు ప్రభుత్వానికే కాదు. తమకే కాదు, ప్రతిపక్షము మెంబర్సుకుగాని ఎవరిని నొప్పించక సలహాలు ఎప్పటికప్పుడు యిస్తూ వచ్చారు. తమ విద్యుక్త ధర్మాన్ని సక్రమముగా నిర్వహిస్తూ వచ్చారు. పదవీ విరమణ సందర్భములో ఇంకా వారికి ఆయురారోగ్యాలను భగవంతుడు యివ్వాలని ప్రార్థిస్తున్నాను. మీరు మీ ఆప్యాయతవల్ల ఆనరరీ ఆఫీసరుగా ఏర్పాటు చేశారు. మీ అభిప్రాయము సక్రమముగా వున్నది. కాని వారికి దేనిలో ఆసక్తి హెచ్చుగా వున్నదో మనకు తెలుసు. రాజకీయాలలో రాజకీయవాదులకు ఉండే టాక్టు, ఓపిక మనకన్న ఎక్కువగా చౌదరిగారికి వున్నవని మనకు తెలుసు. మనము ఏ పార్టీ అయినా సహకారము యివ్వవలసిన బాధ్యత వుంటుందని నేను అనుకొంటున్నాను. వారిని సక్సీడ్ చేసే వారు శంకరరెడ్డిగారు. శంకరరెడ్డిగారితో నాకు 40 ఏళ్ల పరిచయము ఉంది. మేము, వారు చిన్నప్పటినుంచి ఒకచోట ఉండి చదువుకొన్న వారము. వారి స్వభావము నాకు బాగుగా తెలుసు. వారి క్వాలిటీస్, కెకీస్ విషయం తమరు శలవిచ్చారు. ఉస్మానియా యూనివర్శిటీలో మేమంతా ఒక హాకీ టీమ్‌లో సభ్యులము. ఆ టీమ్‌లో అండర్‌స్టాండింగ్ ఆ విధంగావుంటూ ఉండేది. ఒకరిని ఒకరు ఎగ్జిబిట్ చేసుకొనవలసిన పరిస్థితి ఉండేది. ఆ స్పోర్ట్సుమన్ స్పిరిట్‌ని వారు ఇక్కడకూడ ఎగ్జిబిట్ చేస్తారనే నాకు పూర్తి నమ్మకము వున్నది. చౌదరిగారు స్పోర్ట్సులో ఎక్కువ పాత్ర తీసుకొన్నారని ఇదివరకే మనవిచేశాను. ఏ వృత్తిలో ఉన్నప్పటికి స్పోర్ట్సుమన్ స్పిరిట్ అనేది ప్రత్యక్షమైనట్లయితే సక్సెస్ వచ్చినా, డిఫీట్ వచ్చినా ఆక్కరకు వస్తుందని మనవిచేస్తున్నాను. శంకరరెడ్డిగారు సుప్రీమ్ కోర్టు జస్టి జగన్మోహనరెడ్డిగారి ఆఫీసులో కొన్నిసంవత్సరాలు పనిచేశారు, సెక్రటేరియట్‌లో జాయింటు సెక్రటరీగా, లా సెక్రటరీగా వున్నారు. లా కమిషనులో కొంతకాలము పనిచేశారు. ఇక్కడ 5, 6 మాసాలనుంచి అడిషనల్ సెక్రటరీగా వుంటూ స్టడీ చేస్తున్నారు. చౌదరిగారు ఏ వాతావరణాన్ని ఏ విధంగా సృష్టించారో అదే వాతావరణాన్ని ఇంకా ఇంప్రూవ్‌మెంటు ఉండే దానిని సృష్టించడానికి ప్రయత్నము చేస్తారని నాకు ఉన్న 40 ఏళ్ల పరిచయముతో ఊహించడానికి అవకాశము కలుగుతున్నది. చౌదరిగారికి వీడ్కోలు యిస్తూ, శంకరరెడ్డిగారికి ఆహ్వానము చెబుతూ ఇద్దరికి అభినందనలు తెలుపవలసిన అవసరము ఉంది. అది సభయొక్క సాంప్రదాయము. వాటిని చక్కగా కాపాడడానికి ముందు వారి సలహా, వీరి ప్రయత్నము రెండూ సక్రమముగా ఉంటాయని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, చౌదరిగారి గురించి తమరు, సభానాయకులు బ్రహ్మానందరెడ్డిగారు వ్యక్తపరచిన అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మా రాజకీయ జీవితానికి నిడుద్రోలుకు ఉన్న పరస్పర సంబంధాలను బట్టి చౌదరిగారు మద్రాసు శాసనసభకు జాయింటు సెక్రటరీకాక పూర్వమునుంచి వారితో ఉన్న పరిచయము చాల పురాతనమైనది. పనాతనమైనది వారు ఈ నాడు పదవినుంచి విరమిస్తున్నారంటే ఒక మంచిని సాధించడానికి ఉపయోగపడాలని కోరుకొనేవారిలో నేను ఒకణ్ణి. ఏ ఒకమైన మంచి వస్తుందని చెప్పేదానికి అవకాశములేదు.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వారు సమర్థులు, చాల అవకాశాలు ఉన్నవి, ఆర్థిక స్తోమతు ఉంది అన్నారు. వారి పూర్వపు రాజకీయము, ఇప్పుడు రాజకీయము ఇకముందు నిర్ణయించగలరు అంటే వారు రాజకీయ ప్రావీణ్యత కలిగిన చక్కని వ్యక్తి కాబట్టి పొలిటికల్ పోర్టుఫోలియో పెట్టి ఒకమంత్రిగా వారిని పెట్టుకొంటే చాల సమస్యలు పరిష్కారమవుతాయని ఒకసారి బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నేను కాకతాళీయముగా మనవిచేశాను. అది సాధ్యమవుతుందో లేదో. రాజ్యసభ ఎన్నికలు వస్తున్నవి. జూన్‌లో కౌన్సిల్‌కి ఎన్నికలు వస్తున్నవి. ఇంత అనుభవము కలిగినవారికి ఎందులో ఇవ్వగలుగుతారనేది మాకేమీ తెలియదు. అసెంబ్లీ సెక్రెటరీగా ఉండవలసిన దృక్పధములు, ధర్మాలు, సాంఘిక సాంగత్యాలు ఉండి అధికార పక్షానికి ప్రతిపక్షానికి విశ్వాసముగా మెలగడమనేది సాధారణమైన వ్యక్తులకు సాధ్యమయ్యే విషయముకాదు. అటు ప్రభుత్వానికి బాధ కలుగకుండా ప్రతిపక్షముతో స్నేహముగా ఉండే శక్తి సామర్థ్యాలు చౌదరిగారి మాదిరిగానే శంకరరెడ్డిగారికి ఉంటాయని ఆశిస్తున్నాను. వారి విజ్ఞానము, ప్రావీణ్యత, దేశభక్తి విషయము తమరు, బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. చౌదరిగారు ఏ విధంగా స్వాతంత్ర్య పోరాటములో అభిమానము, ఆప్యాయత, దేశభక్తితో ప్రజా జీవితములోకి వచ్చారో అటువంటి ఆప్యాయత అభిమానము, పట్టుదల, త్యాగబుద్ధి ఉన్నవారు శంకరరెడ్డిగారు కూడ అనేది ఇప్పుడు పెద్దలు చెప్పినమాటల వల్ల స్పష్టమౌతోంది. శాసన సభయొక్క ధర్మాలను, హక్కులను కాపాడవలసి వచ్చినప్పుడు ప్రభుత్వానికి యిబ్బంది అనుకోకుండా న్యాయానికి, ధర్మానికి సాంప్రదాయానికి నిలబడి అదనపు కీర్తి ప్రతిష్టలను శంకరరెడ్డిగారు సంపాదించగలుగుతారని ఆశిస్తూ, చౌదరిగారి సేవలు ఈ శాసనసభకు కాకపోయినా మన దేశముయొక్క ప్రజాస్వామిక శాసనసభా కార్యక్రమాలకు తప్పక లభ్యము కావాలని కోరుకొంటూ శలవు తీసుకొంటున్నాను. వారికున్న అనుభవాన్ని దేశానికి ఇంకొక రకంగా ఉపయోగిస్తారని అభిలషిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, శ్రీ చౌదరిగారి పదవీ విరమణ సందర్భంలో తమరు ముఖ్యమంత్రిగారు శలవిచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. వారితో నాకు 20 సంవత్సరముల పరిచయము. వారు శాసన సభాకార్యదర్శిగా శాసనసభ రూల్సు రెగ్యులేషన్సు వర్తింపచేయడంలో ఇంటర్‌ప్రిట్ చేయడంలో ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు అనుగుణంగా ఉపయోగపడ్డారని తెలియచేస్తున్నాను. అనేక సందర్భాలలో అధికార పక్షాలకు ప్రతిపక్షాలకు మధ్య వచ్చిన అభిప్రాయబేధాలను పరిష్కరించడంలో కార్యదర్శిగా వారి ప్రాముఖ్యత వారి నేర్పరితనము నైపుణ్యత పాలిటిక్స్‌లో వారికున్న ప్రావీణ్యత తెలియనివి కావు. చౌదరిగారికి వేరే రాజకీయ పాలిటిక్సు ఉండవచ్చు. వారికేమి పాలిటిక్సు ఉన్నాయో మనం చూస్తున్నాం. మనది వివిధ వర్గాలకు వివిధ రాజకీయ అభిప్రాయాలకు సంబంధించిన పాలిటిషియన్సుతో కూడిన వ్యవస్థ కాబట్టి వీరందరితో చర్చించడం అందరి అభిప్రాయాలు వినడం ఓపికగా అర్థంచేసుకొనడం శాంతంగా కార్యకలాపాలు జరిపించడంలో అందెవేసిన చేయ్యి శ్రీ చౌదరిగారు. వీరి అనుభవాన్ని కొత్తగా వచ్చే శ్రీ శంకరరెడ్డిగారు అలవరచుకుని యీ శాసనసభలో ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య పద్ధతులను అమలుచేయడంలోను, ప్రతిపక్షాలకున్న అర్హతలు చూపించడంలోనూ ప్రజలసమస్యలు ప్రతిబింపింపచేసిన్యాయం చేకూర్చడంలోనూ చౌదరిగారి సాంప్రదాయాలకు మెరుగులు దిద్దాలని మనవి చేస్తూ

చౌదరిగారికి వీడ్కోలిస్తూ కొత్త కార్యదర్శిగారిని ఆహ్వానిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్) :--అధ్యక్షా, శ్రీ చౌదరిగారి పదవీ విరమణ సందర్భంలో తమరు ముఖ్యమంత్రిగారు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. 20 సంవత్సరాలుగా వారు శాసనసభకు చేసిన కృషికి అభినందనలు. నాకు గత మూడు సంవత్సరములుగా పరిచయం. ఈ మూడు సంవత్సరములుగా మేము ఏమి అడిగినా ఓపికగా వినడం సమాధానాలు చెప్పడం చేసేవారు. మా ఇబ్బందులు వారికి చెబితే మా సమస్యలు పరిష్కరించడంలో అందరికూ తోడ్పడేవారు. అధికార పక్షం అని ప్రతిపక్షం అనిలేకుండా అందరినీ సమానంగా చూచేవారు. ఇవాళ దేశంలో అనేక పరిణామాలు జరుగుతున్నవి. దేశాన్ని అభ్యుదయ పంథాలో ముందుకు తీసుకుని పోవాలని ఒక ప్రక్క అభివృద్ధినిరోధక పంథాలో వెనక్కు తీసుకుని పోవాలని మరొకప్రక్కఉన్న ఈ పరిస్థితులలో దేశంలో నూటికి 70-80 మందిఉన్న అశేష ప్రజానీకంపడే కష్టాలయడల ప్రత్యేక సానుభూతి చూపించి అట్లాంటి రాజకీయాలు వారు భవిష్యత్తుల్లో చూపించి దేశ అభ్యుదయంలో వారి పాత్ర ఉండాలని ఆశిస్తూ వారి స్థానంలో వచ్చే శ్రీ శంకరరెడ్డిగారు చౌదరిగారి లాగే అన్ని పక్షాలను సమానంగా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :— అధ్యక్షా, శ్రీ చౌదరిగారి పదవీ విరమణ కొత్తగా వచ్చిన మాబోటివారికి బాధగా వుంటుంది. ఎందుకంటె మేము పంపిన ప్రశ్నలు తమరు డిజలవ్ చేసి పంపిస్తుంటే మేము చాల కోపంతో వారి రూము లోపలికి వెడితే వారు మంచి మాటలుచెప్పి ఎంత కోపంతో లోపలకు పోతామో అంత శాంతపరచి మమ్ములను పంపిచేవారు. మాకు శాసనసభలో యీ విధంగా నడిస్తే రాణిస్తారని సలహాలు ఇచ్చేవారు. వారినుంచి ఎంతో నేర్చుకుని శాసనసభలో మా విద్యుక్తధర్మాన్ని న్యాయంగా నిర్వర్తించడానికి తోడ్పడ్డారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ప్రతిపక్షాలవారు ఎప్పుడుపోయినా బాగా మాట్లాడేవారు. వారికి పిల్లలులేరు కాని పిల్లల కోడిలాగ ఆయన చుట్టూ పదిమందికి పైగా అన్ని పార్టీలవారూ ఉండేవారు. ఆ విధంగా ప్రభుత్వానికి ప్రతిపక్షాలకు సంధానకర్తగా ఉండేవారు. ముఖ్యమంత్రిగా రన్నారు నాకు చిన్నప్పటినుంచి తెలుసునని. అందువలన ఆ ఆప్యాయత ఆ ప్రేమతో ప్రభుత్వ పక్షానికి ప్రతిపక్షానికి వారధిగా ఉన్నారేమో. పాత శక్రటరీగారికి వీడ్కోలిస్తూ కొత్త శక్రటరీ శంకరరెడ్డిగారు మేధావంతులు, వీరు చౌదరిగారి అనుభవాలు వరవడిగా పెట్టుకుని వారు ఎక్కువగా ప్రతిపక్షాలకు సంబంధించి ప్రభుత్వంలో జరిగే మంచి చెడ్డలు ఫోకస్‌చేసి వారిదృష్టికి తేవాలంటె ప్రతిపక్షాలకు అవకాశం ఉండాలి. అలాంటప్పుడు దానికి దోహదం ఇచ్చి యీ సత్సంప్రదాయాన్ని నిలబెట్టడానికి పూనుకుంటారని ఆశిస్తూ చౌదరిగారికి వీడ్కోలిస్తూ కొత్త శక్రటరీగారిని ఆహ్వానిస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూరు) :— అధ్యక్షా, నా ముందు మాట్లాడిన అందరితో ఏకీభవిస్తూ చౌదరిగారి భవిష్యత్తుకు నాకు తోచిన సలహాలిస్తున్నాను. బ్రహ్మదేవుడు తలిస్తే ఆయుస్సుకు కొదవా అన్నట్లు బ్రహ్మానందరెడ్డిగారు తలిస్తే ఉద్యోగాలకు కొదవా. చౌదరి గారికున్న ఎక్స్‌పీరియన్సుకు అసెంబ్లీ పోర్టుఫోలియో ఒకటిపెట్టి వారిని మంత్రి చేస్తే బాగుంటుంది. అన్నిటికంటె సులువుగా వచ్చే ఉద్యోగము మంత్రి ఉద్యోగము.

భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ఇవ్వాలని పుత్రపౌత్రాభివృద్ధికలగాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

Dr. T. V. S. Chalapathi Rao :- Sir, it is with great pleasure I associate myself with what all has been said about Sri G.V. Chowdary who is laying down his office this after-noon. I know Mr. Chowdary not so intimatly but being people belonging to Vijayawada and Guntur. I have know him for a long time ever since he has been practising as a lawyer. I do not know nor as I able to recollect any occasion when he and our hon. Chief Minister appeared in two opposite cases at a time while they were practising in Guntur and Narasaraopet. Whatever it is, when we are bidding farewell to Mr. Chowdary. I am reminded of the farewell that we bade to Sri R. V. Krishna Iyer, Secretary of the composite Madras State Legislature, for a very long time.

All that I would like to suggest on this occasion is Mr. R. V Krishna Iyer produced a book which is useful to novices and humble legislators like myself, who started his career long back. So, Mr. Chowdary also will do well in producing such book and not allow his rich and useful experience go to into air. Even otherwise he is capable of producing the book as a Congressman, as a Jurist, as a Public Procecutor and now as a Secretary to one of the biggest State Legislatures in the Indian Union i. e., Andhra Pradesh and that too for a very long time. I think he will do it. As you have rightly pointed out he is preeminently fit to be a politician It is not for me to say Sir because you are observing him at close quarters. His advice was always available to every member of this House. He never used to distinguish between this Member and that Member. So, I join you in paying my tributes to Mr. G. V. Chowdary and I hope, he will, if possible. get into Rajya Sabha or other Body. I hear through whispering that he is standing for the Rajya Sabha.

Mrs. M. Godfrey (Nominated Anglo Indian):—I associate my self with the views expressed by the Chief Minister and the other Members of this House. I would like to add that it will be difficult for us, I think, to find a man like Mr. G. V. Chowdary who gave the open mind to everybody. I can very definitely say that he is a true Indian because he did not care for party spirit or personalities. Everybody who went to him got the good treatment and sympathy with an open mind. With this, we can judge the character of a man. He is really interested in the welfare of India and not in the welfare of any perticular party. I hope and pray that Mr. Chowdary will have a long prosperous and healthy life and I hope his future will bring more laurels to his credit.

We know Mr. Reddy also is a more openminded, sympathetic man and with very clear understanding. We also find the qualities of a Guide and Leader in Mr. Reddy as we find in Mr. Chowdary. I am also happy that Mr. Chowdary will be seen almost daily in our midst, as our Speaker has said that he would be here in the House as an Officer and I hope we can get some words of understanding as we always used to have from his good heart.

Thank you, Sir.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, చౌదరిగారు నాకు చాలాపాత స్నేహితులు 38 ఏళ్ల క్రిందట, 1932 వ సంవత్సరములో, మొట్టమొదటిసారి ఆయనను ఇంగ్లాండులో కలుసుకొన్నాను. నేను ఆయనకు జూనియర్‌ను. అంత ఇంత సక్సెస్‌ఫుల్ మనిషిని నా జీవితములో నేను చూడలేను. అయితే ఆయనకంటె కొంచెము ఎక్కువ స్థాయిలో ఉన్నటువంటి వాళ్లు ఇంకా సక్సెస్‌ఫుల్ అయిపోయినారు అనేటటువంటి భావము ఆయనలో ఉన్నది. కాని ఆయన ఎంత సక్సెస్‌ఫుల్ అనేది ఆయనకు తెలియదు. నేను అది ఆయనకు జ్ఞాపకము చేస్తున్నాను. నాకు 38 సంవత్సరముల పరిచయము ఉన్నది కాబట్టి. బ్రహ్మానందరెడ్డి గారు చెప్పుతూ ఏదో కాంగ్రెసులోనే ప్రారంభించినట్లు చెప్పుతున్నారు వారు. కాదు, లండన్‌లో వి. కె. కృష్ణమీనన్ గారు, సయ్యద్ జహీర్, తరువాత స్టాలిన్ యొక్క కూతురు, వాళ్లందరితోను పరిచయము ఉన్నటువంటి ఆయన. మేము కొంత జూనియర్స్ అన్నమాట. మరి నాకు వార్నింగు ఇచ్చారు. మేమందరము కూడా ఇంగ్లాండు వెళ్లాము మొట్టమొదట, ఐ. సి. ఎస్. ఎలా ఉంటుందోనని, ఎలా మారుతామోనని ఆయన కూడా కంగార్పాటు ఉంటాడు. ఐ. సి. ఎస్. కు కూర్చున్నప్పుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు ఆయన. నేను చిన్నవాడు కాబట్టి అసలు జాతీయ భావాలు కలిగినటువంటివాడు అయినప్పటికీ కూడా అనేక అనుమానాలు వేసినవి ఇందులో పడుతున్నానేమని. ఏమైనప్పటికి, తదుపరి ఈయనకు ఉద్యోగము నేను ఇచ్చాను. ఐ. సి. ఎస్. వాడికి ట్యూషన్ ఇచ్చే ఉద్యోగము నేనే ఇచ్చాను. ఇప్పుడు నేను చెప్పుతున్నాను. సి. ఎ. రామక్రిష్ణన్ గారికి, ఆయన ఐ. సి. ఎస్. పాస్ అయిన తరువాత ఆయన డబ్లిన్‌లో ప్రొబేషన్‌కు వెళ్లారు. డబ్లిన్ వాళ్లు ఇంగ్లీషువాళ్లను తెలుగు చెప్పమని కోరరు, ఇండియన్స్‌నే చెప్పమంటారు. అప్పుడు వై. ఎం. సి. ఎ. హాస్టల్‌లో మేము ఉంటూ ఉండేవాళ్లము. ఒకసారి నన్ను ఆ సెక్రటరీ పిలిచి ఒక ఐ. సి. ఎస్. వాడికి నీవు తెలుగు చెప్పుతావా అని అడిగాడు. అసలు నేను స్వతఃసిద్ధముగా కొంచెము గర్వముగలవాడిని. ఇప్పుడు, ఈ సందర్భంలో చౌదరిగారు ఏమంటారోనని ఆయనను అడిగాను. సరే, తెలుగు చెప్పుదాములే, అయితే తెలుగు చెప్పమంటున్నావు కదా దానికి అక్షరాలు ఏమిటి అని నన్ను అడిగాడు. ఎందుకంటె, చాలాకాలము ఇంగ్లాండులో ఉండిపోయినాడు, అందుకని అ, ఆ లు కూడా మరచిపోయినాడు. అప్పుడు నేను ఒక భగవద్గీత, ఇంకా కొన్ని తెలుగు పుస్తకాలు ఇచ్చాను. అప్పుడు ఆయనకు ఈయన చదువు చెప్పారు. అంతే కాదు, నిజంగా చూచినట్లయితే. ఆయన యిక్కడికి వచ్చి ప్రాక్టీస్ పెట్టాడు అనుకోండి. ఇక్కడికి వచ్చి మొట్టమొదట కాంగ్రెసు సమావేశానికి వచ్చినప్పుడు ఎ. ఐ. సి. సి. మెంబరుగా చూచాను. నిజానికి చూచినట్లయితే, అప్పటినుంచి ఈయనకు కాంగ్రెసులో స్థానము ఉండేటట్లయితే, అసలు బ్రహ్మానందరెడ్డిగారిని రానిచ్చేవాడో లేదోనని నేను అనుమానిస్తున్నాను. వీరిద్దరు గుంటూరువాళ్లు. ఆయన చూస్తే ఆయన సక్సెస్‌ఫుల్. ఈయన చూస్తే ఇంకా సక్సెస్‌ఫుల్. ఆయనకంటె ముందు ఈయన నాకు స్నేహితుడయ్యాడు. మా స్నేహితాలు అంతా కూడా పైకి చెప్పుకోడానికి గాని, లోపల చాలా బాధలు ఉంటాయి అని అనుకొంటారేమో. చౌదరి గారి విషయము కూడా అంతే. ఒకవేళ ఓటు వేయడం వస్తే, మా ప్రతిపక్షానికి చెప్పి వేస్తాననుకోండి. ఆయనను గురించి ఆయన సహచరులు యేమని అనుకొంటారో గాని, నాకు తెలిసినంతవరకు స్టాఫ్ కూడా వారిపట్ల చాలా అభిమానంతో

ఉన్నారు. ఎవరికి కూడా ఆయన హాని చేయలేదు అనేటటువంటి భావము ఉన్నది. ఈ హౌసులో, మొట్టమొదట కంపోజిట్ స్టేట్‌లో ఎం ఎల్. ఎ. అయినప్పుడు ఆయనను చూచాను. తరువాత జాయింట్ సెక్రటరీగా వచ్చాడు. ఏమయ్యా ఇక్కడికి వచ్చావు అని అన్నాను నేను అప్పుడు. ఎందుకంటే లండన్‌లో ఎందుకు వచ్చావు నీవు ఇక్కడికి అని నన్ను అన్నాడు. అందుకని ఈ కంపోజిట్ స్టేట్‌లో నీవు ఎందుకు వచ్చావు అని నేను అన్నాను. ఇక తదుపరి మా జీవితములో పైకి ఎక్కుతా వుంటాము, క్రిందికి దిగిపోతూ వుంటాము. మళ్లీ కర్నూలుకు వచ్చే టప్పటికి ఇంకా చాలా పవర్‌ఫుల్ అయ్యాడు. సరే పవర్‌ఫుల్ అయ్యాడు, స్నేహితుడు కదా నాకు ఉపయోగపడతాడు అనుకొంటే ఎక్కడైనా స్నేహితుడు గాని వంగ తోటలో మాత్రము స్నేహితుడు గాదు. ఎందుకంటె అతి సౌమ్యమైనటువంటి వాడు, తన విద్యుక్త ధర్మాలను చక్కగా నిర్వహించేవాడు, స్నేహితుడైనా, మరొక రైనా వారి మనస్సు నొప్పివ్వకుండా కార్యక్రమము జరిపేటటువంటి వారిలో చౌదరి గారు ప్రప్రథమ స్థానము వహిస్తారు, ఇక కర్నూలు అయిపోయిన తరువాత మా అదృష్టాలు బాగా లేవు. ఆయన మట్టుకు ఇక్కడికి వచ్చేశాడు. ఇక్కడ కూడా ఆయనను మరల చూచే భాగ్యము కలిగింది. ఇక్కడ యిప్పుడు శంకరరెడ్డిగారు వచ్చారు. నేను అందరిని పొగుడుతూ ఉంటే నా ప్రక్కన ఉన్నవారు హర్షించరను కుంటాను. అది వేరే నేను చూచుకుంటాను. ఏమైనా ఆయన చాలా అదృష్ట వంతుడు. ఇప్పుడు పాపిరెడ్డిగారు చెప్పినట్లు బ్రహ్మానందరెడ్డిగారు, మరి నిర్మొగ మాటంగా చెప్పడం మంచిది. అయనకు ఉన్న లౌక్యం గొప్పదో, చౌదరిగారిది గొప్పదో చెప్పలేను అనుకోండి. ఏమైనా ఆయనను కొంచెము కానిఫిడెన్సులోకి తీసుకొని—బహుశా ఆయన రాజ్య సభకు నిలబడాలని అనుకొంటున్నారు. బాగానే ఉన్నదని నేను సలహా యిచ్చాను. బ్రహ్మానందరెడ్డిగారు వారు చాలామందికి చాలా చాలా చేశారు. కనుక .... ...

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇవన్నీ ఎక్స్‌ట్రేనియస్. ఆయన వోటు ఇస్తాడేమో అడగండి.

శ్రీ సి. వి. కె. రావు ;—వోటు అది రహస్యమండి. అందుచేత నేను సలహా యిచ్చాను. మరి శంకరరెడ్డిగారు, ఆయనను ఎస్టిమేట్ కమిటీలో కూడా చూచాను. ఆయన కూడా చాలా ఉత్తముడు, చాలా అనుభవము, చాలా సౌమ్య మైనటువంటి వ్యక్తి, చాలా ఉపయోగపడతారు. ఈ సందర్భంలో ఆయనకు వీడ్కోలు ఇస్తూ, ఈయనను ఆహ్వానిస్తున్నాను. ఈ సందర్భంలో బ్రహ్మానందరెడ్డిగారి అదృష్టాలు ఎలా ఉంటాయో, ఆయనను కూడా కాంప్లిమెంట్ చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా, చాలా విచారకరమైన సంగతి, చౌదరిగారు వెళ్ళిపోతున్నారు. ముఖ్యంగా నాకు చౌదరిగారు అంత పరిచయము లేదు. నేను అసెంబ్లీ మెంబరు అయిన తరువాత వారిని కలవడం అయింది. నేను ఎప్పుడు కూడా వారి రూములో కూర్చొని మాట్లాడేదానిని కాదు. ఎప్పుడైనా నా శ్యాలరీ చెక్కు తీసుకోవాలంటె అప్పుడు అక్కడికి వెళ్ళి కూర్చొనే దానిని. అయినప్పటికి, ఒక్కొక్కప్పుడు, తెలంగాణా విషయంలో మేము చర్చించే వాళ్ళము. హి యూజ్‌డ్ టు కన్విన్స్ మి. ఈ విధంగా వారు చాలా మంచివారు.

మరి గవర్నమెంటు సర్వీసులో ఎప్పుడైనా ఒకసారి రిటైరు కావాలి. ఆయనయొక్క ఎబిలిటీ చూచే గవర్నమెంటు 3 సంవత్సరాలు వారిని పొడిగించింది. చాలా సంతోషము. ఈనాడు ఆయన వెళ్ళిపోయినా కూడా మళ్లీ ఆఫీసరుగా పనిచేస్తారని సంతోషము కలిగింది. రెండవది, శంకరరెడ్డిగారు ఆ విధంగానే కలిసి ఉండాలి. ఎందుకంటే ఇక్కడ, ఆఫీసర్సుకు మాత్రము ఎప్పుడు కూడా కాంగ్రెసు అని గాని, అపోజిషన్ అని కాని ఉండకూడదు, అదే విధంగా తెలంగాణా అని గాని, ఆంధ్ర అని గాని కూడా కాకుండా వారు న్యాయంగా ప్రవర్తిస్తారని నేను భావిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :—అధ్యక్షా. మన సెక్రటరిగారు 1952 లో మద్రాసులో రాజగోపాలవారి గవర్నమెంటులో శివషణ్ముగంపిళ్ళేగారు స్పీకరుగా ఉన్నప్పుడు డిప్యూటి సెక్రటరిగా ఉండేవారు. అప్పుడు మన తెలుగుదేశం నుంచి వెళ్లే శాసన సభ్యులకు ముఖ్యంగా నాకు అక్కడి భాష తెలిసేది కాదు. అలాంటి సందర్భంలో మన చౌదరిగారు అసెంబ్లి కార్యక్రమం శాసనసభ్యుడు ప్రజల తరపున చేయవలసిన రిప్రజంటేషన్ నాకు చెప్పారు. మద్రాసు నుండి మనకు ఆంధ్రరాష్ట్రం వచ్చిన వెంటనే వారే ఈ అసెంబ్లి కార్యక్రమాలన్నిటికి ప్రధాన కార్యదర్శిగా ఉండి శాసన సభ్యులందరి తరపున అనేకమైన మహోపకారాలు చేసినందుకు వారి యొక్క గౌరవానికి, వారి యొక్క తెలివి తేటలకు నేను శాసనసభ ద్వారా అభినందిస్తున్నాను. పూజ్యులు ముఖ్యమంత్రిగారు ఏదో ఆనరరి ఉద్యోగం యిచ్చామని చెపుతున్నారు. ఇంతమంది శాసన సభ్యులు, లీడర్సు చెప్పినదానిబట్టి చూస్తే వారు ఈ తేదీకి 1,000 రూపాయలు శాలరి, ఒక కారు, ఆయన రూము తమ రూము కంటె మంచి ఫర్నిచర్ ఉన్నది. ఆయన లండన్ మొదలైనటువంటి దేశాలు వెళ్ళారని రావుగారు చెప్పారు అందరు సెక్రెటరీలకంటె ఎక్కువ మంచి దశను అనుభవించారు. ఇలాంటి వారిని రేపటి నుంచి మామూలు ఫర్నిచరు మామూలు మంచాల మీద ఉండడమంటే చాల కష్టం. శాసన సభ్యులందరి కోరికను మా ప్రియతమ నాయకులైన బ్రహ్మానందరెడ్డిగారు తప్పనిసరిగా నెరవేర్చాలని నేను వారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఇంత ఉన్నతమైనటువంటి దశను 20 సంవత్సరాల నుంచి అనుభవించి నటువంటి వారిని న్యాయంగా........ ..

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ప్రభుత్వం యిచ్చిన సౌకర్యాల కంటె ఆయన స్వంత ఆస్తితోనే మంచి అనుభవించగల శక్తి ఉన్నది.

శ్రీ పి. గున్నయ్య :—త్వరలోనే రాజ్యసభ వస్తున్నది. ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజాస్వామిక శక్తులను, రాజకీయ వ్యక్తులను, కార్యకర్తలను అంతా తన హృదయంలో పెట్టి నడిపించారు అటువంటప్పుడు ఇండియా పాలిటిక్సు కూడ ఆయన తెలుసుకొని మనకు మన దేశ ప్రజలకు సేవ చేయడం చాల అవసరం. ఆ విధంగా వారు చేసి శాసన సభ్యులందరిని సంతోషపెట్టాలని వారికి నేను మనవి చేస్తున్నాను. శంకరరెడ్డిగారు చాల అనుభవం కలిగినటువంటి వారు. చాల చాకచక్యమైనటువంటి వారు. ఈ దినం లగాయితు శాసనసభ కార్యదర్శిగా ఉన్నారు. రెండు సంవత్సరాల నుంచి ఇక్కడ అసెంబ్లీ హాలు ముందు భోజన శాల లేదు. ఆ విషయం తమకు అనేక పర్యాయములు చెప్పుకొన్నాము. ముఖ్యమంత్రికి కూడ తెలియజేశాము. శాసన సభ్యులము ఈ 20 రోజుల నుంచి భోజనం లేక ఒక పౌను

బరువు తగ్గిపోయినాము. ఇదివరకు కాఫీ హోటల్ ఎంతో వైభవంగా చక్కగా ఉండేది. ఇక్కడ ఒక కాఫీ హోటల్ పెట్టారు. ఇప్పుడు ఈ కాన్‌టీన్‌లో కాఫీ బురదలో ఉన్న నీళ్ళు త్రాగినట్లుగా ఉన్నది. ఎప్పుడైనా కాఫీ తీసుకోండి తెలుస్తుంది. నెల రోజులలో ఒక పౌను తగ్గిపోతే ఏమియాలో తినగలేము. శంకరరెడ్డిగారు ఈ నూతన కార్యక్రమం. కాఫీ హోటల్ కాని భోజన హోటల్ రెండు ఏర్పాటు చేసి సభ్యుల సౌకర్యానికి హెచ్చుగా తోడ్పడాలని వారిని తమనిని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, ఇంతగా పెద్దలందరి మన్ననలను పొందగలిగిన చౌదరిగారు మా గ్రామానికి చెందినవారు కావడం ఒక అదృష్టం. చాల సామరస్యంతో ఎంత వివాదగ్రస్తమైనటువంటి వ్యవహారాలు అయినా ఎంతటి విరోధ భావం ఉన్నవారు అయినా మొత్తంమీద తన సమీపానికి వచ్చేసరికి స్నేహితుడుగా మార్చగలిగినటువంటి శక్తి ఆ ప్రత్యేకమైన కళ వారిలో ఉండడం అనేది చాల గొప్ప విశేషం. అది నిడుబ్రోలులో పుట్టిన వారిలో చాలమందిలో లోపిస్తుంది. ప్రత్యేకంగా చౌదరిగారిలో అది రూపొందింది. గత 20 సంవత్సరాలుగా మన శాసనసభ కార్యదర్శిగా ఉండి, చిన్న పెద్ద అందరికి ఆయనకు చేతనైన సహాయం చేసినందుకు ప్రత్యేకమైన అభినందనలను ఈ సందర్భంలో తెలియజేస్తూ మనకు రేపటి నుంచి కార్యదర్శిగా వ్యవహరించబోయేటటువంటి శంకరరెడ్డిగారు కూడ గత 20 సంవత్సరాల కాలంలో అందరి మన్ననలను పొందే విధంగా చౌదరిగారు ఏ విధంగా వ్యవహరించ గలిగారో, వారికి సహజంగా ఉన్నటువంటి శక్తిసామర్థ్యాల ఫలితంగా ఆ విధంగా వ్యవహరించగలరని నేను ఆశిస్తూ వారికి కూడ సుస్వాగతం పలుకుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, గౌరవసభ్యులు, చౌదరిగారు, దీర్ఘకాలం అనగా 17 సంవత్సరాల సర్వీసులో వారు చేసినటువంటి అద్వితీయ గణనీయమైన సేవను గురించి ప్రశంసిస్తూ వచ్చారు. వారందరికి కృతజ్ఞత తెలపవలసిన బాధ్యత వారికి ఉన్నది. అది వారి ధర్మం కాని మన శాసన సభ సంప్రదాయాన్ని అనుసరించి వారు యిక్కడ మాట్లాడడానికి అవకాశం లేదు కాబట్టి వారు నా ద్వారా సభ్యులందరికి కృతజ్ఞత తెలియజేయవలసిందని చెపుతున్నారు. మీ అందరికి వారి కృతజ్ఞత తెలియజేస్తున్నాను. నేను మరి మరి వారిని గురించి చెప్పవలసిన అవసరం లేదు. అన్ని రంగాలలో అన్ని పార్టీలకు చెందిన వారి గౌరవ మర్యాదలే కాకుండా వారి ఆదరాభిమానాలు కూడ చూరగొన్న వ్యక్తి. బహుశః వీరు ఒకరేమోనని అనుకుంటున్నాను. చాల అద్భుతమైన సేవ చేశారు. వారిని గురించి మనం మరీ మరీ చెప్పుకోవలసిన అవసరం లేదు. ఇదేవిధంగా భవిష్యత్‌లో కూడ మన దేశానికి శాసనసభకు మన అందరికి సేవ చేస్తూ ఉండాలని, భగవంతుడు చిరకాలం వారిని కాపాడాలని కోరుతూ, వారు నాకు వ్రాసినటువంటి ఉత్తరం మీ అందరికి చదివి వినిపిస్తున్నాను. I will now read out the letter written to me by the Secretary :

"Dear Sir,

As you are aware, I am due to retire from service on the 1s March 1970 after serving the Legislature in three States for a period o

nearly two decades. I have received uniform consideration and generous appreciation from you Sir as well as your illustrious predecessors. I owe a special debt of gratitude to you for your showing overwhelming courtesy and confidence all these years.

I also carry happy memories of my association with the Members of the Legislature, past and present and may I request you to convey to the Members of the Assembly my grateful thanks for their affection and co-operation in my duties.

I will indeed be failing in my duty if I do not mention with pleasure the earnestness and devotion on the part of my colleagues and staff of this Department whose high sense of duty was of immense help to me.

While I naturally regret my impending separation from the Legislature, I carry with me the pleasant thoughts of my intimate association with this august body with a feeling of pride that the best part of my life has been spent in the cause of Parliamentary Democracy in its formative period and I continue to study with great interest the progress of democratic institutions in our country.

I thank you, Sir,

Yours faithfully,
G. V. CHOWDARY.

## POINT OF INFORMATION

### re: SPREAD OF HISPA DISEASE IN GUNTUR AND KRISHNA DIST.

శ్రీ వై. వెంకట్రావు :—అధ్యక్షా, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ప్రస్తుత దాళ్వా వరిపైరు అంతటా కూడా హిస్పా అనే తెగులు తీవ్రంగా వ్యాపించింది. ఇప్పటికే రైతాంగం చాలా ఖర్చుపెట్టివున్నారు; యిప్పుడు యీ డిసీజ్ వ్యాపించడంతో వారు చాలా భయంతో వున్నారు. వెంటనే దీనిగూర్చి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :—నేనుకూడా, దీనిగూర్చి ఒక కాలెటన్షన్ నోటీసు యిచ్చాను. అది ఏమైనదో తెలియదు.

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ కాకాని వెంకటరత్నం) :-అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా, కృష్ణా జిల్లాలో, గుంటూరు జిల్లాలో యీ హిస్పా తెగులు వ్యాపించినది. ఈ సంవత్సరం దాళ్వా పంట చేతికి వస్తుందా, రాదా? అనే సందేహంతో రైతులు భయపడుతున్నారు. దానికై, కేంద్ర ప్రభుత్వంవారిని అడిగాము. వారు ఒక విమానం పంపించారు; ఆ విమానంద్వారా, యిది చల్లించాలని, యీ పని చేయాలని, ప్రయత్నిస్తున్నాం. దీనిలో చాలా భాగం సెంట్రల్ గవర్నమెంటు భరిస్తుంది; రెండు వంతులు. ఒకవంతు రైతులు భరించాలి; ఒక వంతు స్టేటు గవర్నమెంటు భరిస్తుంది. దీనిని అదుపులోకి తేవాలని తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నామని మనవిజేస్తున్నాను.

శ్రీ పై. వెంకట్రావు :—వెంటనే జరగాలి. లేకపోతే ఆ డిసీజ్ స్ప్రెడ్ అయిన తరువాత చేయగలిగినది ఏమీ వుండదు.

శ్రీ కాకాని వెంకటరత్నం :— పని జరుగుతున్నది.

BUSINESS OF THE HOUSE

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలి (ఖమ్మం) :— అధ్యక్షా, నేను పదిరోజుల క్రిందట ఒక ముఖ్యమైన విషయమై రూలు—74 క్రింద నోటీసు యివ్వడం జరిగింది. అది స్టేట్ కోఆపరేటివ్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను ఊస్ట్ చేస్తున్నదానికి సంబంధించిన విషయం.

Mr. Speaker :—I will see in to it.

శ్రీ కె. గోవిందరావు :—ఇవాళ నుంచి వారు ఉద్యోగాలనుంచి తొలగిపోతున్నారు.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలి :— ఇవాళ అంపై మందిని తొలగిస్తున్నారు. పదిహేను సంవత్సరాల తరువాత యివాళ, నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నట్లు టెర్మినేషన్ ఆర్డర్సు యివ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :— దానిని నేను అడ్మిట్ చేసినట్లు జ్ఞాపకం. పెరిపై చేస్తాను.

శ్రీ కె. గోవిందరావు :—ముఖ్యమంత్రిగారు దానిని ఎజెండాలో పెట్టి, ఆ తరువాత ఆలోచించవచ్చు.

Mr. Speaker :—Are you in positon to say anything ?

Sri K. Vijayabhaskara Reddy :—No Sir.

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత రెయిజ్ చేయండి.

శ్రీ జి. సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్షా, ఓల్డు ఎం.ఎల్.ఏస్. క్వార్టర్స్‌లో పెంకులకు రంగు వేశారు గాని, దోమల బాధ చాలా ఎక్కువగా వున్నది. హెల్తు సర్వీసెస్‌వారికి ఉత్తరం వ్రాశాను. రాత్రుళ్లు నిద్రలేదు, చాలా యాతన పెడుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :— కారణం ఏమిటో తెలియదుగాని సిటీలంతా దోమలు ఎక్కువ అయినవి.

శ్రీ జి. సూర్యనారాయణ :—శాసనసభ హాలులోకూడా వున్నాయి.

మిస్టర్ స్పీకర్ :— డి డి టి. చల్లినా అవి చావడంలేదు.

Sri M. Manik Rao :—Yesterday, in the early hours of morning, Mr. Govind Singh, President of the A I. T. U. C. was arrested and since yesterday morning, he was not produced in the Court. The same case with us also, was there. After our going to the Jails, there was so much of bad treatment. A very bad food was given there. Even animals cannot take that. I have got a package here with me. I will show to you, Sir. What a third grade food is given to A Class Prisoners, you see, Sir.

మిస్టర్ స్పీకర్ :—మానిక్‌రావుగారూ, యిది కొత్త విషయం కాదు. చాలా మంది అనుభవించారు.

శ్రీ ఎం. మానిక్‌రావు :—అదిసరే. మాకు జరిగిందేమిటో నేను చెబుతున్నాను.

Sri N. Ramachandra Reddy: Sir, it is rather unfortunate to raise this point, Sir. It is not a happy situation to bring it to your notice, again, Sir. Will the hon. Minister look into this matter and enquire into it, Sir?

(Sri M. Manik Rao, showed various types of vegetables, dalls and other food stuffs from his packets, to the Speaker, at his Dias)

మిస్టర్ స్పీకర్ :—వారు అక్కడ సప్లయ్ చేసిన కూరగాయలు, ప్రొవిజన్స్ చూపిస్తున్నారు. Evidently, he wants to inform the House about the inferior quality of food stuffs supplied at the Jails. వారి ఉద్దేశం అదే అనుకుంటాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—24 గంటల వరకు వారికి భోజనం లేదు. 24 గంటలలోపల కోర్టుముందు ప్రొడ్యూస్ చేయాలి. Again and again we are bringing these facts before you, Sir. It is not you to say about it, Sir. It is for the Government to see.

మిస్టర్ స్పీకర్:—గవర్నమెంటువారు యిచ్చే డబ్బు యిస్తున్నారు. అక్కడ సప్లయ్స్ విషయంలో కొల్యూషన్ జరిగి, యీ విధంగా కొంత మంది పవర్ మిస్ యూజ్ చేయడం జరుగుతున్నది. అసలు విషయమేమిటంటే—అసలు దేశంలో జనరల్ స్టాండర్డ్సు పడిపోతున్నప్పుడు మనం ఏమి చేయాలి.........

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ డిటెన్యూస్‌కే ఆ డబ్బు యిస్తే, వారే స్వయంగా తెప్పించుకుంటారు.

Mr. Speaker:—It is an unfortunate situation.

Sri M. Manik Rao:—There are specific orders to call for second grade or third grade articles through tenders.

Mr. Speaker;—Will you produce a copy of the G. O. or such thing to that effect?

Sri M. Manik Rao :—Even in Rajahmundry Jail, it is so. Sir.

మిస్టర్ స్పీకర్ :—సెకండ్ గ్రేడ్ క్వాలిటీకి టెండరు కాల్‌ఫర్ చేయమని జి. ఓ. ఉంటే... ....I do not know whether the Government has issued any such G O.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—వారు ఎంత యిస్తారో అది డెటిన్యూస్‌కు యిస్తే యిండెంటు పెట్టి తెప్పించుకుంటారు. ఈ గొడవ వుండదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—రేషను విషయంలో వారేమీ చెప్పలేదు. ధరలు పెరిగిపోతున్నాయి. బియ్యం ధరలు పెరిగాయని హోటల్సువారు భోజనం రేట్సు పెంచుతున్నారు.

Mr Speaker :-The Minister for Civil Supplies is not here. The Deputy Chief Minister is present and I do not know whether he is in a position to make any statement.

Sri J. V. Narsinga Rao :— No, Sir.

Mr. Speaker :— Then, I will ask the Minister for Civil Supplies to make a statement at least on Monday.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### *re* : RUNNING OF TRAINS BY THE SOUTH CENTRL RAILWAY.

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, నేనిచ్చిన యీ సావధాన తీర్మానం మీద యిది యీ స్టేటుకు సంబంధించినదికాదు. సెంట్రలు గవర్నమెంటుకు సంబంధించినది అని జవాబు వస్తుందని నాకు తెలుసు, అయినా మన స్టేటులో రైల్వేస్ రన్ చేస్తున్నారు కాబట్టి, మనం యిమ్మీడియేట్‌గా ఎఫెక్టు అయ్యేవారం కాబట్టి మన అసెంబ్లీలో యీ విషయం ప్రభుత్వదృష్టికి తెచ్చి వీరి ద్వారా సెంట్రలు గవర్నమెంటుకు మన ఆవేదన తెలియజేయకపోతే మనం నడిపిస్తున్న రైళ్లతో వారంతా సంతృప్తి పడుతున్నారు అనుకొని వారిని వారు అభినందించుకొనే పరిస్థితి ఏర్పడుతుందనే ఉద్దేశంతో యిక్కడ చెబుతున్నాను. సౌత్ సెంట్రల్ రైల్వే యిక్కడ రైళ్లు నడిపిస్తున్న పద్ధతులు ఎంత దౌర్భాగ్య పరిస్థితులలోవున్నాయో మంత్రిగారి దృష్టికి తేదలచుకున్నాను. సౌత్ సెంట్రల్ రైల్వే జోను ప్రారంభమైన తరువాత మన ట్రెయిన్స్ బాగా నడుస్తాయని, కొత్త కొత్త లైన్సు వస్తాయని, ఎలక్ట్రిఫికేషను వస్తుందనీ, డీసిలైజు అవుతుందనీ ఆశించాము. అయితే, ఉన్నగోడుకూడా పోయే పరిస్థితి వచ్చిందిప్పుడు. వెనుక, యిక్కడ లిమిటెడ్‌గావున్న లోకల్ ట్రెయిన్సు అయినా బాగా నడిచేవి. ఇప్పుడు సౌత్ సెంట్రల్ జోను వచ్చిన తరువాత యిది సెంట్రల్ రైల్వేకీ, సదరన్ రైల్వేకీ ఒక బ్రాంచి క్రింద మాత్రమే ఫారమయి ఆయా త్రూ ట్రెయిన్సుకు తప్ప లోకల్ ట్రెయిన్సుకు ఏవిధమైన సౌకర్యాలు లేకుండా సర్వనాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇక్కడనుంచి ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్సు ఉన్నాయి. వాటికి ఆ పేరు ఎందుకు పెటతారో అర్థంకాదు. ఇక్కడనుంచి మదరాసుకూ, పూనకి, బెంగుళూరుకూ ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్స్ ఉన్నాయి. అవి లంకణాలబోటులా నడుస్తున్నాయి. ప్రతి స్టేషనులోనూ ఆగడమే. నేనీ మధ్యన పూరి ఎక్స్‌ప్రెస్‌లో రెండు మూడు సార్లు ప్రయాణం చేశాను. ప్రతి స్టేషనులోనూ ఆగడమే, ఆగినప్పుడల్లా గంటసేపు. గూడ్స్ బండికి కూడా ఫస్ట్ ప్రిఫరెన్సు యిస్తారు తప్ప పూరీ ఎక్స్‌ప్రెస్‌కు ప్రిఫరెన్సు యివ్వరు. ఇందులో ప్రయాణం చేసేవారు మనుషులా, పశువులా ? వీరందరినీ క్లోజ్డ్ కంపార్టుమెంట్సులో సరుకులు పంపించినట్లు పంపిస్తారా ? ఈ రైల్వే జోను ఎందుకుందో అర్థం కావడం లేదు. 6 వేల కిలోమీటర్ల రైల్వేలైన్సు ఉన్నాయంటారు. ఆంధ్ర ప్రదేశ రాష్ట్రం మన దేశంలో నడిబొడ్డుగా వుండడం వల్ల—మద్రాసునుంచి ఢిల్లీ వెళ్ళినా, మదరాసునుంచి బొంబాయి వెళ్ళినా, మదరాసునుంచి కలకత్తా వెళ్ళినా ఆ ట్రెయిన్సు తప్పకుండా యిటువైపునుంచి వెళ్ళవలసివుంటుంది కనుక ఆ మూడింటికి

కావలసిన మెయిన్ లైన్సు వేశారు కాని బ్రాంచి లైన్సు ఏమీ లేవు. మద్రాసునుంచి ధనుష్కోటివెళ్ళేలైను డిసిలైజు చేస్తున్నామని వచ్చింది యీ మధ్య. షార్టు డిస్టెన్సు లైన్సును డిసిలైజు చేస్తున్నప్పుడు లాంగ్ డిస్టెన్సు లైనుదు — హౌరీ ఎక్స్‌ప్రెస్‌నో, మరొకదానినో ఎందుకు డిసిలైజు చేయకూడదు ? ఇక్కడవున్న సుబర్బన్ ట్రెయిన్సు ఎందుకు చేయకూడదు, సుబర్బన్ ట్రెయిన్సు ఎందుకు పెంచకూడదు ? అడిగితే లైను కెపాసిటీ లేదంటారు. సెంటరులో ఎవరు రైల్వే మంత్రిగావుంటే వారు వారి పనులు చేసుకొంటున్నారు. ప్రధాని ఇందిరాగాంధిగారితో మన ముఖ్యమంత్రిగారికి మంచి పలుకుబడి వుందని ప్రపంచమంతా చెప్పుకొంటోంది. ఇప్పుడు రైల్వే పోర్టుఫోలియో ఖాళీవుంది. అందులో మనవారిని వేయించండని నేవిడిపటకు ముఖ్యమంత్రిగారితో అన్నాను. ఇప్పుడైనా యీ కాళీలో నందాగారిని వేశారు కాని సంజీవయ్యగారిని వేయ లేదు. వారిని యిటూ అటూ మార్చినా బాగుండేదేమోననిపిస్తోంది. మనం యీ రైల్వేస్‌కు సంబంధించినంతవరకూ యిట్లా వుండవలసినదే. సౌత్ సెంట్రల్ రైల్వే సదరన్ రైల్వేకు ఒక బానిసగా పని చేయవలసిందే వారి ట్రెయిన్సుకు ప్రిఫరెన్సు యివ్వవలసిందే. మన ట్రెయిన్సు యిట్లా పడి చావవలసిందే, మనం యిట్లా బాధ పడవలసిందే. ఒక కొత్త కంపార్టుమెంటు రాదు, ఒక కొత్త డీసెల్ ఇంజను రాదు. డబుల్ లైన్సు అంటారు, ఎవరికోసం యీ డబుల్ లైన్సు ? హైదరాబాదు నుంచి ఢిల్లీకి ఒక ఎక్స్‌ప్రెస్ వేశామన్నారు. ఇది ఉత్త వైవాష్. పనిమిది గంటలకు బయలు దేరే దానిని పదకొండు గంటలకు బయలుదేరదీసి డైరెక్టు ట్రెయిన్ అని పేరుపెట్టి లింక్ ట్రెయినుగా మార్చారు. మెయిన్ ట్రెయిన్ ముందువచ్చి, లింకు ట్రెయిన్ కోసం గంటా ముప్పది అయిదు నిమిషాలు ఖాజీపేటలో పడి వుంటుంది. ఈ విషయాన్ని వారికి చెప్పినా, పేపరులో వేసినా చీమ కుట్టినట్లుకూడా లేదు. ఇక్కడ వున్న ప్రజలు ప్రజలక్రింద లెక్కకాదు వారికి. మద్రాసునుండి ఢిల్లి, కలకత్తా బొంబే వెళ్ళేవారే ప్రధానం వారికి. ఈవిషయంలో ఇండియా గవర్నమెంటు దృష్టికితెచ్చి సక్రమమైన పద్ధతితో నడిపించకపోతే యిక్కడ రైల్వే అభివృద్ధి జరగడానికి అవకాశం కనిపించడం లేదు. సత్యాగ్రహాలో, పమోరెన్సో చేస్తే తప్ప కేంద్ర ప్రభుత్వమునకు వినిపించదనే యింప్రెషన్ క్రియేట్ చేయడం మంచిదికాదు. ఇక్కడ నిజమైన అవసరం వుందని, వెంటనే చేయాలని కేంద్ర ప్రభుత్వంతో ఎంత గట్టిగా వీలయితే అంత గట్టిగా మన ప్రభుత్వం చెప్పి యింప్రెస్ చేయాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. వి. నరసింగరావు :— అధ్యక్షా, దీనినిగురించి అక్కడనుంచి వచ్చిన ఖోగట్టా 5 పేజీలు ఉన్నది. సైక్లొస్టయిల్‌ది—యిది సర్క్యులేట్ చేయిస్తాను.

The subject matter of the Call Attention Notice given by Dr. T. S. Murthy, M. L. A., regarding grave injustice done to Andhra Pradesh in the matter of development and running of trains etc.. in the South Central Railway, relates to the Government of India, Ministry of Railways. When consulted, the General Manager, South Central Railway, has furnished details of developmental activities during the last three years taken up in Andhra Pradesh after the

Zone was inaugurated on 2-10-1966, the new trains and facilities in trains introduced, new works executed, taken on hand and under survey and the future plans etc.

2. The major activities lunched on the South Central Railways in so far as it covers the Andhra Pradesh State, are as given below :—

(i) Doubling of the track betweet Bellampalli and Dornakal on the GT route in patches in order to meet the heavy anticipated movement of coal from the Singareni coal fields as well as grains and pulses from the Northern granneries to Andhra Pradesh as well as to the South;

(ii) Construction of a second bridge across Godavari River which while providing the much needed additional capacity for movement on the east coast line, also provides for a road-deck thus improving the communications in the area;

(iii) Doubling of the Secunderabad-Hussainsagar Junction in order to open out the bottle-neck so that there will be more free movement of both goods and passenger traffic;

(iv) Remodelling of Vijayawada goods yard to handle the increasing traffic, under phases I and II;

(v) Provision of extra marshalling lines and a bye-pass line at Kazipet to enable faster movement of trains through Kazipet;

(vi) Remodelling and interlocking of Vijayawada passenger yard so that there would be greater freedom for passage of passenger trains;

(vii) Large-scale remodelling of Kazipet passenger yard for handling of passenger trains more efficiently;

(viii) Doubling of the section between Taunder and Kistna canal so that there will be continuous doubling of the track between Vijayawada and Madras which would enable increasing quantem of rail traffic to be carried efficiently;

(ix) In addition to the above, there are a large number of works of smaller nature spread all over the railway to increase to efficiency of the Railwys.

The total cost spent on such development for the last three years in approximately Rs. 10.00 crores.

3. The works that are proposed to be taken up shortly are :

(i) Doubling of the East coast line between Nidadavole and Vijayawada so that there will be continuous double line operation on the east coast line to handle the very heavy volume of traffic moving over it.

(ii) Completion of patch doubling on the G. T. routh between Bellampalli and Dornakal so that the movement of traffic can be carried un-hindered ;

(iii) Remodelling of Vijayawada in its phase III so as to make the yard capable of handling the additional traffic on account of the continuous doubling of the East cost line ;

(iv) Large-scale remodelling of the yard at Bitragunta so as to provide facilities for dealing with down stream of traffic ;

(v) Remodelling of Dronachellam yard on the M G. Sector ;

(vi) Remodelling of Nandyal and Donakonda yards.

(vii) Modernising signalling at Vijayawada by introducing the highly sophisticated Route Relay Inter-locking system ;

(viii) In addition to the above, a number of works of smaller capacity are expected to be taken up for construction immediately.

4. Survey work on the following lines is on the anvil : —

(i) Opening of a new line connecting Nadikude with Secunderabad and conversion of the Guntur-Macherla M. G. Section into B. G. ;

(ii) Opening of a new line connecting Kovvur with Bhadrachallam Road.

This apart, detailed study of the requirements of additional facilities for passenger and goods traffic in the Secunderabad and Hyderabad area due to expansion of industrial activities and expansion of the population in the city is on hand to determine the additional rail facilities required. Electrification of the Madras Vijayawada Section is being considered for execution during the 4th plan period.

5. The following additional trains were introduced after the formation of the South Central Railway :

(i) A pair of weekly A C Expresses each way between Madras and Bombay and between Madras and Howrah traversing the Andhra Pradesh area in additional to other States was introduced with effect from 1-4-1967 ;

(ii) A direct train (Dakshin Express) was introduced between Hyderabad and New Delhi with effect from 1 1 68 by adjustment of existing train services ;

(iii) Similarly one suburban MG train was introduced to run between Falaknuma and Secunderabad with effect from 1-4-1968;

(iv) A pair of rail car service was introduced between Narsapur and Bhimavaram from 15-8-1968;

(v) To meet the long standing demand of the public of Andhra Pradesh, an Express train called Golconda Express between Secunderabad and Vijayawada has been introduced from 1-3-1969 providing a fast day service between these two cities for the convenience of the travelling public;

(vi) One BG train was introduced between Guntur and Vijayawada from 1-4-1969.

Proposals are on hand from for introduction of a bi-weekly fast service between Vijayawada and Tirupathi East with effect from 1-4-1970 on which date, a general revision of the time tables is to take place. For this revision from 1-4-1970, a number of Main Express trains are under consideration for further speeding up.

6. The following trains were extended/diverted :—

(i) Nos. 89/90 Madras-Howrah Expresses which were running on the main line between Vijayawada and Nidadavole were diverted to run via Gudivada and Bhimavaram Town from 1-4-1967 to serve the Delta area;

(ii) A pair of suburban trains which were running between Fulaknuma and Bolarum (Nos. 536 and 539) were extended to and from Medchal from 3-4-1967;

(iii) Nos. 43/44 Circar Expresses which were not touching Tenali previously were diverted to run via Tenali with effect from 1-4-1968;

(iv) Nos. 47/48 Puri-Hyderabad Passengers were diverted to run via Gudivada-Bhimavaram Town to serve the Delta area with effect from 1-10-1968;

(v) Nos. 73/74 Renigunta-Kakinada Passengers were extended to run from and to Tirupathi East with effect from 22-9-1968 for facility of pilgram traffic;

(vi) No. 448 Machilipatnam—Vijayawada passenger was extended to run upto Guntur with effect from 1-4-1969;

(vii) Nos. 255/256 Guntur-Nandyal passengers were extended to and from Guntakal with effect from 1-4-1969;

(viii) Nos. 79/80 Vijayawada Renigunta passengers were extended to run to and from Machilipatnam by adjusting train services on the section concerned with effect from 1-11-1969;

(ix) Nos. 47/48 Puri-Vijayawada passengers were extended to run upto Dornakal from 1-1-1970,

7. The following trains are dieselised :—

(i) Nos. 21/22 Hyderabad-New Delhi Dakshin Expresses were dieselised with effect from 1-1-1968 between Kazipet and New Delhi;

(ii) Nos. 11/12 Dadar (Bombay) Madras Expresses have been dieselised between Poona and Madras with effect from 25-12-1959.

8. A number of BG as well as MG Main/Expresses and passenger trains have been speeded up from the inception of the Railway from 2-10-1966 and this matter is receiving the constant attention of the Railway Administration. Every endeavour would be made to speed up trains at every revision of the time tables keeping in view the traffic dealt with at stations and provision of additional facilities.

9. As many as 15 pairs of trains on the BG and 6 pairs of trains on the MG have been augmented with additional coaches from the time of inception of the railway till date.

10. 15 pairs of BG trains have been provided with sleeper coaches (2 tier/3 tier) during the period from 2-10-1966 till date. Similarly, 8 pairs of MG trains have been provided with sleeper accommodation during the same period. Further, 95 new coaches on the BG and 101 new coaches on the MG have been pressed into service with a view to serve the public in a better manner.

11. Container service has been introduced between Secunderabad and Bombay to extend door to door service to the railway customers.

12. Passenger amenity works like extension of platforms, provision of platform covers, improvements to waiting rooms/halls, electrification of stations, etc. are undertaken every year, costing approx. Rs. 34 lakhs.

13. It is incidentally to be mentioned that One Member is nominated by this Assembly to serve each on the Divisional Railway Users' Consultative Committees and the Zonal Railway User's Consultative Committees who, while partaking in the various meetings of the above committees, would present their views on behalf of the State Legislature in particular and the public in general.

(Sri Ahmed Hussain in the Chair)

శ్రీ జె. వి. నరసింగరావు :—ప్రభుత్వం వారి దృష్టికి ఎప్పుడూ తెస్తూనే ఉంటా. డివిజనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలోనికి సభ్యులు పోతారు. అక్కడ వారి దృష్టికి తీసుకురావచ్చును. జోనల్ కన్సల్టేటివ్ కమిటీలో కూడా మన సభ్యులు ఉంటారు. ఇవన్నీ అక్కడ సభ్యుల ద్వారా చేయించవలసిన విషయాలు.

శ్రీ డా. ఎస్. మూర్తి :—వరంగల్లు స్టేషను అభివృద్ధి గురించి లక్ష సార్లు చెప్పినా ప్రయోజనం కలుగలేదు.

శ్రీ సి. వి. కె. రావు .—ఇది చాలా ఇంపార్టెంట్ విషయం.

శ్రీ జె. వి. నరసింగరావు :—పి. డబ్ల్యు శాఖ నుంచి వ్రాస్తున్నాము. వ్యక్తిగతంగా రిప్రజెంటేషన్లు పంపుతున్నాము. కన్సల్టేటివ్ కమిటీలోనికి సభ్యులను పంపుతున్నాము. ఆ సభ్యుల ద్వారా కార్యక్రమాలు చేయించుకోవలసిన బాధ్యత మనకు ఉందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ :—మంత్రిగారు దానిని సర్క్యులేట్ చేయించండి.

శ్రీ డా. ఎస్. మూర్తి :—సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజరును పిలిచి మంత్రిగారు చర్చించాలని మీరు చెప్పండి.

శ్రీ జె. వి. నరసింగరావు :—ఇదివరకు రెండు పర్యాయాలు పిలిచి చర్చించాము మరల తప్పకుండా చేస్తాము.

శ్రీ మహమ్మద్ రజాబారీ :—ప్రయాణీకుల కష్టాలు గురించి అనేకసార్లు ప్రెసులోను వ్రాసినా శాసన సభ్యులుగా మేము వ్రాసినా అక్కడ లక్ష్యపెట్టడం లేదు. ఈ విషయాలపై మాట్లాడడానికి అవకాశం లేకపోతే ఎట్లా? డిప్యూటీ ముఖ్యమంత్రిగారి ద్వారా వ్రాసినవి ఉన్నాయి. రెండు మూడు సార్లుగా వ్రాసినవి ఉన్నాయి.

శ్రీ జె. వి. నరసింగరావు :—మీరు వ్రాసిన వాటికి ప్రత్యుత్తరాలు పంపే ఉంటాము,

*re* : Refusal to admit harijans into a hotel in Janakampet Village.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—జానికంపేట గ్రామంలో నడచిన విషయం. ఈ లెటర్ నాకే కాదు, అక్కడ ఎస్. ఐ కి, సర్కిల్ ఇనస్పెక్టరు, ఆరుమూరుకు, ఎస్. పి. నిజామాబాదుకు, శ్రీమతి ఈశ్వరీబాయి, ఎమ్. ఎల్. ఏకు, హరిజన శాఖ ఆనరబుల్ మినిస్టరుకు ఫిబ్రవరి 6వ తేదీన కాపీలు పోయాయి. ఆ లెటర్ చదువుతాను. This is the letter dated 6-2-70 from the Harijans of Janakampet village.

"Complaint against the Hotel Manager:

We, the Harijans of Janakampet village bring the following to your kind consideration and sympathetic action. We, the Harijans, namely Mr. Padma Rao and Sri P. Sunder Rao, went to the Pothukuri Ganganna hotel on 4-2-70 at 10.30 a. m. The Hotel Manager refused us to enter into the hotel. He said that the Harijans should not come into this hotel, and he further said that if any Harijan comes to the hotel he will be kicked out. We who are helpless Harijans then went to Gundala Sayanna hotel. He too refused to give food to us. We request you to kindly take necessary action for which we shall ever be thankful to you," ఇది వ్రాసినది పద్మారావు, బి. ఇ. సెకండ్ ఇయర్. ఈ విధంగా నిజామాబాదు జిల్లా, ఆర్మూరు తాలూకా, జానికంపేటలో నడుస్తున్నది. మరొకటి చదివి వినిపిస్తాను. నిజామాబాదు, దాని చుట్టు ప్రక్కల

ఉన్న గ్రామాలలో అంటరానితనం అనే వ్యాధి ఎక్కువ అవుతూనే ఉంది. తక్కువ కావడం లేదు. ఎక్కడకు పోయినా హోటల్సులో హరిజనులకు ప్రత్యేకంగా రెండు మూడు గ్లాసులుంటాయి. వాటిని హరిజనులు ఉపయోగం చేసుకుని టీ పోస్తే హోటలు వాకిలి ముందు, అదికూడా క్రింద కూర్చుని త్రాగుతారు. అదే కాకుండా హరిజనునికి మంగలివాడు క్షవరం చేయను అంటాడు. చాకలి వాడు గుడ్డలు ఉతకను అంటాడు. ఈ లెటర్సు కాపీలు హోం మినిస్టరు గారికి పోతున్నాయి. డజన్లకొద్ది ఉత్తరాలు నాకు వస్తున్నాయి. గాంధీ సెంటినరీ అంటున్నాము కాని 23 సంవత్సరాలై స్వతంత్రం వచ్చిన తరువాత ఈ గతి మన దేశానికి ఆంధ్ర ప్రదేశ్‌కు పట్టిందంటే సిగ్గుచేటని చెప్పవలసి ఉంటుంది. హరిజనులు హోటలుకు పోతే తన్నుతాను అంటారు. కొన్ని చోట్ల కొట్టి వెళ్ళగొట్టారు. నేను కలెక్టరుకు వ్రాసాను. నేను స్వయంగా వెళ్ళి చూచాను. కలెక్టరు నుంచి జవాబు వచ్చింది. ఐపెత్రన్, ఎస్. పి. కూడా వెళ్ళి చూస్తాను అన్నాడు. ఈ లెటర్సు కాపీలన్నీ మీకు వస్తున్నాయా అని అడుగుతున్నాను. ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రభుత్వం ఎట్లా కళ్ళు మూసుకుని కూర్చున్నారు? హరిజనులంటే ఇంత నీచం అయిపోయిందా? ఇంటి పేరు కస్తూరి వారు, ఇంటి చుట్టూ గబ్బిలాల కంపు అన్నట్లున్నది ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితి. పెద్ద కబుర్లు చెబుతున్నారు- అంటరాని తనం పోవాలి, భూములు పంచాలి అంటూ. ఓటర్లు పర్సంటేజి ప్రకారం పోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్ట్ తీసుకురాగలము. రెడ్లు ఎంతమంది పర్సంటేజీ ఉన్నారు? ఎంతమంది బ్రాహ్మణులున్నారు? షెడ్యూల్డ్ కులాలు, ట్రైబ్స్ ఎంతమంది ఉన్నారు? వారి ఓట్లు తీసుకుని మంత్రులు అవుతారు పెద్ద పెద్ద మోటార్లలో జండాలు పెట్టుకుని తిరుగుతూంటారు. హరిజనులకు ఇంత అన్యాయం జరుగుతుంటే దీనిని తొందరగా అణచకపోతే హరిజనులలో బలం లేదని అనుకోకండి. బలాబలాలు తేల్చుకోవాలని ఉంటే మేము సిద్ధంగానే ఉన్నామని చెబుతున్నాను. కంచెకచెర్లలో ఏమి జరిగింది? అటువంటి దొంగతనాలు జరిగితే తన్నకుండా ముద్దు పెట్టుకుంటారా అని తిమ్మారెడ్డిగారు అన్నారు. ఇటువంటివి అరికట్టకపోతే చాలా తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నాను.

Sri J. Vengala Rao :- Sir, no complaint was lodged to the police of Armoor by Harijans of Janakampet village regarding the alleged non-admission of Harijans into local hotels on 4-2-1970. The Sub Inspector of Police, Armoor, visited the village on 13-2-1970 and recorded a statement of one Harijan by name Edula Prabhudas, son of Chinnayya, aged 20 years who however stated that entry by Harijans was refused in their hotels by Sarvasri Patagiri Gangaram and Boyi Sayanna, two hotel keepers, on 4-2-1970; but they did not say that the Harijans would be kicked if the Harijans entered the hotels. A case Cr. No. 19/70 under the Untouchability Offences Act was registered in Armoor police station and investigation is completed Both Patagiri Gangaram and Boyi Sayanna were being charged. Patagiri Gangaram is said to have thrown open his hotel for Harijans from 12-2-1970 while the other hotel keeper is away from the village and the hotel is closed since one week. It is reported that there is

no trouble in the village and a close watch is being maintained. The allegation that in spite of the complaint to the police, no action was taken is not correct. ఎంట్రీ రెప్యూజ్ చేసిన వారిమీద కేసు పెట్టారు. ఈశ్వరీబాయి గారు వ్రాసారు. కలెక్టరుకు వ్రాస్తాము. ఇటువంటి చోట్ల కఠిన మైన చర్య తీసుకోబడుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కేసు పెట్టడం కాకుండా హోటల్సుపైన సెన్సు బందుచేసి ఎందుకు మూయించడానికి ప్రయత్నం చేయరు?

శ్రీ జె. వెంగళరావు :- కేసు పెడితే హోటల్సు బందుచేయవలసి ఉంటుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— హోటలు లైసెన్సు క్యాన్సిలు చేశారా ? చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. ఎంక్వయిరీ కమిటీ వేయాలి.

శ్రీ జె. వెంగళరావు :— కలెక్టర్, డిస్ట్రిక్టు మెజిస్ట్రేటును ఎంక్వయిరీ చేసి యాక్షను తీసుకోమని చెబుతాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఎప్పుడు చెబుతారు ? ఎప్పుడు తీసుకుంటారు ?

శ్రీ జె. వెంగళరావు : — రిపోర్టు వచ్చిన తరువాత తెలియపరుస్తాను.

*re*: Release of Sri T. Nagi Reddy.

శ్రీ ఏ. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ విషయం మన శాసనసభలో సభ్యుడుగా ఉండి మన అందరికీ పరిచితుడు అయిన శ్రీ నాగిరెడ్డిగారిని గురించి. ఆయనను ఆయన యిక్కడ నుంచి రాజీనామా యిచ్చిన తోడనే ప్రజల మధ్య పని చేయాలనే ఉద్దేశ్యముతో నేను బయటికి వెళుతున్నానని అన్నారు. అది చాలా ఉన్నతమైన సాంప్రదాయము. చాలా ఆత్మ విశ్వాసము కలిగినటువంటి ప్రజాసేవకుని లక్షణము. ఆయన గుణగణాలన్నీ కూడా ముఖ్యమంత్రిగారి దగ్గరనుంచి అపోజిషన్ లీడరు వరకు కూడా యిక్కడ ప్రస్తుతించారు. ఆ వ్యక్తి, మిత్రుడు, ప్రజల మధ్యకు వెళ్లి పని చేసేటప్పుడు ఈ నాడు ప్రజాస్వామికంలో కొంత స్వేచ్ఛ వాక్ స్వాతంత్ర్యం ఉండవలసిన రోజులలో ఎటువంటి నేరాన్నీ మోపకుండా ఎటువంటి ఏ విధమైన కోర్టు ముందుకు తీసుకురాకుండా అమాంతంగా ట్రయలు లేకుండా డిటెయిన్ చేశారు. డిటెయిన్ చేసిన తరువాత మన హైకోర్టు విడుదల చేస్తూ ఆర్డరు యిచ్చింది. తదుపరి విడుదలయి నెల అయినదో రెండు నెలలయినదో తెలియదు కాని ఈలోగా అమాంతంగా మన హోం మినిస్టరుగారు వచ్చిన తరువాత వెంగళరావుగారు వచ్చిన తరువాత అమాంతంగా చార్జుషీట్ పెట్టి జైలులో పెట్టాం అన్నారు. చాలా నేరాలున్నాయంటున్నారు. డిటెయిన్ అయి బయటకు వచ్చిన తరువాత ఈ రెండు నెలల్లో ఘోరమైన నేరాలు, రక్తపాతాలు ఏమి చేశాడో తెలియదు కాని అటువంటివి ఆపాదించి నాగిరెడ్డి గారిని నిర్బంధంలో పెట్టారు. నేను 30 సంవత్సరాలుగా గవర్నమెంటుతో పోరాటం సాగిస్తున్నాను. ఇప్పుడు వెంగళరావు గవర్నమెంటుతో పోరాటం సాగిస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ :— గవర్నమెంటు వెంగళరావుగారిది కాదు.

శ్రీ సి. వి. కె. రావు :— నిజానికి చూస్తే పోలీసు పోరిపోలీసా ఉన్నవారు చేసే అల్లరి ఎక్కువగా వినిపిస్తున్నది. ఈనాడు పోలీసువారు యిష్టం వచ్చినట్లు అధికారాలు పుచ్చుకుని వారుచేసే అక్రమాలు అన్యాయాలు యింతా అంతాకాదు ఈనాడు నాగిరెడ్డిగారిని ఈ పద్ధతిలో నిర్బంధంలో పెట్టడం చాలా ఘోరమైన తప్పిదాలు ఏమి చేశారని నిజం తెలుసుకోవడానికి హౌసు కమిటీ ముందుపెట్టి విచారణ చేయడానికి పూనుకుంటారా ? నాగిరెడ్డిగారికి సిద్ధాంతరీత్యా దౌర్జన్యంలో నమ్మకం ఉన్నదని ఎవరైనా అనవచ్చు. నిజానికి చూస్తే మన అందరికి పరిచయం ఉన్న వ్యక్తిని ఎందుకు ఈ విధముగా జైలులో నిర్బంధించి ఏ అవకాశాలు లేకుండా ఎందుకు చేస్తున్నారో అర్థం కాదు. వారిని బెయిల్‌మీద విడుదల చేయాలని, కావలసిన అడ్వకేటును పెట్టుకొనడానికి సదుపాయం యివ్వమని కోరుతున్నాను. ప్రభుత్వం తీసుకువచ్చిన నేరాల గురించి హౌసు కమిటీ ఏర్పాటుచేసి విచారణ చేయడానికి అవకాశం యివ్వవలసిందని కోరుతున్నాను. దాని గురించి ఔను, కాదని హోం మంత్రిగారిని చెప్పమనండి. ఎందుచేతనంటే నేను చాలా అనుభవిస్తున్నాను పోలీసు రాజ్యంలో. ఆయనను విడుదల చేస్తారా లేదా ? విడుదల చేయడానికి అంగీకరించకపోతే బెయిలు యిచ్చి తగిన అడ్వకేటును పెట్టుకొనడానికి అవకాశాలు యిస్తున్నారా లేదా అని అడుగుతున్నాను. జైలులో తగిన సదుపాయాలు యిస్తున్నారా లేదా అని అడుగుతున్నాను.

Sri J. Vengal Rao :— Sir, Sri T. Nagi Reddi was released on 2-12-1969 following the judgement of A. P. High Court on a writ petition filed by him against his detention. Subsequent to the release also Sri T. Nagi Reddi continued to actively indulge in planning and preparing subversive activities in collusion with other revolutionary leaders and followers. Hence, the State Government had no alternative but to arrest him and 8 others at Madras on 19-12-69 where they had met to chalk out a programme to intensify the campaign of terrorism already initiated. On the basis of information collected and documents, etc. seized, a criminal case has been registered against them and 57 others under Sections 120-B, 302, 895 and 121-A I.P.C. and is under investigation. Besides Sri Nagi Reddi and 8 others arrested at Madras, 27 more have been arrested so far. As Sri T. Nagi Reddi is involved in criminal case the Government do not at all consider the advisability to release him. అధ్యక్షా. ఇప్పుడే శ్రీ సి. వి. కె. రావుగారు చెప్పారు. నాగిరెడ్డిగారి అధ్వర్యంలో తెలంగాణాలో ఖమ్మం, వరంగల్లు, కరీంనగర్ జిల్లాలలో గతకాలంలో ఈ ఉద్యమం తీసుకురావడం అనేకమందిని చంపడం. అనేక లక్షలమంది....

Sri C. V. K. Rao :— The matter is in a court of law : look at the injustice done by the Home Minister; చెప్పారంటున్నారు. Can the hon. Minister on the floor of the House make such a committment ?

శ్రీ జె. వెంగళరావు :— ఈ కేసు గురించి చెప్పలేదు. వారి అధ్వర్యంలో మూవ్‌మెంటు స్టార్టు అయినది. కేసు రిజిస్టరు అయినది. ఆయన వకీలును పెట్టుకొనడానికి హక్కు ఉంది. బెయిలు యివ్వడం కోర్టు చేతిలో ఉంది. గవర్నమెంటు చేతిలో లేదు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—వారి మీద ఉన్న కేసులు ఎలా ఉన్నాయంటే 120బి, 302 అన్నారు. 302కి ఎక్కడా ఆస్కారం లేదు.

శ్రీ జె. వెంగళరావు :—ఇది కాలెక్షెస్న్ మోషను ఏవరు యిస్తే వారే మాట్లాడాలి.

శ్రీ పి. సుబ్బయ్య :—క్లారిఫికేషను అడగడానికి ప్రిసిడెంట్సు ఉన్నాయి.

మిస్టర్ చైర్మన్ :—కాలెక్షెస్న్ మోషను మీరు యివ్వవలసినదని వారు యిచ్చారు.

శ్రీ పి. సుబ్బయ్య :—302 పెట్టడం గ్రేవ్ అఫెన్స్. ఎప్పుడయినా అడవులలో గాంగ్‌స్టర్స్ . ....

శ్రీ జె. వెంగళరావు :—ఏమి చేశాడో నాకు తెలియదు, ఆయనకు తెలియదు. డిసైడు చేయవలసినది కోర్టు.

శ్రీ పి. సుబ్బయ్య :—302 పెట్టడానికి ఎక్కడ ఆస్కారం ఉంది ?

శ్రీ జె. వెంగళరావు :—నాగిరెడ్డిగారి తరపున సుబ్బయ్యగారు అపియరు కావచ్చు.

శ్రీ పి. సుబ్బయ్య :—కోర్టులో అడగడం వేరు. ఇక్కడ అడగడం వేరు.

శ్రీ జె. వెంగళరావు :—దానిని గురించి నిర్ణయించవలసినది కోర్టు.

శ్రీ పి. సుబ్బయ్య :—302 తీసివేయడం మంచిది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నాగిరెడ్డిగారు ఎంతమంది ప్రాణాలు తీశారో, ఏమి చేశారో చెప్పగలరా ?

## PAPERS LAID ON THE TABLE

### THE A.P. EXCISE (Appeal and Revision) RULES, 1969.

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddi) :— Sir, on behalf of the Chief Minister I beg to lay on the Table as required under section 74 (4) of the Andhra Pradesh Excise Act, 1968, a copy of the Andhra Pradesh Excise (Appeal and Revision) Rules, 1969, published in the Rules Supplement to Part-II Extraordinary of Andhra Pradesh Gazette dated 8-1-1970.

### FOURTH ANNUAL REPORT OF THE A. P. VIGILANCE COMMISSION FOR THE PERIOD FROM 1-4-1968 TO 31-3-1969.

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddi) :— Sir on behalf of the Chief Minister, I beg to lay on the Table copies of the Fourth Annual Report of the Andhaa Pradesh Vigilance Commission for the period 1-4-1968 to 31-3-1969.

THE A.P. INDIAN LIQUOR (STORAGE IN BOND) RULES, 1969.

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy) :— Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table copies of the Andhra Pradesh Indian Liquor (Storage in Bond) Rules, 1969 issued under the Andhra Pradesh Excise Act, 1968 and published in the Rules Supplement to Part II Extraordinary of the Andhra Pradesh Gazette dated 2-1-1970 as required under Section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968.

Mr. Speaker :— Papers laid on the Table.

AMENDMENT ISSUED UNDER SECTION 3 OF THE ANDHRA PRADESH DISTRICT COLLECTOR'S POWERS (DELEGATION) ACT, 1961.

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :— Sir, I beg to lay on the Table copies of the amendment Notification issued under section 3 of the Andhra Pradesh District Collectors' Powers (Delegation) Act, 1961 in G.O. Ms. No. 893, Revenue, dated 19-9-69 and published at page 1599 of the Andhra Pradesh Gazette Part-I dated 9-10-1969 as required under section 5 of the said Act.

NOTIFICATION ISSUED UNDER SECTION 5 OF THE GAJAPATHINAGARAM AND ONGOLE DISTRICT (FORMATION) ORDINANCE, 1970.

Sri P. Thimma Reddy :— Sir I beg to lay on the Table a copy of the Notification, issued under section 5 of the Gajapathinagaram and Ongole District (Formation) Ordinance 1970 (Andhra Pradesh Ordinance I of 1970) as required under section 10 of the said Ordinance, and issued in G. O. Ms. No. 122, Revenue, dated 31-1-1970 and published in the part-I of the Andhra Pradesh Gazette Extraordinary dated 31-1-1970.

Mr. Speaker :—Papers laid on the Table.

AMENDMENTS TO THE ANDHRA PRADESH ENTERTAINMENTS TAX RULES, 1939.

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy) :- Sir, I beg to lay on the Table a copy of the amendments issued to the Andhra Pradesh Entertainment Tax Rules, 1939 in G. O. Ms. No. 1162, Revenue, dated 3-12-1969 and published at pages 7-12 of Rules Supplement to part II of the Andhra Pradesh Gazette dated 22-1-1970 as required under section 16 (6) of the Andhra Pradesh Entertainments Tax Act, 1939

ANNUAL REPORT OF THE ANDHRA PRADESH HOUSING BOARD FOR 1968-69.

The Minister for Housing and Accommodation (Sri C. Rajanarasimha) :—Sir I beg to lay on the Table a copies of the Annual Report of the Andhra Pradesh Housing Board for 1968-1969 as required under section 65 of the Andhra Pradesh Housing Board Act, 1956.

Mr. Speaker :— Papers laid on the Table.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71

### GENERAL DISCUSSION

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, బడ్జెటుగురించి మాట్లాడేటప్పుడు కొన్ని విషయాలను గురించి చెప్పక తప్పదు. ఏ బడ్జెటు అయినప్పటికీ దానిలో వున్న కోట్లు లక్షలు కంటే ఒక బడ్జెటు అనేది ప్రజల సౌభాగ్యాన్ని పెంపొందించడానికి, ఆశయాలు పరిపూర్ణము చేయడానికి ఎంతవరకు దోహదము చేయడమవుతుందనేది ముఖ్యంగా చూడవలసి వుంటుంది. దీనిలో వున్న కోట్లు విషయము అందరికి తెలియవచ్చును. తెలియకపోవచ్చును లెక్కలు తెలియనివారికి కష్టమనిపించవచ్చును. ఇది ఏవిధంగా మన ప్రజలకు ఉపయోగిస్తుంది అనేది చూసినట్లయితే యిప్పుడున్న పరిస్థితులలో యే బడ్జెటును ప్రెజంటు చేసినప్పటికీ అమలుపరిచేశక్తి ఈ ప్రభుత్వానికి వున్నదా? చెప్పిన సిద్ధాంతాలను అమలుపరిచే సహృదయత వీరిలో వున్నదా అనేది ఆలోచించవలసి వస్తున్నది దేశము నలుమూలలా దౌర్జన్యము విలయతాండవము చేస్తున్నది. కాశ్మీరు నుంచి కన్యాకుమారివరకు ఏ రాష్ట్రములోచూసినా ఏదో ఒక నెపముమీద దౌర్జన్యము చెలరేగుతున్నది. స్లోగన్స్ వేరు కావచ్చును. కాని మెథడ్స్ ఒక్కటే. రైళ్ళను పడగొట్టడము, బస్సులను తగులబెట్టడము, రాళ్లువిసరడము, పబ్లిక్ ప్రాపర్టీని డిస్ట్రాయ్ చేయడము టి దృశ్యాలను ప్రతిచోట చూస్తున్నాము. ఎందుచేత యివన్నీ బయలు దేరినవి? దేశములో జనాభా పెరిగింది. దానితోపాటు నిరుద్యోగము పెరిగింది. ఈ దేశాన్ని చిన్న చిన్న టెరిటరీస్‌గా విభజిస్తే ఎక్కడివారికక్కడ ఆపర్ట్యూనిటీస్ దొరకుతాయి అనే ఆశ ప్రజలలో కలుగడమువల్ల ఈవిధముగా ఫిస్‌ఫెరస్ టెండెన్సీస్ బయలుదేరి దౌర్జన్యకాండ చెలరేగడము ప్రారంభమైనది. కేంద్రప్రభుత్వము ఎప్పుడైతే వీక్ అవుతుందో అప్పుడు ఎక్కడైనాసరే ప్రపంచములో ఇటువంటి అరాచకాలు చెలరేగడము చూస్తున్నాము. మొగలు సామ్రాజ్యము అంతరించి మహారాష్ట్రులు ప్రభుత్వానికి వచ్చే మధ్యలో బ్రిటిష్‌వారు వచ్చి దానిని సంక్రమింపజేసుకొని వారు స్టెబిలైజ అయేవరకు దేశము ఎటువంటి అరాచక పరిస్థితులలో క్రుంగిపోయినదీ చరిత్ర తెలిసినవారికి తెలుసు. అదే పరిస్థితులు నేడు దేశములో వున్నవని చెప్పడానికి సాహసిస్తున్నాను. ఎక్కడచూసినా పార్టీలలో చీలికలు. ఇవాళ వున్న ప్రభుత్వము రేపు వుంటుందా లేదా అనే నమ్మకము లేదు. ఇవాళ ప్రభుత్వ పక్షమునుంచి వచ్చిన సభ్యులు ఇటే వుంటారా అటు చేరిపోతారా అనేది చెప్పడం కష్టం. ఇవాళ మంత్రులైనవారు రేపు వుంటారో లేదా అని చెప్పడము కష్టము. ఇవాళ ముఖ్యమంత్రిగా వున్నవారు ఒక పాలసీ చెబితే ఆ పాలసీని అమలు జరుపుతారా లేదా అనే నమ్మకము లేదు. ఇటువంటి పరిస్థితి దేశములో విలయతాండవము చేస్తున్నది. బడ్జెటు ప్రెజంటు చేసిన ప్రభుత్వము ఎన్ని రోజులు నడుస్తుంది. వీరు అమలులో పెట్టడానికి అవకాశము వుంటుందా, స్టెబిలిటీ వుందా? కేంద్రానికి స్టెబిలిటీ లేకపోవడము వల్ల ఏర్పడే అరాచక పరిస్థితులను ఇక్కడున్న స్టేటుగవర్నమెంట్సు తట్టుకోగలవా అనే సందేహాలు వస్తున్నవి. ఈ అసెంబ్లీకి వచ్చినతరువాత యింత డిప్రెసింగ్ ఎట్మాస్ఫియర్‌లో ఎన్నడూ ఉపన్యాసము చేయడానికి ప్రయత్నము చేయలేదు. ఈనాడు అంత డిప్రెసింగ్ ఎట్మాస్ఫియర్‌ని చూస్తున్నాము. మనదగ్గర తెలంగాణా ఉద్యమము

నడుస్తోంది. ప్రత్యేక తెలంగాణా కావాలని ప్రజలు కోరుతున్నారు మా వరంగల్లు ప్రజలు కోరుతున్నారని ఈ సభాముఖములో చెప్పుతున్నాను ఈ ప్రపంచములోకి స్టూడెంట్సును గురించి ఒక జనరేషను యొక్క కాలేజీలను ఏ ఫైను అమ్మే స్థితిలో నిషేధించి ఏరు మాస్తే శాంతిని ఆర్థిగనున్న మేటు నిజాని. ప్రజలకు ప్రత్యేక రాష్ట్రము ఏర్పాటు చేయడానికి చిన్న రాష్ట్రాలు అయినా, పెద్ద రాష్ట్రాలు అయినా శాంతియుత పద్ధతుల్లో సాధించుకొనేటటువంటి నాపాటివారు సినే అనోనేమస్ అంటే చెప్పను. వయొలెన్స్‌తో ఏదో సాధిద్దామనుకొనడము పొరపాటు అని మనవిచేస్తున్నాను 15 వ తేదీ రాత్రి వరంగల్లులో నాయింటిపైన పెట్రోలుపోసి, దర్వాజాంలో, గుడ్డలు కుప్ప పుల్లలు తీసుకొనివచ్చి పెట్రోలు పోసి, టిర్ సీసానిండా పెట్రోలుపోసి అంటించి నా కొంప తగలబెట్టడానికి ప్రయత్నముచేశారు అదృష్టముకొద్దీ నాయింటిలో మెడిసన్ చదువుతున్న పిల్లవాడు రాత్రి ఒంటిగంటవరకు పరీక్ష చదువుకొంటూ మేల్కొని వుండడమువల్ల పెట్రోలు వాసన తగలగానే బయటకు వచ్చి మట్టిపోసి ఆర్పి ఒక కర్రతో వారి వెంటపడితే వారు అంతా పారిపోయారు. ఒక మనిషిని దొంగవేయా లనేదానికి కారణము ఏమిటి? ఇట్లా అయితే మూవ్‌మెంట్సు ఎన్నాళ్ళు నడుస్తాయి? నా అభిప్రాయము ఈ సభాముఖాన చెప్పాను. మా వరంగల్లు ప్రజల అభిప్రాయము ఈ సభాముఖాన చెప్పాను. దీనికోసము నేను ఏమీ చేయలేదా అంటే జైలుకు వెళ్ళి 15 రోజులుండి వచ్చాను. అయినప్పటికి నీవు మనస్సులో ఇంటిగ్రేషనిస్టువి, పైకి సెపరేటిస్టువి అంటే నేనుకూడా అడగవచ్చునుకదా. సెపరేటిస్టులము అని పైకి చెప్పుకొనేవారందరూ మంత్రి పదవులు ఆక్రమించడానికి ఇది ఒక వంకక్రింద పెట్టుకొన్నారని నేనుకూడ చెప్పవచ్చునుకదా. వారి హృదయాలలోకి దూరి నేను చూడలేదుకదా. నా హృదయములోకి దూరి చూసిన సంగతి ఏమిటని అడుగుతున్నాను. ఇట్లా బోనాఫైడ్స్‌ని శంకించడము ప్రారంభించి ఇండివిడ్యుయల్ టెర్రరిజముద్వారా వరంగల్లు ప్రజలను, వున్న లెజిస్లేటర్లను లొంగతీసుకొనదలచినట్లయితే ఎవరైనప్పటికీ ఒకసారి భయపడతారనని ఇదేపద్ధతిక్రింద పెట్టుకొని నీ యింటిపైన పెట్రోలు పోసి తగలబెడతాము, నిన్ను చంపేస్తాము, చెట్టుకు కట్టి తన్నుతాము అనే పద్ధతిలో మాట్లా డము జరిగితే ఎన్నాళ్ళు ప్రజలను ఈ విధంగా లొంగవేయగలరు అని అడుగుతున్నాను. ఒపీనియన్ పోల్ నిజముగా జరిగితే దానికి వున్న విలువ ఏమిటి అని అడుగుతున్నాను. నీ ఓటు యిస్తావా లేకపోతే నీ యింటిమీది పెట్రోలుపోసి తగలబెడతాము అనే పద్ధతిలో పెడితే నా ఓటుకు వున్న విలువ ఎంత అని తమద్వారా ప్రశ్నించదలచుకొన్నాను. వరంగల్లు కోర్టై కూస్తున్న వార్త ఒకటి వున్నది. టి. యస్. మూర్తి శాంతి ప్రియుడు గట్టిగా బెదిరిస్తే పోరాడు, తన్నుతాము అంటే భయపడి రాజీనామా యిస్తాడు. బై ఎలక్షన్సు పెడితే వారు రావచ్చును అనే ఆశతో చూస్తున్నారని వరంగల్లు ప్రజలు చెప్పుకొంటున్నారు. ఇదే నేను ఎందుకు ఆపాదించకూడదు? ఇది నిజమని చెప్పడము లేదు. అబద్ధమని చెప్పడములేదు. ఒకరి బోనాఫైడ్స్‌ని శంకించినప్పుడు ఇంకొకరి బోనాఫైడ్స్‌ని శంకించే అధికారము నాకు ఎందుకులేదు అని? ఇదే నిజమని ఎందుకు నమ్మ కూడదు ఇదే విధంగా ఒకరిని ఒకరము విమర్శ చేసుకొంటూపోతే ఎంతదూరము ఈ మూవ్‌మెంటును నడిపించదలచుకొన్నామని ప్రశ్నించలేదలచుకొన్నాము. నేను టి.యు.ఎఫ్.లో ఎందుకు చేరలేదు అని అడిగారు. నేను కాంగ్రెసు కాండిడేటును ఓడించి

మొదటనుంచి అపోజిషనులో కూర్చొన్నాను. కాంగ్రెసులో వున్నవారు ఇవాళ ఇటు వచ్చి కూర్చొన్నారు. నాదగ్గరకు వారు వచ్చారు. నేను వారిదగ్గరకు వెళ్ళలేదు. నాలో వారు కలిసారు. వారిలో నేను కలిసే ప్రశ్నే లేదు. నేను మొదటినుంచి అపోజిషన్‌లో వున్నాను. నాలో కలిసినవారు నన్ను కలవమని అడగడములో ఏమి అర్థం వుంది? అపోజిషనులో వున్నామని చెప్పుకొంటూ కాంగ్రెసు, కాంగ్రెసు అని చెప్పుకొంటున్న పెద్దలు తిరిగి పేరెంటు ఆర్గనైజేషనుతో సంప్రతింపులు చేసుకొని ఆ బెంచీలపైన కూర్చుంటే మేమంతా ఏమి అయిపోవాలి. మేము వదలిపెట్టిన పార్టీలోకి పోవాలా? దీనిలో వున్న అర్థము ఏమిటి? దీనిని గురించి ఆలోచించవలసిన అవసరము లేదా? నువ్వు రాకపోతే తన్నుతాము అంటే ఎన్నాళ్లు తన్నుతారు? ఇటువంటి పద్ధతులు పనికిరావని వారికి సవినయముగా మనవిచేస్తున్నాను. ఇటువంటి పద్ధతులను వారి ఫాలోయర్స్‌లో డిస్కరేజ్ చేయాలని మనవి చేస్తున్నాను. డిస్కరేజ్ చేయకపోతే ఏమి చేస్తారు? టి. యస్. మూర్తి 60 యేండ్ల ముసలివాడు. చంపివేస్తారు. చంపి వేయనివ్వండి. ఒక కాజ్‌కి నేనుకూడ మార్టీరుగా కలిసిపోతాను. విసుగుదల కలుగచేసి నిన్ను చంపివేస్తాము, నీ యిల్లు తగులబెడతాము అంటే నేను వరంగల్లులో కట్టుకున్న యిల్లు పోతుంది. తిరిగి వైద్యములో నేను ఎప్పటికి సంపాదించుకోగలను. వరంగల్లు ప్రజలకు నామీద సంపూర్ణమైన అభిమానము వున్నది. ఎవరో ఒకరిద్దరు ఇలా చేసినంతమాత్రాన, వరంగల్లు ప్రజల అభిప్రాయం నాకు ప్రతికూలంగా త్రిప్పుదామని ఎవరైనా ప్రయత్నిస్తే అది కలలోవార్త అని మనవిచేస్తున్నాను. 34 సంవత్సరాలక్రితం నేను వరంగల్లు వచ్చాను వైద్యుడిగా బ్రతకడానికి వచ్చాను. వరంగల్లు నన్ను తనహృదయానికి హత్తుకొన్నది. నన్ను తన వాడిగా చేసుకొన్నది. నేను ఇవాళ కృతజ్ఞుడ్ని. ప్రజలు నన్ను మర్చిపోరు, నేను వారిని మర్చిపోను. ఎవరో మధ్య దుర్మార్గులు ఇటువంటిపనులు చేయటానికి ప్రయత్నిస్తే వారువిఫలులౌతారని ఈ సభాముఖంగా నేను మనవిచేస్తున్నాను. ఇటువంటిపనులు వారుచేసి టి. ఎస్. మూర్తిని లొంగదీయలేరు. ప్రజలను లొంగ దీయలేరు. వరంగల్లుకు నేను చేయగలిగినసేవ ఇన్నాళ్ళనుంచి చేశాను. సభ్యుడిగా 2 సంవత్సరాలక్రితం వచ్చాను. 20 సంవత్సరాలనుండి వరంగల్లు ప్రజలకు నేను చేసినసేవ వరంగల్లు ప్రజలకు తెలుసు. ఎన్నివిషయాలలో, ఎన్నిరంగాలలో ఎంత కృషిచేసి వరంగల్లు, వరంగల్లు అని ఎంతకష్టపడానో వరంగల్లు ప్రజలకు తెలుసు. ఈ రోజు మేము సెపరేటిస్టులమని చెప్పి పదవీ వ్యామోహంలో ముందుకువచ్చి కుర్చీలో కూర్చొనదలచుకొంటే వరంగల్లు ప్రజలకు వీరు చేసినసేవ ఏమిటని వరంగల్లు ప్రజలు వారిని నిలబెట్టి అడగలేరు. నాకు తెలుసు, వారు మీటింగ్స్ పెట్టినప్పుడు అడిగారు. అటువంటి సందర్భంలో ఈ విధంగా బెదిరించిపోతామంటే బెదిరించి ఏమిచేస్తారు? వ్యక్తిగతంగా నాకు బలంలేకపోవచ్చు, బలహీనుడ్ని కావచ్చు. అంతమాత్రంచేత వరంగల్లు ప్రజలు కళ్లుమూసుకొని వుంటారని నేను అనుకోవటం లేదు. అటువంటి ప్రయత్నాలను విరమించుకోవలసిందిగా చెబుతున్నాను. వరంగల్లు ప్రజలకు నేను సర్వదా కృతజ్ఞుడ్ని. ప్రజలు ఆదరించి 25 వేల ఓట్ల మెజారిటీతో పంపారు. అది ఎన్నడైనా నేను మర్చిపోతే నాతల్లిని నేను మరచిపోయినట్లే. అది ఎప్పటికీ జరిగేవిషయంకాదు. అటువంటి బెదరింపులతో లొంగదీసుకొని పార్టీలో

కల్పుకోవటంకాని, బలవంతంగా ఓటుతీసికోవటంకాని తప్పుపద్ధతి అని, ఈ విధంగా చేస్తే మూమెంట్ దెబ్బతింటుంది. సవ్యమైన మార్గంలో మూమెంటును నడిపిస్తే, సెపరేటు తెలంగాణా కావాలని సవ్యమైనమార్గంలో కాన్‌స్టిట్యూషనల్ మార్గంలో నడిపిస్తే ఎప్పటికయినా సాధించగలము కాని ఒకరిని ద్వేషించి, ఒకరిని హింసించి, ఒకరిని బాధపెట్టి ఏదోసాధిస్తామంటే అది మనకే వర్తిస్తుందని 60 సంవత్సరాల నా అనుభవంలో చెబుతున్నాను. దానితోకి అనవసరంగా [illegible]. మోల్ జనరేషన్‌ను నాశనంచేయవద్దని ప్రార్థిస్తూ సెలవుతీసికొంటున్నాను.

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్) :— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తున్నాను. 1969-70 లో పోచంపాడుకు investigation కు 24 లక్షలు, construction కు 7 కోట్లు కేటాయించటం జరిగింది. పనికూడా చురుకుగా జరుగుతున్నది. 1970-71 లో మరొక 6 కోట్లు కేటాయించారు. రీసెంటుగా వరల్డ్ బ్యాంకువారుకాని, సెంట్రల్ ఇంజనీర్సుకాని ఇచ్చిన రిపోర్టుప్రకారం సౌత్ కెనాల్‌లో 5.7 లక్షల ఎకరాలు ఈ 3, 4 సంవత్సరాల్లో అవుతుందనే దృక్పథాన్ని వారు నిజంకాదని పేర్కొన్నారు. 5.7 లక్షలు కాకుండా మనం ఎంత ఖర్చుపెట్టినా 66 వేల మిలియన్ క్యూసెక్కుల నీటి వాడకం రాష్ట్రానికంగా కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చినా 4.5 లక్షలకంటే అదనంగా సేద్యంకాదని వారు చెబుతున్నారు. పోచంపాడును అలీనవాబ్‌జంగ్‌గారు investigate చేసినప్పుడు గోదావరి నార్త్ కెనాల్ ప్రాజెక్టుగా ఉండేది, ఆదిలాబాద్‌వంటి వెనుకబడిన జిల్లాల్లో సారవంతమయిన భూమి సేద్యానికి రావాలంటే ఈ నార్త్‌కెనాల్ ప్రాజెక్టు కావాలన్నారు అదివస్తే ఆదిలాబాద్‌లో 4, 5 తాలూకాల్లో 2 లక్షల 40 వేల ఎకరాలు సేద్యం చేయటానికి అవకాశం వుంటుంది. కె. ఎల్ రావుగారు సమర్పించిన రిపోర్టును ఈ సందర్భంలో సభాదృష్టికి తీసుకువస్తాను. ఆ రిపోర్టులో పేజి 7 ఛాప్టర్‌లో 2 రీజినల్ ప్రపోజల్సు వారు చూపించింది.

"3. A pick-up weir on the Godavari, 3 miles below the Kushtapuram dam, with Canals on either flank viz., the Godavari North and the Godavari South Canals.

4. A dam on Kaddam, a tributary of the Godavari on the Godavari North canal, for a gross storage of 6.6 T. M. C ft and effective storage of 2.76 T. MC ft." అంటే రెండో పేరాగ్రాఫ్‌తో సహా కెనాల్ ఎలైన్‌మెంట్ గురించి పేరాగ్రాఫ్ 7 లో ఇలా చెప్పారు.

"7. A canal from the pick-up Dam (No.3) on the North bank called the Godavari North canal. The head reach of this canal upto Kaddam Dam (No. 4) was proposed as 43 miles long, commanding 84,000 acres. It was proposed mainly as a power canal with 3 drops of 100 each. The tail reach of the canal beyond Kaddam dam was proposed for 79 miles long, to command 4,54,000 acres with a carrying capacity of 2,000 cusecs." డామ్ సైట్ ఎక్కడ వేయాలనే సమస్య గురించి సి. పి. డబ్లియు. సి. కమీషన్ కూసాపురం దగ్గర బాగుంటుందా, లేక బాసర్ టెంపుల్ గ్రామం దగ్గర బాగుంటుందా, పోచ్‌గ్రామం దగ్గర బాగుం

టుందా అన్నప్పుడు ఇవన్నీ సమగ్రంగా ఆలోచించి ఒకచే సైట్‌పైన డామ్ కన్‌స్ట్రక్షన్ సౌత్ కెనాల్, నార్త్ కెనాల్ ఒకసారి ఇప్పుడు వుండే సైట్ పైన డామ్ కడితే అవి చేయవచ్చునని అభిప్రాయ పడ్డారు.

PAGE 8, PARAGRAPH 2 : HEADING PRESENT PROPOSALS

(i) Earthern Dam with masonry spillway in the bed of the river across the Godavari at the Pochampad site together with a power house on the right flank for the generation of 60,000 k. w power at the dam.

(ii) A left bank canal named as the Godavari North Canal in Adilabad District. with a discharge of 18 0 cusecs at Head for an irrigation of 21,(00 acres in the head reach and generation of 40,000 k. w. (installed capacity) at mile 28. Besides this, it irrigates an area of 95,000 acres in the tail reach 79 miles beyond Kaddam reservoir in addition to the irrigation of 67.0 0 acres under this reservoir from its own yield. అయితే ఒక్కసారి ఈ రిపోర్టు చూస్తే గోదావరి నార్త్‌కెనాల్ తప్పకుండా అక్కడ ఉండే areas కు ఇవ్వటం అవసరమని వారు అంగీకరించారు. కడెం ప్రాజెక్టుకు 3. 4 కోట్లు ఖర్చుపెట్టి దాదాపు 50 T. M. C. water అక్కడ store చేసే ప్రయత్నం చేసినప్పటికీ కేవలం అదిలాబాదుజిల్లాలో లక్సెట్టిపేట తాలూకాలో 36 వేల ఎకరాలు తప్ప యింకో ఎకరంకూడా సాగుకావటానికి అవకాశంలేదు. అటువంటప్పుడు నార్త్ కెనాల్ 50% construction తీసికొన్న తరువాత ఫండ్స్ ఎవైల్‌చేసి సౌత్ కెనాల్‌కు అదనంగా డబ్బుపెట్టి క్రాష్ ప్రోగ్రాం క్రింద 45 వేలఎకరాలు రావాలని మూరేటు డామ్ రిపోర్టు ప్రకారం 6 7 T. M. C. water అక్కడ coll ct చేసి ముందుకు తీసుకుపెడితే చాలుననే రిపోర్టును అటు పెట్టారు. నార్త్ కెనాల్ క్రింద 21 వేల ఎకరాలు సేద్యం అవుతుంది. 66 మిలియన్ క్యూసెక్స్ వాటర్ ఎవైలిబిలిటి ఉన్నప్పుడు 18600 కిలోవాట్సు పవర్ కాకుండా ఇప్పుడుండే కడంప్రాజెక్టు ఆయకట్టును స్టబిలైజ్ చేసి అదనంగా 21 వేలు ఎకరాలకు వీలౌతుంది. కనుక దానికి టాప్ ప్రియారిటి ఇచ్చి గోదావరి నార్త్ కెనాల్ కొరకు ఒక స్పెషల్ డివిజన్ ఏర్పాటు చేసి ఇన్వెస్టిగేటు చేయించి అదనంగా వాటర్ యుటిలైజేషన్‌కు ప్రయత్నంచేయాలని కోరుతున్నాను. పోతే రెండవ పద్దు ఫారెస్టు. ఫారెస్టు విషయంలో ముఖ్యమయిన ఆదాయం అదిలాబాదు జిల్లానుంచి వస్తుంది. ఫారెస్టు రెవిన్యూ 660 లక్షలు మన రాష్ట్రానికి వస్తుంది. దాని ఎక్స్‌పెండిచరు 42 లక్షలు ఇస్తున్నారు. యీ ఫారెస్టు గురించి ఆలోచిస్తే మా జిల్లాలో 80,000 ఎకరాలు ఫారెస్టు కట్టడం జరిగింది. ఒక పాలసి నిర్ణయించి అక్కడున్న ట్రయిబల్సుకు సదుపాయం కలుగచేసి సేద్యానికి పది ఎకరాలు పట్టాచేసి ప్రతి సంవత్సరం మూడువేల ఎకరాలు వేస్ట్‌కాకుండా చేయాలి. బోర్డరు సెక్యూరిటీలాగే ఫారస్టు రక్షణకు ఒక బ్రిగేడు పెట్టాలి. అక్కడ ఉద్యోగులు ఉండడానికి మంచి వసతులు కల్పించి రోడ్లు వేయించాలి. తరువాత పవరుగురించి బడ్జెటులో కేటాయించారు. కనక్షన్సు తీసుకున్నవారికి లో వోల్టేజ్ అనికాకుండా మినిమం

గారంటి పెంచారు. 50 రూపాయలు హెచ్.పి కి పెంచడంవలన రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి 50 రూ.లు హెచ్ పి కి తగ్గించేట్లు చేయాలి. అగ్రిమెంట్సు పాటించాలి. తరువాత మునిసిపాలిటీసులో ఉండే అలాట్‌మెంట్సులో 40 లక్షలు యీ సిటీకే ఇచ్చారు. డిస్ట్రిక్టు మునిసిపాలిటీసుకు పదిలక్షల కంటె అదనంగా ఇవ్వలేదు కారణం తెలియదు. సిటి కార్పొరేషనుకే డబ్బు ఖర్చుచేసి అర్బన్ ఏరియాకు ఇవ్వకపోవడం సమంజసం కాదు డిస్ట్రిక్టు మునిసిపాలిటీలో ఎన్నో డెవలప్‌మెంటు కార్యక్రమాలు కావాలి. యీ సంవత్సరం 20 లక్షలు ఇచ్చి అధికాకుండా సేల్సు టాక్సులో అదనంగా షేరు ఇవ్వాలి. తరువాత యీ నాటి ఉద్యమం గురించి మనవి చేస్తాను. మొన్ననే పెద్దలు రాజుగారు ఒక రిఫరెన్సు చేశారు. యీ తెలంగాణ ఉద్యమంలో సర్‌ప్లసస్ గురించిగాని, సర్వీసెస్ గురించిగాని ఉన్న ఆందోళనకు పొలిటికల్ సొల్యూషను కావాలని వారన్నారు. మా తెలంగాణ ఏరియాకు డెవలప్మెంటు కావాలి ఎక్కడెక్కడ ఇన్‌జస్టిస్ జరిగిందో అక్కడ ఉచ్చితంగా ప్రభుత్వం సక్రమంగా జరుగుచేసి న్యాయంచేసి రాష్ట్ర సమైక్యత కాపాడాలని కోరేవారిలో నేను ఒకడిని కాని పొలిటికల్ సొల్యూషనులో ఒపినియన్ పోలుకావాలని ఒపినియన్ పోలు అయితే ఒక నిర్ణయానికి రాగలమని రాజుగారు చెప్పారు వారు నన్ను రిఫరుచేశారు కాబట్టి నేను చెప్పడం జరుగుతోంది. పోయిన సంవత్సరం తమరు చదివి ఉంటారు. T is is a movement of the Feudals. Therefore, this has to be crushed. You are all standing like members on the burning decks. Inspite of the ship being burnt, you must be burnt but you should not go back. అని గాంధి భవన్‌లో అన్నారు. తరువాత మనం కాంగ్రెసులో ఉన్నవారం స్టేట్ సమగ్రత ఉండాలి ఆ రకంగా కార్యక్రమాలు చేసుకోవాలనుకున్నప్పుడు మనమందరం కలిసికట్టు పనిచేయాలన్నారు. తరువాత పాలసీ మార్చి సెపరేట్ స్టేటు కావాలన్న వారితో ఏకీభవించి ఇప్పుడు ప్రజలు ఏమంటారో అది ఒప్పుకుందామంటున్నారు. మొన్ననే దేశాయ్‌గారు అన్నారు. వారు ఏ పార్టీకి చెందినవారయినా వారు పెద్దలు. ఒపినియన్ పోల్ మన తెలంగాణ ప్రాంతంలో అమలుకాదన్నారు. గోవాలాగ మనం అమలుచేయలేము అక్కడి పరిస్థితి వేరు అన్నారు. ఒపినియన్ పోల్ అంటె దాని కాన్‌సిక్వెన్సెస్ ఏమిటి అని అడుగుతున్నాను. కొందరు నిజాం ప్రభుత్వం ఉంటె బాగుంటుందనే వారున్నారు. ఆయన మనుమడు మంచివాడనే వారున్నారు. వారందరూ నిజాం ప్రభుత్వం కావాలంటె వారందరూ అంటున్నారుకదా అని నిజాం గ్రాంట్సు తెచ్చుకుని మనం ఒక రూలు పెట్టుకుందామా అని అడుగుతున్నాను ఏదో ఒక స్లోగన్ అని ఫాసిస్టు పెండెన్సీలో పురోగమిస్తూ డెమక్రసి కాపాడడానికి ప్రయత్నిస్తున్నాం అని బ్రహ్మానందరెడ్డితో బాగాలేదని జె.వి. నరసింగరావుతో బాగాలేదనే సమస్యకాదు. యీ నాడు దేశంలో ఉండే వైఖరి ఏమిటి అని చూడాలి కాన్‌స్టిట్యూషనులో ప్రాపర్టి రైటుగురించి ఎంతో కాంట్రవర్సి వస్తుంది. ఇప్పుడు డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ కాన్‌స్టిట్యూషను చాప్టరు నాలుగును అవలంబిద్దామా లేక ప్రాపర్టీని దేముడిలాగ చూద్దామా అనేది దేశం లెవలులో నడుస్తోంది. What is it we are trying to do to secure a proper standard of living for the lower income groups? అనే సమస్య ఉన్నప్పుడు తక్కువ ఆదాయం కలవారు పైకి రావాలన్నప్పుడు మనం డివిజను చేస్తేనే వస్తుందా అంటే అది వైకుంఠం చూపిస్తే అది నిజాయితీపైన

నిలుస్తుందా అని అడుగుతున్నాను. ఇది ఎకనమిక్ సమస్యకాదు పొలిటికల్ సమస్య అంటే మనం దీనిని ప్రజలకు వదలివేద్దాము. You shou'd all leave it to the people, as it is in the Constitution మనం యీ రోజు ఒక పాలసీ పెట్టుకున్నాం. కాబట్టి యీ పాలసీస్ ముందుకు పోవడానికి ఇది కావాలని పిల్లలను రెచ్చగొడితే ఎలాగ ? They are young fellows, coming up on the horizon. వారు అమెరికన్ న్యూస్ పేపర్లు చదివి, రష్యా పత్రికలు చదివి సినిమాలు చూచి మంచి లైఫ్ కావాలనే ఆతురతతో ఉంటారు. వారిని సెపరేట్ అయితే వైకుంఠం దొరుకుతుందని వారిని పెడదారి పట్టిస్తే బాగుండదు. మనలకందరకూ పిల్లలున్నారు. వారి చదువులేమి కావాలి మొన్ననే ఇందిరాగాంధి అన్నది నిజం అని ఒక వైపు ప్రకటించారు ఇంకొక వైపు తెలంగాణ కొరకు ఆమె ప్రభుత్వాన్ని పడగొట్టాలి అంటున్నారు. అంటే యీ పొలిటికల్ సబ్ డివిజను చేస్తేనే అవుతుందా అని అడుగుతున్నాను. మనం టెనన్సీ ఆక్టుగురించి ఎంతో గొప్పగా చెబుతున్నాం. హైద్రాబాదు టెనన్సీ ఆక్టు బ్రహ్మాండంగా ఉందని ఎంతమంది టెనంట్సును మీరు బలవంతంగా తీసెయ్యలేదు ? ఎందుకు టెనంట్సుకు ఈ ఆక్టు ప్రకారం లాభం జరిగిందో ఆలోచించారా — ఊరికే మేమువస్తే మీకు వైకుంఠం దొరుకుతుందంటె అది న్యాయం కాదు. నేను ఇప్పుడు అడుగుతున్నాను. ఎంత మంది టెనెంట్సును మీరు బలవంతంగా తీసివేయలేదు ? ఎంతమంది టెనెంట్సుకు ఇప్పుడు ఈ యాక్టు ప్రకారము ఎంత దొరుకుతుందని ఆలోచించారా ? ఊరికే కేవలం అది వస్తే మనకు అంతా కూడా వైకుంఠము దొరుకుతుందని అంటె అది న్యాయంకాదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇప్పుడు టెనెన్సీ యాక్టు ఉన్నది. ఇప్పుడు ఈ ప్రాపర్టీస్ గురించి డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ గురించి ఏ వాదన నడుస్తుందో దాన్ని గురించి మనము పోరాడడానికి మన ప్రోగ్రాము ఏమిటి ? హైకోర్టు అంటే మనము గౌరవించాలి. 38/ఇ టెనెంట్సుకు భూమి కావాలని గవర్నమెంటువారు ప్రతిపాదిస్తే అది అన్‌కాన్‌స్టిట్యూషనల్ అని వారు కొట్టివేయడం, సుప్రీం కోర్టువారు బ్యాంక్ నేషనలైజేషన్ కొట్టివేయడం, దానిని written word of the law must be respected. అని అంటూ ఈ డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ మనము ఏమి చేస్తాము ? ఈ పెద్ద పోరాటాన్ని, ఈ వెస్టెడ్ ఇంటరెస్ట్సు, ఈ ల్యాండెడ్ ప్రాపర్టీ గురించి మనము ఏమి చేయాలి, మనము భారతదేశములో నేషనల్ ఇంటరెస్టుతో చూడడంతప్ప మనకు ఇంకొకమార్గము లేదు. ఊరికే కేవలము పొలిటికల్ అనిమానిటీ లేకపోతే పొలిటికల్ నాన్ అడ్జస్టుమెంట్సు లేకపోతే పొలిటికల్ డిలీషన్స్ ముందుకు రావచ్చు. We shall play with the people; we shall play with the careers of the students; we shall play with the fortunes of the people. అంటె అది నేను ఇక్కడ సహించను. ఊరికే కేవలం ఎవరైతే అక్కడనుంచి అల్లరిగా రాళ్లువేసి చెప్పుతారో వాళ్ళే ప్రతినిధులు అని, ఇక్కడ ఉండేవారు ఏదో ప్రభుత్వానికి లాలూచిగా పడిఉన్నారు అంటే తమకు తెలుసు, కాంగ్రెసు సభ్యులు ఎవరైనా పోతే ఆఫీసర్సు వింటున్నారా ? మినిస్టర్సుకూడా వినరు. కాని అపోజిషన్‌వాళ్ల అసెంబ్లీలో తిడతారని లేక ఏమంటారో అని వారిని వింటారు

గాని ఇక్కడ ఉండేవారిని ఏమి వింటారు. They are actually sacrificing and trying to put certain principles forward. అందుకొరకు కేవలం మీరు లాలూచిగా ఉన్నారని, దాన్నిగురించి సంతృప్తిపడి మేము ఏదోదేశంకోసం త్యాగము చేస్తున్నాము అని పోతే లాభములేదు. Let us sit down and try to solve all these problems. I do not mean to say that the matter of Services or development or Surpluses is unimportant. They are very important and we will have to fight and adjust but that does not mean that we shall throw up and say if the State is sub-divided we will be very happy. That is a delusion.

శ్రీ కె కృష్ణమూర్తి (హరిశ్చంద్రపురం) :—అధ్యక్షా, మన ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్ ప్రజలను సంతృప్తిపరచని బడ్జెటు అని మాత్రము మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో ప్రజోపకరమైన క్రొత్త కార్యక్రమాలు ఏవి చేపట్టినట్లుకూడా చెప్పబడలేదు. ఈ బడ్జెటును నేను వ్యతిరేకిస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రానికి గత మూడు సంవత్సరాలనుంచి ఉన్న పరిస్థితి ఇక ముందుకూడా పరిస్థితులనుబట్టి చూస్తే మంచి రోజులు లేవేమోనని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మంచి రోజులు కావు. ఇక ముందుకూడా వస్తాయనే ఆశకూడా లేకపోయింది. ఎందుకంటె ఇప్పుడు మన రాష్ట్రి ఆర్థిక పరిస్థితి చూడండి. ముఖ్యంగా 350 కోట్లు రూపాయలు మనము ఓవర్‌డ్రాఫ్టు చేసిఉన్నాము. ఇప్పుడే మనము వడ్డీలుకూడా చెల్లించుకోలేని పరిస్థితిలో ఉన్నాము. అయితే రోజురోజుకు ఆర్థికాభివృద్ధి చేయవలసిన పరిస్థితి ఉంటూ ఉండగా మనము ఆర్థికంగా చాలవరకు దిగజారిపోతున్నాము అని చెప్పక తప్పదు. ముఖ్యంగా గత రెండు సంవత్సరాలనుండి జరిగినటువంటి సంఘటనలు చూస్తే ఒక ప్రక్క గాలివానలు అనండి, కరువు కాటకాలు అనండి, నక్సలైట్ల కార్యకలాపాలు అనండి, మరి ప్రస్తుతము ఉన్నటువంటి తెలంగాణా సమస్య అనండి, ఈ సమస్యవలన ముఖ్యంగా ఎన్నో ప్రాణాలు పోవడమే కాదు, ఆస్తుల నష్టము కొన్ని వందల కోట్లు జరిగిందని మన లెక్కలే చెప్పుతున్నాయి. దీనికంతా బాధ్యులు ఎవరని నేను అడుగుతున్నాను. ప్రస్తుతము మన మంత్రివర్గము చాలా తేలికగా తీసుకొంటుంది. దీనికి పరిష్కార మార్గము అన్వేషించడంలేదు. ముఖ్యంగా మన రాజకీయ నాయకులు, మన మంత్రివర్యులు, ముఖ్యమంత్రిగారుకూడా తమయొక్క కాలాన్ని ఎక్కువగా రాజకీయాలకే వినియోగించి, ప్రజలయొక్క మేలు గురించి వినియోగించలేదని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే, బ్రహ్మానంద రెడ్డిగారు ముఖ్యమంత్రి అయినప్పటినుంచి ఏమేమి పరిశ్రమలు స్థాపించారో ఒకసారి చూడండి. ఎప్పుడూ ఢిల్లీ వెళ్లుతూ ఉండడము వస్తూఉండడము. ఎప్పుడూ ఈ రాజకీయాలు గురించేగాని ప్రజలగురించి ఏమైనా చేశారా అని నేను అడుగుతున్నాను. స్టీల్ ప్లాంటు, ముఖ్యంగా 30 మంది ప్రాణాలు అర్పించినటువంటిది, అది విశాఖపట్టణములో వస్తుందనే ఆశకూడా ఇప్పుడు పోతున్నది. ఇప్పుడు మైసూరుకు, మద్రాసుకు అని, ఇంకొక రాష్ట్రములో పెట్టాలని కేంద్ర ప్రభుత్వము తలపెట్టుతున్నది. మరి దీన్నిగురించి ఏమి చర్య తీసుకొన్నారని నేను అడుగుతున్నాను. ముఖ్యంగా ఈ బడ్జెటులో మూడు భాగాలుగా తీసుకొన్నాము. 1. రాయలసీమ, 2. తెలంగాణా, మూడవది, మిగతా ఆంధ్ర ప్రాంతాలు, మిగతా వెనుకబడిన జిల్లాలు అన్నీ. ఈ

బడ్జెటులో ఉన్న లెక్కలనుబట్టి చూస్తే, మూడు భాగాలుగా కనిపిస్తున్నది. ఇది ఈ విధంగా పక్షపాత వైఖరితో తయారు చేయడము చాలా శోచనీయంగా ఉన్నది. నేను అసెంబ్లీలోకి వచ్చినప్పటినుంచి వంశధార గురించి చెప్పుతున్నాము. ఇంతకు పూర్వము ఏమి చెప్పారు అంటె ఒరిస్సా ప్రభుత్వము అనుమతించలేదు అనే సాకు చెప్పారు కాని ఇప్పుడు ఒరిస్సా ప్రభుత్వముతో నిమిత్తము లేకపోయినప్పటికినీ మన ప్రభుత్వము డా కే. ఎల్. రావుగారి తాలూకు పర్యవేక్షణతో అన్ని కార్యక్రమాలు పూర్తి అయినప్పటికికూడా ఈనాడు మన బడ్జెటులో వంశధారగురించి డబ్బు కేటాయించకపోవడం చాలా విచారకరమైన విషయము. దీన్ని గురించి ప్రభుత్వము చర్య తీసుకోకపోయిన ఎడల అక్కడ శ్రీకాకుళం జిల్లా ప్రజలు డైరెక్టు యాక్షన్‌కు చర్యలు, ప్రభుత్వానికి వ్యతిరేకముగా, తీసుకోవలసిన అవసరంకూడా వస్తుందని నేను మనవి చేస్తున్నాను. ఇంకొక విషయము, రాష్ట్రములో వెనుకబడిన ప్రాంతాలన్నీ ఉన్నాయి. దీన్నిగురించి మీరు తెలంగాణా అనండి, రాయలసీమ అనండి, ఇటు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు అనండి, ఈ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి శాసన సభ్యులందరు మరి కేంద్రానికి సిఫార్సుచేసి రాజ్యాంగాన్నికూడా వీలుంటే సవరించి ఈ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కృషి చేయవలెనని నేను ముఖ్య మంత్రిగారికి సలహా ఇస్తున్నాను. ఇప్పుడు మన ఆర్థిక పరిస్థితి గురించి, మన రాష్ట్రములో ఉన్నటువంటి భిక్షకులను చూస్తూఉంటే, రైల్వే స్టేషన్స్ ప్లాట్‌ఫారమ్స్ లోను, ఫుట్‌పాత్స్‌లోను, గ్రామాలలోను ఈ భిక్షకులు ఎంతమంది ఉన్నారో ఆ లెక్కలు తయారుచేశారా అని నేను అడుగుతున్నాను. ఇది మన దారిద్ర్యానికి చిహ్నంగా ఉన్నది. ఇది చాలా తీవ్రమైనటువంటి పరిస్థితి. మనము సోషలిజమ్ కావాలి అంటున్నాము. కాని, యాచకులు, భిక్షకులు మన రాష్ట్రములో ఉన్నంతవరకు మనము ఇది సోషలిజమ్ అని చెప్పుకోవడం సిగ్గుచేటు. వీరిని గురించి శరణాలయాలు ఎన్ని ఉన్నాయి? వాటికి కావలసిన కనీస సదుపాయాలు గురించి ప్రభుత్వము ఏమి చేస్తున్నదని నేను అడుగుతున్నాను. వారిని చిన్న చూపు చూడడము చాలా అన్యాయము. ఇక హరిజన, గిరిజన సంక్షేమముగురించి కొన్ని కోట్లు ఇచ్చామంటున్నారు. కాని ఇది నిజంగావారికి అందడంలేదు, దుర్వినియోగము అవుతున్నది. అలాగే వాళ్ళతో ఉన్నటువంటి కుమ్మరి, కమ్మరి మొదలైనటువంటి వాళ్ళుకూడాఉన్నారు. వారినిగురించి నిధులు ఏమీ ఈ బడ్జెటులో కనుపించడంలేదు. చాలా శోచనీయము. ఏదో సామెత చెప్పినట్లు, హరిజన సంక్షేమము, గిరిజన సంక్షేమము అని మిగతా అనాధులను మరచిపోతున్నారు. దీనికి ప్రత్యేక నిధులు కేటాయించాలని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మన బర్నింగు ప్రాబ్లం ఏమిటంటె నిరుద్యోగ సమస్య. ఈనాడు అన్ని రంగాలలోకూడా నిరుద్యోగము ఉన్నది. ఈనాడు మూడు యునివర్శిటీలలోను తయారు అవుతున్నటువంటి పట్టభద్రులు, డక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు మొదలగువారు ఎంతోమంది ఉన్నారు. వాళ్ళకు ఎలాంటి సదుపాయాలు కల్పిస్తున్నారు అనేటటువంటి ఆలోచన లేకుండా, ఏదో సిఫార్సులు ఉన్నవారికి, మంత్రులు, జిల్లా పరిషత్తు ఛేర్మెన్లు వీరు సిఫార్సుచేసిన వారికే ఉద్యోగములు దొరుకుతున్నాయి. మిగతావారికి దొరకడం లేదు అనే పరిస్థితి ఉన్నప్పుడు, నిరుద్యోగ సమస్యకు పరిష్కారము లేని పరిస్థితులు ఉన్నప్పుడు మరి బ్రహ్మానందరెడ్డిగారి జాతకము బాగలేదేమో. అన్నివిధాలా 'అసంతృప్తి ఉన్నప్పుడు

మరి అతను రాజీనామా చేయడం మంచిదేమో, ఇటువంటి పరిస్థితులలో అధికారములో ఉండడముకూడా సమంజసముగా ఉండదేమోననికూడా మనవి చేస్తున్నాను. తెలంగాణా సమస్య ఉత్పన్నమై, ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరము అయింది. ఇప్పటికికూడా దీనికి పరిష్కారం లేకపోవడం విచారకరము. శాసన సభ్యులు ఎన్నో సూచనలుకూడా చెప్పుతున్నారు. ఆ సూచనలు కూడ ప్రభుత్వము ఆలోచించకుండా తేలికగా తీసుకొని ఇదేదో కార్యకలాపాలు జరిగిపోయి సమావేశం ముగించే ఉద్దేశంతోనే ఉన్నారు. కాని సీరియస్‌నెస్ ఎక్కడాలేదు. అందుచేతనే మనము ఎక్కువగా ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని పురోగమించడానికి ఒక కార్యక్రమాన్ని తయారు చేసుకొని ఆ విధంగా పరిపాలన సాగించాలి గాని ఈ విధంగా సోషలిజం అని పేరు చెప్పుకొని ఏదో రిక్షావాళ్ళకు, వీళ్ళకు డబ్బులు ఇచ్చినంత మాత్రాన సోషలిజం రాదు. గాంధిగారు చెప్పిన కొన్నిసూచనలు ఉన్నాయి. మంత్రులు ఏవిధంగా నడచుకోవాలో చెప్పారు. నాకు తెలిసినంతవరకు మంత్రులు పాటించవలసిన కనీస ధర్మం, పక్షపాతం, అస్పృశ్యత, కులమతాలు లేకుండా ఉండాలని గాంధిగారు చెప్పారు. అది ఎంతవరకు నెరవేరుస్తున్నారో తెలియదు. ముఖ్యంగా మంత్రులు అయినవారు, వాటి కుటుంబసభ్యులు ఖద్దరు ధరించాలి అని గాంధిగారు చెప్పారు. మంత్రులు బంగళాలలో ఉండకూడదు. కార్లుకూడ ఉపయోగించకూడదు. అంటే సందర్భ సహితంగా ఉపయోగించాలి. కాని దుర్వినియోగం కాకూడదని ఉద్దేశ్యం ఉంటుంది. ఖర్చు తగ్గించుకొని, విదేశ వస్త్రాలు, సోఫాలు, విలువ అయిన ఫర్నిచర్‌కూడ ఉపయోగించకూడదని చెప్పి ఉన్నారు. స్వంతభవనాలు ఉండేటప్పుడు బంగళాలలో ఉండకూడదని గాంధిగారు చెప్పారు. ఇవన్నీ ఎందుకు చెపుతున్నానంటే- మనమే తగ్గించుకొన్నప్పుడు, మిగతా ఖర్చు తగ్గించుకోడానికి, యితరులకు చెప్పడానికి కూడ అవకాశం ఉంటుంది. ఈ సూచనలను మంత్రివర్యులు పాటించవలసిన అవసరం ఉన్నది. హాస్పటల్‌లో ఉన్నటువంటి అవకతవకలు, పేషెంట్స్‌కు మందులు సరిగా దొరకడంలేదు. పే క్లినిక్సు పెట్టారు. దానివల్ల ఉపయోగంలేదు. గవర్నమెంటుకు మామూలుగా వచ్చే రాబడి తక్కువ. దానివల్ల ఖర్చు ఎక్కువ కాబట్టి రిలాక్సు చేయవలసిన అవసరం ఉన్నది. ఇవన్నీ పరిశీలించవలసిన అవసరం ఉన్నది. నక్సలైట్ కార్యకలాపాలు మాజిల్లాలో ఎక్కువఉన్నది. సూపరింటెండింగ్ ఆఫీసు లేదు. జిల్లా వచ్చి 10 సంవత్సరములు అయింది. తక్షణం శ్రీకాకుళంజిల్లాలో పెట్టవలసిన అగత్యం యున్నది. ఇది మంత్రిగారు దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ కార్యక్రమాన్ని చేపట్టాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

श्री गडन्ना :—मैं फाइनांस मंत्री श्री विजय भास्कर रेड्डी साहब के पेईश किए हुअ बजट की ताओद करता हूं। इस साल बावजूद इस के कि आंध्र प्रदेश भारी कठिनाइयों से गुजरा, सेप्रट तेलंगाना आंदोलन और तूफानों के कारण काफी नुकसान हुआ इस के बावजूद उन्होंने अच्छा बजेट पेश किया। बजेट में आम तौर पर इस बात की कोशिश की जाती है कि आम समाज, किसान और मजदूरों को किस हद तक सहूलतें दी जाएं उन्हें ऊपर उठाया जाये। लेकिन आम तौर पर बजेट में हमेशा अैसी चीजे आती हैं जैसे पुराने जमाने में सालार जंग का दस्तरखान हुआ करता था जिस में कई एटम्स, चिटनियां तरकारियां हुआ करते थे

उसी तरह हमारा बजट बनता है। गरीब अवाम रोटी चटनी के लिए मोहताज है उन के लिए कुछ भी नहीं रहता। जिस तरह से दस्तरखान पर अधर निगलजाने के लिए चमचे हुआ करते हैं उसी तरह इस मे अैसे रूल्स रखे जाते है जिन के सहारे रखी हुअी रकमों को भी लोग अधर निगल जाते हैं। मंत्रीगण को यह सोचना चाहिए कि बजेट में अैसी चीजें रखें जिनसे गरीब जनता को ऊपर लाया जासके लेकिन बदकिसमती से गरीब समाज को भूल जाते है। वोट के लिए उन के सामने जाते हैं लेकिन डेवलपमेंट के लिए उन के सामने नहीं जाते। इसलिए हमारी कौम ऊपर नही आ रही है। इन ही वजूहात से सेप्रेट तेलंगाना की मांग आअी। सेप्रेट तेलंगाना के लिए लोग मुखतलिफ कारण बताते है यह कहते है कि डेवलपमेंट नहीं हुआ। कुछ स्वार्थी लोग अपनी खिदमात हासिल करने के लिए यह कर रहे है यह बात भी कही जाती है। चाहे कुछ भी वजूहात हों अेसे लोग ऊपर उठने के लिए इस मसले से लिफ्ट का काम लेते हैं और उनकी बातों से लोगों को हथेली मे जन्नत नजर आती है। यह हुकूमत की कमजोरी का नतीजा है जनता की भलाअी के कामों पर उस को जिस तरह ध्यान देना चाहिए था न देने के कारण यह नारा उठा। इस लिए हम लोगों को समझाना चाहिए कि हमारा डेवलपमेंट का प्रोग्राम किस तरह चल रहा है। मैं तो नहीं समझता कि तेलंगाना बनने से ही हमारा डेवलपमेंट हो सकता है। मेरा विश्वास है कि इनटीग्रशन से ही तेलंगाना की जनता आगे बढ सकती है। मै तेलंगाना के लिए हर तरह का त्याग करने के लिए तैयार हूं। अगर हमारी इस्तेफा से तेलंगाना की तरक्की हो सकती है तो सबसे पहले मेरा इस्तेफा रहेगा। मैं हर चीज जान जिगर कुरबान करके तेलगाना को ऊपर लाना चाहता हूं। हम को तो यह बात पर विचार करना चाहिए तेलंगाना की तरक्की कैसे हो सकती है। तेलंगाना के मजदूर का पेट कैसे भर सकता है, उन्हें अनाज कैसे मिल सकता है। हमारे मजदूरों को सेप्रट तेलगाना नहीं चाहिए, उन्हें पेट भर रोटी चाहिए, उनकी पैदावार बढना चाहिए। हमारे पास कई पेरीनियल सोरसेस हैं, जिन्दा नाले हैं लेकिन बजट में माइनर इरिगेशन के लिए जितनी रकम रखनी चाहिए नहीं रखते। उन से लाभ नही उठाते, बाजार में अनाज का क्या रेट होना चाहिए उसे मुकर्रर नही करते। हमको देखना चाहिए कि हम कोआप्रट्यु मुवमेंट को कैसे आगे बढाअें किसानो को किस तरह आसानी से लोन फराहम करें, आप हर जिले में इनडस्ट्रीज लीजिए। इस बात पर विचार करें कि हमारे पास हायर एजूकेशन का कितना बन्ध है, कितने बच्चे फारन गए, कितने आई.ए.एस. हुअे, क्या बीमारों को बराबर दवाअें मिल रही हैं मेटरनिटी दवाखानों का क्या प्रबन्ध है, आम लोगों को क्या क्या सहूलतें दे रहे हैं। मुख्य मंत्री इन बातों से दिलचस्पी लें .

श्री मानिक राव :—खुशकिसमतो या बदकिसमती से डिप्टी चीफ मिनिस्टर आदिलाबाद जिले ही के हैं। उन्होंने आदिलाबाद को कितनी तरक्की दी बतलाइये।

श्री गडन्न :—डिप्टी चीफ मिनिस्टर आदिलाबाद ही के नही वह पूरे आंध्र प्रदेश के हैं। वह न्यायवादी हैं। अगर हमारे वी. बी. राजू साहब होते एन रामचन्द्र रेड्डी साहब होते तो काफी डेवलपमेंट होता। तेलंगाना के चन्ना रेड्डी साहब भी अदालत में हार जाने

की वजह से हट गए। वह भी होते तो काफी तरक्की हो सकती थी। इधर बैठने वाले लोगों या उधर बैठने वाले लोगों का सवाल नही है। आज तो मुरारजी जैसे लोग भी अपोजीशन में जाकर बैठे हैं। मालूम नही कौन कब किधर रहता है। लेकिन इस बात को लेकर जनता को दीवाना बनाने की कोशिश नही करनी चाहिए। अपने स्वार्थ या पोजीशन के लिए नहीं बल्कि जनता की सच्ची हमदर्दी के लिए काम करना हम सब का फर्ज है। सब मिल कर ही देश का डेवलपमेंट करें और सब मिलकर कोशिश करें कि तेलंगाना की तरक्की के लिए ज्यादा पैसा मिले और तेलंगाना की जनता ऊपर उठे। मैं चीफ मिनिस्टर साहब से भी कहूंगा कि बजेट की कोताही का जिकर किए बगैर तेलंगाना के लिए दरयादिली से काम लें.....

श्रीमती ईश्वरी बाई :—आजादी मिलकर २० साल हो गए आंध्र प्रदेश बनकर १३ साल होगए। मैं गड्डन्ना साहब से पूछना चाहती हूं कि जब हम हास्पटील कमेटी के लिए उन के पास गए और कहे कि एक दवाखाना नही है, दलवाखाना है तो दवाओं नहीं है तो आप कहे कि............

मिस्टर चेरमेन :—आप फैठ आइए अपनी तकरीर के वक्त कहिए।

श्री गड्डन्ना :—मुझे दवाखानों की जरूरत का एहसास है मरीजों से हमदर्दी है। हमको कोशिश करनी चाहिए कि हम इस के लिए ज्यादा से ज्यादा फंड लाओ, सेंट्रल गवर्नमेंट से तेलंगाना के लिए फंड हासिल करें। लेकिन इस बात को लेकर तेलंगाना की जनता को हथेली में जन्नत बताने की कोशिश न करें। तेलंगाना की बहबूदी के लिए काम करना जरूरी है। हम तेलंगाना की जनता के वोट ही से यहां आओ हैं। आप कहते हैं कि अलग तेलंगाना के लिए ओपीनियन पोल होना चाहिए, अच्छी बात है लेकिन जिस वक्त तेलंगाना, आंध्र से मिल रहा था तो क्या उस समय भी तेलंगाना के लोगों से वोट प्राप्त किए थे। उस वक्त तो चार आदमी बैठकर तसफिया कर लिए। और अब पूरी जनता की राय लेने का डिमांड करते हैं। हम सब एक है चाहे वह सेप्रेटिस्ट हो या इनटीग्रेशनिस्ट हों। हम सब को मिल कर देश की भलाओ के लिए काम करना चाहिए और जो भी नीति और धर्म इजाजत दे। उस पर चलना चाहिए। भगवान भी अलग अलग मुठ बनाने की इजाजत नहीं देता। हम सब को मिलकर इनटीग्रेशन के लिए काम करना चाहिए।

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— అధ్యక్షా, మన ఆంధ్రదేశంలో కరువును, పేద, నిరుపేద రైతాంగానికి భూములులేకుండా, నిరుద్యోగ రాక్షసిని అహ్వానించే విధంగా ఉన్నది ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెటుప్రతిపాదనలు, ముఖ్యంగా వ్యవసాయకార్మికులకు, పేద రైతాంగానికి, వారు ఏమిఆశిస్తున్నారో అదేమీ కనబడ డంలేదు యీ బడ్జెటులో, నేను ఈ బడ్జెటును తీవ్రంగా నిరసిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. 22 సంవత్సరాలుగా పరిపాలన సాగిస్తూవున్నా, ఈ కాంగ్రెసు ప్రభుత్వం—సమగ్ర భూసంస్కరణలను తీసుకురావడంలో పూర్తిగా విఫలమైంది: భూస్వాముల దోపిడీ నుండి, అధిక కౌలు రేటునుండి, నూటికి 90 మందికంటె పైగా వున్న పేదరైతాంగాన్ని రక్షించి, దున్నేవాడికే భూమిని దక్కేట్లు చేయలేకపోయింది.

దీనికి కారణం ఈ ప్రభుత్వంయొక్క దివాళాకోరు విధానాలే; కాంగ్రెసు ప్రభుత్వం నేడు రెండుముక్కలుగా చీలి, 8 రాష్ట్రాలలో సైతం ప్రభుత్వంలో నిలబడలేక, పొలికేక వేస్తూ, భూసంస్కరణలు, భూసంస్కరణలు అంటున్నా తప్ప వాస్తవంగా ఒక సెంటు భూమికూడా యివ్వలేని పరిస్థితిలోవున్నది. ఈ ప్రభుత్వం భూసంస్కరణలకు సంబంధించి ఏమీచేయలేదనే అనుభవం మాకువున్నది; గత తెలంగాణా రైతు కూలి విప్లవ వ్యవసాయ కార్మికుల పోరాట చరిత్ర అది నిరూపిస్తూవున్నది. అయితే, భూసంస్కరణలు, భూసంస్కరణలు అని అంటూ, బూటకపు పనులు చేస్తూ, తమ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఈ ప్రభుత్వం చెప్పే కల్లబొల్లికబుర్లు ఎవరికీ తెలియనివికాదు. అలదువలన, ఈ ప్రభుత్వాన్ని నమ్మడానికి వీలులేదు.

ఈ తెచ్చే బిల్లులలోవున్న సారంకూడా ఇంతకంటే మెరుగైనది కాదని నా అభిప్రాయం మన రాష్ట్రంలో రెండు మూడు తుఫానులు వచ్చాయి. వాటివల్ల 5 వేల గ్రామాలు దెబ్బ తిన్నాయనీ, 90 లక్షల మంది యిబ్బంది పడ్డారనీ, 250 మంది ప్రాణాలు కోల్పోయారనీ ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ప్రజల ఆస్తులకూ, ప్రభుత్వ ఆస్తులకూ యింత భారీ ఎత్తున నష్టం జరిగినప్పుడు, ప్రభుత్వం సహాయం చేస్తానన్నది. తెలంగాణాలో ఒకే ఒక ఖమ్మం జిల్లా యీ పెనుతుఫానుకు గురయింది. ఈ జిల్లాను మూడవ కేటగిరీలో చేర్చారు. టుఫానువల్ల ఎఫెక్టు అయిన ప్రాంతాలను క్లాసిఫికేషను చేసిన నీతికారులెవరో గాని, మా జిల్లాలో దీనివల్ల జరిగిన నష్టం తమ ముందు వుంచుతున్నాను. వేల ఎకరాలలో తయారైన పరిపంట — అక్కుళ్లు, బసంగులు, పాలసన్నాలు, పెద్ద వరి పంగడాలు కూడ సర్వనాశనమైపోయింది. పసు గ్రాసం కూడా పూర్తిగా నష్టమైంది. 12 మందికి ప్రాణ నష్టం అయింది. ఒక్క ఖమ్మం టౌనులోనే గాంధి చౌక్ దగ్గర నలుగురు మంది చచ్చిపోయారు. పశువులు తెగుళ్ల వాతపడి నాశనమైపోయాయి. ఇంత భీభత్సం జరిగినప్పటికినీ ఖమ్మం జిల్లాను మూడవ కేటగిరిలో చేర్చడాన్ని చూస్తె యిది నిరంకుశ విధానంగా కనుపిస్తోంది. ఖమ్మం జిల్లాలోని రైతు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు కోపోద్రిక్తులై యీ ప్రభుత్వం యెడల ప్రతీకార కాంక్షతో అందుకు సంసిద్ధమై వున్నారు. నిన్న హైదరాబాదులో జరిగిన 40 వేల మంది ప్రజల ప్రొసెషనులో 5 వేల మంది ప్రజలు ఒక్క ఖమ్మం జిల్లా నుంచే వచ్చి, తమకు అన్నం వున్నా లేకపోయినా, చద్ది మూటలు కట్టుకొని వచ్చి, ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారంటే యిందులో అతిశయోక్తి లేదు. ఆ జిల్లాలో యింత జరిగినా, శిస్తు మాఫీ చేయలేదు. నిర్బంధ విధానంగా శిస్తులు వసూలు చేస్తున్నారు. ఆబీ, పునాస — యీ డబ్బులు రైతాంగం నుంచి గోళ్లూడగొట్టి వసూలు చేసి ప్రభుత్వ బొక్కసం నింపు కుంటున్నారు. పాత ఎరియర్సు — నిర్బంధంగా పశువులను సహితం అటాచ్ చేసి వసూలు చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఎటువైపు పోతున్నది? అదేకాదు, తెలంగాణా ప్రాంతములో ఆంధ్ర మోడల్ సర్వే చేసి, దానిని రికగ్నయిజ్ చేయని ప్రభుత్వం సర్వే కాస్టు పేరుతో తెలంగాణా జిల్లాలలో, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో బలవంతంగా డబ్బులు పోగు చేయిస్తున్నారంటే యిది ఎవరి సొత్తు? ఇదంతా తమ బొక్కసములో వేసుకొని దుర్వినియోగం చేయడానికి, రక్తాన్ని పీల్చి పిప్పి చేయ

డానికి ఉద్దేశించిన విధానం కాకపోతే మరేమిటని ప్రశ్నిస్తున్నాను. ఖమ్మం జిల్లాలో 66 గ్రామాలు ఎఫెక్టు అయినాయి. గ్రామానికి 15-20 మంది చేనేత కార్మికులు ఉన్నారు. వారి మగ్గాలు సర్వనాశనమైపోయాయి. 2 లక్షల 26 వేల రూపాయలు ప్రభుత్వంవారు ఎలాట్ చేశారు. ఆ 66 గ్రామాల లిస్టు కలెక్టరుకు అందచేయడం జరిగింది. మరి, ఆ డబ్బు చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో వుందో, లేకపోతే రెవిన్యూ బోర్డు సభ్యుడు అయిన విఠల్‌రావుగారి ఆధ్వర్యంలో వుందో ఎవరికీ తెలియదు. ఆ మొత్తం డబ్బంతా కూడా 31 జనవరి లోపల డిస్బర్స్ చేయమని ఆదేశాలుంటే, కలెక్టర్సు తమవద్ద సిబ్బంది లేదని, చేనేత కార్మికులకు అందచేయ లేదు. సిబ్బంది కొరతవల్ల బాధితులకు సహాయం అందచేయలేని యీ ప్రభుత్వం మీద యీ నేరం ఎందుకు వుంచకూడదో చెప్పాలని కోరుతున్నాను. వారు అనేక మంది పిటిషన్సు పెట్టుకున్నారు. అవన్నీ గంగపాలయిపోతున్నాయి. ప్రభుత్వం అవలంభిస్తున్న యీ అలక్ష్య భావం, నిర్లక్ష్య వైఖరిని నేను మా పార్టీ తరపున నిరసించవలసిన అవసరమున్నది.

బంజరు భూముల పంపకం విషయంలో జరుగుతున్న దమన నీతిని గురించి యీ సమావేశంలోనే చాలామంది సభ్యులు వ్యక్తపరచారు. బంజరు భూముల పంపకానికి యిప్పుడున్న కమిటీలు సరిపోవు, వాటి స్థానంలో అఖిలపక్ష కమిటీలు వేయాలని మేము అనేకసార్లు యీ కార్యక్రమం ప్రారంభం చేసినప్పటినుంచీ కూడా కోరుతున్నాము. అనుమతి లేదనే కారణంగా ఏ పేద సాగుదారునీ కూడా బేదఖలు చేయవద్దని కోరుతున్నాము. తెలంగాణాలో వున్న నిబంధనల ప్రకారం, ప్రతి గ్రామంలోనూ గ్రామావసరాలకు 5 పర్సెంటు, గ్రేజింగు పర్పసెస్ కోసము — యిది మొత్తం కలెక్టరు దయాదాక్షిణ్యాలకు వదలకుండా, ఏలాంటి డిస్క్రిమినేషనూ లేకుండా దానిని రద్దు చేయాలని నేను మనవిచేస్తున్నాను. భూస్వాముల ఆక్రమణలో వున్న బంజరులన్నిటినీ సత్వరమే తీసుకొని ఆ కమిటీలలో వున్న శాసన సభ్యులు, తాలూకాలలో వున్న 150-200 మంది, కలిసి, అన్ని గ్రామాలలో వున్న భూములనూ సేకరించి — తగిన సిబ్బంది వుండి యీ భూముల సమాచారం సేకరించి కమిటీ సభ్యులకు యివ్వాలి. భూములను ఎవరినైనా బేదఖలు చేసి తీసుకున్నట్లయితే దానిని ఋజువు చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని మనవిచేస్తున్నాను. రిజర్వు ఫారెస్టు పేరుతో సాగుకు లాయకీ అయిన భూములను కోయ, లంబాడీ, వెనుకబడిన జాతులకూ, హరిజనులకు యివ్వాలి కానీ, వారు సాగు చేసుకుంటుంటే దానిని తీసుకువెళ్ళి ఫారెస్టు భూమిలో కలపవద్దని కోరుతున్నాను. భద్రాచలం డివిజనులో 2 (ఎ) భూములు తాతముత్తాతలనుంచీ చేసుకొంటున్న భూములు న్నాయి. వాటికి సర్వే చేయించి వెంటనే పట్టాలు యివ్వవలసినదని కోరుతున్నాను. నాగార్జునసాగరు పేరుతో తెలంగాణాలో నల్లగొండ, ఖమ్మం జిల్లాల నుంచి ప్రవహిస్తున్న ఎడమ కాలవకు అంతరాయం కలుగుతుందని, భూములు లేనివారికి కాంపెన్సేషను యివ్వాలనే ఉద్దేశంతో ఎసైన్‌మెంటు కార్యక్రమం నిలుపుదల చేసి వుంచారు. ఇది చాలా దారుణం. అక్కడ సాగు చేస్తున్న అనేకమంది రైతులు యిబ్బందికి గురవుతున్నారు, కనుక ఆ భూములన్నిటినీ కూడా ఎఫెక్టెడ్ ఏరియాస్‌గా మినహాయించాలని కోరుతున్నాను. ఇక, పోలీసు నిర్బంధ విధానం చాలా ఘోర

మైనది. ఆంధ్ర దేశంలో ఎక్కడ చూచినా, ముఖ్యంగా ఖమ్మం, హైదరాబాదు, నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో — అనేక ప్రాంతాలలో శాంతి భద్రతలు లేవు. సామాన్య ప్రజలకు నిత్య జీవితమే కష్ట సాధ్యమవుతున్నది. ఇల్లందు తాలూకాలో కోయ ప్రాంతములోని పోలీసు స్టేషను జూరిస్‌డిక్షనులో వున్న 24 గ్రామాలు — కొప్పురాయి, లక్ష్మీపురం, మొక్కంపాడు, నల్లగుంటితండ, పాతర్లగడ్డ, మోడు, రామచంద్రపేట్ట, కొత్తగూడెం, గంగారం, కిష్టారం బర్లగూడెం — యీ కోయ ప్రజానీకాన్ని అందరినీ కలిపి పోలీసువారు, యీ కలియుగ బకాసురులు నానా బాధలు పెట్టుతున్నారు. ఈ కలియుగ బకాసురులకు బియ్యం కావాలి. కుంభం కావాలి. కోళ్లు, పాలు, నేయి, వేటలు. సారా యివన్నీ కావాలి. కసాయి తనంతో వీరు పేదప్రజానీకాన్ని నికృష్టంగా అణచడానికి కొన్ని పనులు చేస్తున్నారు. నక్సలైట్ను పేరుతో పోలీసు కాంపులు పెట్టారు. ఖమ్మం తాలూకాలో బాణాపురం, కమలాపురం, గంధసిరి, నాచేపల్లి-ఈ ప్రాంతాలలో ఒక పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు దుర్గాప్రసాదరావనే పేరుతో వున్నాడు. ఇతను నర హంతకుడు, రక్త పిపాసి. ఆయనను ఆ ప్రాంతములో వుంచవద్దని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి తంతులద్వారా, విజ్ఞప్తులద్వారా చెప్పినప్పటికీకూడా. ఆయనను బర్తరఫ్ చేయకుండా, ఆ పదవీ దుర్వినియోగదారుని, యింకా డ్రెస్ చేసి ప్రజలలో వుంచడం సిగ్గుచేటు. ప్రజా కంటకుడుగా పేరుగాంచిన ఆ పోలీసు నిరంకుశాధికారిని యింకా ఆ ప్రాంతములో యెందుకు వుంచుతున్నారంటే ఆ డిపార్టుమెంటువారి పబ్బం గడుపుకోడానికేనని మనవి చేస్తున్నాను. ఖమ్మంజిల్లాలో నందికొండ ఎడమకాల్వ ఒకటి ప్రవహిస్తోంది. కేంద్ర మంత్రి అయిన కె. ఎల్. రావుగారు ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా ఖమ్మం తాలూకాకు అనుకొనివున్న నందికొండ ఎడమ కాలువను కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోకి నీరు తీసుకుపోవడానికి — జాతీయ జలాశయముగా పేరుగాంచిన దీనిని కుదించివేసి మా జిల్లాకు గుటికెడు నీరుకూడా రాకుండా చేసి నందిగామాకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నం జరుగుతున్నది.

)The House then adjourned to meet at Four of the Clock )

The House reassembled at fiftein minutes past for-

( Mr. Ahmed Hussain in the Chair )

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1970-71

### GENERAL DISCUSSION

డా॥ టి.వి.యస్. చలపతిరావు :—అధ్యక్షా, కొత్త సంవత్సరం వచ్చినప్పుడు క్రొత్త బడ్జెటు రావలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం వచ్చే క్రొత్త బడ్జెటులో ప్రత్యేకమైన క్రొత్తదనం ఉంటుందని శాసనసభలోను బైటకూడా ప్రజలూ, శాసన సభ్యులమైన మేమూ ఆశించాం. దురదృష్టవశాత్తు కాంగ్రెస్‌పార్టి రెండు చీలికలైపోయిన తరువాత సోషలిజం, సోషలిజం అనేది రామ మంత్రంక్రింద వల్లింపబడి 3 రోజులు బొంబాయి మహానగరంలో జగజీవనరామ్‌గారి అధ్యక్షతన సమావేశమై అవ్‌డైల్యూటెడ్ సోషలిజం దేశంలోనికి వస్తుందని న్యూ కాంగ్రెసు లీడర్సు, మంత్రులు, డాక్టరు ఇందిరాగాంధీగారి చేత-ఆమెను డాక్టరనే అనవచ్చు ఈ విషయంలో — సాచ్యురేటెడ్ డోస్‌గా వయలెంట్ టైప్ ఆఫ్ సోషలిజం చేసి పంపించారు. ఆవిధమైన సాచ్యురేటెడ్ డోస్ సోషలిజం దేశంలోనికి వచ్చినప్పుడు మన రాష్ట్రంలో విజయభాస్కరరెడ్డిగారి నుంచి సోషలిజం మానిఫెస్టు చేసే బడ్జెటు తయారై వస్తుందని అనుకుంటే అది

పొరపాటు కాదు. కాని యిందులో సోషలిజం ఎంత వెదికినా కనపడడం లేదు. బైబౌండ్ సోషలిజం సకాలంలో రాక టైం లాప్స్డ్ సోషలిజం అయిపోయింది. దీనిని చూస్తే కొంత విచారం కలుగుతుంది. బడ్జెటు ప్రెజెంటేషను విషయంలో క్రొత్తదనం ఉందా అనుకుంటే ఎక్కువగా అదీ కనపడడంలేదు ఇది సారా బడ్జెటుక్రింద కనుపిస్తున్నది. సారా ప్రజలు త్రాగాలని దానివల్ల ప్రభుత్వానికి డబ్బు వస్తే దానితో సోషలిజం వస్తుందని అనుకుంటే వ్రతం చెడ్డా ఫలంమాత్రం దక్కినట్లు కనపడదు. 6 కోట్లు కంటే ఆదాయం వచ్చినట్లు లేదు. ప్రొహిబిషనును తీసివేయడంవల్ల మన ఓవర్ డ్రాఫ్టుమీద ప్రభావం లేదని అంటున్నారు. గత బడ్జెటు సమావేశంలో టి. ఎస్. మూర్తిగారు మాట్లాడుతూ బడ్జెటు అందరికీ అర్థమయేట్లు వీలుగావుండాలని సూచించారు. ఆ సూచన మేరకైనా బడ్జెటు క్రొత్త పద్ధతిగా వస్తుందని ఆశించాము. 1969 జనవరి ప్రాంతంలో ఆర్థికశాఖ కార్యదర్శి రామేశంగారికి ఉత్తరం వ్రాశాను — ఇప్పుడు మీరు శాసనసభకు యిచ్చే బడ్జెటు కొన్ని వందల పేజీలతో మోయలేని బండీలుమాదిరి మహాభారతంవలె మహా భారంగా ఉంటున్నది కనుక నాబోటివాడు పేజీలు విప్పి చూచినా ఏది ఎక్కడవుందో అర్థం కావడంలేదని దీనిని రీమోడలు చేయడానికి సూచనలు యిచ్చాను. ఒక డిమాండుకు సంబంధించిన అక్కౌంట్సు బడ్జెటు ఎస్టిమేటు ఖర్చులు, రెవిన్యూ అన్నీ స్ప్లిట్ చేసి ఇస్తే బాగుంటుందని అన్నాను. కృష్ణాజిల్లాలో రెవిన్యూ శాఖకు ఎంత ఖర్చు అవుతోంది అనేది గంట వెదకినా దొరకదు. అందరికి అర్థమయేట్లు బడ్జెటు యిస్తే ప్రతివారు తెలుసుకోడానికి వీలుంటుంది అంటే ఈ సంవత్సరానికయినా మార్పు ఉంటుందని ఆశించాము. మరొక విషయం తమ దృష్టికి తెచ్చాను. తెలంగాణా ఉద్యమం ప్రారంభమైన తరువాత నరసారెడ్డిగారు తమ రిపోర్టులో ఏమి వ్రాశారంటే రెండవప్లాను ఆఖరుకు ఆంధ్రప్రాంతంలో 40 కోట్లు డెఫిసిట్ కనపడుతున్నది, అదే పిరీయడ్ లో తెలంగాణాకు 22 కోట్లుపైగా మిగులునిధులు కనిపిస్తున్నాయి. ఈ మిగులునిధులు నాన్ ప్లాన్ స్కీములకు కనబడుతోంది అన్నారు. నాన్ ప్లాన్ స్కీములంటే ఏమిటని తెలిసినవారిని అడిగి అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేస్తే అవి యేమీ మాకు గోచరం కాలేదు. నాన్ప్లాన్ అంటే రెవిన్యూ అన్నారు. రామేశం గారికి వ్రాస్తే నాన్ ప్లాన్ స్కీములు సపరేట్ వాల్యూం వేయాలంటే అది ఇస్తాం అన్నారు. ఇప్పుడు వాల్యూం 8 యిచ్చారు. అది 600-700 పేజీల గ్రంధం డిమాండువారీగా స్ప్లిట్ చేసి యిస్తే స్టేషనరీ తగ్గడం విషయం అటుండగా ప్రజా డిమాండును పరిశీలించి యిందులో పాల్గొనే అవకాశం ఉందికనుక వచ్చే బడ్జెటు నాటికయినా ఈ యేర్పాటు చేయాలని ఆర్థిక మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఏ క్రొత్త బిల్లునైనా పెట్టేటప్పుడు డిఫినిషన్సును పెడతారు. గైడ్ టు బడ్జెటు అని 1967లోను 1968 లోను యిచ్చారు. ఇప్పుడు అది యివ్వలేదుకాని 1969 లో నాన్ ప్లాన్ స్కీములకు సంబంధించి వాల్యూం యిచ్చారని చెప్పాను కదా. నాన్ప్లాన్ ఎక్స్పెండిచరు అంటే డిఫినషను ఏమిటి? ఫ్లోటింగ్ లోన్స్ అని అన్ఫండెడ్ లోన్సు అని అనేక టరమ్స్ ఉన్నాయి. వీటి అన్నిటికి ఎక్స్ప్లనేటరీనే ఏమీ లేదు. వారు వాల్యూంలో వాడిన భాషకు అందుకు సంబంధించిన టరమ్స్కు డిఫినిషన్సు ఇస్తే మాబోటి సామాన్య శాసన సభ్యులు అర్థం చేసుకోడానికి వీలుగా వుంటుంది. నాన్ ప్లాన్డ్ స్కీములంటేఏమిటని పరిశోధన చేస్తే కీర్తిశేషులైన కళా వెంకట్రావుగారు, 1956-57 లో ఆంధ్రప్రదేశ

మొదటి ఆర్థిక మంత్రిగా ఉంటూ నాన్ ప్లాన్‌డ్ స్కీములనే పార్టు 2 స్కీములన్నారు. ప్లాన్‌డ్ స్కీములు అంటే మనం రూపాయి ఖర్చుచేస్తే ప్లానింగ్ కమీషనువారు రెండు రూపాయలు యిస్తారు. నాన్‌ప్లాన్‌డ్ స్కీమ్సులేక పార్టు 2 స్కీములు ఔట్ సైడ్ ది ప్లాన్ కావడంవల్ల ప్లానింగు కమిషనునుంచి గ్రాంట్లు రావడంలో తేడా ఉంటుంది. 1956-57 నుంచి, అంటే కళా వెంకట్రావుగారి టైమ్‌నుంచి ప్రవేశపెట్టిన బడ్జెటులో ఇది సవ్యంగా చూపకపోవడంవల్ల తగాదాలు పెరగడానికే అవకాశం ఉందికాని తగ్గడానికి అవకాశం లేదు. ఆ విధమైన పద్ధతి ప్రవేశపెట్టి బడ్జెటును సంస్కరించాలని కోరుతున్నాను. మునిసిపాలిటీస్, కార్పొరేషను బడ్జెట్సులో రెవెన్యూ గురించి, ఎక్స్‌పెండిచరు గురించి వుంటుంది. మన బడ్జెటులో అక్కౌంటు అంతా ఎక్స్‌పెండిచరుమీదే. దానికి కావలసిన అనేక వివరాలు వుంటాయి. రివైజ్డు బడ్జెటు అక్కౌంట్స్, బడ్జెటు ఎస్టిమేట్స్ ఫర్ ది నెక్స్‌ట్ ఇయర్ అని కాలమ్స్ వుంటాయి. అక్కౌంట్స్ అంటే 68-69 యాక్చువల్స్. 68-69 రివైజ్డు ఎస్టిమేటుకు ఒక కాలమ్‌యిచ్చి దానిప్రక్కనే యాక్చువల్స్ కాలమ్‌యిస్తే ఇన్ 68-69 Revised budget estimate is so many crores of rupees. 68-69 యాక్చువల్స్ ఇది, కనుక గావ్ ఎంత వుందనేది తెలుస్తుంది, What percentage of taxes remained uncollected ? ఈ బడ్జెటు రిఫర్ చేసుకొంటామనుకోండి. రెవెన్యూ డిమాండు ఎంత, రెవెన్యూ కలెక్షను ఎంత, రెవెన్యూ బాలన్స్ ఎంత అనేది ఎక్కడా తెలియడానికి వీలులేకుండా వున్నది. దానిని మునిసిపల్ అడ్మినిస్ట్రేషనులో డి.సి.బి, అంటారు. డిమాండ్, కలెక్షను, బేలన్స్. వాల్యూమ్ 2 లో Summary of revenue receipts from 1968-69 account to 1970-71 budget. అని యిచ్చారు. అందులో సెకండు కాలమ్ అక్కౌంట్స్ ఆఫ్ 68-69 అని ఫిగర్స్ యిచ్చారు. దానికి ముందు ఇంకొక కాలమ్ రివైజ్డు ఎస్టిమేట్స్ ఫర్ 68-69 అని చేస్తే వారికి ఎక్స్‌ట్రా స్టేషనరీ ఏమీ కాదు. ఒకే ఎక్స్‌ట్రాక్ట్‌నుంచి యాంటిసిపేటెడ్ కలెక్షను, యాక్చువల్ కలెక్షను తెలుస్తుంది. అప్పుడు గవర్నమెంటు ఎఫిషియన్సీ అర్థము చేసుకొనడానికి వీలవుతుంది. లేకపోతే ఆడిట్ రిపోర్టుకు పోవాలి, దానిలోనుంచి ఇంకొకదానిలోకి పోవాలి. అందువల్ల దానిని సింప్లిఫై చేయడానికి ఈ సూచనను తప్పకుండా మంత్రిగారు ఆచరణలో పెడతారని ఆశిస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు ఆలోచించి కొత్తదనాన్ని తీసుకువస్తారని ఆశిస్తున్నాను. తీసుకొని రావాలని కోరుచున్నాను. ఇట్లా చేసినట్లయితే బడ్జెటు మాన్యువల్‌ని వయులేట్ చేసినట్లు కాదు. అర్థము చేసుకొనడానికి వీలవుతుంది. బడ్జెటులో సోషలిజం అనేది మచ్చుకు కూడ లేదు. ఇట్ ఈజ్ ఎ డెడ్ రూటిన్ బడ్జెటు. అంటే 68-69 అక్కౌంట్స్, 69-70 రివైజ్డు ఎస్టిమేట్స్, 70-71 బడ్జెటు ఎస్టిమేట్స్. మామూలుగా 5, 10 అని తీసుకొని వస్తున్నారు. 50, 52 కోట్లతో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ బడ్జెటు 266 కోట్ల వరకు పెరగడము, ఇంతవరకు జరిగిన 3 ప్రణాళికలలో 1,000 కోట్లు పెట్టుబడి పెట్టడము జరిగింది. ఆ పెట్టుబడి ఫలితముగా ఆదాయము పెరిగినదా ? రూపీ వాల్యూ పడిపోయి ఆదాయము పెరిగినదా ? అనేది ప్రశ్న. 5వ ఫైనాన్స్‌కమీషనుకు

మన గవర్నమెంటువారు ఒక మెమోరాండము యిచ్చి దానిలో మన ఫైనాన్సియల్ పొజిషను గురించి తెలియపరిచారు. ఎక్కువ అప్పులు తీసుకొని వచ్చినందువల్ల 203 వరకు ఇంటరెస్ట్ ఛార్జెస్ పెరిగినట్లు దానిలో కన్పిస్తున్నది. Interest charges have increased from 11.58 crores of rupees in 1964-65 to Rs. 35.06 crores in 1968 69 the increase being 203% thus over 14%. అంటే అప్పుల బడ్జెటు అయినదన్నమాట. 1,000 కోట్ల పెట్టుబడితో జనరేట్ చేసిన ఆదాయము కొంత పెరిగింది. కాని ఎక్కువ అప్పులతో వుంది. ఏ విధంగా అప్పు తీసుకొనిరానివ్వండి, అది ప్రొడక్టివ్ ఇన్వెస్టుమెంటుగా రూపొందుతోంది అనుకొంటే రెవ్యూ ఆఫ్ ఎక్స్‌పెండిచరులోనే వారు చెప్పారు. While the expenditure on administrative service rose by 50% mainly due to larger expenditure in General Administration Police, the expenditure on development service rose only by 40% ఈస్టరన్ ఎకనామిస్ట్‌వారు మన ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సెస్ రెవ్యూ చేస్తూ ప్రొడక్టివ్ ఇన్వెస్టిమెంటు తగ్గిపోతున్నదని, అన్ ప్రొడక్టివ్ ఇన్వెస్టిమెంటు పెరుగుతోందని అన్నారు. ఆ పరిస్థితిని ఏ విధంగానూ మార్చడము లేదు. ఫైనాన్స్ కమీషనుకు యిచ్చిన రిపోర్టులో ఇంకొక చిత్రమైన సంఘటన వున్నది. కొఠారీ కమీషను రికమెండేషను ప్రకారము టీచర్సుకు జీతాలు యివ్వాలని ఈ హౌస్ అంతా ఏకగ్రీవముగా కోరుతున్నది. మంత్రిగారు మామూలుగా చెప్పే సమాధానము చెబుతున్నారు. ఫైనాన్స్ కమీషనుకు యిచ్చిన మెమోరాండంలో ఏమి చెప్పారంటే "Hence the latest estimates for 1968-69 and 1969-70 are based on 0.5% growth over the actuals of 1967-68 which would also cover extra expenditure on payment of U. G. C. scales of pay." ఇక్కడ టీచర్సుకు యు. జి. సి. స్కేల్స్ యివ్వబోతున్నాము కనుక మా ఎక్స్‌పెండిచరు పెరిగింది. ఎక్కువ గ్రాంట్స్ యివ్వాలని కమిట్ అయినారు. కాని ఇక్కడ చూస్తాము. అంటున్నారు. కొఠారీ కమీషను వేరు అనుకోండి. కమిట్‌మెంటుకు, పెర్‌ఫార్మెన్స్‌కి వున్న గేప్ తమదృష్టికి తీసుకురావడానికి చెబుతున్నాను. కాని దానికి దీనికి తేడా లేదని అనుకొనడములేదు. ప్రోగ్రెసివ్‌గా అంతా డెఫిసిట్ బడ్జెటు. పేజీ 25 కంక్లూజనులో వుంది. 64-65 అకౌంట్స్, 65-66 అకౌంట్స్ 66-67 అకౌంట్స్, 67-68, 68-69 రివైజ్డు బడ్జెటు ఎస్టిమేట్స్ యిచ్చారు. కాలమ్ (3) లో సర్‌ప్లస్, డిఫిసిట్ అనేది చూస్తే 64-65 కి 4.44 కోట్లు, 65-66 కి మైనస్ 7.78 కోట్లు తరువాత సంవత్సరం 12.40 కోట్లు, 2.59, 1.68, 5.69 ఇది అంతా మైనస్ డెఫిసిట్. ఈ సంవత్సరము 47 లక్షలు డెఫిసిట్ అని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. ఎక్స్‌ప్లనేటరీ మెమోరాండం ఆఫ్ ది ఫైనాన్స్ సెక్రిటరీ చూస్తే దానికి వున్న రహస్యము అర్థమవుతుంది. Page 112 of the explanatory memorandum of the budget for 1970-71:

"As against a provison of Rs. 15·06 crores made in the revised estimate for 1969-70 for contribution to sinking fund, the next year's contribution is placed at Rs. 600 lakhs. రివైజ్డు ఎస్టిమేట్స్‌లో సింకింగ్ ఫండ్‌కి 15 కోట్లు ప్రొవైడ్ చేశారు. ఇప్పుడు బడ్జెటు ఎస్టిమేట్స్‌కి తీసుకొని వచ్చేటప్పటికి అది 6 కోట్లు చేశారు. సింకింగ్ ఫండ్‌కి 15 కోట్లు చూపిస్తే ఇంకా 9 కోట్ల 47 లక్షలు డెఫిసిట్ కన్పించేది. మన ఆర్థిక పరిస్థితి టైమ్ బాంబ్

సోషలిజం ప్రవేశపెట్టడానికి అనుకూలముగా వున్నదా? ఒకవేళ అనుకూలముగా లేకపోవచ్చును. లేకపోయిన మన ఆర్థిక పరిస్థితిని ప్రైమ్ బౌండ్ సోషలిజం ప్రైము బార్ కాకుండానే అపరేట్ చేయడానికి పనికివచ్చే విధంగా మన ఫైనాన్సియల్ సిస్టమ్‌ని పునరుదరింపచేసి, రీకన్సిడర్ చేసే సూచనలు వున్నవా అంటే ఈ విధంగా వున్నవి. ఎడ్యుకేషను మినిష్టరుగారు చెబుతూ టెక్స్టు బుక్స్ సేల్ విషయములో వారు చేసిన ఏర్పాటువల్ల బాగా డబ్బు వస్తున్నదని, డబ్బులేని బాధలేదని అన్నారు. పేజీ 10 చూడండి. "Supplies and disposals: 'The fall in the revised estimate for 1969-70 is due to non-realisation of the anticipated colle tions from the sale of books in the text book press'' మనము ఎక్కడకు పోతున్నాము? సోషలిజం వైపుకు పురోగమిస్తున్నామా? కేపిటలిజమ్ సోషలిజం అట్లా వుంచి మామూలు ఆర్థిక పరిస్థితులనుంచి దిగజారిపోతున్నామా అంటే దిగజారి పోతున్నామని చెప్పాలి. గవర్నమెంటు అనేక పుస్తకాలు యిచ్చారు. కడవంత గుమ్మడికాయకూడ కాస్త కత్తిపోటుకు ఇదిఅవుతుంది అన్నట్లు ఇన్ని వందల పేజీలలో ఇన్ని కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇన్ని సత్ఫలితాలు వస్తున్నవి అని చెప్పే ప్రభుత్వము ధోరణి రెవ్యూ ఆఫ్ స్టేటు ప్లాను అండ్ ఎకనామిక్ ట్రెండ్స్‌లో దానికి విరుద్ధముగా, తల క్రిందులుగా కన్పిస్తున్నది. 1969-70 ప్లానుకు ప్రొవైడ్ చేసిన డబ్బు చూస్తే 87 కోట్లు. 94 కోట్లు రిలీజు చేశారు. నవంబరు 69 కి 8 మాసాలు అయింది. నవంబరు 69 కి 41,72,000 ఖర్చుచేశారు. ఎనిమిది మాసాలలో 50 శాతంకంటె తక్కువ ఖర్చు చేస్తే......

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—నవంబరు నుంచి మార్చివరకు ఎక్స్‌పెండిచరు ఎక్కువ.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :—సంతోషం. అదే పాత పద్ధతి బూజు పట్టిన పద్ధతి. ఇదివరకు ఇంగ్లీషు వారున్నప్పుడు మార్చినెలలో గబగబా పి.డబ్ల్యు.డి. వారు......

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—నవంబరునుంచి వర్కింగు సీజను ప్రారంభం అవుతుంది.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :—అదేనండి. నవంబరునుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఆగస్టు సెప్టెంబరు వర్షాలు కాదండి. మార్చిలో బడ్జెటు పాస్ చేస్తే సెప్టెంబరు ఆఖరుదాకా ఏ డిపార్టుమెంటుకు ఎంత ఉన్నదో కమ్యునికేషను వెళ్ళదు. ఫైనాన్షియలు అడ్వయిజర్సు ఉంటారు. వారు ఫైనాన్స్ డిపార్టుమెంటుకు ఏజంటుమో తెలియదు. బడ్జెటు మెజారిటీతో డిమాండ్సు గ్రాంటు చేసిన తరువాత అన్ని ప్లాన్సుకు ఖర్చుచేసిన తరువాత ఫైనాన్షియల్ అడ్వయిజరు దగ్గర డిలే ఎందుకు? మరొకటి. ఈ ప్లాన్సుకు సర్టన్ అసంప్షన్సు పైన ప్రొవైడు చేశారు. 69-70 కి 66 కోట్లు సెంట్రల్ గవర్నమెంటునుంచి కంట్రిబ్యుషను వస్తుందని ఆశించారు. కాని ఇంతవరకు ప్రామిస్ చేసింది 48 కోట్లు. వారు ఆశించినదానికి ప్రామిస్ వచ్చిన దానికి 15 కోట్లు గావ్ ఉంది. కాని ఇంతవరకు చూస్తే నవంబరునుంచి సీజను

ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ 45 కోట్లు ఖర్చయింది. అంతకుమించి బొక్కసంలో డబ్బు లేదు. కాని మిగతా నాలుగు మాసాలలో మిగతా 45 కోట్లు తెచ్చి విజయభాస్కరరెడ్డిగారు ఖర్చు చేస్తే వారిని అభినందించాలి. నిన్ననే మన పొరుగు రాష్ట్రం అయిన టామిల్‌నాడు బడ్జెటు ప్రవేశపెట్టారు. వారు మా ప్లాను సైజు ఇంతే యీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు కావాలంటే నాలుగవ ప్లానులో మేము ఇన్ని కోట్లు ఖర్చు చేయవలసిందే. ప్లానింగు కమిషను ఒప్పుకున్నదా సంతోషం. ఒప్పుకోకపోతే we will go ahead; we won't scrap down or scale down our plan outlay simply because the Planning Commission does not approve of it.—అని బోల్డుగా వారు చాల అడ్వాంటేజెస్ పొజిషనుగా ఉపయోగించుకొని కొత్తరకం పన్నులు వేశారు, ఒరిజినల్‌గా వేసిన ఎస్టిమేటుకు దమ్మిడీ తగ్గించలేదు. మనం ఎక్కడికక్కడ తగ్గిస్తున్నాం. అందులో ఒకటి లోకప్రసిద్ధమైన విషయం. మన ముఖ్యమంత్రిగారికి ఇందిరాగాంధీగారికి శరీరాలు వేరుకావచ్చుగాని ఆత్మలు ఒకటే. వారి సంపూర్ణబలం మీదనే ఆమె అక్కడ మనుగడుతున్నది అనే విషయం ఆల్ ఇండియా రేడియో ట్యూను చేసినా చెబుతున్నది ట్యూనుచేయకపోయినా చెబుతున్నది. అలాంటి పలుకుబడి ముఖ్యమంత్రిగారికున్నప్పుడు టమిల్‌నాడు వారు ప్రతిపక్షం అయి ఉండి దమ్మిడి తగ్గించకుండా ముందుకుపోతున్నారు. మీరు తిరుపతి నుంచి మద్రాసు చిత్తూరు రోడ్డమ్మట వెడితే అన్నీ ప్రయివేటు ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ అన్నీ గవర్నమెంటు ఇండస్ట్రియల్ ఎస్టేట్స్. ఎంత అభివృద్ధి చెందింది. ఎక్కడో 20 వ స్థానంలో ఉండేది ఇండస్ట్రియలు స్కేలులో. ఇప్పుడు మూడవ స్థానానికి వచ్చింది. నిన్ననే 40 వేలమంది కాళ్ళకు చెప్పులు లేకుండా చాలమంది బీద కార్మికులు వచ్చారు. దేముడు వారిలోనే కనబడుతున్నాడా అని జాలిపడ్డాము. అలాంటవారు నివశించే స్లమ్స్ అన్నీ ఏడు సంవత్సరాలలో రద్దుచేస్తున్నారు. మనకు స్లమ్స్ మాటే లేదు, ఒకవేళ స్లమ్స్ క్లియరు చేయాలని ఏ మునిసిపాలిటీకయినా యిస్తే ఏ మునిసిపాలిటియో ఎందుకు మా విజయవాడ మునిసిపాలిటియే తీసుకోండి. విజయవాడ మునిసిపాలిటికి 15 లక్షల రూపాయలు స్లమ్ క్లియరెన్సుకిస్తే సిబ్బందికి జీతాలిచ్చుకున్నారు. స్లమ్ క్లియరెన్సులో మన పరిస్థితి ఇట్లాగుంది. ప్లాన్ ఔట్‌లే లో మన పరిస్థితి ఇట్లాగుంది. మరొక విషయం. 70-71 లో ప్లానులో 70.39 కోట్లు కావాలన్నారు. కేంద్రంనుంచి వస్తుందంటున్నారు. ట్రైబల్ వెల్‌ఫేర్ విషయం. నక్సలైట్సుకు సహాయం చేసేది కొండజాతివారే కదా. వారి పరిస్థితి మెరుగు చేద్దామంటె మన ప్రభుత్వ పరిస్థితి చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుంది. కొంపకు నిప్పు అంటుకున్నాక బావులు త్రవ్వబోతున్నాం. యీ నక్సలైటు మూమెంటుకు మన సి. ఐ. డి. డిపార్టుమెంటు ఏమయిందో తెలియదు. తమరు బెల్లు కొడితే నా నాడి ఆగిపోతుంది. రెండుకోట్లు వారికిస్తాం అంటున్నారు. ఇదికాక మన తెలంగాణాకు రాయలసీమకు సర్కారులో వెనుకపడ్డ ప్రాంతాలకు సర్కారులకు ఏలినాటి శనిపట్టింది. ఆ శని ఇప్పట్లో వదిలేటట్లు లేదు. చిన్న సోదరుడు అభివృద్ధి చెందడం పెద్దన్నకు ఎప్పుడూ సంతోషమే. వారికి 13 కోట్లు ఇస్తాం అంటున్నారు. ఇవన్నీ చూస్తే 56 కోట్లు అయింది. ఈ 56 కోట్లు మిగతావి 38 ప్లస్ 50. 88 కోట్లు ఎక్కడనుంచి వస్తుంది. పరమేశ్వరుడు

మనపై దయతలచి రాళ్ళవర్షం బదులు రూపాయల వర్షం కురిపించాలి. మన బడ్జెటు ఫ్రేమింగు బూజుపట్టిన పాతపద్ధతిలోనే ఉంది. మన ప్లాన్ ఔట్ లే 65–66 కి 105–106 కోట్లు ప్రొవైడు చేశాం. మిగతాదంతా అక్కడనుంచి దిగజారి దిగజారితే యీ నిరుద్యోగ సమస్య ఎట్లా పరిష్కారం అవుతుంది. చెన్నారెడ్డిగారు పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు థర్డు ప్లాను ఆఖరయేసరికి ఏ ఒక గ్రామంకూడ మంచినీటి బావి లేకుండా ఉండరాదని హామీ ఇస్తున్నాను, ఈ గ్రాంటులో తెస్తున్నాను. ఆ గ్రాంటులో తెస్తాను అన్నారు. వారు తేనూలేదు బావులు రానూలేదు. వారు వెళ్ళిపోయారు. ప్రాథమిక సౌకర్యాలకు నోచుకునే అదృష్టం మన జనాభాకు లేదు. విద్యా విషయం చూస్తే 70 లక్షలు అక్షరాస్యులున్నారు. ఆస్పత్రుల సంగతి చెప్పనక్కరలేదు. ఇటీవల బ్యాంకులు జాతీయం చేశారు. సంతోషం. యీ అన్ ఎకనమిక్ హోల్డింగ్స్ ఉన్న బీద రైతులకు యెవరూ అప్పులివ్వడం లేదు. కో–ఆపరేటివ్ సెక్టారులో 400 కోట్లు కావాలి. అందుకు జాతీయం చేశామంటే అందరూ స్వాతీ వానకు ముత్యపు చెప్పలులాగ నోరు తెరచుకొని కూర్చున్నారు. ఇక్కడ ప్లాను రివ్యూలో కో–ఆపరేటివ్ అనే హెడ్డింగు క్రింద చూస్తే A sum of Rs. 55 crores was provided and against this the expenditure incurred upto end of November, 69 is Rs. 2.25 crores. 55 లక్షలు ప్రొవైడు చేస్తే 2,25,000 కో–అపరేటివ్ డిపార్టుమెంటు ఖర్చు చేయగలిగారు. A sum of Rs. 14.70 crores and Rs. 6.56 crores have been disbursed as short and medium term loans and long-term loans by the end of September, 69 against the target of Rs. 40 crores and 25 crores for the year 1969-70 ఇంతకంటె ఏమి కావాలి. వారికి అప్పులు అక్కరలేదా అప్పులు కావలసిన రయితులు మన రాష్ట్రంలో లేరా? 40 కోట్లు ప్రొవైడు చేసి 14.70 మాత్రమే ఇవ్వడమే? అట్లాగే మీడియం టరం లోనుకు 25 కోట్లు ప్రొవైడు చేసి 6.56 కోట్లు ఇవ్వడమే. ఇందులో వారు చెప్పారు– ఇంగ్లీషు–సీజన్ టు ఎక్స్‌పెండిచర్ Season for expenditure will commence after November ; the season for loans will only commence after that– ఏమంటే 60 కోట్లు వస్తుందనే ఎజంప్షను పయినవారు ప్లాను బేసే చేశారు. దానికి 45 కోట్లు ప్రొవైడు చేశారు. ఎంత వచ్చిందో మనకి చెప్పరు. బొక్కసంలో డబ్బు లేక ఇది డబ్బు లేని బడ్జట్ అవడంవలన యీ చిక్కులకు కారణం అయింది. ఇంక ఈ ఓల్డేజి పెన్షను గర్భ దరిద్రులకు ఇచ్చేది కదా. నేను ఉదయం నిద్రలేచేసరికి నాకు దర్శనం ఇచ్చేది వెంకటేశ్వరస్వామి కాదు. వెధవ ముండల దర్శనం. మాకు ఆరు నెలలనుంచి పెన్షను రాలేదని. ఇది ఎగ్జాజిరేషను కాదు. కలక్టరుగారు ఏమంటారు డి. టి. ఓ. ను అడగండి అంటారు. లాస్టు ఇయరు పెరుమాళ్ళుగారు రెండు లక్షలు ఇచ్చామన్నారు. మరి ఆ రెండు లక్షలు కృష్ణాజిల్లాకు వచ్చేలోగా నక్సలైట్లు ఎత్తుకుని పోయారేమో తెలియదు. వారిని అడిగితే కృష్ణా జిల్లాకు ఇచ్చిన రెండు లక్షలు అయిపోయినాయి మళ్ళి సంవత్సరం ఫండ్సు వస్తే ఇస్తాం అన్నారు. జూను 69 కి అయిపోయినాయి రెండు లక్షలు అన్నారు. జూను 69 అయిపోయింది జూను 70 వస్తోంది ఆ అభాగ్యులకు ఇంతవరకు ఓల్డేజి పెన్షను లేదు. ఇది హ్యూమనటేరియన్ ప్రాబ్లెం. విజయభాస్కరరెడ్డిగారికి అపీలు చేస్తున్నాను.

మీరు ఏదయినా చేయండి. మీ ప్లాన్సు అన్ని షార్టు ఫాల్స్. ఒకటయినా టార్గట్‌లో 50 శాతం కూడ ఖర్చు చేయలేదు. అందువలన ఎకనమిక్ ట్రెండ్స్ అన్ని ఆల్ గల్లంత్. ఆల్ రౌండు డిస్ట్రిబ్యూషను లేబరుప్రాబ్లెం తీసుకోండి. ఎంప్లాయిమెంటు సిట్యుయేషను ప్రయిస్ సిట్యుయేషను తీసుకోండి. ఇండస్ట్రియల్ ప్రొడక్షను తీసుకోండి. వ్యవసాయ ప్రొడక్షను పడిపోయిందంటె తుపానులు వరదాలు వచ్చాయి అనవచ్చు. మిగతావి ఫెయిలు అవడానికి కారణం ఏమిటి. ఉమెన్ వెల్‌ఫేరు మినిస్టరుగారు ఆమె డిమాండుకు ఒక రోజు అలాట్ చేయాలి. ఆమె డిపార్టుమెంటు పూర్తిగా ఫెయిల్యూరు. అందువలన ఇది ఆల్ రౌండు టోటల్ షార్ట్ ఫాల్ టోటల్ ఫెయిల్యూర్ బడ్జట్. రాష్ట్రి ఆర్థిక పరిస్థితి చాల ప్రమాద స్థితిలో ఉంది. ఆర్థిక పరిస్థితి బాగుచేసి దరిద్రనారాయణులను బాగుచేసి నక్సలైటు ఉద్యమం అరికట్టే పరిస్థితి యీనాడు లేదు. అందువలన యీపార్టీ ఆ పార్టీ అని పెట్టు కోకుండా విజయభాస్కరరెడ్డిగారు మంచి డైనమిక్ పర్సనాలిటీ గలవారు. వారు ఇండస్ట్రియల్ సప్లిమెంట్ ఆఫ్ హిందు పర్ 1969 అనేదానిలో రెడ్డిగారు వ్యాసం వ్రాశారు. అందులో Paucity of funds is retarding the rapid development of the State. అన్నారు. ఏమిటయ్యా కారణం అని చూస్తే The repayment of loans to the Government of India has already assumed a very serious position and with the addition of further loans, it is going to become worse. అంటె సుపర్‌లెటివ్ డిగ్రి వస్తుంది. యీ సుపర్లేటివ్ డిగ్రి వచ్చే ప్రమాదం యీ దేశానికి వచ్చి ఓవర్‌టేక్ చేయకపూర్వమే యీ పరిస్థితిని చక్కపరచాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సుబ్రహ్మణ్యం :—అధ్యక్షా, ఉత్సాహవంతులయిన విజయభాస్కరరెడ్డిగారు సాంప్రదాయంగా చాకచక్యంగా మనకి బడ్జట్ ఇచ్చారు. ఇందులో వారిని అభినందించవలసిన ఒక ముఖ్య విషయముంది. ఇందులో వారి ఎత్తుగడే. మనది గ్రామీణ ఆర్థిక పరిస్థితి అన్నారు. ఇది నిజం. అందుకు నేను ధన్యవాదాలర్పిస్తున్నాను. ఎందుకంటె ఆంధ్రలో 30 వేల గ్రామాలు, 17 వేల పంచాయితీలు 212 పట్టణాలు నగరాలు ఉన్నవి. గ్రామాలలో ఉన్న జనాభా మూడు కోట్లు ఉంటారు. పట్టణాలలో జనాభా 65 లక్షలు ఉంటారు. కనుక యీ బడ్జట్ ఎవరికి ఎందుకు అని ఆలోచిస్తే గాంధిజి కోరిక ప్రకారం గ్రామం రామ రాజ్యం కావాలని, అందుకు కావలసిన ప్రాతిపదిక ఏమిటని మనం కొంచెం ఆలోచించాలి. అందులో అందరికి కావలసింది అన్ని పార్టీలకు కావలసింది. కమ్యూనిస్టులు కాని ఉగ్రవాదులు కాని అందరికి కావలసింది పేదల ఉద్ధరణ. అదే మన సమాజవాదం కోరేది. ఆ సమాజవాదం సామ్యవాదం ఎవరయినా పేద దరిద్రుల ఉద్ధరణ ప్రధానంగా పెట్టుకొని యీ బడ్జటుకు తోడ్పడాలి. అందుకు అందరికి కావలసింది ముందు కూడు రెండు గుడ్డ మూడు తలదాచుకొనడానికి ఇల్లు. ఇది అందరికి కావలసిన జీవిత అవసరాలు. తరువాత విద్య వైద్యం రక్షణ ఉన్నవి. కనుక యీ భూమిక మీద చూస్తే నాగార్జునసాగరు, పోచంపాడు వంటి పెద్ద ప్రాజక్టుు వెంటనే పూర్తి చేయాలి. విచారం ఏమంటె ఎప్పుడో నాగార్జునసాగరు ప్రారంభించారు ఇప్పటికీ అసంపూర్తిగా ఉంది. అది త్వరలో పూర్తి చేయడానికి అవాంతరాలు ఉన్నమాట నిజమేకాని ఇతరులపైన ఆధారపడవలసివచ్చిన చిక్కు అది.

పోచంపాడు తెలంగాణాకు ఆరు జిల్లాలకు సంబంధించిన విషయమిది. రామ పాదసాగరు ప్రాజక్టు ఏనాడో కట్టవలసి ఉంది. అలక్ష్యం జరిగింది. ఇప్పుడు నత్తగుల్ల నడకతో పని జరుగుతోంది వెంటనే ఆ పని పూర్తి చేయాలి. అలాగే వంశధార వంటివి ఉన్నవి. తుంగభద్ర ప్రాజక్టులో ఎగువ కాలవ దిగువ కాలవ ఉన్నవి. అవి త్వరగా పూర్తి అవడం లేదు. ఏ కారణంచేతనో కాని దైవికంగా ఎప్పుడూ దరిద్రదేవత కరువు కాటకాలు తాండవమాడేది రాయలసీమలో. అది రత్నాలశీమ అంటారు. అక్కడేమయినా నిక్షేపాలున్నాయేమో వజ్రాలున్నాయంటారు. అయితేనేమి, ముందు తిండి కావాలి. తిండి కావాలంటె రెండు కాలవలూ పూర్తి చేస్తె అన్నోత్పత్తికి అవకాశం ఉంటుంది. ఎన్ని ఆనకట్టలు కట్టినా ఉపయోగపడనిది చిత్తూరుజిల్లా, అక్కడ ఆకాశగంగ లేకపోయినా పాతాళగంగయినా తెచ్చి విద్యుచ్ఛక్తి చేత మైనరు ఇరిగేషను చేసి చెరువులు నింపి గొట్టాల బావులు వేసి వారికి అన్నోత్పత్తి కలిగించే బాధ్యత బడ్జటులో ఉండి తీరాలి. యీ మైనరు ఇరిగేషనుకు ప్రాధాన్యం ఇవ్వాలి. కోట్లు కావాలంటె ఇందిరమ్మకేసి చూడవలసి ఉంటూంది. నాలుగవ ప్రణాళిక వైపు చూడవలసి వస్తోంది. అది అవసరం లేకుండానే మైనరు ఇరిగేషను చేసి వాగులు బంధించి చెరువులు నింపి ఉపాయంతో యీ పని ప్రారంభిస్తే ఏ కాలంలో ఏమి వస్తుందో చెప్పలేము. భారి ఆనకట్టలు కట్టినప్పుడు యుద్ధ వాతావరణం వస్తే వాటిని పాడు చేయడం తేలికని పూర్వీకులకు తెలుసు. ఆ కాలంలో ఒక నీటి బిందువు క్రిందపడితే వాగును బంధించి పెద్ద పెద్ద చెరువులు నింపి ఇంజనీర్లు లేని కాలంలో నాగరికత లేని కాలంలో పెద్ద పెద్ద చెరువులు నిర్మించారు. అలాగే పెద్ద పెద్ద ఆనకట్టలు లేకపోయినా అన్ని వాగులు బంధించి కొద్ది ఖర్చుతో చెరువులు నింపి చెరువులో నీరుంటే బావులు త్రవ్వించేవారు. గ్రామాలలో నూటికి 75 మంది వ్యవసాయదారులు 25 మంది ఇతర వృత్తులవారు ఉన్నారు. వారికి నిరుద్యోగ సమస్య పోవాలంటె చరఖా ఆర్థిక తత్వాన్ని అమలులో పెట్టాలి. వారు ఆరు మాసాలు పని ఉండి నాలుగు మాసాలు తీరుబడిగా ఉంటారు. వారికి ఉపవృత్తిగా ఖాది గ్రామ కుటీర పరిశ్రమలకు అవకాశం కలిగించే ప్రణాళిక ఏర్పాటు చేయాలి. సభ్యుల దృష్టి ఎప్పుడు భారి పరిశ్రమలు భారి పరిశ్రమలు అని నాలుగవ ప్రణాళికలో చూస్తున్నాం. నాలుగవ ప్రణాళికలో చేరిస్తే లక్షలకొద్ది చేనేత మగ్గాలుతో ఖాది గ్రామ కుటీర పరిశ్రమలు అమలు చేయవచ్చు. లక్షలకొలది చేనేత మగ్గాలు, లక్షలకొలది మంది నూలు వడికేవారికి కరువుకాటకాలు బాపాలంటే వెంటనే అమలుపరచడానికి అనుకూలమైనటువంటిది. ఈ ఖాదీ గ్రామ కుటీర పరిశ్రమలు ఉద్ధరణ చేసినట్లయితే, వెనకబడిన జాతులు అని ఎవరిని అంటారో, అందులో కమ్మరి కుమ్మరి ఎరుకల యానాది చమారు వీళ్ళందరు ఏఏ కులాలు వృత్తుల వారు గ్రామంలో ఉన్నారో వారందరికి ఆధునిక విజ్ఞానాన్ని అనుసరించి చేతినిండా పని కల్పించడం, పంచాయితీరాజ్, సమితి, పరిషత్, ఈ విధానసభ వారియొక్క ముఖ్యమైన కర్తవ్యం అయి ఉన్నది. అప్పుడు అన్నం, గుడ్డ సమస్య తేలికగా తీరడానికి వీలు ఉన్నది. విద్యకోసం 60 కోట్లు ఖర్చు పెడుతున్నారు భాస్కరరెడ్డిగారు. 60 కోట్లు ఖర్చుపెట్టినా 100 కోట్లు ఖర్చుపెట్టినా విద్యావిధానమే మార్పు చెందవలసిన అవసరంయున్నది. బ్రిటిష్‌వారు పోయినా, భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతం ప్రకారం

ప్రాంతాలు ఏర్పడినా, ప్రభుత్వాలు ఏర్పడినా ఆ మైకం ఇంకా పోలేదు. అది నిరుద్యోగ సమస్యకంటె దుఃఖకరమైనది. 17 వేల ఇంజనీర్స్ నిర్వ్యాపారులుగా ఉన్నారు అంటే ఈ విద్యయొక్క పరమావధి ఏమిటో మనకు తెలుస్తూనేయున్నది. ఇప్పుడు మా బ్రతుకంతా విద్యాధికులై పనిలేనివారు ఉంటే వారికి ఆ ఉద్యోగం యివ్వండి ఈ ఉద్యోగం యివ్వండి అని మంత్రుల వెంట బడడమే మాకు ఎక్కువ ఉద్యోగం అయిపోతున్నది. నా యొక్క అనుభవాన్ని బట్టి. అందుచేత చదువుకొని నా అంతట నేను బ్రతకగలను నా అంతట నేను అభివృద్ధి పొందగలను, నా కాళ్ళ మీద నేను నిలవగలను అనే ధీమా కలిగేటటువంటి విద్యా విధానాన్ని రూపొందించి, మాతృభాషకు ప్రాధాన్యం యిచ్చి దాని మూలకంగా విద్యావ్యాప్తికి తోడ్పడవలసిన అవసరం ఎంతైనా యున్నది. మనం ఎక్కువ తక్కువలేని సమాజం కావాలని కోరుతున్నాము, ఎట్లా చేస్తాము. విజయభాస్కరరెడ్డిగారు 16, 17 కోట్లు లోటు చూపించేవాడే. అందరిని త్రాగించి 17 కోట్లు సంపాదించాడు. 50 కోట్ల రూపాయలు ప్రజలయొక్క సొమ్ము పోతేనేగాని 11 కోట్లు బొక్కసంలోకి రాలేదు. ఇది గాంధిజీ కోరిన విధానంకాదు. సామాజిక evils ఇవి. Untouchability రూపుమాపవలసిన పరిస్థితియున్నది. ఈ రెండు ఎట్లా ఏర్పాటు చేస్తావు. సామ్యవాద సమాజం ఎట్లా ఏర్పడుతుంది? అందుచేత ముందు గూడెముల పద్ధతి నశించాలి. అస్పృశ్యత పోవాలి అంటే—పెద్దపెద్ద ద్వారకలు నిర్మిస్తేకాదు. కోయంబత్తూరు వాడు వచ్చి 1,000 రూపాయలలో బీదవాళ్ళ కుటుంబంతో నివసించడానికి యిల్లు ఏర్పాటుచేశారు. అలాగె గుడెసెలలో ఉన్నటువంటి వారందరికి తగినంత సదుపాయాలు కల్పించి పని చేయవలసిన అవసరం ఉన్నది. May లో తుఫాను వచ్చినది. సర్కారుజిల్లాలకు ధాన్యాగారం అని పేరు. సర్కారుజిల్లా వాళ్ళకు అతివృష్టివల్ల నష్టం. ఆ పై జిల్లాలవారికి అనావృష్టివల్ల వచ్చిన ఏడ్పు. వీళ్ళకు మురుగుకాలవల పద్ధతి అమలుపరచాలి. Relief Committee యిచ్చే సొమ్ములో కృష్ణాజిల్లాకు అన్యాయం జరిగింది. ఆ వివరాలు యిప్పుడు చెప్పలేను. మిత్రా కమిటీ సూచనల ననుసరించి బుడమేటికి రిజర్వాయరు ఏర్పాటు చేయించాలి. నందిగామ, తిరువూరు మొదలైన తాలూకాలలో వెనుకబడిన ప్రాంతాలకు నీరుయిచ్చి, కొన్నిటికి నీరు ఇవ్వకుండాపోతే మధ్యస్థంగా ఏళ్ల కొలది వూళ్ల కొలది వాళ్ళు బాధ పడాల్సివస్తుంది. కనుక విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యంగా ఆ విషయం ఆలోచించవలసియున్నది. Budgetలో ఈ అంకెలన్నిటిని చూస్తుంటే—యిప్పుడే అక్షరాభ్యాసం పార్లమెంటరి విధానంలో. కనుక యింతకంటె వివరించి నేను చెప్పలేను. ఒక్కటే గౌరవనీయ సభ్యులకు చెపుతున్నాను. అన్నపూర్ణలాగా పూర్ణ కుంభం కలిగి, ప్రభుత్వచిహ్నం కలిగిన రాష్ట్రం ఏ పరిస్థితులలోను దరిద్రం వెళ్ళబోయవలసిన పనిలేదు. సమస్తం ఉన్నాయి. ఇప్పుడు ఉన్న చిక్కు, ఆసత్తు, ఐక్యతలేదు. మనలోమనం కీచులాడుకుంటున్నాము. మెజారిటి కలిగిన కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉండవలసిన పరిస్థితిలో అశాంతి, సత్యాగ్రహం పేరిట దురాగ్రహం కలుగుతున్న విషయాలన్నీ తెలుసుకొని, తెలంగాణ సభ్యులు ప్రేమచేత సాధించాలని కోరుతూ నేను యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, ఒక మిత్రుడు చెప్పినాడు యిది tame budget అని. నాకుమటుకు ఒకటి గుర్తు వస్తున్నది. హిందువులలో పెండ్లి అయి

పోగానే ఆ వధూవరులు ఇద్దరిని బైటికి తీసుకుపోయి అరుంధతి నక్షత్రం చూపిస్తాడు పురోహితుడు. అరుంధతి నక్షత్రం చూపించి అష్టైశ్వర్యాలు కలుగుతాయి అంటే అష్టైశ్వర్యాలు మాట ఏమిటోగాని 6 వేల అప్పు ఉన్నదని అనడం అలవాటు. ఇక్కడ మన విజయభాస్కరరెడ్డిగారు అరుంధతి నక్షత్రం అంటే ఇందిరమ్మను చూపిస్తున్నారు ఢిల్లీవైపు ఆమె ఏదోయిస్తుంది, అది వస్తుంది, ఇది వస్తుందని, ఈ పురోహితత్వం చేస్తున్నారు విజయభాస్కరరెడ్డిగారు. ఈ budget ద్వారా ఏవో మొత్తాలు కేటాయించారు. సర్కారుజిల్లాలలో ఎంతో నష్టం వచ్చింది. కృష్ణాజిల్లాలో Octoberలో అధికంగా వర్షాలువచ్చి మరొకసారి నష్టం వచ్చింది. ఈ విధంగా కేటాయించిన డబ్బు గ్రామాలలో loan యిస్తున్నారు. ఎన్ని వేల ఎకరాలలో రెమిషన్ ఇచ్చారు. ఇప్పుడు ఎంతవరకు అప్పులు ఇచ్చారు. అప్పులు ఇచ్చినది ఎకరానికి 100 రూపాయలు చూసుకుంటే నష్టపడిన భూమికి ఏ దామాషాలో ఉన్నాయో చూడండి. ఇవి సరిగా గ్రామాలలో పంపిణీ జరగలేదు. అందినంతవరకు మధ్యలో కొట్టేశారు. మత్స్య పారిశ్రామికులు ఉన్నారు. వారికి గుంటూరు జిల్లాలో ఏ కారణంచేతనే బాగా సహాయం అందింది. కృష్ణా గోదావరి జిల్లాలలో . ఈ సహాయం అందలేదు. చేనేత పారిశ్రామికులు ఉన్నారు. వారికికూడ ఈ సహాయం అందలేదు. తుఫానువల్ల నష్టం జరిగితే ప్రభుత్వం కొంత సహాయం చేస్తే ఆ సహాయం యావత్తు ప్రజలకు అందలేదు. దీనికి ముఖ్యమంత్రిగారు విజయవాడ వచ్చినప్పుడు చెప్పినారు. కలెక్టర్లను పోయి సరిగాచూడండి అని చెప్పినారు. ఏ కలెక్టరుకూడ గ్రామానికిపోయి గ్రామాలలో ఏమి జరుగుతున్నదని విచారణ చేయలేదు. దానికి వారు మాకు అనేకపనులు ఉన్నాయి. మీ మంత్రులు ముఖ్యమంత్రులు చెపుతున్నారు. మాకు time లేదని అంటున్నారు. ఎవరు చూసారు యిది ? Flood works, famine works వాటికి సూచన చేయడమే గాని అక్కడ ఉన్న పరిషత్ అధ్యక్షులుగాని, పంచాయితీ ప్రెసిడెంటులు అక్కడికి పోయి తనిఖీచేసే పరిస్థితిలేదు. ఈ విధంగా flood relief works గాని, famine relief works గాని కొంత సహాయం జరిగినప్పటికి ఆ సహాయం పూర్తిగా ప్రజలకు అందలేదు. కొన్ని వర్గాలకు ఈ రోజుకుకూడ అందలేదని ముఖ్యమంత్రిగారికి ఈ సమయంలో మనవిచేస్తున్నాను. కృష్ణాజిల్లాలో జరిగిన అన్యాయాన్ని rectify చేసి, రానున్న దానిలోనైనా కృష్ణాజిల్లాకు ఎక్కువగా యిచ్చే ప్రయత్నం చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. గాంధారి సంతానంలాగా 28 మంది మంత్రులను వారు వేసినారు. బాగానే యున్నది. కాని ఈ మంత్రులు ఎక్కడా రాత్రుళ్లు electricity లేనటువంటి గ్రామాలలో, దారిదొంకలు లేనటువంటి గ్రామాలలో కనీసం నెలకు ఒకగ్రామంలో ఒకమంత్రి అయినా ఎందుకు night halt చేయకూడదని అడుగుతున్నాను. డాక్ బంగళాలు, air condition బంగళాలు ఉన్నచోటనే మంత్రులు ఉంటే ప్రజలయొక్క కష్టసుఖాలు, సోషలిజమ్‌ను అర్థం చేసుకొనడానికి ఏమైనా ఉపయోగపడుతుందా అని మనవిచేస్తున్నాను. వారి cabinet లోనే కొన్ని regulations వారంతటవారే ప్రతి మంత్రి current లేనటువంటి గ్రామంలో, దారిదొంకలు లేనటువంటి గ్రామంలో, త్రాగడానికి మంచినీళ్ళు లేనటువంటి గ్రామంలో ఒకరోజు ముఖ్యంగా ఒకరాత్రి అక్కడ బసచేయాలని పెట్టుకుంటే సరిగా పరిస్థితులు అర్థం అవుతాయని

వారికి మనవిచేస్తున్నాను. నేను ఇదివరకుకూడ చెప్పినాను. Legislative Council అనవసరం. చాలావరకు శాసనసభలే అన్ని పనులు చేస్తున్నాయి. రోజూ ఇక్కడ 5 గంటలు శాసనసభ సమావేశం జరుగుతూ ఉంటే అక్కడ 3, 3½ గంటల కంటె ఎక్కువ సమావేశం జరగడంలేదు. మరి కేవలం మనకు ఉన్నటువంటి ఈ ఆర్థిక పరిస్థితులలో Legislative Council అనవసరం. కొన్ని కాంగ్రెసేతర రాష్ట్రాలలో, బెంగాల్‌లోను, పంజాబులోను అప్పుడే అది రద్దు చేసినాయి. కొన్ని రాష్ట్రాలు రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయి అటువంటప్పుడు మన రాష్ట్రము కూడా ఇందులో ముందంజ వేసి ఈ Legislative Council ను వెంటనే రద్దు చేయాలని, దానిని రద్దు చేయడంవలన మనకు కొంత ఆదాయము వస్తుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు బంజరు పంపిణీ చేయాలని అన్నారు. దానికి ఉగాది అని time పెట్టినారు, చాలా బాగా ఉన్నది. ఉగాదికి అయిపోతుందని అనుకొన్నాము గాని ఈ రోజువరకు కూడా ఏ గ్రామంలోనైనాసరే, అసలు కొన్నిచోట్ల ఆ list కట్టలేదు. ఎంత పంచారు భూమి. తరువాత వారు కొన్ని ఆదేశాలు పంపించారు, ఎక్కడైతే అసలు అర్హత లేనటువంటి ఈ బంజర్లు ఆక్రమణ చేసుకొన్నారో వారి పేర్లన్నీ కట్టమని అన్నారు. ఎక్కడా కూడా కట్టిన పాపాన పోలేదు. బంజర్లు గురించి తాలూకా స్థాయిలో కమిటీని వేశారు. M. L. A's ను సమితి ప్రసిడెంట్లను కలిపి కమిటీలో ఉంచితే, ఆ కమిటీలు ఇంతవరకు కూడా meet కాలేదు. నేను సవినయంగా కోరగా, కోరగా మొన్న 20 వ తారీఖున కమిటీ మీటింగు వేశారు ఆ meeting కు నేను పోయాను. అక్కడ ఒక సమాచారం కూడా లేదు. ఎన్ని గ్రామాలలో మీరు కమిటీలు వేశారు. అసలు lists ఎక్కడైనా కట్టారా, ఎంతమంది ఆక్రమణదారులు ఈ బంజర్లను ఆక్రమించుకొన్నారు. అటువంటి వారిమీద ఏమైనా చర్య తీసుకొన్నారా అంటె వారు అసలు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. అంటె దానికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉన్నది. మరి దీనిని బాగా speed up చేసి వెంటనే ఈ బంజర్లు పంపిణీ చేయకుండా ఇప్పుడు ఉన్నటువంటి పద్ధతులలో గనుక నడిచేటట్లయితే ముఖ్యమంత్రిగారు ఆశించినట్లుగా మూడు మాసాలు కాదు కదా, ఇంకొక సంవత్సరానికి కూడా ఈ బంజరు పంపిణి జరగదని మనవి చేస్తున్నాను. ఇది చాలా పెద్ద సమస్య. అయితే ఈ బంజరు పంపిణీ చేసినటువంటి భూమికి నీరు సరఫరా చేయడం, అక్కడ కావలసినటువంటి రైతులకు, వ్యవసాయ కూలీలకు వాడికి కావలసిని ఋణాలు గాని, మరొకటి గాని సహాయం చేయవలసిన కార్యక్రమం, ఈ బంజరు పంపిణీకంటె, ఎంతో మహత్తరమైనటువంటిది, అంతకంటె గురుతరమైనటువంటిది. అని మీకు మనవి చేస్తున్నాను. కాబట్టి బంజరు పంపిణీతోపాటుగా, మిగిలిన కార్యక్రమం కూడా జోడించి వారికి ఆ irrigation scheme మురుగు సౌకర్యాలు, భూమిని మరమ్మతు చేసుకొనేదానికి loans ఇచ్చేటటువంటి కార్యక్రమం కూడా చేపట్టాలని కోరుతున్నాను. తరువాత జిల్లాపరిషత్తులకు, పంచాయితీ సమితులకు ఎన్నికలు పెట్టాలని గట్టిగా చెప్పుతున్నారు. కాని ఇప్పటికి ఆరు ఏళ్లు అయిపోయింది, కాని రాను రాను ఎన్నికలు జరపక పోవడంవలన ఈ జిల్లా పరిషత్తులు అన్నీ ఎక్కడ చూచినప్పటికి కూడా, వారికి అసలు 1959 లో ఈ వికేంద్రీకరణ ప్రవేశించినప్పుడు ఉన్నటువంటి

ఉత్సాహము ఈనాడు లేదు, పదేళ్ల తరువాత, అందువల్ల వెనువెంటనే ఎన్నికలు పెట్టినట్లయితే కొంతవరకు కొత్త కార్యకర్తలు రావడం, ఉత్సాహంతో పని చేయడం జరుగుతుంది. మరి చాలాచోట్ల ఈ జిల్లాపరిషత్తులలోను, పంచాయితీ సమితులలోను, ఉదాహరణకు నేను ఒక పంచాయతీ సమితిలో 10 గ్రామాలకు వెళ్ళి చూస్తే, మూడు సంవత్సరాల నుంచి అక్కడ ఉన్న Dispensary కి మందులు లేవు. ఇదేమిటయ్యా అంటె అక్కడ ఆ B. D. O. చెప్పినారు, అక్కడ ఉన్నటువంటి officer నుంచి indent రాలేదని చెప్పినారు. ఇది చాలా శోచనీయము. Medical Officer నిద్రపోయినా అసలు ఈ Block Development Officer ఏమి చేస్తున్నాడు అనే టటువంటి ప్రశ్నలు అన్నీ వస్తాయి. కాబట్టి ఏ మాత్రము ఆలస్యము చేసినా ఈ పంచాయితీ సమితుల, జిల్లాపరిషత్తుల ఎన్నికలు ఏ కారణంచేతనైనా ఒకవేళ ఇవి postpone చేయడం మటుకు జరిగితే చాలా విపరీతమైన పరిస్థితులకు దారి వస్తుందని చెప్పుతూ పారిశ్రామికంగా రెండు మాటలు చెప్పాలని అనుకొంటున్నాను. ఈ నిరుద్యోగ సమస్య అనేది విద్యావంతులలోను, విద్యలేనివారిలోను చాలా భయంకరంగా ఉన్నది. ఇది అందరికి తెలిసినటువంటి విషయమే. అయితే దీనిని ఏ విధంగా పరిష్కారం చేయాలి అంటె ఒకాయన చెప్పాడు, కొన్ని వందల కోట్లు రూపాయలు ఇచ్చి రోడ్లు వేయించండి ఇది పరిష్కారమవుతుందని. అదేమో తెలియదు గాని, స్థానికంగా ఎక్కడికక్కడ ఈ పరిశ్రమలన్నీ కూడా regional గా హైదరాబాదులోనో విశాఖపట్నంలోనో పెరుగుతున్నాయి గాని మరొకచోట పెరగడం లేదు. మరి కృష్ణా, గుంటూరు అట్లాగె ఒక్కొక్క జిల్లాలోను కనీసం ఒక పెద్ద పేరికగన్న పరిశ్రమ జిల్లాకొకటి అయినా మనము రానున్న 4, 5 ఏళ్ల కాలములో కట్టకపోయినట్లయితే, ఈ నిరుద్యోగ సమస్య చాలా భయంకర రూపము దాలుస్తుంది. అది కేవలం ప్రజాస్వామ్యాన్ని సర్వనాశనం చేసేటటువంటి పరిస్థితి తీసుకువచ్చి దేశంలో విప్లవాన్ని తీసుకువచ్చే పరిస్థితులు రావచ్చు. కాబట్టి ఈ regional imbalances పోయేదానికి ఇప్పటి నుంచి అది దృష్టిలో పెట్టుకొని మనము పని చేయవలసి యుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. వి. కృష్ణమరాజ్ బహదూర్ (తుని) :— అధ్యక్షా, మన ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటును నేను ఆమోదిస్తూ ఈ సందర్భంలో కొన్ని విషయాలు తమద్వారా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఈ బడ్జెటు విషయంలో కొంత మంది అసమర్ధతను తెలియపరచడము, కొంత మంది బలపరచడం జరుగుతున్నది. అసమర్థతను గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. దాన్ని గురించి చెప్పేవారు చెప్పుతూ ఉంటారు. అది సహజమే. యదార్థంగా దాని పూర్వాపరాలు చర్చించి వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చూచినట్లయితే గత 2, 3 సంవత్సరాల బడ్జెటుకంటె ఈ సంవత్సరం బడ్జెటు చాలా ఆశాజనకంగా ఉన్నదని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. కారణం ఏమిటంటె, గత మూడు సంవత్సరాలనుంచి కూడా మెట్ట ప్రాంతాలలో కరువుకాటకాలు ఉండడము, రెండవది ఈ సంవత్సరం తుఫాను శ్రీకాకుళం, కోస్తా ప్రాంతాలకు మూడుసార్లు రావడం, అంతకంటె ముఖ్యంగా తెలంగాణా అలజడివల్ల అనేక ఖర్చులకు ప్రభుత్వము లోనుకావడం, ఇలాంటి వివిధ

పరిస్థితులు వచ్చినప్పుడు ఈ సంవత్సరం Budget లో చూస్తే .47 మట్టుకే deficit కనిపిస్తుంది. కాని over all గా చూస్తే మటుకు చాలా లాభదాయకంగా ఉన్నది. ఇలాంటి పరిస్థితులలో ఈ బడ్జెటును తయారుచేసి మనముందు ఉంచారు అంటె దానిని ఆమోదించే బదులు ఆక్షేపించడం అంటె అది న్యాయంకాదు అని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఈ సంవత్సరం ఈ Budget రూపొందించడంలో అనేకమంది తుఫాను బాధితులకు, చేనేత కార్మికులకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ఉదాహరణకు మా తుని తాలూకాలోనే ప్రత్యేకంగా తుఫాను బాధితులకు 45 లక్షల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. అదే స్థాయిలో tribals కు, మత్స్య పారిశ్రామికులకు లక్షల కొలది రూపాయలు ఇవ్వడం, సకాలములో సవ్యంగా జరిగిందని చెప్పడంలో ఏమీ అతిశయోక్తి లేదు. ఇలాంటి పరిస్థితిలో ఈ విధంగా జరిగింది అంటె, మన ప్రియమైన ముఖ్యమంత్రిగారికి కేంద్ర ప్రభుత్వములో వారికి ఉండేటటువంటి పలుకుబడి దృష్ట్యానే ఇలాంటి విపరీతమైన పరిణామాలు వచ్చినప్పుడు ఆర్థికంగా అక్కడ సహకారము తీసుకొని ఎప్పటికప్పుడు ఎలాంటి అవరోధాలు వచ్చినా, ఎలాంటి కష్టాలు, నష్టాలు వచ్చినా అతివేగంగా అమలు చేసేటటువంట కార్యక్రమాలను మనము మరచిపోయి మాట్లాడుతున్నాము అంటె అది న్యాయంకాదని తమద్వారా ఈ సభా సభ్యులకు మనవిచేస్తున్నాను. ఈవేళ ముఖ్యంగా చెప్పాలంటె గోదావరిలో, క్రిష్ణా Drainage system గురించి ఎంతో agitation జరిగింది. దానికి cess ఇస్తామని చెప్పడం కూడా జరిగింది. సుమారు 9 కోట్లు పై చిల్లర estimate జరిగింది. కాని మొన్న వచ్చిన తుఫాను వలన రైతులకు ఇది కష్ట సాధ్యమని చెప్పి కేంద్ర ప్రభుత్వముతో సంప్రతించుకొని 3 కోట్లు రూపాయలు తీసుకువచ్చి అనుకొని కార్యక్రమాన్ని నిర్ణీత కాలములో చేపట్టింది అంటె ఈ ప్రభుత్వాన్ని గురించి ఈనాడు హర్షించాలా లేక ఆక్షేపించాలా అనే విషయం సభ్యులు ఆలోచించుకోవాలని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా ఈ సంవత్సరం బడ్జెటులోచూసే విద్యా విషయంలోగాని, వైద్య విషయంలో గాని, Minor irrigation, లేదా మధ్యరకము, పెద్ద రకము irrigation సందర్భాలలో చాలా విజయవంతమైనటువంటి కార్యకలాపాలు చేసేటట్లు అవకాశాలు కలగజేశారు అన్నప్పుడు దానిని ఏయే స్థాయిలో మనం అర్థం చేసుకోవాలో అదికూడా ఆలోచించుకోవాలి. ఇదే సంధర్భంలో కొన్ని విషయాలు మాత్రం ప్రభుత్వ దృష్టికి తమద్వారా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నటువంటి మాట వాస్తవమే. Regional Committee వారు తెలంగాణాకు అనేక అవకాశాలు కలిగిస్తున్నారు. రెండవది రాయలసీమకు Development Board ఏర్పాటు చేసినారు. కాని సర్కారు జిల్లాలు, శ్రీకాకుళం జిల్లా,విశాఖపట్నం upland area లో ఉండేటటువంటి అనేక తాలూకాలలో కరువు కాటకాలు ఉన్న విషయం ప్రభుత్వానికి తెలుసును. ఆ పరిస్థితులలో దానికి ఒక Development Board పెట్టాలని అంటున్నాము. కాని ఒకదానికొకటి విపరీతార్థాలు తీస్తాయనే ఉద్దేశంతో వాటికి Development Board లేక పోయినప్పటికి, ఎక్కడైతె వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయో, ఎక్కడైతే అత్యవసర పరిస్థితులు ఏర్పడతాయో, అవికూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము తగిన కార్యక్రమం చేస్తుందని చెప్పడం అనేది మనకు సంతృప్తిగా ఉన్నదని అనడంలో అతిశయోక్తి లేదని, ముఖ్యంగా మనవిచేస్తున్నాను. రెండవది, ఈవేళ కొంతమంది

ఏమన్నారంటె Budget చాలా నిరాశాజనకంగా ఉన్నదని అన్నారు కాని ముఖ్యంగా ఇదివరకు ఆరుమాసాలు బట్టి ప్రభుత్వము ఏ పరిస్థితులలో ఉన్నది. ఏ స్థాయిలో ప్రభుత్వాన్ని నడిపించే అవకాశము ఉన్నది, దానిని ప్రజల సహకారము ఏ స్థాయిలో ఉన్నది- అనేది దృష్టిలో పెట్టుకొంటె మాత్రం ఇలాంటి విషాద పరిణామాల దృష్ట్యా ఈ స్థాయిలో ఈ బడ్జెటు రూపొందించారు అంటే మాత్రం అది ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వముయొక్క సహకారముతోటి మన ప్రభుత్వముయొక్క విజ్ఞానంతో చేశారని చెప్పక తప్పదు. ఈ విధమైన దృష్టితో చర్చించాలిగాని ప్రతిది కూడ అవును అంటె కాదు అని చెప్పడం మాత్రం తేలిక. ఈనాడు బాధ్యతారహితమైనటువంటి పరిపాలనా సౌష్టవాన్ని మనం ఎంతో ఉన్నత స్థాయిలో చేసుకొంటున్నాము అంటె, ఈనాడు భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో కూడా ఆంధ్ర రాష్ట్రము అనేది ఒక ఆదర్శవంతమైన రాష్ట్రముగా ప్రారంభంనుంచి నేటివరకు వస్తున్నదనేటటువంటి విషయం మనకు తెలుసు. ఆలాంటి ప్రాముఖ్యత ఆలాంటి ప్రఖ్యాతి కలిగినటువంటి రాష్ట్రానికి స్వార్థత అనేటటువంటి దృష్టితోటి విపరీతమైన కల్పనలు, అల్లరులు చేయడం అనేది మాత్రం రాష్ట్ర శ్రేయోభివృద్ధికి గాని, రాష్ట్రములో ఉండేటటువంటి పీడిత ప్రజానీకముయొక్క ఆర్థిక సంక్షోభాన్ని అరికట్టేటటువంటి అవసరాన్ని ఎంతో ఉచిత రీతిని అతివేగంగా చేపట్టవలసిన కార్యక్రమానికి కొన్ని అడ్డంకులు వస్తున్నాయి అనేటటువంటి విషయం కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఇంతకాలమూ వారు అనుభవిస్తున్న యిబ్బందులను లేకుండా చేయడం, విద్య, వ్యవసాయ రంగాలలో వారు అభివృద్ధిచెందేటట్లు చూడడం, వారి ఆర్థికస్థోమత పెరిగేటట్లు చూడడం అవసరం.

ఇంక, రాష్ట్రప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి, ఎంతటి ఆర్థిక దుస్థితి వున్నప్పటికి, యివాళ హరిజనులకు అనేకచోట్ల, వందలాది వేలాది ఇళ్ళస్థలాలు యివ్వడం జరిగింది. ఇదివరకు స్థలాలు యివ్వడంతప్ప ఆర్థికంగా ఏమీ చెయ్యలేదు. కాని గత సంవత్సరం ప్రతివారికి వందరూపాయల ప్రకారం యిచ్చి, ప్రభుత్వం వెంటనే ఇళ్ళస్థలాలు యిచ్చి, యిళ్ళు కట్టుకోవడంకొరకు సహాయపడడం జరిగింది. ఈవిధంగా వేలాది కుటుంబాలు ఈ సహాయాన్ని అందుకోవడం జరిగింది. నాకు ముందు మాట్లాడిన మిత్రులు జిల్లాస్థాయిలో జరుగుతున్నది యింకొక విధంగా వున్నట్లుగా చెబుతున్నారుగాని తూర్పుగోదావరి జిల్లాలో చూస్తే-కలెక్టరుగాని, ఆర్. డి. ఓ గాని, తహసిల్దారుగాని ఎప్పటికప్పుడు ప్రతిగ్రామానికి వెళ్ళి, వారిని పిలిచి, వారికి ఒక్క నయాపైసా తేడా లేకుండా యివ్వడం జరిగింది. ఎక్కడయినా నూటికో కోటికో ఒకచోట ఆ విధంగా జరిగిందేమోగాని రాష్ట్రస్థాయిలో అంతా అట్లాగే జరిగిందని చెప్పడం న్యాయం కాదు;

శ్రీ సి. వి. కె. రావు :— జిల్లాలో ఒకచోట అట్లా జరిగిందని రాష్ట్రమంతటా అట్లాగే జరిగిందనికూడా అనుకోవడానికి వీలులేదు.

శ్రీ వి. వి. కృష్ణంరాజ్ బహదూర్ :—వారి ధోరణిలో వారు మాట్లాడుతున్నారు. నేను చెప్పదలచుకున్న విషయాలను నన్నుకూడా చెప్పనివ్వండి. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకురావలయుననుకుంటున్నాను. పోలవరం

వద్ద బ్యారేజ్‌గాని, ఆనకట్టగాని కట్టి విశాఖ జిల్లావరకూ తీసికెడితే ఇరిగేషనుకు పనికివస్తుంది, నావిగేషన్‌కు పనికివస్తుంది? ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకు పనికి వస్తుంది. ఇదివరకుకూడా యీ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము. అప్పుడు వారు దీనిని ఫోర్తు ప్లానులో ఇంక్లూడ్ చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. దీనిని తప్పనిసరిగా చేపట్టి చేయడానికి ప్రయత్నం చేయవలసినదిగా కోరుతున్నాము. ప్రభుత్వం తప్పకుండా దీనిని దృష్టిలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నాను, తప్పకుండా వెంటనే యిన్వెస్టిగేషన్ చేయించడానికీ పూనుకోవలసినదిగా, వినయపూర్వకంగా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. దీనివలన, అవతల వెస్టుగోదావరి, యివతల యీస్టు గోదావరి, కృష్ణా, శ్రీకాకుళం జిల్లాలో వుండే కరువుకాటకాలకు గురి అవుతున్న గ్రామాలు ప్రయోజనం పొందడానికి అవకాశం కలుగుతుంది. దీనితోపాటుగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటుకుకూడా అవకాశం వున్నదికాబట్టి తప్పనిసరిగా చేయ వలసినదిగా కోరుతున్నాను.

ఇంక, కోస్తా-తీర-ప్రాంతాల విషయమున్నది. ఇదివరకు అనేకసార్లు చెప్పడం జరిగింది. దేశానికి అత్యవసర పరిస్థితులు యేర్పడినప్పుడు అక్కడ రోడ్డు రవాణా సౌకర్యాలు గనుక సక్రమంగా వుంటే ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. ఇంతేగాక అక్కడవుండే మత్స్యపారిశ్రామికులు యితర ప్రాంతాలకు రవాణాచేయడానికి సులభమవుతుంది ఆ స్థాయిలో, కొన్నిచోట్ల రోడ్లు వేశారు, నిజమే. గత సంవత్సరం దానవాయిపేట, ఎల్లవాయిపేట రోడ్డువేశారు. అలాంటిచోట్ల రోడ్డురవాణా సౌకర్యం గనుక కలుగజేసినట్లయితే వారి కృషికి దోహదం చేసినట్లవుతుంది. వారు ఆర్థికంగా అభివృద్ధికావడానికి వీలవుతుంది. దేశానికి అత్యవసర పరిస్థితులలో అది అవసరంకూడా కాబట్టి తమద్వారా ఈ విషయాన్ని ప్రభుత్వదృష్టికితీసుకువస్తూ నేను యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, బడ్జెటు అంకెలను పరిశీలన చేశాము. చాలామంది మిత్రులు అంకెలకు సంబంధించిన అనేక వివరాలగురించి కూడా మాట్లాడారు. ఈ జనరల్ బడ్జెటు సందర్భంలో ఈ అంకెలలోకి వెళ్ళడంగాకుండా ఈ అంకెలవెనకవున్న ప్రభుత్వ విధానాలలోకి, ప్రభుత్వ ఆలోచనలలోకి వెళ్ళడం అవసరం. ఈ సిద్ధాంతాలనూ, విధానాలనూ రూపొందించడంలో, పునర్నిర్మాణం చేయడంలో, ప్రభుత్వ ఆలోచనలో ఎంతవరకూ అయితే మార్పు రాదో—మూలమైన మార్పు రాదో—అంతవరకూ యీ అంకెలలో హెచ్చుతగ్గులనుండి, యీ డెఫిసిట్ నుండి మనం బయటపడడానికి వీలువుండదని మనవిచేస్తున్నాను; అంతవరకూ ప్రజలకు సంతృప్తి కలిగించే అవకాశమే లేదు. అయితే యీ మార్పు ఏ విధంగా వస్తుంది? ఇంతకుముందు, రెండు మూడు సంవత్సరాలనుండి, అంతకుముందుకూడా, అనేకసార్లు నేనీ విషయాన్నిగూర్చి చెప్పాను. ఒక న్యూలుక్ రావాలి. ఈ దేశంలో ఎన్నికల తరువాత, పదిహేను ఇరవై సంవత్సరాల తరువాత, వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రజాస్వామ్యంలో ప్రజలందరూకూడా నూతన పద్ధతిలో ఆలోచిస్తున్నప్పుడు. ప్రజల యొక్క మనస్తత్వాన్ని కనుక్కొని వారి భావాలకు, అభిప్రాయాలకూ అనుగుణంగా, ప్రజలకు ప్రాతినిధ్యము వహిస్తున్నటువంటివారు తమ రాజకీయాభిప్రాయ విధానాలు

అవలంభిస్తేతప్ప, ఆర్థిక విధానాలు రూపొంధిస్తేతప్ప, యీ సమాజంలో మౌలికమైన మార్పులు తీసుకురావడం సంభవం కాదు. చాలా సంతోషకరమైన విషయం— 1969 లో భారతదేశంలో, యీ ఇరవై సంవత్సరాలలోనూ కనీవినీ ఎరుగని, అతి ముఖ్యమైన, రాజకీయ సిద్ధాంతిక, ఆర్థిక విధానాలలో, ఆలోచనలలో చాలా మార్పులు వచ్చాయి. ఈ దేశంలోని సామాన్య ప్రజానీకం—రైతు సామాన్యకూలి, మధ్యతరగతి ప్రజలు, మేధావులు కూడా 20 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత, ఈ దేశంయొక్క ఆలోచనా పద్ధతిలో, పరిపాలనలో, ఆర్థిక సమస్యల పరిష్కారంలో, ఒక ప్రయత్న పూర్వకమైన, ఆలోచనాపూర్వకమైన, సృజనాత్మకమైన పోరాటాలు సాగించారు. ప్రజల ఆలోచనలలో వస్తున్న ఈ మార్పులను, అందుకు అనుగుణంగా విధానాలలో పరిపాలకులు తీసుకురావసిన మార్పుయొక్క ఆవశ్యకతను గనుక గమనించక పోయినట్లయితే, నాయకులు గుర్తించ పోయినట్లతే కొంతమంది నాయకులు దీని ప్రాముఖ్యాన్ని గుర్తించకపోవచ్చు—అర్థం చేసుకోక పోవచ్చు కాని, ఈనాడు ప్రపంచంలో వచ్చే పరిణామాలను గనుక గమనించకపోయినట్లయితే, తదనుగుణంగా ఈ దేశంలోని ప్రజలయొక్క ఆలోచనలో వచ్చిన మార్పును, వారి యొక్క అవసరాల ఆవశ్యకతను గనుక గమనించకపోయినట్లయితే యింక భారత దేశమేలేదు. యావత్ ప్రపంచంలో వస్తున్న మార్పును, ప్రపంచంలో సోషలిస్టిక్ సిద్ధాంతం సాధించిన ఘనమైన విజయాలను-నాగరికతా దేశాలలో ప్రపంచంలో పెట్టుబడి దారీ విధానానికి, సామ్రాజ్యవాద విధానానికి వస్తున్న పరాజయం, సోషలిస్టిక్ విధానానికి వస్తున్న బలం వెనుకబడిన దేశాలమీద, కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించుకున్న దేశాల మీద దాని ప్రభావంవలన మార్పులు వస్తున్నవి. ఈనాడు సోషలిజాన్ని సాధిస్తామని, దానికొరకు అంకితమవుతామని, కాంగ్రెసు పార్టీలో కొంతమంది నాయకులు చెప్పుకో వచ్చు; సోషలిజం సోషలిజం అని చెప్పుకుంటుంటే దానికి అభ్యంతరం లేదు. కాని, ఆచరణలో తత్ వ్యతిరేకంగా విధానాలను రూపొందించడంవలన దానికి అర్థమేమీ వుండదు. ఈనాడు వచ్చిన వైరుధ్యం ఏమిటి ? సోషలిజానికి అంకితమవుతున్నామని చెప్పినప్పటికీ, ఆచరణలో మాత్రం దాని అన్వయం సాధించడానికి ప్రయత్నించక పోవడంవలననే. ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెసు పార్టీలో కూడా కమ్యూనిస్టు వ్యతిరేక, సోషలిస్టు విధానాల వ్యతిరేకత గల మనుష్యులు వుండబట్టే యిటువంటి ఆలోచనా ధోరణి వుండడంవలననే యీ సమస్యలు యీనాడు పరిష్కారం కావడం లేదు. ప్రజాస్వామికమైన డైరెక్షన్‌లో పోయే విధంగా ఆలోచిస్తూ, యీనాటి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించినప్పుడే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. తప్పకుండా సోషలిజాన్ని యీ దేశంలో సాధించడానికి అవకాశ మేర్పడుతుంది. అంతేగాని, దీనిని రాజకీయంగా ఆలోచిస్తూ, కొంతమంది వ్యక్తుల మధ్య పోరాటంగా ఆలోచిస్తూవుంటే మాత్రం, ప్రజలకు చేసిన వాగ్దానాలను ఆచరణలో అమలుజరుపడానికి ఆలోచించకపోతే మాత్రం, ఆచరణలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయకపోతే మాత్రం యిది ప్రజలను మోసం చేయడానికి చేసే ప్రయత్నంగానే మిగులుతుంది తప్ప, యింకేమీ కాదని మనవిజేస్తున్నాను.

కమ్యూనిస్టు పార్టీగా భారత దేశంలో మా విధానం మీకు తెలుసు. మాకు 20-30 సంవత్సరాలనుంచి కాంగ్రెసుతో భేదం వున్నప్పటికీ, కాంగ్రెసు వ్యతిరేక దృక్పథం మేము తీసుకున్నప్పటికీ — ప్రోగ్రెసివ్ ఫోర్సెస్, డెమొక్రాటిక్ ఫోర్సెస్, ప్రజావసరాలను, ప్రజా సమస్యలను ఫోకస్ చేయడానికి, అర్థం చేసుకోడానికి, పరిష్కరించడానికీ ఎవరు ముందుకు వచ్చినా, వారితో చేయితో చేయి కలిపి, తక్షణ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందడుగు వేయడానికి మాకు ఏలాంటి అభ్యంతరమూ లేదు ; ఏలాంటి సంకోచమూ లేదు. ధైర్యంతో ముందుకు పోవడానికి తయారుగా ఉన్నాము. సిండికేటు కాంగ్రెసు — మిత్రులు చాలా వివరాలు చెప్పారు. సిండికేటులో వున్న మిత్రులంతా గుత్త పెట్టుబడిదారీ ఏజెంట్సు అనీ, దేశాన్ని రియాక్షనరీ పంథా వైపు తీసుకుపోయేవారిని విమర్శ కానేకాదు. కాని యిప్పుడు మన దేశంలో ఒక మహత్తరమైన మార్పు వచ్చింది. గుత్త పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాదం, భూస్వామ్యవాదం యింకా చిరస్థాయిగా స్థాపించుకొని, ప్రేళ్లూనచేద్దామనే శక్తులకు, బ్లాకు మార్కెటు విధానాన్ని, స్వార్థపర సిద్ధాంతాలను యింకా ముందుకు తీసుకుపోతూ ప్రపంచ రాజకీయాలలో సామ్రాజ్యవాదం వైపుకు లాక్కుపోదామనే శక్తులకు యీనాడు ఒక ఓటమి వచ్చింది. ఒక బలహీనత వచ్చింది. వారు కాంగ్రెసు నుంచి విడిపోయి, ప్రత్యేక కాంగ్రెసు పెట్టుకోవడం వలన, యీనాడు ప్రజలలో ఒక పోలరైజేషనుకు — ఎవరు ఎక్కడ వున్నాము, ఏ శక్తి ఎటువంటిది, ఏ మార్గం ఎటువంటిది, ఎవరెవరం కలిసి ముందుకు వెళ్లాలనే ఆలోచనకు ఒక మంచి మార్పు వచ్చింది. దీనిని యింకా ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత ప్రజాస్వామ్యవాదుల మీద ఉన్నది. ప్రజాస్వామ్యవాదులపైన సంపూర్ణ విశ్వాసం కలిగి ప్రజల తక్షణ ఆర్థిక సమస్యలకు పరిష్కారం కోరేవారితో, సోషలిస్టు శక్తులు, కమ్యూనిస్టు శక్తులు, ప్రజాస్వామ్య శక్తులు అందరూ కూడా కలిసికట్టుగా ముందుకు వెళ్ళవలసిన సమయంలో యీ కార్యక్రమాన్ని ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు పార్లమెంటు జరుగుతోంది. ఇప్పుడు ఫండమెంటల్ రైట్సు వల్ల యిబ్బంది వచ్చింది. ప్రాపర్టీ రైటు ఫండమెంటల్ రైటుగా పెట్టుకున్నాము. కాన్‌స్టిట్యూషన్ అనేది ఒక డాగ్మాటిక్ పద్ధతి కానేకాదు, దానిని మార్చుకోవలసిన అవసరమున్నది. ప్రాపర్టీ రైటు కానిస్టిట్యూషనులో వుండడంవల్ల ఒక గుదిబండగా తయారైపోయింది. ఆర్థిక సమస్యలు పరిష్కరించుకోవడంలో ఆటంకాలు వస్తున్నాయి. బ్యాంకులు నేషనలైజు చేసిన తరువాత, మళ్లా ఆర్డినెన్సు, బిల్లు తేవలసిన అవసరం వచ్చింది. పార్లమెంటులో మెజారిటీ సంపాదించుకుందామనో లేకపోతే మెజారిటీ వుంటుందో, ఊడిపోతుందో, దిగిపోతామేమోననే భయం లేకుండా యీనాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం నాథ్‌పాయి బిల్లు తెచ్చి కాన్‌స్టిట్యూషను సవరించడానికీ, ప్రాపర్టీ రైటును ఫండమెంటల్ రైటునుంచి తీసేయడానికీ కూడా చట్టాలను ఆమోదించినట్లయితే యీ దేశంలో అనేక యిబ్బందులు తొలగిపోవడానికి అవకాశం ఉంటుంది. దేశాన్ని సోషలిస్టు రాజ్యంగానో, యీగలేటేరియన్ సొసైటీగానో, ప్రజా సమస్యలు పరిష్కరించే చక్కటి రాజ్యంగానో రూపొందించుకోవాలని రాజ్యాంగంలో వ్రాసుకున్న డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కూ, ఫండమెంటల్ రైట్సుకూ వైరుధ్యం వస్తున్నప్పుడు దానిని తొలగించడానికి ప్రయత్నం చేయకపోతే యీ సమస్యలు పరిష్కారం

చేయలేము. కానిస్టిట్యూషను మనం తొడుగుకొనే చొక్కావంటిది. అవసరం వచ్చినప్పుడు — మన శరీరం పెరిగినప్పుడు — ప్రజా ఉద్యమం పెరిగినప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించుకొని అవసరాలు పెరిగినప్పుడు, పాత పద్ధతులు పాత లిమిటేషన్సు తొలగించుకొని, తక్షణమే కాన్‌స్టిట్యూషనును సవరించే కార్యక్రమానికి పూనుకుంటే తప్ప దేశంలో సమస్యలు పరిష్కరించుకోడానికి వీలు లేదు. అంత వరకూ విజయభాస్కరరెడ్డిగారి అంకెలతో ప్రయోజనం లేదు, యీ అంకెలతో సమాధానాలు చెప్పలేము. కాబట్టి మౌలికమైన మార్పు తేవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. ఇప్పుడనేక సమస్యలున్నాయి. మన ప్రభుత్వం ఏమి చేస్తున్నది? ప్రజలకు ముద్ద చేసి, నోట్లో పెట్టి యీ దేశాన్ని బాగు చేద్దామనే ఆలోచన అమెరికా నుంచి వచ్చిందో ఎక్కడ నుంచి వచ్చిందో కాని — యిది తాత్కాలికంగా కార్యక్రమాలు సాగిద్దామనే వచ్చిందనుకొంటున్నాను. దేశంలో భూ సంస్కరణలు తెచ్చినట్లయితే, విద్యా విధానంలో సంస్కరణలు వచ్చినట్లయితే, రైతాంగం కూలీ ప్రజల సమస్యలు పరిష్కరించే మార్పులు పారిశ్రామిక విధానంలో మార్పులు వస్తే అప్పుడు సెల్ఫ్ జనరేటింగ్ ఎకానమీ, సెల్ఫ్ ప్రొపెల్లింగ్ ఎకానమీ వచ్చి ఎవరి రంగం వారు అభివృద్ధి చేసుకొనే అవకాశముంటుంది. ప్రజలందరూ ఉత్పత్తిలో పాల్గొంటారు. లాభాలను సంపాదిస్తారు, పరిశ్రమలను అభివృద్ధి చేస్తారు. ప్రభుత్వానికి — పరిపాలకులకు సమన్వయం చేసే కార్యక్రమం మిగులుతుంది తప్ప యింకేమీ ఉండదు. పంచాయతీ రాజ్యంవారు కనిపెట్టినట్లు బొగ్గులేని పొయ్యి పెట్టండి, ప్రతి యింటా హార్మోనియం పెట్టండి అనే పద్ధతిలో ఆలోచించే పరిపాలనా ధోరణి ప్రజాస్వామ్య సోషలిజాన్ని ముందుకు తెచ్చేది కాదు కనుక మనం తక్షణమే మౌలికమైన మార్పులు తేవాలి. కానిస్టిట్యూషను సవరించే ముందు అనేకం చేయాలి. 14 బ్యాంకులను నేషనలైజు చేశారు. అవకాశం దొరికినప్పుడైనా, యీ 14 బాంకులే కాకుండా ఫారిన్ బాంకులను కూడా నేషనలైజు చేయాలి. కాంగ్రెసు పార్టీలో చర్చించేటప్పుడు, తీర్మానాలు చేసేటప్పుడు బ్రహ్మాండమైన ఉపన్యాసాలు చేయవచ్చు, కాని ఆచరణలో యిబ్బంది రావచ్చు. అనేక యిబ్బందులున్నాయి, మీకు తెలియవు అని వారు చెప్పవచ్చు. కాని మేము చెప్పినవన్నీ యిప్పుడు వారికి అర్థమవుతున్నాయి. తక్షణమే అన్ని బ్యాంకులనూ, ఫారిన్ బ్యాంకులనూ కూడా నేషనలైజు చేయాలి. మందుల పరిశ్రమను జాతీయం చేయాలి. 5 పైసలకు దొరకవలసిన కాప్సూల్‌ను బజారులో 25 నుంచి 55 పైసలవరకూ అమ్ముతున్నారు. ప్రజల ఆరోగ్యమును, ప్రజల అభివృద్ధి సమస్యలనూ పెట్టుబడిదారుగా వుంటూ బ్లాకు మార్కెటు చేసేవారి చేతులలో వదులుతామా? ఈ ఆలోచనలతోనేనా మనం సోషలిజం వైపుకు పోయేది? కాబట్టి తక్షణమే యీ ముఖ్యమైన కీలకమైన పరిశ్రమలను జాతీయం చేసే వైపు ప్రభుత్వం ఆలోచించనిదే యీ సమస్యలు పరిష్కారం కావు.

నేను తెలంగాణాకు సంబంధించి ఒకటి రెండు విషయాలు చెబుతాను. చాలా రోజులై తెలంగాణా సమస్య పరిష్కారం కాలేదు. పరిష్కారం అవుతుందో లేదో నేను యిప్పుడు నమ్మకంగా చెప్పేటట్లుగా లేదు. తెలంగాణా ప్రాంతానికే కాదు,

యావద్భారత దేశానికీ జరుగుతున్న అన్యాయాలను నేను మీ ముందు చెబుతూనే వచ్చాను. ఆంధ్రదేశం వేరు, మొత్తం భారతదేశం వేరు, తెలంగాణావారు ప్రత్యేకమైన ప్రజలు, యీ ప్రత్యేకమైన ప్రజలకు ప్రత్యేకమైన అన్యాయం జరుగుతోంది అని ఆలోచించేవారిలో నేనొకడను కాదు. యావద్భారత దేశంలో మౌలికమైన మార్పు వస్తేనే ప్రజాస్వామ్య పరిణామాలు రావడానికీ, ప్రజల తక్షణ సమస్యలు పరిష్కారం కావడానికీ అవకాశం వస్తుంది. నేను హిందువును, ముస్లిమును అని కానీ కులాల వారీగా ఆలోచించే పద్ధతి, తెలంగాణా ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర అనే పద్ధతులలో ఆలోచనలు తొలగిపోవాలంటే ప్రజల మనస్తత్వాలను, ఆలోచనాధోరణులను వారి తక్షణ ఆర్థిక సమస్యలపైన పెట్టాలి. 20 సంవత్సరాల నుంచీ యిదే కాంగ్రెసు పార్టీ ఉన్నది. కులతత్వాలపైన ఆలోచనలు రావడానికి ప్రధానమైన బాధ్యత యీ కాంగ్రెసు పార్టీపైననే పెట్టవలసివుంటుంది. కులతత్వాలనూ, మతతత్వాలనూ, మత పక్షపాతాలనూ రెచ్చగొట్టడం యీలాంటి రాజకీయనాయకుల చేతులలోనే ఉన్నది. ఇప్పుడు దేశమంతా మేల్కొని, 20–30 సంవత్సరాల త్యాగఫలితంగా ప్రజలందరూ సోషలిస్టు విధానాలవైపు కకపోయినా, అనేక ఆర్థిక పరిణామాలలో, ఆర్థిక విధానాలలో మార్పురావాలని ముందుకువస్తున్న సందర్భంలో ఈ రాష్ట్రీయ, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టడం, యిందుకు దిగజారిపోవడం చాలా అన్యాయం. ఇది దేశానికి సరైన నాయకత్వం కాదు. ఇది దేశాన్ని సరైన నాయకత్వంలో నడిపించే బాధ్యత కానేకాదు. ఎక్కడైనా ప్రజలు తప్పుదారిలో పడి, ప్రాంతీయతత్వంలో కొట్టుకుపోతున్నప్పుడు మనమంతా మేల్కొని ప్రాంతీయతత్వం నుంచి బయటకు రావడానికి అతి జాగ్రత్తగా ప్రయత్నం చేయాలి. నేషనల్ సెంటిమెంటు, రీజినల్ సెంటిమెంటు—యివి చాలా సున్నితమైనవి. వారి హృదయాలలో బాధ కలిగించే సమస్యలు యివి. ఇటువంటప్పుడు జాగ్రతగా హేండిల్ చేసి, దేశ సమైక్యతకూ, సఖ్యతకు ప్రమాదంలేకుండా చేయవలసిన బాధ్యత రాజకీయనాయకులపైన ఉన్నది. అందులో మా బాధ్యత మేము నిర్వహిస్తున్నాము, నిర్వహించాము, ఇకముందుకూడా నిర్వహించబోతాము అని మనవి చేస్తున్నాను. తెలంగాణా సమస్య యిప్పుడు ఏ స్థాయిలో ఉన్నది? చాలా దురదృష్టకరమైన పరిస్థితి. ఈ మధ్యలో అనేక రిఫారమ్స్ చేస్తున్నామని కాంగ్రెసు పార్టీ రెండుగా చీలిపోయిన తరువాత అనేక సిద్ధాంతాలు చెప్పుకోడం జరుగుతోంది కాని తక్షణ సమస్యలను చూడడంలో మనం పూర్తిగా ఫెయిల్ అవుతున్నాము. తెలంగాణా సమస్యలు ఏమిటో, తెలంగాణా ఉద్యోగుల సమస్యలు ఏమిటో ఆలోచించకపోవడం, ఎవరూ నాది కాదనుకోడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే కేంద్రాన్ని అడగడం, దీనిపై వారు ఒక కమిటీని వేయడం, రెండూ కాక క్రొత్త కమిటీని వేయడం, ఇదంతా ఎవరి బాధ్యత కాదన్నట్లు కష్టాలలో కొట్టుకుపోతుంటే ప్రజలందరు ఇది తెలంగాణాకు మరల అన్యాయం చేస్తున్నారు. గాయాలపైన కారప్పొడి చల్లినట్లు బాధాకరంగా చేస్తున్నారు. దీనికి ప్రత్యక్ష బాధ్యత ప్రధానమంత్రి అయిన వారిపైన వారికి అనుకూలంగా ఉంటూ రాష్ట్రాల పరిపాలన చేస్తున్న బ్రహ్మానందరెడ్డిగారి మంత్రివర్గం పైన వేయకతప్పదు. మనం సమస్యను పరిష్కారం చేయాలి. గురుతరమైన బాధ్యత ఇది. ఏ పరిస్థితులలోను రాష్ట్ర సమైక్యతను కాపాడుకోవలసిన బాధ్యత ఉన్నప్పుడు దానికి ఏ వ్యక్తికీ శక్తికి అవకాశం

ఇవ్వకూడదని అనుకున్నప్పుడు ఇంత అజాగ్రత్తగా తొందరంగా పోవడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ఈ నాటికి 10–12 వేల మంది ఉద్యోగుల సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. అక్కడే ప్రారంభమైనది. ప్రతి పిల్లవాడు అనుకుంటున్నాడు. తెలంగాణా సమస్య సందర్భంలో సామాన్య బిడ్డలలోను యువకులలోను ఆంధ్రులు పెట్టుబడిదారులు. పరాయివారనే భావం. వారు పరిపాలన చేయడంవల్లనే మనదేశం పాడైపోతున్నదనే భావం కలిగించడం జరుగుతున్నది. చాలామందిలో ఈ భావాలున్నాయి. ఇది ఎవరో ముగ్గురు నలుగురు రెచ్చకొట్టినఉద్యమం కాదు. మరల చెప్పదలచుకున్నాను. చెన్నారెడ్డిగారు కాని మరొకరు కాని మరొకపది లక్షలు ఖర్చుచేసినా తీసుకురాలేరు. దీనికి బ్యాక్ గ్రౌండ్ ఉంది. ఇంకొక హాస్యాస్పదమైన చర్య తీసుకోవాలంటే చెన్నారెడ్డిగారి స్థానంలో ఆయన ఉండరు ప్రజలను మనం వెంట తీసుకుపోవలసిన అవసరం ఉంది. ఆర్థిక సమస్యలు ప్రధానమైనవి. ఆర్థిక కార్యక్రమాలు తీసుకోండి. ప్రజలలో క్రొత్త కదలిక తీసుకువచ్చి ప్రాంతీయ సమస్యలుకాకుండా ఆర్థిక సమస్యలు—భూసమస్యలు, నిరుద్యోగం, విద్యా విధానం వంటి సమస్యలు తీసుకోండి. ఆ విధంగా ఆలోచించాలి. తెలంగాణాకు ఇదమిద్ధమైన సమస్యలున్నాయి. వాటిని ఆలస్యం చేయకుండా పరిశీలన చేయండి. భార్గవా రిపోర్టు వచ్చింది. నిన్ననే వచ్చింది. మరల మరల చూచాను. కుమార్ లలిత్ గారి రిపోర్టు వచ్చింది. ఆ లెక్కలు చూచాము. దానిపై రీజినియల్ కమిటీ చెప్పింది చూచాము. దానిని గురించి విపరించదలచుకోలేదు. రాయలసీమ బోర్డును ఏర్పాటు చేసుకున్నామే. దానికి 100 కోట్లు కావాలని అంటున్నాను.

శ్రీ జి. శివయ్య :—400 కోట్లు కావాలి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మిత్రులు 400 కోట్లు కావాలి అంటున్నారు వారికి బోర్డు ఉందనికాదు నేను చెప్పింది. అదేవిధంగా తెలంగాణా విషయం. ఇంత గందరగోళం జరిగినప్పుడు 28 కోట్లున్నాయి, ఇందులో 15 కోట్లు ఇస్తారు. 45 కోట్లు ఐతే సరిపోతుంది అనుకుంటే తెలంగాణాను ఆంధ్రను విడగొట్టడానికి. విడిపోయేటప్పుడు ఆస్తి అప్పుల లెక్కలు చూచుకోడానికి ఉపయోగపడుతుంది తప్ప మరేమీకాదు, తెలంగాణా సమస్యలు పరిష్కారం చేయడానికి తెలంగాణా యువకులలో మేధావులలో వచ్చిన భావాలను తొలగించడానికి ఈ రిపోర్టు అంకెలు ఉపయోగపడతాయి అనుకోడంలేదు. ఈ అంకెలు న్యాయంగా చూపించండి. అంకెల గారడీ ఎందుకు ? ఈ మొత్తంతోనే తెలంగాణా పరిష్కారం అవుతుంది అనుకుంటున్నారా? ఈ విషయంలో తెలంగాణా సమస్యలో జోక్యం కలిగించుకుని తెలంగాణా ప్రజలకు సహాయం చేస్తామని పోరాటాన్ని ముందుకు తీసుకుపోదామని మిత్రులకు మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రజలకు సేవచేసిన వారున్నారు. అనేక సంవత్సరాలుగా సేవచేసిన వారున్నారు. నా పార్టీ వారు కాకపోయినా, కాంగ్రెసు పార్టీకి మిగతా పార్టీలకు చెంది తెలంగాణా ప్రజలకు సహాయం చేసినవారున్నారు. ఈ నాడు తెలంగాణా ప్రజల ఆలోచనలను వారి ఆర్థిక సమస్యల వైపు త్రిప్పవలసి ఉంది. తెలంగాణాను డామినేట్ చేస్తున్నది భూస్వామ్య ఫ్యూడల్ విధానమా, పెట్టుబడిదారీ

విధానమా లేక తెలంగాణాలో పెత్తనం చేస్తున్నది ఆంధ్రులా ? ఏదో సెక్రటేరియట్‌కు వెడితే ఎవరైనా ఉద్యోగివచ్చి నాకు ప్రమోషను దొరకలేదు, నాకు పైన ఆంధ్ర బాస్ ఉన్నాడు, నాకు అన్యాయం జరిగిందని చెబితే ఏమైనా అప్పటికప్పుడు అనిపించ వచ్చు. కాని తెలంగాణాలోని కోటి ప్రజల సమస్యను ఆలోచించేటప్పుడు అభివృద్ధిని కుంటుపరిచింది ఎవరు ? తెలంగాణాలోని భూస్వాములు, తెలంగాణాలోని ఆంధ్ర దేశంలోని పెట్టుబడిదారులు, భారతదేశంలోని భూస్వాములు, పెట్టుబడిదారులు రియాక్షనరీ పద్ధతులలో దేశప్రజలకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదానికి అనుకూలంగా ఉంటున్నవారు కారకులు కాదా ? తెలంగాణా సమస్యలను ప్రజా సమస్యల వైపు ఆర్థిక సమస్యలవైపు నడపాలి. ఈ మధ్యనే విద్యార్థులతో మాట్లాడే అవకాశం దొరికింది. వందమంది విద్యార్థులను కూర్చోబెట్టుకుని మాట్లాడిన తరువాత మాకు ఉద్యోగాలు చూపించండి. ఉద్యోగాలు గారంటీ ఇస్తే తెలంగాణా ఏమిటి, ఆంధ్ర ఏమిటి, అందరం భారతదేశ పౌరులము అనేభావం వారిలో కలిగించగలిగాను అనే తృప్తి నాకు కలిగింది. అటువంటి దృక్పథం కలిగించాలి తక్షణ సమస్య పరిష్కారం వైపు ప్రజాభిప్రాయాన్ని మళ్ళించండి. ప్రజలలో సరియైన చైతన్యాన్ని కలిగించి దేశాభివృద్ధికి దెబ్బతీసే విధంగాను సంకెళ్లుగా కాకుండా అందరూ కలిసి ప్రయత్నం చేయాలని చెబుతున్నాను. తెలంగాణా పోరాటం గురించి ఇదివరకే చెప్పాము. మా అంచనా మార్చుకోలేదు. ఇది న్యాయమైన పోరాటమని న్యాయమైన శక్తులు ఇందులో చేరాయని అంటున్నాము. ఇది ఏదో ప్రవాహంలోపడి కొట్టుకు పోయారని కాదు. ఇప్పటికి అంటున్నాము. ఇది పరిష్కారం కావాలి. ఇందులో పొలిటీషియన్సు చేరారు. బంధువులు చేరారు. బిడ్డలు చేరారు. లాయర్లు చేరారు. ఇందులో సంఘంలోని అన్నివర్గాల వారు చేరారు. దీనికి మార్గం ఏమిటి—పొలిటికల్ సొల్యూషన్. ఇది దేశ వ్యాప్తమైన తిరుగుబాటు అనవచ్చు. దీని పరిష్కారానికి ఒక రౌండ్ టేబిలు కాన్ఫరెన్సు పెట్టండి. పొలిటికల్ చర్చలు చేయండి. ఎన్నికోట్లు ఇస్తామన్నా, రీజినియల్ కమిటీకి అధికారాలు ఇస్తామన్నా, ఐక్యతను కాపాడుకుంటూ మిగతా సమస్యలను విడివిడిగా చేసుకుందామన్నా, మాకు అభ్యంతరంలేదు. కూర్చుని తోడ్పాటు చేస్తాము. తెలంగాణా ప్రజల అభిమతం ప్రకారమే, తెలంగాణా ప్రజల మనుస్సులో ఉన్న కోరికలను ప్రతిఫలించే విధంగానే పరిష్కారం చేస్తాము. ఒకే సమస్యపై ప్రజలను రెచ్చకొట్టి ప్రత్యేకమైన విషయాలపై ప్రజలవద్దకు పోకుండా ప్రజల సమస్యలను తీసుకొనవలసి ఉంటుంది. పొలిటికల్ సొల్యూషను కావాలి. రౌండ్ టేబిలు కాన్ఫరెన్సు కావాలి. దాని ద్వారానే పొలిటికల్ సొల్యూషను కావాలి. న్యాయంగా తెలంగాణాకు మిగులుగా ఉన్న డబ్బు తేల్చి అది వారికి ఇవ్వాలి. దానికి పైగా ఇంకా 10—20 కోట్లు తెలంగాణా అభివృద్ధికి ఖర్చుచేస్తే మంచిదే. ఈ దృక్పథంతో మనం ఆలోచించాలి. తెలంగాణా సమస్యనుకూడా ఇదే దృక్పథంతో పరిష్కారం చేయాలి. ఈ పద్ధతిలో ముందుకుసాగి అడ్డంవచ్చే ప్రతిపక్షులను తొలగించి ప్రోగ్రెసివ్ మూవ్‌మెంటును అభివృద్ధి చేస్తామని అందుకు నడుం కట్టుకుని పనిచేస్తూ చిన్న సమస్యలను మరచిపోవాలని అప్పీల్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- రాజేశ్వరరావుగారి ఉపన్యాసము పూర్తిగా విన్నాను. దాని సారాంశము నాకు బోధపడలేదని మనవిచేస్తున్నాను. ఇక్కడ అవసరము లేదనుకోండి. వేరే మాట్లాడుకోవచ్చును ఆర్గ్యుమెంటు ఒక విధంగా వుంది. కంక్లూజన్ ఒక విధంగా వుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి సందేహము వచ్చినపుడు చెప్పకపోతే బాగుండదు. నా ఆర్గ్యుమెంటు ఒక విధంగాను, జడ్జిమెంటు ఒక విధంగాను వుందని చెప్పారు. ఆర్గ్యుమెంటుకు, జడ్జిమెంటుకు ఏమీ తేడా లేదని నా అభిప్రాయము. వారికి అర్థము కావడానికి మరల చెబుతున్నాను పొలిటికల్ సొల్యూషను అంటే అర్థము చెప్పక్కరలేదు. రౌండుటేబుల్ కాన్ఫరెన్సులో పాల్గొన్న మిత్రులు అందరూ ఈ సమస్యను పరిష్కరించడానికి ఏ నిర్ణయానికి వస్తే అది పొలిటికల్ సొల్యూషన్.

శ్రీ పి. గున్నయ్య :— అధ్యక్షా, ఈ బడ్జెటు ప్రజలకు ఉపయోగకరముగా వున్నది. 4 వ ప్రణాళికలో 409 కోట్ల రూపాయలు ఖర్చుపెడతామని సూచించారు. చాల సంతోషము. భాషా రాష్ట్రాలు ఏర్పడినవి. తెలుగులోనే పరిపాలన జరగాలనే విషయములో రూపాయలో ఒక అణావంతు కూడా జరగలేదు. కాని మన ప్రక్కన వున్న రాష్ట్రాలలో వారి మాతృభాషలోనే ప్రభుత్వ యంత్రాంగమును నడిపిస్తున్నారు. మన రాష్ట్రంలో ఇంగ్లీషులోనే ప్రభుత్వ యంత్రాంగము నడుస్తున్నది. అందుకు చాల విచారపడుతున్నాను. తెలుగులోనే పరిపాలనా విధానము జరగడానికి కొంత డబ్బును కేటాయించి కొంతసిబ్బందిని వేసి భాషారాష్ట్రము తాలూకు అభిప్రాయాన్ని ప్రభుత్వం వెంటనే నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. 4 వ ప్రణాళికలోని 409 కోట్ల రూపాయల షెడ్యూలు తరగతుల అభివృద్ధికొరకు 10 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలుస్తున్నది. అదే విధంగా షెడ్యూలు కులాల అభివృద్ధికి 4 వ ప్రణాళికలో 10 కోట్లు కేటాయించవలసినదిగా కోరుచున్నాను. 1970-71 బడ్జెటులో షెడ్యూల్డు కులాలవారికి సంబంధించినంతవరకు ఇళ్ళస్థలాలు, ఇళ్ళు కట్టుకొనడానికి రూ. 100లు ఇస్తునారని ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు. మన ప్రక్కన ఉన్న మద్రాసు రాష్ట్రంలో రూ. 1500 లు ఇళ్ళు కట్టుకొనడానికి ఉచితముగా యిస్తున్నారు. ఒక యకరము బంజరుభూమికి రూ. 400 లు అప్పు యిస్తున్నారు. ఎద్దులు, బండి కొనుక్కోడానికి అప్పు యిస్తున్నారు. ఆ రాష్ట్రము చేస్తున్న యేర్పాటయినా పేద ప్రజలైన హరిజనులకు కలుగజేయాలని కోరుచున్నాను. ఇప్పుడు కేటాయించిన మొత్తానికి అదనముగా నివాసన స్థలాలకు ఒక కోటి రూపాయలు ఇళ్ళు కట్టుకోడానికి ఇంకొక కోటి రూపాయలు కేటాయించి, కనీసము ఇళ్ళు కట్టుకోడానికి ఉచితముగా రూ. 500లు అయినా హరిజనులకు, గిరిజనులకు యివ్వాలని మనవి చేస్తున్నాను. పరిశ్రమలన్నీ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రాజధాని నగరములోనే పెడుతున్నారు. ఇక్కడ చేయవద్దని కాదు. జిల్లాలలోకూడ పరిశ్రమలను ఏర్పాటుచేసి

అక్కడున్న నిరుద్యోగ సమస్యను పోగొట్టడానికి తగిన యేర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. స్వరాజ్యము వచ్చి 20 సంవత్సరాలైనా కోస్తా జిల్లాలలోని మత్స్య పారిశ్రామికులు రూపాయలో పావలావంతు ప్రయోజనముకూడా పొందలేదని మనవి చేస్తున్నాను. సముద్ర ప్రాంతాలలో వున్న మత్స్య పారిశ్రామికుల పిల్లలు 10, 12 సంవత్సరాలున్నవారుకూడా గోచిగుడ్డలతో తిరుగుతున్నారు. అటువంటి బలహీన వర్గాలవారికి కావలసిన సహాయము ప్రభుత్వము ఏమాత్రము అందజేయలేదు. విశాఖ పట్టణము, కాకినాడ వంటి పెద్ద రేవులు కాకుండా కళింగపట్నము, బారువావంటి చిన్న రేవులలో కూడ ఫిషర్ మెన్‌కి సంబంధించి హార్బరులు కట్టించి వారి యోగక్షేమాలు చూస్తారని ఆశిస్తున్నాను. మన రాష్ట్రములో వున్న బంజరుభూములన్నీ ఉగాదినాటికి పంచిపెడతామని హామీ యిస్తున్నారు. ఇంకొక 6 మాసాలైనా పెంచి బంజరు భూములు పేదవారికి యిచ్చి వారికి కావలసిన సహాయము అందజేసి ప్రజాస్వామ్యాన్ని ముందుకు తెచ్చే యేర్పాటు చేస్తారని ప్రార్థిస్తున్నాను. ప్రత్యేక తెలంగాణా కావాలనే ఉద్యమము ప్రారంభమయి సంవత్సరము దాటినది. గత సంవత్సరము జూన్; జులై నెలలలో విపరీతమైన పరిణామాలు వచ్చినవి. అలాంటి సందర్భంలో కూడా ప్రభుత్వం తట్టుకొని సమైక్యత కొరకు పాటుపడు తున్నది. కాని ఇంతవరకు ఆ సమైక్యత అనేది కుదిరేటట్లు లేదు అక్కడ 11 జిల్లాలలో ఆంధ్ర ప్రజానీకం ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేసుకొని విశాఖపట్టణం లోనూ, బెజవాడ గుంటూరుల మధ్యలోనో రాజధాని నెలకొల్పుకోవాలని తహతహ లాడుతున్నారు. ఈమాట ప్రయాణాలలో ఎక్కడబడితే అక్కడ వినిపిస్తున్నది. కనుక అన్నదమ్ములవలె ఆంధ్ర, తెలంగాణాలు ఏర్పాటు చేయటం చాలా అవసరము. గత జూన్ జులై మాసాల్లో జరిగిన సంఘటనలు 12 సంవత్సరాల తర్వాత కూడా జరుగుతాయనే భయం నాకూ వుంది, ప్రజలలోనూ వుంది-కనుక ప్రభుత్వం ఈ విష యాన్ని గురించి గట్టిగా ఆలోచించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

Sri G. Sivaiah: - The Chief Minister raised a point and I Will clarify. He wanted a clarification of Mr. Rajeswara Rao's speech, Sir. The political resolution of C. P. I is very specific. It said that enlargement of powers to the Regional Committee to administer better and to develop the Telangana Region The Government should take immediate steps to redress all the grievances of service of the Telangana personnel. Mr. Bhargava Committee's report is there. We feel that the Report of the Committee is almost final. The Government should develop the Telangana Region economically and give employment. In fact, the opinion poll would not serve for the unity of Andhra Pradesh and therefore we are against to this opinion poll. That is what Mr. Rajeswara Rao meant, Sir. But he could not explain it.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— అధ్యక్షా, ఈ మధ్య ఆంధ్ర రాష్ట్రంలో వచ్చిన తుఫానువల్ల, అధిక వర్షాలవల్ల, వడగండ్ల వానవల్ల ప్రజానీకానికి ఇబ్బంది కలిగిన సందర్భంలో ఈ బడ్జెటును ప్రతిపాదించిన ఫైనాన్స్ మినిష్టరుగారు కొత్త పన్నులు ఏవీ వేయనందుకు చాలా సంతోషిస్తున్నాను. తుఫానులో దెబ్బతిన్న

రైతులకు అప్పులు ఇస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. కాని వాటిని పూర్తిచేయటానికి కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. R. D. O లు, తహసిల్దారు రైతులను ఎన్‌కమ్‌బ్రెన్స్ సర్టిఫికేట్లు అడుగుతున్నారు. ఏన్‌కమ్‌బ్రెన్స్ సర్టిఫికెట్ తీసుకురావటం అంటె చాలా ఖర్చుతో కూడినపని. రిజిష్ట్రారు ఆఫీసులో లంచం ఇస్తేకాని, ఎకరానికి 50 రూపాయలు ఖర్చుపెడితే కాని దొరకని పరిస్థితులు వున్నాయి. కనుక ఈ సర్టిఫికెట్‌తో నిమిత్తం లేకుండా వారికి త్వరగా అప్పులు ఇవ్వకపోతే వారికి ఏమీ ఉపయోగం కలగదు కనుక ప్రభుత్వం దీనిని శ్రద్ధ ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం తుఫాను వల్లనో, అధిక వర్షాలవల్లనో ఏదో కారణంవల్ల రైతులకు ఇబ్బంది కలుగుతున్నది. కనుక క్రాప్ఇన్స్యూరెన్స్, క్యాటిల్ ఇన్స్యూరెన్సు స్కీములు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అమలు పెట్టేట్లు చూడాలని కోరుతున్నాను, ఇక బ్యారేజి విషయంలో ఫౌండేషన్ స్టోన్ వేస్తామని సంవత్సరం పైగా చెప్పి ఇదిగో, అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు. Delay is always dangerous అని ఏనాడో పెద్దలు చెప్పారు. ప్రధానమంత్రిగారు వచ్చి ఫౌండేషన్ స్టోన్ వేసేవరకు ఆగుదాం అంటే ఆమె ఎన్నో కారణాలవల్ల ఇక్కడకు రావటానికే వీలు కలగటం లేదు. ఆవిడే వచ్చి ఫౌండేషన్ స్టోన్ వేయాలని వెయిట్ చేయటం కన్న ఉభయ గోదావరి జిల్లాల్లో బాగా పంట పండించిన రైతుతో వేయిస్తే రైతాంగం కూడా సంతోషిస్తారు. యావత్తు దేశం కూడా సంతోషిస్తుంది. సోషలిస్టిక్ ప్రాటర్న్ ఆఫ్ సొసైటి అని చెబుతున్నారు. ఏ ఫౌండేషన్ స్టోను వేసినా, ఏ ఓపెనింగ్ సెర్మనీ అయినా మంత్రులు చేయటం తప్పితే ఒక సామాన్య మానవుడికి అవకాశం ఇచ్చినట్లు కన్పించదు. కనుక ఆ ట్రెడిషన్ మార్చి ఒక రైతు చేత బ్యారేజీకు ఫౌండేషన్ స్టోన్ వేయించి ఒక కొత్త ట్రెడిషన్ క్రియేట్ చేస్తే ప్రజలంతా సంతోషిస్తారని మనవిచేస్తున్నాను.

ఇక, industries అన్నీ around the city ఏర్పాటుచేయటం జరుగుతున్నది. ఈ విధంగా చేయటంవల్ల దేశ భవిష్యత్తుకు, భద్రతకు భంగం వుంటుందని నేను భావిస్తున్నాను. బొంబాయిలో in and around the city ఎన్నో ఇండస్ట్రీస్ పెట్టారు. ట్రాంబే యాటమిక్ ఎనర్జిప్లాంట్ మీరు ఇటీవల వచ్చిన పాకిస్తాను యుద్ధంలో వారు అక్కడ బాంబు వేయటానికి ప్రయత్నించారని పేపర్లలో చూశాము. కనుక industries ఒక్క city చుట్టూ పెట్టటం కంటే through out the state పెడితే భద్రత వుంటుంది. అన్ని జిల్లాలకు importance ఇచ్చినట్లు వుంటుంది. ఆయా జిల్లాల్లో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లూ వుంటుంది. పోర్టులు వున్నచోట, ఎయిరోడ్రోములు వున్నచోట పెడితే చాలా వీలుగా కూడా వుంటుంది. short time లో మనకు return ఇచ్చే చిన్నచిన్న industries స్థాపించటంవల్ల చాలా లాభం వుంటుంది. Long term లో మనకు returns ఇచ్చే వాటికంటే తక్కువ time లో తక్కువ capital తో చిన్న చిన్న industries ప్రారంభించటం మంచిదని కోరుతున్నాను.

ఈ డ్రయినేజి విషయంలో నారపరెడ్డిగారు ఉత్సాహంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వచ్చిన ఇబ్బందేమంటె యీ డ్రయినేజికి ఫిబ్రవరి నుంచి

జూను వరకు ఇష్టంవచ్చినట్లుగా సెకండు క్రాప్‌కి వాటర్ ఇస్తే డ్రయినేజి స్కీము సక్‌సెస్ కాదు. ఎక్కడయినా స్కీము టేకప్ చేద్దామంటె అక్కడ రయితులు పొలిటికల్ ప్రెజరు తెచ్చి సెకండు క్రాప్‌కు వాటరు తీసుకుంటున్నారు. ఆ విధంగా అయితే టార్గెట్ ఎచివ్ చేయలేము. ఎక్కడయినా స్కీము టేకప్ చేయాలంటె ఏ పరిస్థితులు వచ్చినా అది అమలుచేయాలి. ఒక పాలసి నిర్ణయం తీసుకోవాలి. బాక్‌వర్డు క్లాసెస్ విషయంలో చాలజాప్యం జరిగింది. అచ్చన్నగారు చెప్పినట్లు వచ్చే ఎకడమిక్ ఇయరుకయినా యీ బాక్‌వర్డు క్లాసెస్ డిక్లేరు చేసి వారికి వచ్చే బెనిఫిట్స్ వచ్చేట్లు ఏర్పాటు చేయాలి. ప్రొహిబిషను పెట్టినందువలన కోస్తా జిల్లాలలో హెచ్చుగా పాటలు పాడారు. కాని ప్రొహిబిషనులో ఉన్న పాత ఉద్యోగులు కొందరు పాతవాటిని మరిచిపోకుండా హెచ్చుగా ప్రోత్సహించడంవలన యీ బిడ్డర్సు నష్టపడుతున్నారు. యీ ప్రొహిబిషను స్టాఫ్ లంచాలకు అలవాటుపడి ఇంతవరకు ఇల్లిసిట్ లిక్కరు ఏమీ కంట్రోలు చేయలేను. అందు చేత జిల్లాలలో ఉన్న స్టాఫ్‌ను ఇన్ టొటో కాన్‌స్టిబులు వరకు ట్రాన్స్‌ఫరుచేస్తే కాని ఇది ఎరాడికేట్ కాదు. లేక పోతే వచ్చే సంవత్సరం మనం యాంటిసిపేట్ చేసిన టార్గెట్ రాదు. తరువాత యీ ఆంధ్ర ఎంప్లాయిస్‌కు ఉన్న గ్రివాన్‌సెస్ గురించి చాల మంది సభ్యులు చెప్పారు. యీ విషయం నెగ్‌లెక్ట్ చేస్తే అగ్నిపర్వతంలాగ బ్రద్దలవుతుంది. అటువంటి పరిణామం రాకుండా మనం చర్య తీసుకోవాలి. తెలంగాణ వారయినా రాయలసీమ వారయినా కోస్తావారయినా ఉద్యోగులలో ఉండె సాధకబాధకాలు విచారించి తగు చర్యలు తీసుకుంటె వారిలో ఉన్న నిరుత్సాహం పోతుంది. వి. బి. రాజుగారు మా బాపట్ల కరణంగారు ఫాంటాస్టిక్ ఆర్గ్యుమెంటు తెచ్చారు. ఒపినియన్ పోల్ అన్నారు. ఏ జిల్లావారు కోరితే అక్కడే తీసుకోవాలని వారి ఉద్దేశంకాబోలు. నా ఉద్దేశంలో స్కూలు పిల్లలను మీకు పరీక్షలు కావాలా వద్దా అని ఒపినియన్ పోల్ పెడితే వారు పరీక్షలు కావాలంటారో వద్దంటారో తెలుసు, రాష్ట్రం మొత్తం మీద ఒపినియను తీసుకోవాలా లేక ఒక ఏరియా ఒపినియన్ తీసుకోవాలా అనేది చూడాలి. తరువాత అసంబ్లీలో గవర్నరుగారికి జరిగిన అవమానానికి చింతిస్తూ అసంబ్లి ఒక రిజల్యూషను పాస్ చేసి వారికి పంపిస్తే బాగుంటుంది. అది సబబు. ఫస్టు సిటిజన్ ఆఫ్ ట్విన్ సిటీస్‌కు అవమానంజరిగితే ఎలా బాధపడ్డారో అలాగే రాష్ట్రానికి ఫస్టు సిటిజన్ అయిన గవర్నరుగారిని అవమానంచేస్తే రాష్ట్రప్రజలు అందరూ బాధపడుతున్నారు కాబట్టి వారి అందరి బాధ తీర్చడానికి ఒక రిజల్యూషను పాస్ చేయాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జటును బలపరుస్తూ కొన్నివిషయాలు చెబుతాను. చలపతిరావుగారు మాట్లాడారు. The method of presentation of the Budget and allotment of funds should be changed. ఈ బడ్జటు పుస్తకాలు చదివితే బి.ఎ.బి.యల్. చదివిన నాకే అర్థం కాలేదు. ఎంతమిగిలింది ఎంతఖర్చుచేశారు ఏ స్కీముకు ఎంత డబ్బు ఖర్చుఅయిందనేది తెలియతేదు.

మిస్టర్ చైర్మన్ :— ఎకౌంట్సు చదివితే తెలిసేది.

శ్రీ జి. వెంకటరెడ్డి :— కొంతవరకు రమేషన్‌గారు మార్పుతెచ్చారు. డిటెయిల్డుగా ఎడిషనల్ మెమొరాండం ఇచ్చారు. కేపిటలు ఎక్స్‌పెండిచరుకు రెవిన్యు ఎకౌంటు మొత్తం ఇచ్చారు. ఇంకా మార్పులుతేవాలి. దేశంలో ఒక వాతావరణం ఏర్పడింది. ఏ రాజకీయపక్షం అయినా ఆలోచించుకోండి. కాంగ్రెసుపక్షం ఆలోచించుకోండి. యీ దేశంలో పన్నులువేయడానికి ఇక అవకాశంలేదు. స్టాట్యుటరి పాయింటు రీచ్ అయినామని అన్ని రాజకీయపక్షాలు మాట్లాడుతున్నాయి. ఈ నాడు బాగా డెవలప్ అయిన అమెరికా, రష్యా దేశాలు చూడండి. పర్ కాపి టాను బట్టి చూస్తే భారతదేశం ఆ స్థాయికి పోవాలనుకున్నప్పుడు ఎన్నో కార్యక్రమాలు చేయాలి. దానికి రెండువిధాలయిన పద్ధతులున్నాయి. ఇన్ని సంవత్సరాలుగా కొన్ని వందలకోట్లు ఖర్చుచేశాము. దానివలన ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని ఖర్చుచేసి ఫర్దర్ డెవలప్‌మెంటు అయినా చేయాలి. లేదా ఎడిషనల్ టాక్సేషనుద్వారా ఆయినా కొంతవరకు చేయాలి. ప్రతిసంవత్సరం రెవిన్యుఖాతా పెరిగిపోతోంది. పన్నులులేవు. ఇది అంకెల గారడియో ఏమో అర్థంకాదు. అందువలన స్టాట్యుయేషను పాయింటురీచ్ అయినాము. భారతదేశంలో ఏవిధమయిన పన్నులువేయడానికి అవకాశంలేదనే దానితో నేను ఏకీభవించను. యీ విషయం ప్రతిరాజకీయపక్షం ఆలోచించి ఎక్కడ పన్నులు వేయాలి, ఎక్కడ పన్నులు వేయరాదు అనేది చూడాలి. కాని అసలు పన్నులు వేయరాదు అనేదానితో నేను ఏకీభవించను. భారతదేశ స్వాతంత్రం వచ్చి 20 సంవత్సరములు గడచిపోయింది. మనం మన కనీస అవసరాలు తీర్చుకోలేనిస్థితిలో ఉన్నాము. సెకండు 5 ఇయర్ ప్లానులో 105 కోట్లలో 87 కోట్లో 77 కోట్లో ఖర్చు చేశారు. యీ పరిస్థితిలో రాష్ట్రి ప్లాను తగ్గిపోతుంది. మొదటి ప్లానులోగాని రెండవ ప్లానులోగాని మూడవ ఫైవ్ ఇయర్ ప్లానులోగాని ఏ సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి ఏవి ముందు పరిష్కరించాలనే ఆలోచనలేకుండా అన్ని ఒకేసారి 10 రూపాయలు ఉన్నాయికదా 10 మందికి 10 రూపాయలు పంచితే సరిపోతుందనే పద్ధతిలో చేశారు. అందుచేత ముందు ప్లానులో ఏమిచేయాలో తెలియదు. ఇప్పుడు మంచినీటి సమస్య ఉందనుకోండి. సంక్లియరెన్సు సమస్య ఉందనుకోండి. కరంటు సమస్య ఉందనుకోండి. వీటికి టార్గట్ 3, 4 సంవత్సరాలు పెట్టి యీ సమస్యను మొదటి పంచవర్ష ప్రణాళిక ప్లానులో పూర్తిచేస్తాము, ఈ సమస్యను 4వ ప్లానులో పూర్తిచేస్తాము అనే ఆలోచనా విధానం లేకపోతే భారతదేశం ముందుకుపోదు. మనం ఎక్కడున్నావే గొంగళి అంటె అక్కడే ఉంటామని మనవిచేస్తున్నాను. శాశ్వితంగా క్షామానికి గురయిన ప్రాంతాలున్నాయి. ఈ క్షామానికి గురైన ప్రాంతాల కనీస అవసరాలు తీర్చే బాధ్యత కేంద్రానికుంది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక వేసుకుని బడ్జటు ప్రవేశపెట్టవలసిన అవసరంఉంది. అందుకుగాను యీ సంవత్సరం తెలంగాణా ప్రాంతానికిగాని రాయలసీమ ప్రాంతానికిగాని ప్రభుత్వం 15 కోట్లు అలాటుచేయడం గర్వించవలసిన విషయం. సక్రమంగా దానిని వినియోగించాలి. రాయలసీమలో మొదటి సమస్య ఏమిటి ఆ సమస్య ఏవిధంగా పరిష్కరించాలి. గ్రౌండు వాటర్‌సప్లయి స్కీమ్ ఏవిధంగా చేయాలి. అటువంటి ముఖ్యమయిన యాస్పెక్ట్స్ కన్‌సిడరు చేసి ఏసమస్య ఏవిధంగా పరిష్కరించాలో ఆలోచించాలి. బ్యాక్‌వర్డు రీజియన్సు సర్కారులలో ఉన్నవి. డ్రింకింగు వాటరు షార్టేజి ఉంది.

ఇట్లా ఈ పద్ధతిలో అన్ని సమస్యలు పరిష్కారము చేసుకొనే దానికి, ప్రాథమిక సమస్యలు పరిష్కారం చేసుకొనే దానికి బడ్జెట్‌లో మేము ఖర్చు పెట్టడానికి అవసరం ఉన్నది గనుక అదేదో ఖర్చు పెట్టాలి అనే పద్ధతిలో ఉండకూడదు. ఈనాడు దేశంలో ఒక నూతనోత్సాహము ఉన్నది. దేశం మారిపోతున్నది, కాలం మారిపోతూ ఉన్నది. మానవునియొక్క మనస్తత్వము మారిపోతూ ఉన్నది. ఈ మనస్తత్వానికి అనుగుణంగా, ప్రజలయొక్క అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వముయొక్క మనస్తత్వంలో, ప్రభుత్వములో ఉండే అధికారులయొక్క మనస్తత్వములో మార్పు రావలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. Psychological revolution is being set in the country. దేశంలో కనీసం ఈ సంవత్సరంలో psychological revolution ఒకటి వచ్చింది. ఇది దేశానికి చాలా మంచిదని మనవిచేస్తున్నాను. కనుక psycholigical revolution పేరు తోటి, మన పూర్వీకులు, పెద్దలు, శాస్త్రవేత్తలు తయారు చేసిన constitution అన్ని ప్రాంతాలయొక్క consiitutions, అన్ని దేశాలయొక్క constitutions తీసుకొని, అందరి మన్ననలను పొందేటటువంటి విధంగా మన constitution మార్చాలి. ఇప్పుడు ఉన్నటువంటిది పురోభివృద్ధికి ఆటంకంగా ఉన్నదని, చాలా dangerous గా ఉన్నదని మనవిచేస్తున్నాను. తరువాత courts ను గురించి ఒక విధమైన వాతావరణము బయలు దేరింది. ఈ కోర్టు కూడా పురోభివృద్ధికి అడ్డుగా ఉన్నదని నేను దానితో ఏకీభవించడం లేదు. నేను రెండు విషయాలు చెప్పుతున్నాను. మనము Land Revenue చట్టము చేసినాము. ఈ చట్టముకు court వ్యతిరేకము కాదు. చట్టములోని అభిప్రాయాలకు వ్యతిరేకము కాదు. కాని ఆ చట్టము తయారు చేసిన ఆఫీసర్లలో లోపాలు ఉన్నాయి. అందువల్లనే అది కొట్టివేయబడిందని మనవిచేస్తున్నాను ఆ విధంగానే Banks Nationalization Act ఉన్నది Banks Nationalization కు పార్లమెంటుకు power లేదు, Banks జాతీయం పనికిరాదు. ఇది progressive legislation కాదు. కోర్టు అడ్డము వస్తున్నది అనేటటువంటి slogans ఈనాడు వస్తున్నాయి, అవి dangerous అని మనవిచేస్తున్నాను. ఆ legislation చేసేటప్పుడు, న్యాయంగా, ధర్మంగా constitutional గా rules ప్రకారంగా చేసినట్లయితే Banks Nationalization Act కొట్టివేయవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. అందువల్ల ఏదో కారణాలు పెట్టుకొని ఈ constitution అడ్డంగా ఉన్నది. Directive principles కు, fundamental rights కు చాలా coflict ఉన్నది. ఇది మార్చాలి అనేటటువంటి వాదన ఇది మన ప్రజాస్వామిక సూత్రాలకు మంచిది కాదని నా అభిప్రాయాన్ని ఈనాడు తెలియజేస్తున్నాను. నేను ఒక విషయం మనవిచేస్తున్నాను. వారు చెప్పుతున్నటువంటి feudal వ్యవస్థ అనండి. లేకపోతే గుత్తపెట్టుబడిదారి వ్యవస్థ అనండి, ఇవన్నీ కూడా మనకు వస్తూనే ఉన్నాయి ఇవన్నీ పోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వము చేయవలసినటువంటి కార్యక్రమం ఏమిటి, రాష్ట్ర ప్రభుత్వానికి ఉండవలసినటువంటి అధికారాలు ఏమిటి, కేంద్ర ప్రభుత్వానికి ఉండవలసిన అధికారాలు ఏమిటి. ఇది దృష్టిలో పెట్టుకొని రాష్ట్రములో ఏ కార్యక్రమం చేస్తే socialist సమాజము నిర్మించగలము అనేటటువంటి ఆలోచన లేకుండా మనము ఉపన్యాసాలు చేస్తే ప్రయోజనం లేదు అని నేను మనవిచేస్తున్నాను. ఈ socialist సమాజము పేరుతో

భూ సంస్కరణలు జరుగుతున్నాయి. భూసంస్కరణలు భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో జరిగిందని చెప్పుతున్నారు. 400 ఎకరాలు భూసంస్కరణలు, 700 ఎకరాలు భూసంస్కరణలు, ఒక వ్యక్తికి 400 మొదలుకొని 700 ఎకరాలవరకు పెట్టి భూసంస్కరణలు అని ఈనాడు ప్రజాస్వామ్యాన్ని మోసము చేయడం అది అధర్మమని మనవిచేస్తున్నాను. ఖచ్చితంగా మన సీలింగు యాక్టు చూడండని మనవి చేస్తున్నాను. ఏదైనా కుటుంబము అంటే తల్లి తండ్రి, కొడుకులు, అంతేగాని. తల్లికి ఒక భాగము, తండ్రికి ఒక భాగము, కొడుకుకు ఒక భాగము, పిల్లలకు ఒక భాగము ఈ విధంగా భాగాలు పెట్టి పెద్దగా land ceiling act pass చేసినాము అంటె భూసంస్కరణలు చేసినాము అంటె, నేను దానితో ఏకీభవించలేను. ఒక family కి minimum holding పెట్టండి, individual గా కాదు. But not individual holding which is very dangerous concept in the land reforms. ఆ aspect ఆలోచించకుండా ఏదో land reforms చేశామని చెప్పుకోవడం అది మంచిది కాదని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో మన existing land ceiling act 1960 must be changed on revolutionary basis అనే point కూడా చెప్పుతున్నాను. రెండవది ఒక ప్రశ్న రైతు లోకము చెప్పుతున్నది "ఏమయ్యా మీకు రైతులే కన్పడుతున్నారు, రైతుల మీద ceiling పెడతామని చెప్పుతున్నారు. మరి పట్టణాలలో ఆస్తులు, మేడలు, మిద్దెలు కట్టినారు, కోట్లు ఖర్చు పెట్టినారు ఏమిటి వాళ్ళ సమాచారము" అని, అడుగుతున్నారు. అందుకు ruling congress ఈనాడు చెప్పుతున్నారు urban ceiling పెట్టాలని దానికి నేను ఒక amendment పెట్టాలని అనుకొంటున్నాము. అది impliment చేయడం కూడా చాలా కష్టమని మనవిచేస్తున్నాను. అప్పుడే Central Government ఆలోచించింది; మరి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలెనా, మునిసిపాలిటీ ఇవ్వవలెనా, ఎట్లా ceiling పెట్టవలెను అని ఆలోచిస్తున్నది. నేను ఒక సమస్య మీ ముందు పెడుతున్నాను. ఇది కేరళ ప్రభుత్వము చేసింది. బెంగాల్ ప్రభుత్వము చేసింది. చాలా మంచిపని చేసింది అని నేను అప్రీషియేట్ చేస్తున్నాను వారిని. ప్రక్కన వచ్చేటటువంటి ఆదాయమునకు ఒక పరిమితి పెట్టి, అంతకుపైన వచ్చె దానిమీద సర్‌చార్జు వేయండి. భాగ్యవంతులపైన ఆ విధంగా టాక్సు వేయండి అది పేద ప్రజానీకానికి ఉపయోగించండి అది సోషలిజమ్. మళ్ళీ కమ్యూనిస్టు చెప్పే సోషలిజమ్‌కు మేముచెప్పే సోషలిజంకు చాలా తేడా ఉన్నదని మనవి చేస్తున్నాను. గుత్త పెట్టుబడిదారీ విధానము పోవాలి అంటే...ఇంకొకటి మీరు ఆలోచించాలి. అన్ని పరిశ్రమలు జాతీయం చేయాలి అని మనవి చేస్తున్నాను. మనరాష్ట్ర ప్రభుత్వము కూడా ఈ విషయం గురించి ఆలోచించాలి. బొంబేలో కాంగ్రెస్ తీర్మానము పాస్ చేసినాము మనము. పాస్ చేసిన తరువాత, 2, 3 నెలలలో ఒక బిర్లా కంపెనీకి కూడా లైసెన్సు ఇచ్చినారు, మోస్టు డేంజరస్ యాస్పెక్టు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు అయితే నేమి, విజయభాస్కరరెడ్డిగారు అయితే నేమి మన సమస్యలు పరిష్కారము చేయడానికి బొంబేలో ఒక కాంగ్రెస్ తీర్మానము చేసి బయట మరొక విధంగా ఈనాడు చేయడం ఇది చాలా డేంజరస్, ఇది దేశానికి అరిష్టము. ప్రజలను మోసము చేయడం అవుతుంది మనము చెప్పినది చేయాలి, చేయలేనప్పుడు చెప్పకూడదు. మనము

ఈనాడు ఇందిరాగాంధీగారిని గురించి ఉపన్యాసాలు చెప్పతున్నాము. ఒక నయా తారా అని పదే పదే ఉపన్యాసాలు చెప్పుతున్నాము. దానికి మనము ద్రోహము చేసినవాళ్లము అవుతాము. ప్రజానీకము దగ్గరకు వెళ్ళి వోట్లు సంపాదించి ఆ విధంగా మనము గెలవాలి అంటే అది మంచి పద్ధతి కాదు. సోషియలిస్టు సమాజాన్ని మనము నిర్మించవలసిన అవసరం ఉన్నది. ప్రకాశం పంతులుగారిని చేశారు. 150 రూపాయలు శిస్తు కట్టేటటువంటివాళ్ళ మీద ఈ సర్‌చార్జి వేయమని అన్నారు. అది చేయండి. మరి ఇటువంటి కార్యక్రమం మనము చేయలేకపోతే, 'We have entered into a new phase, we have entered into a new outlook' అని చెప్పుకోవడం చాలా వృథా అవుతుంది ; ఈ దేశాన్ని మనము మోసము చేసినవాళ్ళము అవుతాము, మన పార్టీకి విలువలేదని మనవి చేస్తున్నాను. అది విజయభాస్కరరెడ్డిగారు దృష్టిలో పెట్టుకోవలెనని మనవి చేస్తున్నాను. తరువాత ఈ ప్రొహిబిషన్ విషయంలో మనము ఎంత యాక్టు పెట్టి వ్యవహారము చేసినా, ఇల్లిసిట్ డిస్టిలేషన్ దగ్గరకు పోతె ఎనిమిది అణాలకే గిద్ద వస్తుంది ఇక్కడేమో రూపాయి పావలా. ఈ రూపాయ పావలా దానిలో నిషా ఎక్కడం లేదు. నీళ్లు కలపడం జరుగుతుంది. షుగర్ ఫ్యాక్టరీసుకు ఇచ్చారు మీరు ఈనాడు. వారు నీళ్ళు కలిపి వాళ్ల మొగాన కొడుతున్నారు రూపాయ పావలా తీసుకొని. ఇది పరిశీలించి ఈ విషయంలో కొంత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. తరువాత ఈ ప్రణాళికలు అయితే నేమి, ఈ సిద్ధాంతాలు అయితే నేమి, ఈ ఆలోచన విధానాలు అయితే నేమి, దీనిని అమలు పరచాలంటె మన ప్రభుత్వము యంత్రాంగము, ఇప్పుడు ఉన్న ఆఫీసర్సు యొక్క మనస్తత్వము మారాలి. లేకపోతే కార్యక్రమము చేపట్టలేమని మనవి చేస్తున్నాను. ఎన్నో మార్పులు వచ్చినాయి. కాని ఇంకా మారవలసిన అవసరం ఉన్నది. వారే దేశానికి నాయకులని చెప్పి, దేశ భవిష్యత్తు వాళ్ళ చేతులలో ఉన్నదని చెప్పి వాళ్ళ మనస్తత్వములో మార్పు రావాలి. ప్రజలలో చైతన్యము రావాలి. వేలాది కోట్లమంది చదువుకొనినవారు నిరుద్యోగులుగా ఉన్నారు. కొరికిన వాడు అదృష్టవంతుడు. వాళ్ల మీద బాధ్యత ఎక్కువ ఉన్నది. వాళ్ళు దేశాన్ని సక్రమంగా నడపాలి. మంత్రులుగా ఉన్నవారు, ఎం. ఎల్. ఎస్. గా ఉన్నవారు, మేము అంతా ఉపన్యాసాలు చెప్పేవాళ్ళమే. మంత్రులు ఆర్డర్లు వ్రాస్తారు. కాని ఎగ్జిక్యూట్ చేయవలసినటువంటి వాళ్ళు ఆఫీసర్సు. ప్రతిదానికి క్వెరీస్ వేసి 5 సార్లు 10 సార్లు పైకి క్రిందికి తిప్పుతూ ఉంటారు. ఉదాహరణకు హరిజనుల విషయంలో చీఫ్ మినిష్టరు ఒక ఆర్డరు పాస్ చేసి నాలుగు నెలలు అయింది. "పైనల్ ఆర్డర్సు మే బి ఇస్యూడ్" అని ......... ..... . వ్రాశారు. దానికి అతీ గతీ లేదు. అది సెక్రటేరియట్‌లో 10 డిపార్టుమెంట్సులో తిరుగుతున్నది. ఫస్టు, పొలిటికల్ సఫరర్సుకు ఇచ్చారు. అప్పుడు చీఫ్ మినిష్టరు ఇది అన్యాయము, పొలిటికల్ సఫరర్సుకు కొంత ఇవ్వండి, హరిజన్సుకు కొంత ఇవ్వండి అని చెప్పుతూ "పైనల్ ఆర్డరు మే బి ఇస్యూడ్" అని వ్రాశారు. ఇప్పటికి 5, 6 నెలలు అయింది. ఇంత వరకు కాగితము కదల లేదు. ఎక్కడ ఉన్నదో తెలియదు. మాకు అధికారము లేదని ఒక ఆఫీసరు అంటాడు. క్రిందికి పంపించినామని ఒకరు చెప్పుతారు. మళ్ళి చీఫ్ మినిష్టరుగారికి పంపించినామని ఇంకొకరు చెప్పుతారు. పైల్ ఎక్కడ ఉన్నదో

తెలియదు. దాని అతీ గతీ తెలియకుండా ఉన్నది. ఈ విధంగా కాస్తా రూల్సు చదవుకొని అడగగలవాళ్ళకే అతీ గతీ లేకపోతే, ఇక సామాన్య ప్రజల విషయంలో ఏ విధంగా ఉంటుందో చెప్పనక్కరలేదు. సామాన్య ప్రజానీకానికి రక్షణ లేదు, అడ్మినిస్ట్రేషన్ అంటే విలువ లేకుండా పోయింది. దీనిని సెట్ రైట్ చేయండని కూడా నేను మనవి చేస్తున్నాను. పోయినసారి తెలంగాణా సమస్య వచ్చింది. మిత్రులు బ్రహ్మాండమైన ఉపన్యాసాలు చేశారు. అది ఆయన పార్టీ ఉద్దేశమో లేక ఆయన స్వంత ఉద్దేశమో గాని ఆయన చెప్పిందంతా ఫుల్ ఆఫ్ కాంట్రడిక్షన్సు.

శ్రీ కె. గోవిందరావు :—వారికి తమరు వ్యవధి చాలా కొద్ది కాలము ఇచ్చారు. ఆయనకు ఉన్న కొద్ది వ్యవధిలో అన్ని సమస్యలు చెప్పడానికి సాధ్యపడలేదు.

మిస్టర్ చైర్మన్ :—రాజేశ్వరరావుగారికి 25 నిముషములు ఇచ్చాను. కొద్ది కాలము ఇచ్చానా ?

శ్రీ కె. గోవిందరావు :—120 నిమిషాలు కావాలండి.

మిస్టర్ చైర్మన్ :—వారు అడిగింది 20 నిమిషాలే. ఇంకా 5 నిమిషాలు ఎక్సీడ్ చేసినారు.

శ్రీ కె. గోవిందరావు :—వారు చెప్పింది అర్థం కాకపోయి ఉండవచ్చు గౌరవసభ్యులు మళ్ళీ ఒక చాన్సు తీసుకొని అర్థం చేసుకోవచ్చు.

శ్రీ జి. వెంకటరెడ్డి :—ఒకటి రెండు విషయాలు చెప్పాలి అనుకొన్నాను. పొలిటికల్ సొల్యూషన్ అన్నారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు కూర్చుందాము. సంతోషం; రమ్మనండి. డిస్కషన్ చేసుకుందాము. 40 కోట్లు కాకపోతే 50 కోట్లు, లేకపోతే 60 కోట్లు. బ్యాక్‌వర్డ్ రీజియన్ అని అందరికి తెలుస్తుంది. బాగా అణిగి మణిగి ఉన్న జనం అని అందరికీ తెలుస్తుంది. బాగా డెవలప్ కాలేదు. That is definite. That is evident. We are not opposing that move. మనం డెవలప్ చేయవలసిందే. ఒక ప్రక్క పొలిటికల్ సొల్యూషన్ అని చెపుతూ యింకొక ప్రక్క ఎకనమిక్ డెవలప్‌మెంట్ అని అంటున్నారు. ఎకనమిక్ డెవలప్‌మెంట్ అనే దానిలో భేదాభిప్రాయాలు మనవిచేస్తాను. అఖిలపక్ష ఒడంబడిక జరిగింది. లలిత్‌కుమార్ రావడం, తరువాత భార్గవ కమిటీరావడం జరిగింది. డాంగేగారు ఒప్పుకొన్నారు పార్లమెంటులో అది వేరు విషయం. భార్గవ కమిటి వేయడానికి పార్టి ఒప్పుకున్నది అనుకోండి. తెలంగాణలో 100 కోట్లు తిన్నారు, 200 కోట్లు తిన్నారు, వీళ్ళంతా భూములన్నీ కాజేశారు. మా ఉద్యోగాలన్నీ కాజేశారు. ఆంధ్రుల యొక్క డామినేషన్ పెట్టేసి యిదంతా నాశనం చేశారు, రాజకీయం యొక్క ఉపయోగం కోసం దేశంలో ప్రచారం చేశాము. ఇప్పుడు భార్గవ కమిటీవచ్చి 28 కోట్లు అన్నది. కాబట్టి దీనిని ఏవిధంగా పుల్లలు పెట్టి వ్యవహారం చేసి మెలికలు పెట్టాలి అనే ఆలోచనా విధానం తప్పితే ఈ సమస్యను పరిష్కారం చేసుకోవాలనే అభిప్రాయం యిటు రాజేశ్వరరావుగారు కాని, అటు వారు గాని........

శ్రీ కె. గోవిందరావు :- భార్గవా కమిటి చెప్పిన తరువాత మా పార్టి వాళ్లం హౌస్‌లో చెప్పాము. మళ్లీ చెప్తున్నాను. దానిని వెల్‌కం చేసి యింకా తెలంగాణా రీజియన్ డెవలప్‌మెంటుకు అవసరమైన ఫండ్స్ ఎంత అవసరం అయితే అంత యివ్వాల్సిందనే చెవుతున్నాను. అదే మా సొల్యూషన్. పదేపదే చెప్పినాము.

శ్రీ జి. వెంకటరెడ్డి :—ఏదైనా సమైక్యత అనే మాట తప్పితే ఉపన్యాసం అంతా వేర్పాటు ధోరణిలో మాట్లాడారు. నా అభిప్రాయం అనుకోండి సమైక్యత అనే పేరు పార్టి చెప్పినది. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవాలంటే రౌండ్ టేబుల్ సమావేశం, అందరం కూర్చుందాము, మాట్లాడుదాము. ఈపద్ధతిలో కాకుండా ఈ సమస్య పరిష్కారం చేస్తారు అనుకోవడం చాల దుర్భరమైనవిషయం. అసంభవమైన విషయం రాజకీయ పక్షాల పేరుతో రంగులు మారుస్తూ ఉపన్యాసాలు చెప్పేవారికి తెలంగాణ ప్రజానీకం అండదండలు ఉండవు. తెలంగాణ ప్రజానీకం ఆంధ్రప్రదేశ్ యొక్క సమగ్రత కావాలని కోరుకొని అనేకమైన ప్రదర్శనలు జరిగినాయి. ఆ విషయం గుర్తుంచుకోండి ఏదైనా అవకాశం ఉంటే ఎలక్షన్స్‌కు పొండి. కంటెస్ట్‌చేయండి. గెలవండి రండి. ప్రజానీకం ఉన్నదని చెప్పండి. అప్పుడు సంతోషపడతాము. Good bye to Andhra Pradesh అని అక్కడికి వెళ్లి పోతాము.

श्री बदरी विशाल पिती—सदर साहब। इस बजेट भाषण की दो विशषताअें हैं और आधी विशेषता वित्त मंत्री की है। पहली विशेषता यह है कि यह २४ पृष्टों को भाषण है। दूसरी विशेषता बतलाने से पहले मैं यह बतला देना चाहता हूं कि माजी वित्त मंत्री की बनिसबत वर्तमान वित्त मंत्री इस सदन में ज्यादा बैठन की कोशिश करते हैं। समझते कितने हैं यह दूसरी बात है। दूसरी विशेषता बहुत दिलचस्प है। वर्तमान आर्थिक शाखा मंत्री के खिलाफ ६ अगस्ट १९६६९ को हनुमान को आप्रट्यु सुसाइटी के संबन्ध में हाई कोर्ट में जसटिस चिनप्पा रेड्डी साहब ने जजमेंट दिया है। उस फैसले का कुछ अंश मे सदन के सामन इस लिए लाना चाहता हूं कि जब इस तरह की कोअी चीज हो जाती है तो संबंधित मंत्री का कर्तव्य हो जाता है कि वह अपने चरित्र के बारे में सदन के सामने सफाअी दें और इस सदन को अधिकार है कि वह मंत्री की सफाअी सुने। इस में यह कहा गया है कि :

"The facts of this Writ Petition reveal a regrettable, indeed, a deplorable state of affairs. On the basis of an enquiry by the Joint Regional Registrar of Cooperative Societies into certain grave charges against the President, Vice-President and Board of Management of the Society concerning the administration of the Society, the Board of Management of The Hanuman Cooperative Stores Ltd., Kurnool was superseded by an order dated 16-5-1967 and a Special Officer was appointed for a period of one year. Against the order of supersession the President and Vice-President preferred a revision petition to the Government of Andhra Pradesh and on 22-5-1967, obtained telegraphic orders of stay of operation of the order of supersession. A writ Petition was filed by the present petitioners challenging the order of stay on the ground that the Government had no jurisdiction to entertain the revision petition. Sambasiva Rao J., dismissed the

Writ petition on 19 7-1967 and on the representation that the Government was not dealing with the revision though it had stayed the order of supersession, my learned Brother gave the following direction "

"I direct the Government to dispose of the matter in which they have passed the interim order as expenditiously as possible, preferably within a month from today."

"The direction was ordered to be communicated to the Government within a week and it was so communicated As the Government did not dispose of the matter within a month, the petitioners filed W.P. No. 2709/1967 urging the same grounds in W. P. No. 1476/1967 I dismissed the Writ Petition on 3-11-67 but once more gave a direction to the Government that the revision petition should be disposed of as expenditiously as possible"

इस में और कई चीजें है। लेकिन इस में जो गडबड है वह यह है कि आखिर के पहले जज साहब ने यह कहा है कि :

"Further comment appears to be entirely superfluous. The petitioners, all of whom are members of the Society, thereupon filed the present Writ Petition questioning the order extending the term of office of the Board of Management. In the affidavit filed in support of writ petition allegations of malafides are made against the Minister for Co-operation and against Sri Paladi Ramiah, M.L C. and it is also stated that the order of extension of term of office is nothing but an abuse of the powers of the Deputy Registrar under S. 31 (2) (b) of the Act."

इस के आगे सदर साहब यह कहा गया है कि :

"The Deputy Registrar in the counter affidavit dated 20-6-1968 mentioned that the appeal before the Government was still pending. Subsequently on 19-9-1968 one K.S. Ramachandra Rao has filed a counter affidavit, on behalf of the eighth respondent, namely the Government of Andhra Pradesh"

और इस के बाद जज साहब के फैसले में यह है कि :

"The affidavit does not disclose who Sri K.S. Ramachandra Rao is, how he is competent to file an affidavit on behalf of the Government and what his acquaintence is with the facts and circumstances of the case"

इसी जजमेंट में आगे चल कर यह कहा गया है कि :

"Only two inferences are possible from these circumstances : either the Government deliberately evaded complying with the directions of the High Court or treated the High Court's directions in a light hearted manner. In either case, the attitude is blameworthy, if not contumacious."

"I have no doubt whatever that the order of the Deputy Registrar extending the term of office of the Board of Management is an abuse of the power under S. 31 (2) (b). It is actuated by an oblique motive. It is malodorous.'

इस सिलसिले में दो सवाल उठते हैं। पहले तो यह कि जो विभाग है उस की क्या जिम्मेदारी है। दूसरा सवाल यह है कि इस में मंत्री साहब का किस हद तक हाथ है। इस लिए उनको सारे मामले की सफाओी पेश करनी चाहिए। यह दूसरी विशेषता मैं ने बतलाओी है। अब बजट के बारे में यह कहना चाहता हूं कि इस गिरावट की हालत में भी बजट को बहतर बनाया जासकता था। लेकिन यह लोग अैसा न कर सके। क्योंकि इस के लिए मेहनत ज्यादा करने और खर्च को कम करने की जरूरत है। जहां तक मेहनत का सवाल है हम लोग निकम्मे और बेकार हो गए हैं और खास तौर पर मंत्री लोग। दूसरी तरफ खर्च दिन ब दिन बढता जा रहा है। इस लिए सरकार बजेट को बेहतर बनाने के काबिल नहीं है। अनाज का उत्पादन ठीक नहीं होता है तो प्रकृति को दोष दिया जाता है। खाद्यान्न उत्पादन में मंत्री साहब न खुद बताया है कि ६४-६५ में ७५ लाख ८२ हजार टन उत्पादन हुआ और ६८-६९ में ५५ लाख ६८ हजार टन उत्पादन हुआ यानी २० लाख १४ हजार टन की कमी होगई। इस से मालूम होता है कि सरकार किस रफ्तार से चल रही है। और हम को खाद्यान्न के संबन्ध में मुसीबत का सामना करना पडेगा।

चौथी बात में यह कहना चाहता हूं कि जहां तक योजना का सवाल होता है इस में दो ही लक्ष हो सकते हैं। एक तो यह कि ठीक उत्पादन हो दूसरे यह कि उत्पादन का उचित वितरण हो। लेकिन लंका, इंडोनशिया, मलाया जैसे छोटे छोटे देश और अफरीका के घाना जैसे मुल्क में प्रति व्यक्ति उन्नति ४० रुपये होती है तो यहां ६ रुपय होती है। जो योजनाओं पर खर्च हुआ उस के फल कहां गए, उन्हें कौन खा गया। इस की जांच होनी चाहिए। यह मंत्री लोग उस के फल खा गए या बिडला साहब खा गए। मुझे कुछ खुशी हुअी व्यंकट रेड्डी साहब का भाषण सुन कर कि बंबई में बडे जोर से समाज-वाद का नालरा लगाया गया और उस के दूसरे दिन ही फर्टलाइजर का कारखाना बिडला साहब को दिया गया सवाल यह है कि योजना का क्या मकसद होता है। यह योजनाओं का तरीका ही गलत है। जो अन्दाज लगाए जाते हैं वह गलत साबित होते हैं। अप्पर सीले हाइडरो एलेकट्रिक स्कीम का शुरू में अन्दाजा अक्टोबर १९५९ में ६२३ लाख रुपये लगाया गया। और फरवरी १९६७ में इस का रिवाइज्ड एस्टिमेट १९५० लाख होता है यानी तिगना फर्क हो जाता है। योजना में इस बात का ध्यान रखा गयाजाता है कि पैसे का क्या पोजीशन होगा दूसरे साधनों का क्या पोजीशन होगा। आम तौर पर सरकार यह बहाना बनाती है कि रुपय का अवमूल्यन हो गया लेकिन यह तिगना तो नहीं जिसकी वजह से इतना फर्क पडजाए। जब तक हम योजनाओं के सिलसिले में मूलभूत परिवर्तन नहीं करेंगे तब तक कोओी अच्छे नतीजे नहीं निकलेंगे। बिजली पानी शिक्षा अन्न दवाओं पर्याप्त और उचित दामों में मिलनी चाहिएं।

सहकारिता के बारे में ६८-६९ में कोआपरेटिव सेंट्रल बेंकों न २५ करोड ४ लाख रुपये खर्च किए। ६९-७० में ४० करोड का लक्ष रखा गया है। लेकिन यह बात साफ है और

सब को इस का अनुभव है कि इस में पैसे का दुरूपयोग होता है। यह एक मानों में सहकारित को बदनाम करने की कोशिश की जारही है।

सिंचाओी के संबन्ध में एक दिलचस्प चीज मालूम हुओी है। बजट भाषण के पृष्ठ ५ पर कहा गया है कि

In respect of Nagarjunasagar Project all the works necessary for letting out water in the first 57 miles of the right main canal and in the branches and distributaries to cover an ayacut of 6.77 lakh acres have been completed. Likewise, all the necessary works for allowing water in the first 58 miles of the left main canal and in the branches and distributaries for serving an ayacut of 2.30 lakh acres have been completed. The Government of India have recently agreed to sanction additional funds to the extent of Rs. 100 lakhs for the expenditure on the Nagarjunasagar Left Bank Canal during the year 1969–70, bringing the total programmed outlay on the project during the year to Rs. 11.40 crores. The total expenditure on the Project so far is Rs. 153 68 crores. The programme for the year 1970–71, envisages an outlay of Rs. 10 20 crores during the year....

राइट केनाल ५७ मी की है और इस से ६ लाख ७७ हजार एकड का सवाल आता है और लेफ्ट केनाल ५८ मील की है उस में सिर्फ २ लाख ३ हजार एकड का सवाल आता है। मैं ाजा राम साहब से इस बारे में बात कर रहा था तो वह कहे कि छपाओी की गलती होगी। लेकिन अैसा नहीं मालूम हो रहा है। इस के बारे में मंत्री साहब सफाओी करें।

विद्युतशक्ति के बारे में प्रणालिका तृटिपूर्न है। ७३-७४ में चौथी योजना के समाप्त होन पर भी ६९ ९७ भगावाट की कमी रहेगी।

कारखानों के विकास के बारे में यह कहना चाहता हूं कि हमारे पास प्रकृतिकश्रोत बहुत है। जब तक इन से लाभ उठान के लिए युद्ध स्तर पर काम न किया जाएगा देश का भविष्य खतरे में है। क्योंकि आंध्र हो या तेलंगाना हमारे देश कृषीप्रधान देश है। उस के साथ साथ जब तक कारखानों का विकास हो देश आगे नहीं बढ सकता। यहां नवाब जैन यार जंग थे। उन को आप भी जानते हैं। उन के जमाने में पुराने हैदराबाद राज्य में उद्योगीकारन की योजना बनाओी गई थी। उन ही की वजह से यहां कारखान डाले गए थे। उसी तरह अब भी सरकार सोचकर कारखानों के लिए योजना बना सकते हैं।

आखिर में मैं यह कहना चाहता हूं कि हरिजनों गिरिजनों के बारे में सब लोग घडयाली आंसू बहाते हैं। आप एक करोड रुपय उन के घर बनानें के लिए रखने की बात करते हैं। लेकिन उनकी आबादी के लेहाज से यह नाकाफी है। मैं यह बिलकुल पक्के नतीज पर पहुंच गया हूं कि जब तक सरकार उन के लिए ६० फीसद विशेष अवसर न दे यह एक करोड १०

करोड १०० करोड से उन का उद्धार होने वाला नहीं है। उन के एहसास कमतरी को दूर करना है। उन के लिए विशष अवसर के सिद्धान्त को मान कर ही सरकार चले तब ही हम पनी आजादी को बचाए रख सकते है और आर्थिक विकास कर सकते हैं।

इतना ही मुझे आप से अर्ज करना था। शुक्रिय के साथ मै अपनी बात खत्म करता हूं।

శ్రీ పి. సాంబశివరాజు (గజపతినగరం) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెటులో అగ్రికల్చరల్ యింప్రూవ్‌మెంట్సుకు చాలా తక్కువగా కేటాయించారు. క్రిందటి సంవత్సరం 196 లక్షలు కేటాయిస్తే యీ సంవత్సరం 118 లక్షలు మాత్రమే కేటాయించారు. మన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రం కాబట్టి ఇంకా హెచ్చుగా కేటాయించవలసి యున్నది. క్రిందటి సంవత్సరం హైబ్రీడ్ సీడ్సుకు సబ్సిడీ యిచ్చారు, యీ సంవత్సరం కూడా యివ్వాలని కోరుతున్నాను. అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ స్థాపించి ఒక ఘనమైన పనిచేశారు. మా బ్లాకులో నూతులు త్రవ్వడానికి 4 మెషీన్సు కూడా యిచ్చారు. బాగా పనిచేశాయి. అయితే, వ్యవసాయదారులకు ఉపయోగం లేదు. ఒక్క అడుగుకు రూ. 25 లు వసూలు చేస్తున్నారు. రూ. 25 ల పైపు అవుతుంది. పది ఎకరాలలోపు రైతులకు బోర్సు వేసుకోవడానికి ప్రభుత్వం సబ్సిడీ యిచ్చి ప్రోత్సహించాలని కోరుతున్నాను. క్రిందటి సంవత్సరం పెట్టిన రూరల్ వెటరినరీ డిస్పెన్సరీ స్కీము తీసేసి ఓన్ యువర్ వెటరినరీ డిస్పెన్సరీ అని ఒక స్కీము పెట్టారు. ఇది ఒక విధంగా సదుపాయంగానే ఉన్నది. ఇవి సర్కారు జిల్లాలలో తక్కువగా కేటాయించారు. ఇంకా 6 అయినా కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మైనరు ఇరిగేషను విషయంలో మా ప్రాంతం బాగా వెనుకబడి వున్నది. న్యూ వెల్ సబ్సిడీ స్కీము క్రింద ప్రతి బ్లాకుకూ 20 నూతులు యిస్తుండేవారు. ఈ సంవత్సరం ఎలాటుమెంటులో ఒక్కటి కూడా చూపించలేదు. మా ప్రాంతములో గిరిగడి రిజర్వాయరు స్కీము అని ఒక మైనరు యిరిగేషను స్కీము వున్నది దానిక్రింద 2,500 ఎకరాలు సాగవుతున్నది. లెఫ్టు ఛానెల్ ఎక్స్‌టెండు చేస్తే యింకొక వేయి ఎకరాలు సాగవుతుందని మంత్రిగారికి వినతిపత్రం సమర్పించాము. వారు పరిశీలించి శాంక్షను చేస్తారని ఆశిస్తున్నాను. చంపావతి నదిమీద ఆనకట్ట కట్టాలనే ప్రపోజలు వున్నది. ప్రతి సంవత్సరం కూడా బడ్జెటు ఉపన్యాసాలలో మేము చెప్పడమే గాని, యింతవరకూ శాంక్షను చేయలేదు. ఈ సంవత్సరమైనా—మా టరం అయ్యే లోపల అయినా శాంక్షను చేయాలని ప్రార్థిస్తున్నాను. జిల్లా పరిషత్తు చైర్మనుల సమావేశం జరిగినప్పుడు ప్రతి బ్లాకుకూ ఒక లాండు మార్టిగేజి బాంకు ఏర్పాటు చేయాలని చర్చించినట్లు తెలిసింది. అట్లా పెట్టినట్లయితే రైతులకు అనుకూలంగా వుంటుంది, అగ్రికల్చర్ రీ ఫైనాన్స్ కార్పొరేషనువారు 50 లక్షల స్కీము సాంక్షను చేశారు. అది త్వరితగతిని జరగడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను. సి. డి. క్రింద ప్రతి సంవత్సరం కూడా కేటాయింపులు తగ్గిస్తున్నారు. బ్లాకులలో సిబ్బంది జీతాలు హెచ్చుగా ఇవ్వడం జరుగుతున్నది కానీ ఖర్చుచేయడం చాలా తక్కువ చేస్తున్నారు. సి. డి.

కార్యక్రమాలకు హెచ్చు డబ్బు రిలీజు చేయాలని కోరుతున్నాను. రూరల్ మాన్‌పవర్ స్కీములు బాక్‌వర్డు బ్లాకులలో కొత్తగా శాంక్షను చేయమని కోరుతున్నాను. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీములు మా జిల్లాలో 8 వున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో 120 వున్నాయి. హెచ్చుగా ఉన్నచోట్ల తగ్గించి అయినా, లేనిచోట్ల యీ స్కీములివ్వాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం హెల్తుకు సంబంధించి కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బిల్డింగ్స్ ఫర్ పి.హెచ్.సీస్—6 లక్షలు, కొత్త పి.హెచ్.సీలకు 2 లక్షలు, స్ప్రింతెనింగ్ ఆఫ్ పి.హెచ్.సీస్‌కు 4 లక్షలు — మొత్తం 12 లక్షలు కేటాయించారు. ఇందులో మూడు లక్షలు మాత్రమే ఖర్చు అయినది. మేము కొత్త పి. హెచ్. సి. ప్రారంభించమని — దేవివల్లి కోసం డబ్బు కట్టి మూడు సంవత్సరాలయింది. ఆ డబ్బు లాప్స్ అయిపోతోంది. ఎందుకు శాంక్షను చేయలేదో తక్షణమే ఎంక్వయిరీ చేయవలసినదని ప్రార్థిస్తున్నాను. ఇ. ఎస్. ఐ హాస్పిటల్స్ వున్నాయి. అక్కడ డాక్టరులకు రోగులకు సెలవు యివ్వడం మీద హెచ్చు యింటరెస్టు. స్టేటు గవర్నమెంటు, సెంట్రల్ గవర్నమెంటు, వర్కర్సు డబ్బు యిస్తున్నారు. కాని మందులు హాస్పిటల్సులోనే పడి వుంటున్నాయి. దాదాపు అన్ని ఇ. ఎస్. ఐ. హాస్పిటల్సుకూడా యిట్లాగే పనిచేస్తున్నాయి. కనుక ఆలోచించాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఎడ్యుకేషను విషయంలో అప్పర్ ప్రయిమరీ స్కూల్సు యిచ్చారు. తెలుగు పండిట్‌నుగాని, హిందీ పండిట్‌నుగాని, సెకండరీ గ్రేడు టీచరునుగాని ఇవ్వడంలేదు. మా బ్లాకులో 67 లో పెట్టిన స్కూల్సులో ప్రతివారూ హిందీలోనే ఫెయిల్ అవుతున్నారు. హిందీ పండిట్‌నుకూడా శాంక్షను చేయాలని కోరుతున్నాను. రామతీర్థ డైవర్షన్ రోడ్ స్కీము—20 గ్రామాలకు పనికి వచ్చేది వున్నది. అది బ్లాకు కొంతవరకూ వేసింది, మిగతాది హైవేస్ వారు తీసుకొని మెయింటెయిన్ చేయాలని శ్రీ జె. వి. నరసింగరావుగారికి దరఖాస్తు యిచ్చాము, తక్షణం అది శాంక్షను చేయించాలని కోరుతున్నాను. మాకు యిండస్ట్రీస్ వున్నాయి. సోషలిస్టు పాటరన్ ఆఫ్ సొసైటీ అని చెబుతున్నాము యు. పి. గవర్నమెంటు చరణ్‌సింగుగారు వచ్చిన నాలుగు రోజులలోనే షుగర్ ఫ్యాక్టరీలను నేషనలైజు చేయడం, సీలింగ్సు పెట్టడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు ఏమీ జరగలేదు. మన రాష్ట్రంలో జూట్ ఫ్యాక్టరీలున్నాయి. వాటిని నేషనలైజు చేసి కో ఆపరేటివ్స్ క్రింద కన్వర్టు చేస్తే వర్కర్సు ప్రావిడెంటు ఫండుతో, భాగస్వాములుగా అయి నడిపించుకోడానికి వీలుంటుందని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, నేనూ, మా కొలీగ్సూ యిదివరకే చెప్పినట్లుగా మన ఫినాన్సు మినిష్టరుగారు తెచ్చిన బడ్జెటు డల్ అండ్ డ్రాబ్‌గా వున్నది. 47 లక్షల డెఫిసిట్ బడ్జెటు అంటున్నారు. కొత్త టాక్సులు వేయము అన్నారు. కొఠారీ కమిషను రికమెండేషన్సు ఎట్లా అయినా తీసుకురావాలి, టీచర్సుకు. ఎన్. జి. ఓ లకూ క్రిందటి సంవత్సరం పది పర్సెంటు యిచ్చారు. తెలంగాణా గడబిడలో—వీరికి కూడా లెక్కకట్టి యివ్వాలి. ఆంధ్ర ఎన్. జి. ఓస్ ఒక థ్రెట్ యిచ్చారు మార్చి పదవ తేదీన ఒక రోజు టోకెన్ స్ట్రయిక్ చేస్తామని. ఇన్‌డెఫినిట్ స్ట్రయిక్ కూడా చేస్తామంటున్నారు. తెలంగాణా ఎన్. జి. ఓలు కూడా

పే స్కేల్సు విషయంలో స్ట్రయిక్ చేస్తామని అల్టిమేటం ఇస్తున్నారు. ఇటువంటప్పుడు ప్రభుత్వం పెడచెవిని పెట్టినా—ఎట్లా అయినా వారికి ఇచ్చితీరవలసినదే. ఇవ్వాలంటే కొన్ని కోట్లు కావాలి. కోట్లు కావాలంటే ప్రభుత్వం టాక్సులు వేయాలి. ప్రభుత్వం ఒక డెఫిసిట్ యిస్యూ తీసుకొని ఎందుకు బయటకు రాకూడదు? టాక్సులు వేయమని చెబుతారు, మరి యివన్నీ యివ్వాలంటే టాక్సులు వేయాలి కదా. ప్రభుత్వం దగ్గర వున్న వేస్టేజి తగ్గించినట్లయితే కొత్త టాక్సులు పడవని నేననుకొంటున్నాను. మనకు 28 మంది మంత్రుల అవసరం ఏమిటి? టాక్సు ప్రజలపైన పడుతుంది. ఇక్కడ మంత్రులు బాగా ఎంజాయి చేస్తున్నారు. సైక్లోను వచ్చి విజయవాడలో దెబ్బపైన దెబ్బ తగిలింది. బీద ప్రజలు నష్టపడ్డారు. నిన్న కొజా రామనాధంగారు చెప్పిన దానిని బట్టి 50 కోట్లు నష్టమైతే ప్రభుత్వం రెండు కోట్ల చిల్లర. సెంటరు యిస్తే మేము యిస్తాము అని యీ గవర్నమెంటు కూర్చుంటే కాదు. ఆర్థిక మంత్రిగారు తెలంగాణా విషయంలో ఏమీ చెప్పలేదు. తెలంగాణాలో ఇంతమంది చనిపోయారు. ఇంత నష్టం వచ్చింది. వారి రిలేషన్సుకు ఏమైనా సహాయం చేసారా అనేది దృష్టిలోనికి తీసుకోలేదు. ఆర్థిక మంత్రిగారి ఉపన్యాసంలో ప్రొహిబిషను రద్దు చేసే విషయం చెప్పనేలేదు. 11 జిల్లాలలోను ఒక్కొక్క జిల్లాకు 2 కోట్లు చొప్పున 22 కోట్లు రావలసి ఉంటుంది. తెలంగాణాలోనే 16 కోట్లకు పెరిగితే అక్కడ ఇంకా పెరుగవచ్చును అనుకుంటాను. ఎందుకు పూర్తిగా చూపించలేదో రిప్లయ్‌లో చెప్పాలని కోరుతున్నాను. బడ్జెటు ఉపన్యాసంలో 19వ పేజిలో చెప్పారు—గాంధీ శతజయంతి సందర్భంగా హరిజనులకు కోటి రూపాయిలు కేటాయించామని అన్నారు. ఈ కోటి రూపాయిలతోనే హరిజనులకు ఏ మాత్రం అభివృద్ధి సాధ్యం అవుతుంది? దీనితో ఇండ్లు కట్టుకోవడానికి జాగా ఇవ్వగలరా? రూ. 100 లతో ఇండ్లు కట్టుకోవాలంటే సాధ్యపడుతుందా? గాంధీ సెంటినరీ అంటున్నాను. అమెరికాలో కలర్ బార్ ఉంది. దానిని తీసివేయాలంటున్నాము. ఇక్కడ నల్లవారు నల్లవారినే దోపిడీ చేస్తున్నారు, హీనంగా చూస్తున్నారు. హరిజనులపై చేస్తుండే అన్యాయాలు, అక్రమాలు హోం మంత్రిగారి దృష్టికి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాము. ఐనా వారికి పట్టలేదంటే ఎటువంటి ప్రభుత్వం అనాలి? ఒక హరిదాసుడు కథ చెప్పేటప్పుడు ఉల్లిగడ్డ తింటే వాసన వేస్తుంది తినకూడదని చెప్పినాడట. ఇంటికిపోయిన తరువాత భార్య అన్నం పెడితే రుచిగా లేకపోయిందట. ఉల్లిగడ్డ వేయలేదు, మీరు వేయకూడదని అన్నారు కదా. అంటే బైట ఉన్నవారి కోసం చెప్పాను, మన కోసం కాదని చెప్పాడట. ప్రభుత్వం చెప్పేది ఆ విధంగానే ఉంది. హరిజనులకు ఇండ్లు కట్టిస్తున్నాము అంటున్నారు. అది అంతా అబద్ధం. సేల్సు టాక్సు డిపార్టుమెంటులో ఒక హరిజనుడు కె. సత్యనారాయణరావు అని ఆఫీసరుగా ఉన్నాడు ఆయన బి.కాం. చదివాడు. సి.టి.వో గా ప్రవేశించి సి.టి.వో గానే ఉన్నాడు. హరిజనులకు చేసే లాభం ఈ విధంగా ఉంది. బంజరు భూములను హరిజనులకు పంచుతాము అంటున్నారు. గుట్టలు తీసుకోండి, చెట్లు తీసుకోండి అంటున్నారు. ఏం లాభం? పెద్ద రంగుల జెండాలు పెట్టుకుని మోటార్సులో పోయి భూములు పంచుతామని చెపుతూంటారు. ఎవరికి పంచారని అడుగుతున్నాము. ప్రాజెక్టులను మంచి ఉద్దేశంతోనే కడుతున్నారు.

కాని జిల్లాలకు తాలూకాలకు వాటి ప్రయోజనం పోతున్నదా అని అడుగుతున్నాను. ఈనాడు రైతులు బావులపై ఆధారపడుతున్నారు. బావులను ఎక్కువగా త్రవ్వించండి. వారికి ఎలక్ట్రిసిటీ ఇవ్వండి. ఇన్ని సంవత్సరాలుగా ఇదే విషయాలు చెప్పడానికి నిజంగా సిగ్గు వేస్తున్నది. ప్రభుత్వానికి మాత్రం సిగ్గు బొగ్గు ఉన్నట్లు లేదు. ఎలక్ట్రిసిటీ లేని చోట్లలోనైనా డబ్బు కేటాయించి ఎలక్ట్రిసిటీ ఇవ్వాలని మేము ఎప్పుడూ చెబుతూంటాము. కరెంటు ఇచ్చినట్లయితే పంపు సెట్లతో పంట బాగా పండించుకుంటారు. జిల్లాకు కోటి రూపాయిలు ఇచ్చాము అంటున్నారు కాని విద్యుచ్ఛక్తికి 40–60 లక్షలు కేటాయించారు. మంత్రిగారికి అనుకూలంగా ఎక్కడైతే ఉంటుందో ఆ గ్రామానికి ఇస్తున్నారు. స్థానిక శాసన సభ్యులు, సమితి ప్రసిడెంట్లు, జిల్లా పరిషత్తు చైర్మను కలిసి కూర్చుని నిర్ణయానికి రావాలి. ఆ విధంగా జరగలేదు. 40 లక్షలు ఇచ్చి ఏడు తాలూకాలకు ఇవ్వాలంటే ఎట్లా సరిపోతుంది. డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్న జె. వి. నరసింగరావుగారు తమ వాళ్ళకే డబ్బు ఖర్చు చేస్తున్నారు. తెలంగాణాకు ఎదో చేస్తున్నామని ఊరికే గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎందుకు ఈ వేస్ట్? మాకు ఎలక్ట్రిసిటీ లేదు, బావులు లేవని చెబుతుంటే ఏవో గొప్ప పనులు చేస్తున్నామని ఎడ్వర్టయిజ్‌మెంట్ చేసుకుంటున్నారు. మా ఏరియా గురించి తిమ్మారెడ్డిగారి దృష్టికి మొన్ననే తెచ్చాను. నిజామాబాదు జిల్లాలో పురుగు పట్టి సేద్యం పాడైపోయింది. డబ్బు ఉన్నవాడు స్ప్రే చేయించుకుంటాడు. లేనివాడు ఏమి చేస్తాడు? ఏదో అమ్మవారో, కలరానో వచ్చినట్లుగా పంటలకు ఆటువంటి రకం తెగులు వచ్చి నాశనమైపోతున్నది. ఇటువంటప్పుడు ఫ్రీగా స్ప్రే చేయిస్తే బాగుంటుంది అనుకుంటున్నాము. డబ్బున్నవాడు మిమ్మల్ని అడుగడు. వారు బ్రతకాలని గుట్టలు చెట్లను ఇస్తున్నారు కదా. ఆ విధంగా కాకుండా భూములను పంచినప్పుడు అవసరమైనవి చేస్తేనే వారక్కడ నిలబడి కట్టుకుంటారని చెబుతున్నాను. రీజినియల్ కమిటీ ఏమో చేస్తారని కొంతమంది గౌరవ సభ్యులు చెప్పారు. దీని విషయంలో నేను కొంత చెప్పదలచుకున్నాను. నిజంగా చూస్తే 107 కోట్లు రావాలి. కేంద్ర ప్రభుత్వం 45 కోట్లు అంటున్నారు. లలిత్ రిపోర్టు 34 కోట్లు అన్నది. భార్గవా రిపోర్టు 28 కోట్లు అన్నది. ఇదేమిటో మాకు అర్థం కావడం లేదు. భార్గవా కమిటీని ఎవరు అడిగారు? మేమందరం కూర్చుని లలిత్ కమిటీ వేయడానికి ఒప్పుకున్నాము. హామీ ఇచ్చాము. ఇప్పుడు కేంద్రం భార్గవాను వేయడానికి అధికారం ఎక్కడ ఉంది? దీనిని మేము ఒప్పుకొనడం లేదు. తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోని హాస్పటల్సును మేము టూర్ చేసి చూసాము. ఆదిలాబాదుకు సంబంధించి గడ్డన్నగారు మాట్లాడారు. అక్కడ డిస్పెన్సరీ పడిపోయి ఉంటుంది. డాక్టర్లు ఎవ్వరూ అక్కడకు రారు. పేషెంట్సు ఉండడానికి తావు లేదు. పి. వి. నరసింహారావుగారు హెల్తు మినిస్టరుగా ఉండగా జిల్లాలకు తాలూకాలకు పోయి చూచి వచ్చారు. దిక్కూ దక్షత లేకుండా హాస్పటల్సు పడి వున్నాయి.

శ్రీ ఆహమ్మద్ హుసేన్ :— మీరు లెటర్ వ్రాసి వారి వెంబడి ఉండి చూపించండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నేను చూచి వచ్చాను. తెలంగాణా ప్రత్యేకం కావాలని వారు పోరాటంలో ఉన్నప్పుడు తెలంగాణా వారిని ఆంధ్ర వారిని కలపడం ఎందుకు? ఇప్పుడు చలపతిరావుగారు, లచ్చన్నగారు, కోటయ్యగారు చెప్పింది విన్నాము. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎవరూ సంతోషంగా లేనప్పుడు ఈ రాష్ట్రం ఎవరి గురించి? ఆంధ్రులు తెలంగాణా వారు వద్దని అంటున్నారు. వెనుక భాషా రాష్ట్రాలు నెహ్రూగారు చేసినప్పుడు రక్తపాతాలైనవి. తెలంగాణా భవిష్యత్తు గురించి వారికి ఎందుకు కావాలి? చిన్న స్టేట్సు వుండలని మేము అంటున్నాము. చిన్న స్టేట్సు వున్నట్లయితే బాగా వుంటుందని డా. అంబేద్కర్ చెప్పారు. వతందారుల విషయములో కాల్ అటెన్షన్ నోటీసు యిచ్చి అందరూ మాట్లాడారు రెవిన్యూ కలెక్షన్స్ లేకపోతే ప్రభుత్వము ఎట్లా నడుస్తుంది? కార్పొరేషను మేయరు విషయంలో జరిగిన అన్యాయము. ఆయన మొదటి సిటిజన్ అఫ్. ది సిటీ

మిష్టర్ ఛైర్మన్ :—ఫస్ట్ సిటిజన్ ఆఫ్ ది స్టేటు గవర్నరుగారి విషయంలో ఎట్లా ప్రవర్తించారు అని ప్రభాకరరావు గారు అన్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆ ఎన్ని చెప్పినా ఇంటి ఎదురుగా కూడ....

మిష్టర్ ఛైర్మన్ :—అవి రికార్డులోకి పోవు అని చెబుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మినిట్స్‌లోకి పోవాలని కోరుచున్నాను.

శ్రీ ఎ. సూర్యనారాయణరావు (నందిగామ) :—అధ్యక్షా, ఈ బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచు కొన్నాను. కృష్ణాజిల్లాలో నందిగామ వెనుకబడిన తాలూకా. గత సంవత్సరం మే నెలలో వచ్చిన తుఫానుకు వైరా కట్టలేరు మధ్య వున్న గ్రామాలలోని భూములు కొట్టుకొనిపోవడమే కాకుండా, మేట వేయడమే కాకుండా చాలవరకు గ్రామాలు మునిగిపోయి, పశు సంపదకు నష్టము కలిగి గ్రామాలలో వున్న ఆస్తిపాస్తులు, ధాన్యము పనికిరాకుండా పోయినవి 27 మంది చచ్చిపోయారు. ఈ సమయములో ప్రభుత్వము నుంచి పూర్తి సహాయము దొరకలేదని ప్రభుత్వ దృష్టికి తీసుకురావలచినాను. పల్లపు ప్రాంతములోని వారిని మెరక ప్రాంతాలకు తరలించడానికి తగిన భూవసతి కల్పించడానికి ఒక ఏర్పాటు చేశారు. ఇప్పుడు హరిజనులకు మాత్రమే యిస్తాము కాని తక్కినవారికి ఇవ్వము అంటున్నారు. హరిజనులతోపాటు ఆర్థికముగా వెనుకపడిన తరగతుల వారికి కూడ పునరావాస సౌకర్యము ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. పంప్‌సెట్స్ పెట్టుకొని సాగుచేస్తున్న ప్రాంతాలు మేట వేసిన దృష్ట్యా వాటిని సాగుచేసుకొనే పరిస్థితులు రైతులకు లేదు ఆ భూములను పదును చేసుకొనే సౌకర్యము కలిగించాలి. ఎలక్ట్రిసిటీ బోర్డుకు యిచ్చిన బాండును రద్దుచేసి సదుపాయము కల్పించాలని కోరుచున్నాను. నవంబరులో వచ్చిన తుఫాను చాల పెద్ద నష్టము కల్గించినది. మెట్ట ప్రాంతాలలోని పొగాకు, మిర్చి, జొన్న

పంటలు నష్టపడినవి. వ్యవసాయానికి పెట్టుబడి పెట్టుకొనే స్థితిలో రైతాంగము లేదు. బ్యాంకులనుంచి గాని, కో-ఆపరేటివ్ సొసైటీలనుంచి కాని వారు తీసుకొన్న అప్పుల చెల్లింపును వాయిదావేసే సౌకర్యము గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. నవంబరులో వచ్చిన తుఫానుకు కేంద్రమునుంచి వచ్చిన సహాయములో మా కృష్ణా జిల్లాకు చాల తక్కువ వచ్చినది. మా ప్రక్కనవున్న పశ్చిమ గోదావరి జిల్లాకంటె మాదగ్గర నష్టము ఏమీ తక్కువకాదు. మాకు వచ్చిన నష్టమును పూర్తి చేయడానికి మా జిల్లాకు కోటాను పెంచాలని మనవిచేస్తున్నాను. విద్యాభిమానముతో మెట్ట ప్రాంతాలలో కాలేజీలను ఏర్పాటు చేసుకొన్నాము. 3 సం.ల వరకు గ్రాంటు ఇవ్వని పద్ధతిలో యిచ్చారు. ప్రభుత్వమే బాధ్యత వహించి విద్యాభివృద్ధి చేయవల్సిన పరిస్థితులలో తాత్కాలికంగా అక్కడి ప్రజలకు వున్న ఆతృతతో కాలేజీలను ఏర్పాటు చేసుకొన్న ప్రైవేటు కాలేజీలకు కనీసము టీచింగ్ గ్రాంటు అయినా యిచ్చి ఆదుకోవాలని మనవిచేస్తున్నాను. అటువంటి సౌకర్యము మా మెట్ట ప్రాంతాలలో కల్గించాలని కోరుచున్నాను. అట్లా కాని పక్షములో ఆ కాలేజీలను ప్రభుత్వమే తీసుకొని నడిపితే చాల సంతోషము. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమస్య. అది చాల పెద్ద గాథ. ఈ ప్రాజెక్టు మైసూరు, మహారాష్ట్ర గవర్నమెంటుల మధ్య తగాదాలో వుండగా ఇక్కడ మరల ఆంధ్ర తెలంగాణా అని మాకు అన్యాయము జరుగుతోంది. మాకు అన్యాయం జరుగుతోంది అని వాదోపవాదాలు జరుగుతున్నవి. అలాంటి అపోహలకు అవకాశము యివ్వకుండా వుండాలంటే కృష్ణా గుంటూరు, వెస్టు గోదావరి జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులను ముఖ్యమంత్రిగారు సమావేశపరిచి, డా॥ కె. యల్. రావు గారిని కూడ పిలిచి ఈ అనుమానాలన్నింటిని తీరిస్తే మంచిది. ఇట్లా ఒకరంటే ఒకరు అపోహలు పెంచుకొనడము మంచిదికాదని, సామరస్య పూర్వకముగా పరిష్కారము చేసుకోవాలని తెలంగాణా సమస్య మాదిరిగానే మరొక రూపములో ఆవేశకావేషాలు పెంచుకోడానికి అవకాశము లేకుండా ప్రభుత్వము చర్యతీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యమ్. చిననాగయ్య (పత్తిపాడు) :— అధ్యక్షా, ఈ బడ్జెటు చాల నిరాశాజనకముగా వుంది. రాష్ట్రములో ఏ జిల్లాలలో ఏ స్కీములు తీసుకోనాలనే ఒక పథకము లేకుండా కొన్నింటికి ఫౌండేషను వేసి కొన్నింటికి రూ. 1000 లు, రూ.10,000 పని చేస్తున్నందువల్ల చాల నష్టము వస్తున్నది. గుంటూరు చానల్ అప్పటికి ప్రారంభించి 5 సం.లు అయినది. 10 లక్షలు, 14 లక్షలు ఇట్లా మొత్తము 34 లక్షల వరకు యిచ్చారు. ఈ సంవత్సరము కేటాయింపు 14 లక్షలు అన్నారు. 3 సంవత్సరాలనుంచి పనిచేస్తూంటే దానిలో 7,8 లక్షల రూపాయల పని నష్టపడినాము అని చూపించగలను. గ్రామ స్థాయిలలో వున్న పంచాయతీలే వారి శక్తిని బట్టి వేసుకొనే పథకాల, కేటాయింపులే బాగా వున్నవి అని మనవిచేస్తున్నాను. విద్యా రంగానికి 70-71 లో 54.60 కోట్లు చూపించారు. పంచాయితీ సమితులకు ఎలిమెంటరీ స్కూల్స్ అప్పగించామని అంటున్నారు కాని ప్రభుత్వ కంట్రోలు లేదు. కనీసం ఒకటవ తరగతి పుస్తకాలు కూడా ప్రభుత్వం అందించలేకుండా వుంది. ఈ లోపాలు ఎక్కడ వున్నాయో పరిశీలించాలి. అప్పర్ ప్రైమరి స్కూల్స్ పెట్టారు. ఆ స్కూల్స్‌లో తెలుగు పండిట్స్ వుండరు, హిందీ పండిట్స్ వుండరు. అడిగితే ప్రొవిజన్

లేదంటారు. ఇలాంటి అవకతవకల స్కీమ్స్ ఎందుకు వేయాలి? నాగార్జునసాగర్ రైట్ కెనాల్ గురించి ఆ ప్రాంతంవారు విజయభాస్కరరెడ్డి గారు మెమొరాండం ఇచ్చారు. రైట్ కెనాల్ క్రింద పత్తిపాడు ఏరియాలో 7, 8 లక్షల ఎకరాలు వుంది. చిలకలూరిపేట, నర్సరావుపేట ప్రాంతంలో 4, 5 లక్షల ఎకరాలు వుంది. పూర్వం పొగాకుకు ప్రసిద్ధి చెందినది. I. L. T. D. వారు ప్రభుత్వంలోని పెత్తందార్లను పట్టుకొని ఎలిమినేట్ చేయించుకున్నారు. పొగాకు వేస్తే ఎవరూ రావటంలేదు. ఎవరూ కొనటంలేదు తెలుపు వస్తోందని ప్రొహిబిట్ చేస్తున్నారు. మెట్ట, మాగాణికి లాయిఖీ కాకుండా భూములు చెడిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి కనుక ఆర్థిక మంత్రిగారు వీటిని పరిశీలించాలని కోరుతున్నాను. తెలంగాణా, ఆంధ్ర వ్యవహారం పిల్లల ఆట మాదిరి తయారైనది. అందరూ నిజంగా సమైక్యత కొరకు కృషి చేసివుంటే ఇన్ని రోజులు పట్టేది కాదు. ఎవరికి వారు అధికార దాహంతో ప్రాకులాడుతున్నారు. ఈ సమస్యలో ఈనాడు ఉద్యోగులు చాలా బాధపడుతున్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆఫీసర్లు మనస్ఫూర్తిగా పనిచేయలేకుండా వున్నారు. మంత్రులు, అపోజిషన్ లీడర్స్ కలిసి కూర్చుని చర్చించి ఈ సమస్యను పరిష్కరిస్తే బాగుంటుంది కనుక అలా చేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ డి. వెంకయ్య (మధిర) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ మా తెలంగాణాకు సంబంధించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. తెలంగాణాలో కొందరు పబ్లిక్ ఒపీనియన్ కావాలంటున్నారు. కొందరు ఆంధ్ర తెలంగాణా వేరు కావాలని, తెలుగు ప్రజలు ఒకచోట కలసి వుండే అవకాశం లేకుండా చేయాలనే ఆలోచన కలిగివుండటం శోచనీయమైన విషయం. కేంద్ర ప్రభుత్వం రీజినల్ కమిటీకి కొన్ని హక్కులు ఇచ్చింది. రీజనల్ కమిటీ ద్వారా సూచనలన్నిటిని తూచా తప్పకుండా అమలు జరపటానికి విజయభాస్కరరెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు పూనుకొంటారని ఆశిస్తున్నాను. భార్గవ కమిటి 28 కోట్ల రూపాయలు తెలంగాణాకు అదనంగా ఖర్చు చేయాలని చెప్పారు. వారు చెప్పిన ప్రకారం చేయాలని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, గత నవంబరులో తుఫాను వచ్చింది. కోస్టల్ ఏరియాస్‌కు తుఫాను వస్తే మా జిల్లాకుకూడ కొద్దో గొప్పో వస్తుంది. ఆంధ్ర జిల్లాలలో ముందే కలెక్టర్లు హెచ్చరిస్తున్నారు కాని ఖమ్మం జిల్లాలో మాత్రం అలాంటిది జరగటం లేదు. మా ప్రాంతంలో ముందుగానే అలాంటి హెచ్చరికలు చేస్తే రైతాంగానికి చాలా ఉపయోగం వుంటుంది. మా ప్రాంతంలో ఒక్క రైల్వే లైనుతప్ప మరో సౌకర్యం లేదు. ఎలాంటి సదుపాయాలు లేవు. తుఫాను సందర్భంలో మా ప్రాంతంలోని భూములన్నీ ఇసుకమయమై పోయాయి. రెండు నదులు భూములమీదుగా పారాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి బాగుచేసే కార్యక్రమం చేపట్టలేదు. బ్రహ్మానందరెడ్డి, వెంకటరత్నం గారు వచ్చి చూశారు. ఆంధ్రలోని జిల్లాలకంటె మా ఖమ్మం జిల్లాకు చాలా తక్కువ డబ్బు ఇచ్చారు. మా ప్రాంతం వారికికూడ ఎక్కువ సహాయంచేసి అందరనూ సమానంగా చూడాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ జి. సూర్యనారాయణ :—అధ్యక్షా, ఈ బడ్జెటు చూస్తే చాలా విచిత్రంగా వుంది. నిరుద్యోగ సమస్య పరిష్కారంగురించి దీనిలో ఏమీలేదు. ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా చాలా వెనుకబడి వుంది. వున్న ఫ్యాక్టరీలైనా నిరుద్యోగాన్ని నిర్మూలన చేస్తున్నవా అంటే వాటిలో ఆంధ్ర ప్రదేశ్‌కు చెందినవారికి అవకాశం లేకుండా వుంది. దానికి కారణం ప్రభుత్వం సరిగా చూడకపోవటమే. విశాఖపట్టణం ప్రాంతంలో అనేక పారిశ్రామిక కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. కాని ఒక పరిశ్రమలోకూడా మన రాష్ట్రానికి సంబంధించిన ఉద్యోగి లేడు. మరి ప్రభుత్వం తీసికొంటున్న చర్యలు ఏమిటో అర్థం కావటంలేదు. భూములు పంచినంత మాత్రాన నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్న నమ్మకం లేదు. భూసంస్కరణలు వచ్చి దేశం సుస్థిరం అవుతుందనే ఆశ కల్పించటం లేదు. దేవాదాయ మంత్రిగారు విశాఖ జిల్లాలో తూర్పు గోదావరి జిల్లాలో లాండ్ రిఫార్మ్స్ తీసుకువస్తే ప్రతిఘటిస్తామని ఉపన్యాసాలు ఇచ్చారు. రాయలసీమ మాదిరిగానే శ్రీకాకుళం విశాఖ జిల్లాలకు కలిపి ఒక డెవలప్‌మెంట్ బోర్డువేసి ఆ ప్రాంతాలను అభివృద్ధిలోనికి తీసుకురావాలని కోరుతున్నాను. ఎలమంచిలి తాలూకాలో తాండవనది వుంది. అది జీవ నది. రేకవల్లిపాలెం, కొలిమెర్ల దగ్గర ఆనకట్ట కట్టటానికి 36 లక్షలకు ఎస్టిమేషన్ వుంది. ఇది తయారుచేసి 10 సంవత్సరాలు అయింది. ఎన్నోసార్లు రిప్రజెంట్ చేశాము అది చేస్తే 25 వేల ఎకరాలు పండుతుంది. కనుక వెంటనే తాండవ రిజర్వాయరును పూర్తి చేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఈ బడ్జెటు చాలా నిరాశాజనకంగా వుంది. సోషల్ జస్టిస్, క్విట్ పావర్టి, సోషలిజం నినాదాలు చూసి ఎంతో ఆశించాము. కాని ఈ బడ్జెటు చూశాక వాటికి స్థానం వున్నట్లు కన్పించలేదు. ప్రభుత్వం వాటివైపు పయనించే సమస్య లేదని స్పష్టమవుతున్నది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ బడ్జెటులోకూడా 10 వనరులు వున్నచోట 11వ వనరు సమకూర్చటంతప్ప ఏ వనరూ లేనిచోట వనరు చూపించటం జరగలేదు. వ్యత్యాసాలు తగ్గించటానికి ప్రభుత్వానికి ఏ సూచనలు వున్నాయో ఆర్థిక మంత్రిగారని చెప్పవలసిందని కోరుతున్నాను. ఎలాంటి ప్లానులు లేకుండా సోషల్ జస్టిస్, క్విట్ పావర్టి అనే మాటలు చెప్పటం వల్ల ప్రయోజనం లేదు. ఎప్పుడు డెమోక్రసి, రాజ్యాంగాన్ని గౌరవించాలి అనే మాటలు అస్తమానం వింటున్నాము.

(The House then adjourned till Half-past Eight of the Clock on Monday, the 2nd March, 1970.